# సమానత మరియు సమీపత 18-1-73

**సదా నిర్మాణంగా మరియు నిర్మాణంచేసే కార్యంలో సదా తత్పరులై ఉండేవారు మరియు పిల్లలను తన సమానంగా స్వమానధారిగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -**

బాప్‌దాదా సమానంగా స్వమానధారిగా స్వదర్శన చక్రధారిగా మరియు నిర్మాణంగా అయ్యారా? ఈ విశేష ధారణలను ఎంతెంత బాబా సమానంగా తయారవుతూ వెళ్తారో అంతగా సమయాన్ని సమీపంగా తీసుకురాగలరు. సమయాన్ని తెలుసుకునేటందుకు ఇప్పుడు ఇంకా ఎంత సమయం మిగిలి ఉంది? సమయం యొక్క పరిశీలన ఏమిటంటే మీ యొక్క ధారణలలో సమానస్థితి. ఇప్పుడు చెప్పండి - సమయం ఎంత సమీపంగా ఉంది? సమానతలో మీరు సమీపంగా ఉంటే సమయం కూడా సమీపంగా ఉన్నట్లే. కార్యక్రమం మధ్యలో మిమ్మల్ని మీరు పరిశీలించుకునేటందుకు లేదా మీ ద్వారా సమయాన్ని తెలిపేటందుకు సమయం లభించింది. ఈ విశేష మాసంలో ఈ రెండు ముఖ్య విషయాల గురించి ముఖ్యరూపంగా లక్ష్యం రూపంలో పెట్టుకోండి. ఆ రెండు ఏమిటి? ఒకటి - ప్రేమ, రెండు - లవలీనం.

కర్మలో మాటలో సంప్రదింపుల్లో లేదా సంబంధంలో ప్రేమ మరియు స్మృతిలో, స్థితిలో లవలీనంగా ఉండడం. ఎవరు ఎంత ప్రియంగా ఉంటారో వారు అంతగా లవలీనంగా ఉండగలరు. ఈ లవలీన స్థితినే మనుష్య ఆత్మలు లీనస్థితి అని చెప్పారు. బాబా ప్రేమలో అనే మాటను వదిలేసి కేవలం లీనమవ్వటం అనే మాటను పట్టుకున్నారు. ఈ నెలలో ఈ రెండు ముఖ్య విశేషతలను ధారణ చేసి బాప్‌దాదా సమానంగా తయారవ్వండి. బాప్‌దాదా యొక్క ముఖ్య విశేషత లేదా మిమ్మల్ని అందరినీ ఏదైతే విశేషంగా తయారుచేసిందే అన్నింటినీ మరిపించిందో దేహీ అభిమానిగా తయారుచేసిందో అదేమిటంటే ప్రేమ మరియు లవలీన స్థితి. ప్రేమ అనేది మీ అందరికీ కూడా ఒక్కసెకెనులో ఐదువేల సంవత్సరాల యొక్క విస్మృతి విషయాలన్నింటినీ స్మృతిలోకి తీసుకవచ్చింది. సర్వసంబంధాలను జోడించేలా చేసింది. సర్వస్వ త్యాగిగా తయారుచేసింది. ఎలాగైతే బాబా ఒక్క విశేషత ద్వారా ఒక్కసెకెనులో తనవారిగా చేసుకున్నారో అలాగే మీరందరూ కూడా ఈ విశేషతలను ధారణచేసి బాబా సమానంగా తయారయ్యారా? సాకార తండ్రిలో ఈ విశేషతలో ఒక్క శాతం కూడా లోపం కనిపించలేదు. పూర్తి పరిపక్వంగా చూశారు కనుక విశేషాత్మలైన మరియు బాబా సమానంగా తయారైన మీరు కూడా పరిపక్వంగా ఉండాలి. ఈ ముఖ్య విశేషతలో శాతం రాకూడదు. పరిపక్వంగా ఉండాలి ఎందుకంటే దీనిద్వారానే సర్వాత్మల యొక్క భాగ్యం లేదా అదృష్టం మేల్కొంటుంది. అదృష్ట తాళం తెరిచేటటువంటి తాళం చెవి ఏమిటి? ప్రేమ. ప్రేమయే అదృష్టానికి తాళంచెవి. ఇది మాస్టర్ తాళంచెవి. ప్రేమ అనేది ఎలాంటి దౌర్భాగ్యశాలినైనా గాని భాగ్యశాలిగా చేస్తుంది. దీని గురించి మీరు అనుభవీలేనా? ఎంతెంతగా బాప్‌దాదాతో ప్రేమ జోడించబడుతుందో అంతగా బుద్ధితాళం తెరువబడుతూ ఉంటుంది. ప్రేమ తక్కువ ఉంటే అదృష్టం కూడా తక్కువగానే ఉంటుంది. కనుక సర్వాత్మల అదృష్టతాళాన్ని తెరిచే తాళంచెవి మీదగ్గర ఉందా? లేదా మాయ భిన్నభిన్న రూపాల్లో లేదా రంగుల్లో ఈ తాళంచెవిని దొంగిలించడం లేదు కదా? మాయ యొక్క దృష్టి అంతా ఈ తాళంచెవిపైనే ఉంది అందువలన ఈ తాళంచెవిని సదా జాగ్రత్తగా పెట్టుకోండి ప్రేమ అనేది అనేక వస్తువులపై ఉంటుంది. ఏ వస్తువుపైన అయినా ప్రేమ ఉన్నట్లయితే బాబాపై ప్రేమలో శాతం వచ్చేస్తుంది. మీ దేహంపై కానీ, మీ యొక్క ఏ వస్తువుపై అయినా కానీ నాది అనే


Created by Universal Document Converter

భావం ఉన్నట్లయితే బాబాపై ప్రేమలో శాతం వచ్చేసినట్టే. నాది అనేది తొలగించుకోవడమే బాబా సమానతను తీసుకురావడం. ఎక్కడ నాది అనేది ఉంటుందో అక్కడ బాప్‌దాదా సదా తోడుగా ఉండరు. శాతం తక్కువగా ఉన్నవారు ఎప్పటికీ పరిపక్వస్థితికి రాలేరు. కొంచెం శాతం అయినా లోపం ఉన్నట్లయితే ఎప్పటికీ పరిపక్వంగా తయారుకాలేరు అందువలన ఈ సంవత్సరంలో శాతం యొక్క లోపాన్ని తొలగించుకుని పరిపక్వంగా తయారవ్వండి. అప్పుడు ఈ సంవత్సరం వినాశనం యొక్క సంవత్సరాన్ని తీసుకువస్తుంది. ఒక సంవత్సరం సమయాన్ని మీకు ఇస్తున్నాను. ఎందుకంటే మాకేం తెలుసు అని మీరు నిందించకూడదు. ఒక్క సంవవత్సరం అనేక సంవత్సరాల శ్రేష్ఠ ప్రాలబ్ధాన్ని తయారుచేయడానికి నిమిత్తమవుతుంది. మీకు మీరే పరిశీలకులై మిమ్మల్ని మీరే పరిశీలించుకోండి. ముఖ్యంగా ఈ విషయంలో మిమ్మల్ని మీరు పరిపక్వంగా తయారుచేసుకుంటే అనేకరకాలైన లోపాలు స్వతహాగానే సమాప్తం అయిపోతాయి. ఇది సహజ పురుషార్థమే కదా? మీరు బాబాతో ప్రేమలో లవలీనంగా ఉన్నట్లయితే ఇతరులు కూడా సహజంగానే మీ సమానంగా లేదా బాబా సమానంగా తయారుచేయగలరు. కనుక ఈ సంవత్సరం బాబాసమానంగా తయారవ్వాలి అనే లక్ష్యం పెట్టుకుని నడవండి. అప్పుడు బాప్‌దాదా కూడా ఆ పిల్లలకు తతత్వం అనే వరదానం ఇచ్చేటందుకు డ్రామానుసారం నిమిత్తమై ఉన్నారు. ఈ సంవత్సరం యొక్క విశేషత ఏమిటంటే బాబాసమానంగా తయారై సమయాన్ని సమీపంగా తీసుకువచ్చేస్తుంది. సమయం యొక్క విశేషతను స్వయంలో తీసుకురండి.

**ఈవిధంగా సదా లవ్లీ మరియు లవలీనంగా ఉండేవారికి, బాబాసమానంగా నిర్మాణంగా మరియు నిర్మాణం చేసే కర్తవ్యంలో సదా తత్పరులై ఉండేవారికి, సమయం యొక్క విశేషతను స్వయంలోకి తీసుకువచ్చేవారికి, శ్రేష్ఠ స్వమానంలో సదా స్థితులై ఉండేవారికి, శ్రేష్ఠ మరియు సమాన ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంపూర్ణమూర్తిగా తయారయ్యేటందుకు నాలుగు స్తంభాలు - 23-1-73

**పిల్లలకు సదా స్నేహీ, సహయోగీ సర్వశక్తుల్లో సమానంగా తయారుచేసే, సర్వసిద్ధులను ప్రాప్తింపచేసే మరియు ప్రత్యక్ష ఫలాన్నిచ్చే శివబాబా మాట్లాడుతున్నారు -**

అందరూ కూడా స్వయాన్ని సంపూర్ణంగా తయారుచేసుకునే పురుషార్థంలోనడుస్తున్నారా? సంపూర్ణమూర్తిగా తయారయ్యేటందుకు ముఖ్యంగా నాలుగు విశేషతలను ధారణచేయాలి. వాటిద్వారా సహజంగానే సంపూర్ణమూర్తిగా తయారుకాగలరు. ఇతరులకు యోగస్థితిలో సదా ఏకీరసస్థితిలో స్థితులయ్యేటందుకు నాలుగు ముఖ్యనియమాలను స్తంభాల రూపంలో చూపించి చెబుతారు కదా! అదేవిధంగా సదా సంపూర్ణమూర్తిగా తయారయ్యేటందుకు ఈ నాలుగు విషయాలు స్తంభాలు, అవి ఏమిటి? ఒకటి – జ్ఞానమూర్తి, రెండు – గుణమూర్తి, మూడు – మహాదానీమూర్తి, నాలుగు – స్మృతిమూర్తి అనగా తపస్వీమూర్తి. ఈ నాలుగు విశేషతలను మీలోకి తీసుకురావడంద్వారా సంపూర్ణ స్థితిని తయారుచేసుకోగలరు. ఇప్పుడు చూడండి మీ మూర్తిలో ఈ నాలుగు విశేషతలు

Created by Universal Document Converter

ప్రత్యక్షరూపంలో అనుభవం అవుతున్నాయా లేదా ఇతరాత్మలకు కూడా కనిపిస్తున్నాయా? జ్ఞానమూర్తి అనగా సదా బుద్ధిలో జ్ఞానస్మరణ జరుగుతూ ఉంటుంది. సదా వాచా ద్వారా జ్ఞానవాక్యాలనే వర్ణిస్తుంటారు. ప్రతి కర్మ ద్వారా జ్ఞాన స్వరూపంగా అనగా మాస్టర్ జ్ఞానసాగరులుగా మరియు మాస్టర్ సర్వశక్తివంతులుగా ఉంటారు. ఈ ముఖ్యస్వరూపాలు మీ ద్వారా సాక్షాత్కారం అవ్వాలి, అలాంటివారినే జ్ఞానమూర్తి అని అంటారు. అదేవిధంగా మనసా, వాచా, కర్మణా ద్వారా గుణమూర్తి. మహాదాని మూర్తి మరియు స్మృతి అనగా తపస్వీమూర్తిగా ప్రత్యక్షరూపంలో కనిపించాలి. లౌకిక చదువులో కూడా మూడునెలలకు, ఆరునెలలకు, తొమ్మిది నెలలకు పరీక్షలు పెడతారు. దీనిద్వారా ప్రతి ఒక్కరు ఎంతచదువుకుంటున్నారో తెలుస్తుంది. అదేవిధంగా ఇప్పుడు ఈశ్వరీయ చదువు యొక్క చాలా సమయం గడిచిపోయింది. అందువలన విశేషంగా ఈ నెల అంతా స్మృతియాత్రలో ఉంటూ మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి అనగా మీకు మీరే శిక్షకులై, సాక్షి అయి మీ పేపర్ చూసుకోండి. ఇప్పుడిక కేవలం ఫైనల్‌పేపర్ మాత్రమే మిగిలి ఉంది. అందువలన మీ రిజల్టు చూసుకుని పరిశీలించుకోండి. ఈ నాలుగు విశేషతల్లో ఏ విశేషత ఎంత శాతంలో లోపం ఉందని. అంతిమపేపర్‌లో సంపూర్ణంగా పాస్‌అయ్యే యోగ్యులుగా సర్వయోగ్యతలున్నాయా? ఈనెల మార్పును చూసే నెల కొంచెంశాతమైనా తక్కువగా ఉంటే సంపూర్ణస్థితిని ఎలా పొందగలరు. అందువలన మీలోపాన్ని తెలుసుకుని దానిని తొలగించుకునే తీవ్ర పురుషార్థం చేయండి. ఇప్పుడు లభించిన ఈ కొద్ది సమయం కూడా డ్రామానుసారం మీ పురుషార్థం కోసం లభించింది. అంతిమపరీక్ష కంటే ముందు మిమ్మల్ని మీరు సంపూర్ణంగా తయారుచేసుకోవాలి. మీ ఫలితం చూసుకున్నారా? ఈ నెలంతా నలువైపులా స్మృతియాత్ర యొక్క ఉత్సాహ ఉల్లాసాలు ఎలాగైతే పెట్టుకున్నారో దీనిఫలితం ఏమని భావిస్తున్నారు? ఎన్ని మార్కులు ఇచ్చుకుంటారు? ప్రతి ఒక్కరికి ఎవరి మార్కులు వారికి ఉంటాయి అయినా కానీ నలువైపులా వాతావరణం వాయుమండలం లేదా పురుషార్థం యొక్క ఉత్సాహ ఉల్లాసాల ఫలితంలో ఎన్ని మార్కులు వస్తాయి? మొత్తంమీద ఫలితం అడుగుతున్నారు. అందరి పురుషార్థం యొక్క ప్రభావం మధువనం వరకు చేరుకుంటుంది కదా? త్రికాలదర్శులు కాదా? మీ సమీప పరివారంలోని ఆత్మల యొక్క పురుషార్థం యొక్క త్రికాలదర్శిగా అవ్వలేరా? కేవలం భవిష్యత్తును చూసే త్రికాలదర్శి యేనా, వర్తమానంలో కాదా? తరంగాల ద్వారా మరియు వాయుమండలం ద్వారా పరిశీలించలేరా? వైజ్ఞానికులు భూమి నుండి అంతరిక్షంలోకి వెళ్ళేవారి యొక్క ప్రతీగతి, విధిని తెలుసుకోగలుగుతున్నప్పుడు మీరు స్మృతిబలంతో మీ శ్రేష్ఠ పురుషార్థం యొక్క గతిని, విధిని తెలుసుకోలేరా? అంతిమంలో తెలుసుకుంటారా అప్పుడు అవసరమే ఉండదు. ఇప్పుడు ఇలా తెలుసుకునే అభ్యాసం కూడా ఉండాలి. క్యాచింగ్ పవర్ (గ్రహణశక్తి) కూడా కావాలి. ఎలాగైతే విజ్ఞానం దూరంగా ఉన్నవారి ధ్వనిని గ్రహించి నలువైపులా వినిపిస్తుందో మీరు కూడా శుద్ధ తరంగాలు, శుద్ధ ఆలోచనలు లేదా శుద్ధ వాయుమండలాన్ని గ్రహించలేరా? ఈ గ్రహణశక్తి ప్రత్యక్షరూపంలో అనుభవం అవుతుంది. ఈరోజుల్లో దూరదృశ్యాలను టీవీ స్పష్టంగా చూపిస్తుంది అలాగే దివ్యబుద్ధి ద్వారా కేవలం ఒకని స్మృతి యొక్క శుద్ధ సంకల్పంలో స్థితులవ్వడం ద్వారా మీ అందరికీ కూడా పరస్పర స్థితి లేదా పురుషార్థం యొక్క గతి విధులు స్పష్టంగా కనిపిస్తాయి. విజ్ఞానం కూడా ఎక్కడి నుండి వచ్చింది? శాంతిశక్తి ద్వారానే విజ్ఞానం వస్తుంది. శాంతి అనేది మీ యొక్క వాస్తవిక స్థితి మరియు సంపూర్ణ స్థితిని అర్థం చేసుకునేటందుకు ఇది ఒక సాధనం. ఎందుకంటే సూక్ష్మ శక్తిని తెలుసుకునేటందుకు

Created by Universal Document Converter

తమోగుణీబుద్ధి కలవారికి ఏదో ఒక స్థూలసాధనం కావాలి. ఏ శ్రేష్ట ఆత్మలో అయితే ఈ నాలుగు విశేషతలుంటాయో సంపూర్ణ శాతంలో అనగా సెంట్‌పెర్సంట్‌లో ఉంటుందో ప్రత్యక్ష రూపంలో ఉంటుందో అలాంటి ఆత్మకు సర్వసిద్ధుల యొక్క ప్రాప్తి కనిపించదా? ఈ సిద్ధి మీ వర్తమాన సమయం యొక్క పురుషార్థంలో కనిపిస్తుందా? కొంచెం శాతమే లోపం ఉన్నట్లు కనిపిస్తుందా లేక ఇప్పటికీ ఆ స్థితి దూరంగా ఉందా? దగ్గరగానే ఉన్నట్లు కనిపిస్తుందా. ఈనెల నలువైపులా ఉన్నవారి ఫలితం చాలాబాగుంది. ఇప్పుడిక ఏమి చేస్తారు? స్మృతియాత్రలో ఉండడం ద్వారా ఏదైనా కొత్తప్లాన్స్ ప్రాక్టికల్‌లోకి తీసుకువచ్చేటందుకు బయటకు వచ్చాయా? నలువైపులా సంఘటిత రూపంలో స్మృతిశక్తిని స్వయంలో నింపుకునేటందుకు పురుషార్థం చేశారు. అదేవిధంగా ఇప్పుడు రాబోయే రెండునెలలు విశేషంగా ధ్వనిని వ్యాపింపచేసి నలువైపులా బాబాని ప్రత్యక్షం చేసే నగాడా మోగించాలి. ఆ నగాధాల యొక్క ధ్వనిని విని నిద్రపోతున్న ఆత్మలు మేల్కొవాలి ఈ ధ్వని ఏమిటి? ఈ సమయం ఎలాంటి శ్రేష్ట కర్తవ్యం నడుస్తుంది ఇలా నలువైపులా ఉన్న ప్రతి ఒక్క ఆత్మయొక్క శ్రేష్ట భాగ్యాన్ని ఇప్పుడే తయారుచేయగలరు. అదేవిధంగా నలువైపులా భిన్న-భిన్న యుక్తుల ద్వారా, భిన్న-భిన్న కార్యక్రమాల ద్వారా బాబాని గ్రహించే విధంగా నగాధా మోగించండి. ఈ రెండునెలల్లో అందరూ ఈ విశేష కార్యంలో తమతమ విశేషతలను చూపించాలి. ఎలాగైతే స్మృతియాత్రలో ప్రతిఒక్కరు తమపురుషార్థాన్ని అనుసరించి పోటీలో ముందుకు వెళ్ళే పురుషార్థం చేశారో అలాగే ఇప్పుడు ఈ రెండునెలల్లో బాబాని ప్రత్యక్షం చేసేటందుకు కొత్త కొత్త ప్లాన్స్ ప్రత్యక్షంలో తీసుకువచ్చేటందుకు పోటీచేయండి. ఈ పోటీలో ఫస్ట్, సెకెండ్, థర్డ్ ప్రైజ్ తీసుకునేటందుకు ఎవరెవరు నిమిత్తమయ్యారో తరువాత చెబుతాను. చాలా మంచి అవకాశం. ఈ రెండునెలల్లో శివజయంతి పండుగ కూడా వస్తుంది కనుక ఇప్పుడు ఫలితం చూస్తాను. ఒకనెల అంతా యోగబలాన్ని ప్రాప్తింప చేసుకుని ఏమి అనుభవం చేసుకున్నారు? ఇప్పుడు యోగబలం ద్వారా ఆత్మలను మేల్కొలిపే కర్తవ్యం చేయండి మరియు రుజువు చూపించండి. ఎలాగైతే బాప్‌దాదా నుండి కూడా పురుషార్థానికి ప్రత్యక్ష ఫలం ప్రాప్తిస్తుందో అదేవిధంగా మీరు కూడా ఫలితంలో ప్రత్యక్షఫలాన్ని చూపించండి మరియు సర్వశక్తివంతుని పాలనకు ప్రత్యక్ష స్వరూపం చూపించండి. సాకార రూపం ద్వారా కూడా చాలా పాలన తీసుకున్నారు మరియు అవ్యక్త రూపం ద్వారా కూడా పాలనపొందారు. ఇప్పుడు ఇతరాత్మలకు జ్ఞానపాలనను ఇచ్చి వారిని కూడా బాబాకి సన్ముఖంగా మరియు బాబాకి సమీపంగా తీసుకురండి. డ్రామానుసారం ఇప్పుడు ఏదైతే సమయం నడుస్తుందో లేదా ఇప్పుడు ఏ సంవత్సరమైతే జరుగుతుందో ఈ సంవత్సరంలో చాలా గొప్పవిషయాలు చూస్తారు. దీనికోసం ప్రారంభంలో విశేష స్మృతిబలం నింపుకునే అవకాశం మీకు లభించింది. ఇప్పుడు చాలా త్వరలో అతిత్వరలో కొత్త కొత్త దృశ్యాలు, కొత్త కొత్త విషయాలు వింటారు మరియు చూస్తారు. దీనికొరకు అవ్యక్త స్థితిని మరియు అవ్యక్త మిలనాన్ని విశేషంగా అనుభవం చేసుకోవాలి. ఏ సమయంలో అయినా బాబా మిలనం ద్వారా బుద్ధిబలం ద్వారా మీ పురుషార్థ కార్యంలో లేదా విశ్వసేవా కార్యంలో సఫలతామూర్తులుగా తయారుకాగలరు. ఇప్పుడు అవ్యక్త మిలనాన్ని అనుభవం చేసుకున్నారా? ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో ఎలాంటి పరిస్థితుల్లో అయినా ఏ రూపంలోనైనా మిలనం చేసుకునే అనుభవం చేసుకున్నారా? ఇది అభ్యాసం అయిపోయిందా? కొంచెం అభ్యాసం చేసినప్పుడు దానిని ఇంకా పెంచుకోగలరు కదా? పద్ధతి అయితే అందరికీ వచ్చింది కదా? ఇది చాలా సహజపద్ధతి ఏదేశంలో ఏ రూపంలో కలుసుకోవాలని

Created by Universal Document Converter

అనుకుంటారో ఆ విధంగా మీ వేషాన్ని తయారుచేసుకోండి. మీ వేషాన్ని ఆవిధంగా తయారు చేసుకున్నట్లయితే ఆ వేషంలో ఆ దేశంలోకి చేరిపోగలరు, ఆ దేశవాసి అయిన బాబాని అనేక రూపాలతో మిలనం జరుపుకోగలరు. కేవలం ఆ దేశం సమానంగా మీ వేషాన్ని ధారణ చేయండి అంతే. అనగా స్థూల వేషము అనగా స్థూల శరీరం యొక్క స్మృతికి అతీతంగా, సూక్ష్మ శరీరం అనగా సూక్ష్మ దేశవాసిగా తయారవ్వండి. మీరు బహురూపి కాదా? ఈ వేషాన్ని ధారణ చేయడం రావడం లేదా? ఈనాటి ప్రపంచంలో ఎలాంటి కర్తవ్యమో అలాంటి వేషధారణ చేస్తారు. అదేవిధంగా మీరు కూడా బహురూపియేనా? ఏ సమయంలో ఏ కర్మ చేయాలనుకుంటే అలాంటి వేషాన్ని ధారణచేయలేరా? ఇప్పుడిప్పుడే సాకారీ, మరియు ఇప్పుడిప్పుడే ఆకారీ. ఎలాగైతే స్థూల వస్త్రాలను సహజంగా మార్చుకోగలరో అలాగే మీ బుద్ధి ద్వారా మీ సూక్ష్మ శరీరాన్ని ధారణ చేయలేరా? కేవలం బహురూపిగా అవ్వండి అప్పుడు సర్వ స్వరూపాల యొక్క సుఖాన్ని అనుభవం చేసుకోగలరు. చాలా సహజం. ఆ స్వరూపం అయితే మీదే కదా. ఎవరిదో నకిలీ రూపం ఏమీ ధారణచేయడం లేదు కదా? ఇతరుల దుస్తులైతే సరిగ్గా సరిపోవు కానీ మన దుస్తులైతే సహజంగా వేసుకోవచ్చు. అలాగే ఇది కూడా మీయొక్క రూపం. ఇది ధారణ చేయడం కూడా సహజమే కదా? డ్రామానుసారం ఈ విశేష అభ్యాసం కూడా ఏదో రహస్యం కారణంగా నిర్ణయించబడింది. ఏ రహస్యం నిండి ఉంది దీనిలో? మీకు తెలుస్తుందా ఆ రహస్యం ఏమిటో? మీరు చెప్పేవన్ని యదార్ధమైనవే ఎందుకంటే ఇది యదార్ధ స్థితిలో స్థితులై ఉన్నారు కదా, వ్యర్ధ స్థితి అయితే లేదు కదా? సమర్ధ శక్తి స్వరూపం యొక్క స్థితిలో ఉన్నారు కదా? ఇప్పుడు డ్రామా యొక్క రీళ్ళు త్వరత్వరగా పరివర్తన కానున్నవి. వర్తమానంలో ఏదైతే సమంయం నడుస్తుందో ఆ విషయాలన్నీ పరివర్తన కానున్నాయి. వ్యక్తం ద్వారా అవ్యక్త మిలనం ఇవన్నీ తీవ్ర పరివర్తన కానున్నాయి. అందువలన విశేష అవ్యక్తమిలనం యొక్క విశేష అనుభవం విశేష రూపంతో చేయించారు. ఇకముందు కూడా అవ్యక్త స్థితి ద్వారా అవ్యక్త మిలనం యొక్క విచిత్ర అనుభవాలు చాలా చేసుకుంటారు. ఈ సంవత్సరానికి అవ్యక్త మిలనం ద్వారా విశేష శక్తులను ప్రాప్తింపచేసుకునే వరదానం లభించి ఉంది. అందువలన ఈ నెల సమాప్తం అయిపోయింది కదా అని అనుకోకండి ఈ అభ్యాసాన్ని మరియు ఈ అనుభవాన్ని నిరంతరం ఇక ముమ్మందు పెంచుకుంటూ ఉండండి. అలాంటివారికి చాలా కొత్తకొత్త అనుభవాలు అవుతాయి. అర్ధమైందా!

**ఈవిధంగా సర్వగుణాల్లో, స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకునే వారికి, తమ సంకల్పం, వాణి మరియు కర్మద్వారా సర్వ విశేషతలను ప్రత్యక్షం చేసేవారికి, బాప్‌దాదా యొక్క దివ్యపాలనకి ప్రత్యక్ష ఫలం చూపించేవారికి, బాబాకి సదా స్నేహీ, సదా సహయోగి, సర్వశక్తుల్లో సమానంగా తయారయ్యేవారికి మరియు సర్వ సిద్ధులను ప్రాప్తింపచేసుకునే శ్రేష్ఠ ఆత్మలకు మరియు తీవ్ర పురుషార్థీ ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# పరివర్తన .... 11-4-73

ప్రత్యక్ష మూర్తిగా తయారుచేసేవారు, సర్వగుణ సంపన్న శివబాబా మాట్లాడుతున్నారు -

వర్తమాన సమయాన్ని పరివర్తనా సమయం అని అంటారు. ఈ సమయం అనుసారంగా ఎవరైతే నిమిత్తమై ఉన్నారో వారిలో కూడా ప్రతి సమయం తప్పక పరివర్తన జరుగుతూ ఉంది. అందువలనే వారి ఆధారంగా సమయం పరివర్తన అవుతుంది. సమయం అనేది పరివర్తనకు ఆధారం. అయితే పరివర్తన చేసేటందుకు నిమిత్తమైన ఆత్మలు కూడా స్వయంలో ప్రతి సమయం మనసా, వాచా, కర్మణా అన్ని రూపాల్లో పరివర్తన జరుగుతూ ఉందని అనుభవం చేసుకుంటున్నారా? దీనినే వృద్ధికళ యొక్క పరివర్తన అని అంటారు. పరివర్తన అనేది ద్వాపరయుగంలో కూడా జరుగుతుంది. కానీ అది పడిపోయే కళ యొక్క పరివర్తన. ఇప్పుడు సంగమయుగంలో వృద్ధికళ యొక్క పరివర్తన. కనుక సమయాన్ని అనుసరించి ఇది ఎలాగైతే వృద్ధికళ యొక్క పరివర్తన జరుగుతుందో అదేవిధంగా నిమిత్త ఆధారమూర్తుల్లో కూడా తప్పకుండా ఇలాగే పరివర్తన ఉంటుంది. పరివర్తన జరుగుతూ ఉందని అనుభవం చేసుకుంటున్నారా? అయితే పరివర్తన ఎంత వేగంతో జరుగుతుంది అనేది ఎప్పుడైనా పరిశీలించుకున్నారా? పరివర్తన అనేది ఒకవారంలో జరుగవచ్చు, ఒకరోజులో జరగొచ్చు మరియు ఒక గంటలో జరగవచ్చు. ఏది ఏమైనా కానీ మొత్తానికి పరివర్తన జరుగుతుంది కదా! కానీ ఇప్పటి సమయాన్ని అనుసరించి పరివర్తన యొక్క స్థితి ఏవిధంగా ఉండాలి అని అనుభవం చేసుకుంటున్నారు? ఎవరైతే ముఖ్యంగా నిమిత్తమైన మహావీరులున్నారో వారికి ఏ విషయాన్నయినా పరివర్తన చేసుకోవడంలో సమయం పట్టినట్లయితే అంతిమపరివర్తనలో కూడా తప్పక సమయం పడుతుంది. నిమిత్తమైన మహావీరులు ఎవరైతే ఉన్నారో వారు సమయానికి గడియారం లాంటివారు. గడియారం సమయాన్ని ఎలాగైతే స్పష్టంగా చూపిస్తుందో అదేవిధంగా నిమిత్తమైన మహావీరులు గడియారం లాంటివారు అయితే ఈ గడియారంలో సమయం సమీపంగా కనిపిస్తుందా లేక దూరంగా ఉందా? మీరే గడియారము మరియు మీరే సాక్షి అయి సమయం ఎంత అయ్యిందో పరిశీలన చేసేవారు. కనుక పరివర్తన యొక్క ప్రగతి తీవ్రంగా ఉందా? అంతిమ పరివర్తన దీని ద్వారానే సృష్టి యొక్క అంతిమ పరివర్తన జరుగుతుంది. ఇప్పుడైతే కొంచెం కొంచెం పరివర్తన అవుతున్నారు అందువలన సృష్టి యొక్క పరిస్థితుల్లో కూడా కొంచమే పరివర్తన జరుగుతుంది. కానీ అంతిమ సంపూర్ణ పరివర్తనకు గుర్తు ఏమిటి? ఆ గుర్తు ద్వారా తెలియాలి ఇది పరివర్తన యొక్క సంపూర్ణ స్థితి అని. ఇప్పుడు కూడా పరివర్తన యొక్క స్థితిని సంపూర్ణ పరివర్తన యొక్క గుర్తులను లేదా సంవత్సరాలను లెక్కించుకుంటూ ఉంటే ఇప్పుడు ఇంకా ఎంత సమయం ఉంది? పరివర్తన ఎలా ఉండాలంటే వీరు పూర్తిగా పరివర్తన అయిపోయారని అందరి నోటినుండి రావాలి. మీ యొక్క పరివర్తనా విషయాన్ని అడుగుతున్నారు పరివర్తన అనేది సదాకాలికంగా స్వతహా రూపంలో కనిపించాలి అది ఏవిధంగా అవుతుంది? ఇప్పుడు స్వతహారూపంలో లేదు ఇప్పుడు పురుషార్థంతో కొద్ది సమయానికి పరివర్తన యొక్క మెరుపు కనిపిస్తుంది కానీ స్వతహా రూపమనేది సదాకాలికంగా ఉంటుంది. కనుక ఇదే సంపూర్ణ పరివర్తనకు గుర్తు. ప్రతి ఒక్కరిలో ఏదోక బలహీనత యొక్క ముఖ్యసంస్కారం ఉంటుంది అది ఏమిటో ఎవరికి వారికి తెలుసు. ఎప్పుడూ కూడా కొన్ని స్థితుల్లో సంపూర్ణంగా పాస్ అవ్వలేరు. కొద్దిశాతంలోనే పాస్ అవుతారు. దీనికి కారణం ఏమిటి? ప్రతి విషయంలో ప్రతి ఒక్కరిలో విశేష

Created by Universal Document Converter

రూపంతో ఒక ముఖ్య సంస్కారం ఉంటుంది దానినే మీరు స్వభావము అని అంటుంటారు. ఆ స్వభావంలో మార్పురావాలి. మొదట్లో వీరిలో ఈ సంస్కారం ఉండేది, ఇప్పుడు లేదు అని అందరికీ మీలో పరివర్తన కనిపించాలి. పరస్పరంలో కూడా ఒకరికొకరు ముఖ్య బలహీన సంస్కారాల గురించి వర్ణించుకుంటూ ఉంటారు. వీరు పురుషార్థంలో చాలా మంచివారు కానీ ఈ సంస్కారం వీరికి సమయానుసారం ముందుకు వెళ్ళడంలో విఘ్నం వేస్తుందని అలాంటి ముఖ్య సంస్కారం ఎప్పటి వరకు పూర్తిగా పరివర్తన అవ్వదో అప్పటి వరకు సంపూర్ణ విశ్వ పరివర్తన జరుగదు. అన్నింటిలో సంపూర్ణ పరివర్తన అది మరో విషయం అదైతే నెంబర్‌వారీగా ఫలితంలో కనిపిస్తుంది కానీ పరివర్తనకు ముఖ్య ఆధారమూర్తులు ఎవరైతే ఉన్నారో వారిని మహావీర్ లేదా మహారథీ అంటారు. వారిలో ఈ పరివర్తన అవసరం. వీరిలో ఈ సంస్కారం మొదటి నుండి ఉంది అని ఎవరూ వారిగురించి వర్ణించకూడదు. ఇలా ఎవరూ వర్ణించకూడదు ఎవరికీ కనిపించకూడదు దీనినే సంపూర్ణ పరివర్తన అని అంటారు. కొంచెమైనా లేదా అంశమాత్రంగానైనా ఉంటే దానిని సంపూర్ణ పరివర్తన అనరు. మహారథీలను సాధారణ పరివర్తన గురించి అడుగుతారా? విశ్వపరివర్తనకు నిమిత్తమైనవారి పరివర్తన యొక్క స్థితి కూడా ఇతరుల కంటే ఉన్నతంగా ఉంటుంది. కనుక దీనిని పరిశీలించుకోండి. రాత్రికి పగలుకు ఉన్నంత తేడా కనిపించాలి. అదృష్ట సితారలు అని వీరిగురించే మహిమ ఉంది. జ్ఞాన సూర్యుడు, జ్ఞాన చంద్రుడు తమతమ స్థితుల్లో ఉన్నారు. కానీ సంపూర్ణ పరివర్తన ద్వారానే అదృష్ట సితారల యొక్క పేరు ప్రసిద్ధమవుతుంది. వర్తమాన సమయంలో సాకార రూపంలో అందరూ అనుసరించేది మిమ్మల్నే కదా? బుద్ధియోగం ద్వారా శక్తిని పొందడం, బుద్ధియోగం ద్వారా శ్రేష్టకర్మను అనుసరించడం దీనికొరకైతే తల్లి తండ్రి నిమిత్తమై ఉన్నారు కానీ సాకార రూపంలో ఇప్పుడు ఎవరిని అనుసరిస్తారు? ఎవరైతే నిమిత్తంగా ఉన్నారో వారిని. కనుక పరివర్తనకు ఒక ఉదాహరణగా తయారవ్వండి. సంవత్సరంలో ఒకటి రెండుసార్లయినా కానీ ఇలాంటి వారి సంఘటన జరగాలి. ఆ సంఘటనలో మీ వృద్ధికళ యొక్క పరివర్తన కనిపించాలి. గడిచిన సంవత్సరంలో స్నేహం, సంప్రదింపులు, సహయోగం వీటన్నింటిలో వృద్ధికళ యొక్క పరివర్తన ఉండాలి. పరివర్తన అయితే ఉంది కానీ ఇప్పుడు సంపూర్ణ పరివర్తన ప్రత్యక్ష రూపంలో కనిపించాలి. ఈ సంవత్సరంలో ఈ పరివర్తన విశేష రూపంలో జరగడం అవసరం.

ఇప్పుడు నెమ్మది నెమ్మదిగా ప్రత్యక్షత కోసం అమాయకంగా బాంబ్స్ వేయడం ప్రారంభించారు. ధర్మయుద్ధం అనే వేదికపైకి రావాలి. మీరు ఒక విషయంలో వారిని ఓడించగలరు అదేమిటంటే ధర్మము మరియు ధారణ; వారికి ప్రత్యక్షంగా లేవు. కానీ పరమాత్మ జ్ఞానానికి ప్రత్యక్ష రుజువుగా మీ జీవితం ఉంది. ఒకవైపు ధర్మయుద్ధం యొక్క వేదిక మరోవైపు ప్రత్యక్ష ధారణామూర్తియొక్క వేదిక. ఒకవేళ ఈ రెండింటి కలయిక లేకపోయినట్లయితే మీరు చేసిన ప్రత్యక్ష జీవితం యొక్క ప్రతిజ్ఞ ప్రత్యక్ష రూపంలో చూపించలేరు. ముందుకు వెళ్ళేకొలది ఈ విషయంపైన ధ్యాసపెట్టాల్సి ఉంటుంది. ప్రత్యక్షంలో జ్ఞానం అనగా ధారణామూర్తులుగా, జ్ఞానమూర్తులుగా, గుణమూర్తులుగా ఉండాలి. అనగా మీ మూర్తిద్వారా కూడా జ్ఞానము మరియు గుణాలు కనిపించాలి. చర్చించడం ద్వారా మీ మూర్తిని రుజువు చేయలేరు. మీ మూర్తి ద్వారా వారికి ఒక్కసెకెనులో శాంతిని అనుభవం చేయించవచ్చు. ఒకవైపు ఉపన్యాసం మరోవైపు ప్రత్యక్షమూర్తి కూడా ఉండాలి. అప్పుడు ధర్మయుద్ధంలో సఫలులు కాగలరు. అందువలన ఎలా


Created by Universal Document Converter

అయితే సేవకోసం కార్యక్రమం తయారుచేస్తారో దాంతోపాటు స్వయంకోసం కూడా స్వ ఉన్నతి కోసం కూడా కార్యక్రమం తయారుచేసుకోండి. ఇది కూడా అవసరం మీ పురుషార్థం యొక్క ఉన్నతి యొక్క, మీ పురుషార్థం యొక్క భిన్న భిన్న అనుభవాలను ఇచ్చిపుచ్చుకోవడం ద్వారా ఇలాంటి ప్రోగ్రాములు కూడా వెనువెంట చేసుకోవాలి. రెండింటి సమానత వెనువెంట ఉండాలి. మంచిది

## భక్తి మరియు భావనకు ఫలం ..... 13-4-73

**విశ్వకళ్యాణకారి, సర్వశక్తివంతుడు, వరదాత సర్వాత్మలపిత మరియు భావనకు ఫలమిచ్చే భగవంతుడు మాట్లాడుతున్నారు -**

ఏవిధంగా అయితే భక్తులకు భావనకు ఫలం ఇస్తారో అదేవిధంగా ఏ ఆత్మ అయినా కానీ భావనతో తపిస్తూ మీదగ్గరకు వచ్చి ప్రాణదానం చేయండి లేదా మా మనసుకు శాంతిని ఇవ్వండి అని అంటే మీరు వారి భావనకు ఫలం ఇవ్వగలరా? వారికి తమ పురుషార్థం ద్వారా ఏదైతే ప్రాప్తిస్తుందో అదైతే ప్రాప్తించింది. వారి పురుషార్థం మరియు వారి ఫలం. కానీ మీ దగ్గరకు వచ్చి ఎవరైనా నేను నిర్బలంగా ఉన్నాను, నాలో శక్తిలేదు అని అంటే అలాంటివారికి మీరు వారి భావనకు ఫలం ఇవ్వగలరా? (బాబా ద్వారా) బాబాని అయితే తరువాత తెలుసుకుంటారు మొదట మీరు వారికి ధైర్యం ఓదార్పు ఇచ్చినప్పుడు. మొదట వారి భావనకు ఫలం ప్రాప్తించినప్పుడు వారి బుద్ధియోగం మీ ఆజ్ఞానుసారం జోడించగలుగుతారు ఇలాంటి భావనగల భక్తులు అంతిమంలో చాలామంది వస్తారు. ఒకరు పురుషార్థం చేసి పదవి పొందేవారు. అలాంటి వారైతే వస్తూనే ఉంటారు. కానీ అంతిమంలో పురుషార్థం చేయడానికి సమయం ఉండదు మరియు ఆత్మల్లో శక్తి కూడా ఉండదు. అలాంటి ఆత్మలకు మీ సహయోగం ద్వారా మరియు మీ మహాదానం ద్వారా ఇచ్చేటటువంటి మీ కర్తవ్యం ఆధారంగా వారి భావనకు ఫలం ఇచ్చేటందుకు మీరు నిమిత్తం అవ్వాల్సి ఉంటుంది. వారైతే శక్తుల ద్వారా నాకు వరదానం లభించాలి అనే భావిస్తారు. దృష్టితో అద్భుతం చేయాలి అని మహిమ ఉంది కదా? ఎలా అయితే చాలా కాంతివంతమైన బల్బు ఉంటే, దాని స్విచ్ వేయగానే ఎక్కడ ఆ కాంతి పడుతుందో ఆ స్థానంలో కీటాణువులన్నీ ఒక్క సెకెనులో వెంటనే భస్మం అయిపోతాయి. అదేవిధంగా ఎప్పుడైతే ఆత్మలైన మీరు మీ సంపూర్ణ శక్తిశాలి స్థితిలో ఉంటారో అప్పుడు ఎవరైనా వస్తే ఒక్కసెకెనులో స్విచ్ వేసినట్టు మీరు వారి గురించి శుభ సంకల్పం చేయగానే ఈ ఆత్మకు కల్యాణం జరగాలనే శుభభావన పెట్టుకోవాలి. ఈ సంకల్పం అనే స్విచ్ వేయగానే అనగా సంకల్పం రచించగానే వెంటనే వారి భావన పూర్తి అయిపోతుంది, వారు ముగ్ధులైపోతారు. ఎందుకంటే చివరలో వచ్చే ఆత్మలు కొంచెంలోనే ఎక్కువ రాజీ అయిపోతారు. సర్వ ప్రాప్తులు లభించినట్టుగా భావిస్తారు. ఎందుకంటే వారి పాత్రే అలాంటిది. వారికి కొంచెం దొరికినా కానీ వారిలెక్కను అనుసరించి అదే ఎక్కువగా అనిపిస్తుంది. ఈవిధంగా సర్వాత్మలకు వారి భావనకు ఫలం ప్రాప్తించాలి. ఎవరు కూడా వంచితులుగా ఉండకూడదు దీనికోసం అంత శక్తిశాలి స్థితి అనగా సర్వశక్తులను ఇప్పటి నుండే మీలో జమచేసుకోండి. అప్పుడే మీరు జమా చేసుకున్న శక్తులతో కొందరికి ఇముడ్చుకునే శక్తిని మరియు కొందరికి సహనశక్తిని ...ఇలా

Created by Universal Document Converter

ఎవరికి ఏది కావాలంటే అది మీరు ఇవ్వగలరు. వైద్యుని దగ్గరకు వెళ్ళినప్పుడు ఎలాంటి రోగియో వారి అనుసారంగా మందు యొక్క మోతాదులు ఇస్తారు మరియు ఆరోగ్యంగా తయారుచేస్తారు అదేవిధంగా మీరు కూడా సర్వశక్తులను మీ దగ్గర జమచేసుకునేటందుకు ఇప్పటి నుండి పురుషార్థం చేయాలి. ఎందుకంటే ఎవరైతే విశ్వమహారాజుగా అయ్యేవారుంటారో వారి పురుషార్థం కేవలం స్వయంకోసమే ఉండదు మీ జీవితంలో వచ్చే విఘ్నాలను, పరీక్షలను దాటటం అనేది చాలా సాధారణవిషయం కానీ ఎవరైతే విశ్వమహారాజుగా అయ్యేవారున్నారో వారిదగ్గర ఇప్పటి నుండే స్టాకు నిండుగా ఉండాలి. విశ్వం కోసం ఉపయోగించగలిగి ఉండాలి. ఇక్కడ కూడా ఎవరైతే విశేష ఆత్మలు నిమిత్తమై ఉన్నారో వారిలో కూడా సర్వశక్తుల యొక్క స్టాకు లోపల అనుభవం అవుతూ ఉండాలి. అప్పుడే సంపూర్ణ స్థితి లేదా ప్రత్యక్షత యొక్క సమయం సమీపంగా ఉన్నట్లు భావించండి. ఆ సమయంలో ఇక ఏ స్మృతి ఉండదు. ఇతరుల కోసమే ప్రతి సెకెండు ప్రతి సంకల్పం ఉంటుంది.

ఇప్పుడైతే మీ పురుషార్థం కోసం లేదా మీ తనువు కోసం సమయం ఇవ్వాల్సి ఉంటుంది. శక్తి కూడా ఇవ్వాల్సి ఉంటుంది. మీ పురుషార్థం కోసం మనసును కూడా పెట్టాల్సి ఉంటుంది ఆ తరువాత ఈ స్థితి సమాప్తం అయిపోతుంది. ఈ పురుషార్థం మారిపోయి మీకు ఎలా అనుభవం అవుతుందంటే ఒక్క సెకెండు లేక ఒక్క సంకల్పం మీకోసం కాకుండా విశ్వకళ్యాణం కోసం ఉపయోగించాల్సి ఉంటుంది. ఇలాంటి స్థితిని సంపూర్ణము అనగా సంపన్నము అని అంటారు. సంపన్నంగా కాకపోతే సంపూర్ణులుగా కానట్లే. ఎందుకంటే సంపన్న స్థితియే సంపూర్ణ స్థితి.

ఈవిధంగా మీ పురుషార్థాన్ని మరింత లోతుగా చేసుకుంటూ వెళ్ళాలి. విశేషాత్మల పురుషార్థం కూడా తప్పకుండా చాలా అతీతంగా ఉంటుంది. మరైతే పురుషార్థంలో ఇలాంటి పరివర్తన అనుభవం అవుతుందా? ఇప్పుడైతే దాత యొక్క పిల్లలు దాత యొక్క స్థితికి రావాల్సి ఉంటుంది ఇవ్వడమే వారికొరకు తీసుకోవడం అవుతుంది. ఇప్పుడు సమయం యొక్క సమీపతతో పాటు సంపన్న స్థితి కూడా కావాలి. ఆత్మలైన మీయొక్క సంపన్న స్థితియే సంపూర్ణతను సమీపంగా తీసుకువస్తుంది. మీరు ఇప్పుడు స్వయాన్ని పరిశీలించుకోవాలి. ఎలాగైతే మొదట్లో మీ పురుషార్థంలో సమయం వెళ్ళిపోయేది లేక ఇప్పుడు రోజురోజుకు ఇతరుల కోసం ఎక్కువ వెళ్తుంది కదా? మీ దేహాభిమానం కూడా స్వతహాగానే డ్రామానుసారం సమాప్తం అయిపోతుంది. పరిస్థితులు కారణంగా కూడా ఈవిధంగా జరుగుతుంది. దాని ద్వారా స్వతహాగానే ఆత్మాభిమానిగా అయిపోతారు. కార్యంలో ఉపయోగించడం అంటే ఆత్మాభిమానిగా అవ్వడం. ఆత్మాభిమానిగా కాకుండా కార్యం సఫలం అవ్వదు. కనుక నిరంతరం ఆత్మాభిమానిగా ఉండే స్థితి స్వతహాగా అయిపోతుంది. విశ్వకళ్యాణకారిగా అయ్యారా లేక ఆత్మ కళ్యాణకారిగా అయ్యారా? మీ లెక్కలఖాతా చూసుకోవడంలో బిజీగా ఉన్నారా లేక విశ్వం యొక్క సర్వాత్మల యొక్క కర్మబంధనాలు లేదా కర్మల ఖాతాలను పూర్తి చేయడంలో బిజీగా ఉన్నారా? దేంట్లో బిజీగా ఉన్నారు? లక్ష్యం పెట్టుకున్నారు సదా విశ్వకళ్యాణం కోసం తనువు, మనసు, ధనాలు అన్నీ ఉపయోగించండి.

**ఒక్కసెకెను కూడా మరియు ఒక్క సంకల్పం కూడా మీకోసం వ్యర్థంగా వెళ్ళకూడదు. విశ్వకళ్యాణార్థం ఉండాలి. ఇలాంటి స్థితిని సంపూర్ణం అనగా సంపన్నం అని అంటారు.**

Created by Universal Document Converter

# సంఘటనా శక్తి ఒకే సంకల్పం .....14-4-73

సర్వ శ్రేష్టమతాన్ని ఇచ్చేవారు, సదా పొరపాటు చేయనివారిగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -

అందరూ ఏ సంకల్పంతో కూర్చున్నారు? అందరి సంకల్పం ఒకటే కదా? ఏవిధంగా అయితే ఇప్పుడు అందరికీ ఒకే సంకల్పం నడుస్తూ ఉందో అదేవిధంగా అందరూ ఒకే సంలగ్నతలో అనగా బాబాని కలుసుకోవాలి మరియు అశరీరిగా తయారవ్వాలనే శుద్ధ సంకల్పంలో స్థితులవ్వండి. సంఘటిత రూపంలో అందరూ ఈ ఒకే శుద్ధ సంకల్పం ఏమి చేయగలరు? ఎవరికీ కూడా మరే ఇతర సంకల్పం రాకూడదు అందరూ ఏకీరస స్థితిలో స్థితులవ్వాలి ఇప్పుడు చెప్పండి ఆ ఒక్క సెకెను ఒక్క అందరి శుద్ధ సంకల్పం యొక్క శక్తి ఏ అద్భుతం చేస్తుంది? ఈవిధంగా సంఘటిత రూపంలో ఒకే శుద్ధ సంకల్పం అనగా ఏకీరస స్థితిని తయారుచేసుకునే అభ్యాసం చేయాలి అప్పుడే విశ్వంలో శక్తిసేనయొక్క పేరు ప్రసిద్ధి అవుతుంది. ఏవిధంగా అయితే స్థూల సైనికులు యుద్ధ మైదానానికి వెళ్ళినప్పుడు ఒకే ఆర్డర్‌తో ఒకే సమయంలో నలువైపులా కాల్చటం ప్రారంభిస్తారు. ఒకవేళ ఒకే సమయంలో ఒకే ఆర్డర్‌తో నలువైపులా ముట్టడించకపోతే వారు విజయీగా కాలేరు అదేవిధంగా ఆత్మికసేన సంఘటిత రూపంలో ఒకేసైగతో మరియు ఒకే సెకెనులో అందరూ ఏకీరస స్థితిలో స్థితులైపోతే విజయం యొక్క నగాడా మ్రోగుతుంది. సంఘటిత రూపంలో అందరికీ ఒకే సంకల్పం మరియు ఒకే శక్తిశాలి స్థితి యొక్క అనుభవం అవుతుందా లేక కొందరు తమను తాము స్థితులు చేసుకోవడంలో నిమగ్నమై ఉన్నారా? కొందరు స్థితిలో స్థితులవుతున్నారు మరికొందరు విఘ్నాలను వినాశనం చేసుకోవడంలోనే నిమగ్నమై ఉన్నారు అలా ఉన్నారా? ఇలాంటి సంఘటన యొక్క ఫలితంలో విజయీ నగాధా మ్రోగుతుందా? విజయీ నగాధా ఎప్పుడు మ్రోగుతుందంటే ఎప్పుడైతే అందరియొక్క అన్ని సంకల్పాలు ఒకే సంకల్పంలో కలిసిపోతాయో అప్పుడే మ్రోగుతుంది. ఇలాంటి స్థితి ఉందా? కొద్ది మంది విశేష ఆత్మల యొక్క ఏకీరస స్థితి అనే వేలుతో కలియుగీ పర్వతం లేవనెత్తబడుతుందా? చిత్రంలో అందరివ్రేలుని చూపించారు దాని అర్ధం కూడా ఇదే. సంఘటిత రూపంలో ఒకే సంకల్పం ఒకే మతం మరియు ఏకీరస స్థితికి గుర్తు. ఈరోజు బాప్‌దాదా పిల్లలను అడుగుతున్నారు ఈ కలియుగీ పర్వతాన్ని ఎప్పుడు లేవనెత్తుతారు మరియు ఎలా లేవనెత్తుతారు? ఇదైతే చెప్పాను కానీ ఎప్పుడు లేవనెత్తుతారు ( మీరు ఆజ్ఞాపించినప్పుడు) ఏకీరస స్థితిలో ఎవరెడీగా ఉన్నారా, ఏమి ఆర్డర్ లభిస్తుంది. అందరూ ఒక్కసెకెనులో ఏకీరస స్థితిలో స్థితులవ్వండి ఇదే ఆజ్ఞ లభిస్తుంది. ఈ ఆజ్ఞను ప్రత్యక్షంలో తీసుకువచ్చేటందుకు ఎవరెడీగా ఉన్నారా, ఆ ఒక్కసెకెను సదాకాలిక సెకెను అవుతుంది. ఒక్కసెకెను స్థిరమై మరలా కిందికి వచ్చేయకండి. ఎలాగైతే అజ్ఞాని ఆత్మలకు జ్ఞానమనే వెలుగు ఇచ్చేటందుకు సదా శుభభావన లేదా కళ్యాణకారీ భావన పెట్టుకుని ప్రయత్నిస్తుంటారో అదేవిధంగా మీ యొక్క ఈ దైవీ సంఘటనను కూడా ఏకీరస స్థితిలో స్థితులు చేసేటందుకు సంఘటనా శక్తిని పెంచుకునేటందుకు ఒకరికొకరు భిన్నభిన్న రూపాల్లో ప్రయత్నిస్తున్నారా? ఎవరికైనా కానీ ఈ దైవీ సంఘటన యొక్క మూర్తిలో ఏకీరస స్థితి యొక్క ప్రత్యక్షరూపం సాక్షాత్కారం అవ్వాలి. ఇలాంటి ప్లాన్స్ కూడా ఏమైనా తయారుచేస్తున్నారా? ఎప్పటివరకైతే ఈ దైవీ సంఘటన యొక్క ఏకీరస స్థితి ప్రఖ్యాతి అవ్వదో అప్పటి వరకు బాప్‌దాదా యొక్క ప్రత్యక్షత సమీపంగా రాదు.


Created by Universal Document Converter

ఇటువంటి ఎవరెడీయేనా? విశ్వమహారాజుగా అవ్వాలి అంతేకాని వ్యక్తిగత రాజుగా కాదు కదా. ఇదే లక్ష్యం పెట్టుకున్నారు కదా కనుక ఇప్పటి నుండి లక్షణాలు ధారణ చేయడం ద్వారా లక్ష్యాన్ని ప్రాప్తింపచేసుకోగలరు. కేవలం స్వయాన్ని ఏకీరసంగా తయారుచేసుకోవడం కాదు. సంఘటన అంతటినీ ఏకీరస స్థితిలో స్థితులు చేసేటందుకు సహయోగి అవ్వాలి. ఇది ప్రతి ఒక్క బ్రాహ్మణాత్మ యొక్క బాధ్యత. నేను సరిగానే ఉన్నానని దీంట్లో సంతోషపడిపోకండి. సంఘటనలో లేదా మాలలో ఒక్క మణి అయినా వేరేరకంగా ఉంటే మాల అందంగా ఉండదు. అదేవిధంగా సంఘటనా శక్తియే పరమాత్మ జ్ఞానం యొక్క విశేషత. ఉత్తముల జ్ఞానము మరియు పరమాత్మజ్ఞానము రెండింటిలో తేడా ఇదే. అక్కడ సంఘటనా శక్తి ఉండదు. ఇక్కడ సంఘటనా శక్తి ఉంటుంది - పరమాత్మ జ్ఞానం యొక్క విశేషత ఇదే. దీని ద్వారానే విశ్వంలో కల్పమంతటిలో ఆ సమయం గురించి మహిమ చేయబడింది. ఒకే ధర్మం ఒకే రాజ్యం ఒకే మతం వీటి యొక్క స్థాపన ఎక్కడజరుగుతుంది? బ్రాహ్మణ సంఘటన యొక్క విశేషతయే దేవతా రూపంలో ప్రత్యక్షంలో నడుస్తుంది. అందువలన బాబా అడుగుతున్నారు ఈ విశేషత ద్వారా అద్భుతం జరుగనున్నది, పేరు ప్రసిద్ధం కానున్నది, ప్రత్యక్షత కానున్నది అసాధారణ అలౌకిక రూపం ప్రత్యక్షత కానున్నది. అది ఇప్పుడు ప్రత్యక్షం అయిందా, ఈ విశేషతలో ఎవరెడీగా ఉన్నారా, సంఘటిత రూపంలో ఎవరెడీ యేనా? కల్పపూర్వ ఫలితం అయితే నిశ్చితం కానీ ఇప్పుడు పరదాని తొలగించండి ప్రేయసీలందరూ పరదాలోపల ఉన్నారు. ఇప్పుడు మీ నిశ్చయాన్ని సాకార రూపంలోకి తీసుకురండి అక్కడక్కడ సాకార రూపం ఆకారంలోకి వెళ్ళిపోతుంది. దీనిని సాకార రూపంలోకి తీసుకురండి అంటే సంపూర్ణ స్థితిని ప్రత్యక్షం చేయండి. ఆ రోజు చెప్పాను కదా - పరిరవ్తన అందరిలో వచ్చింది కానీ ఇప్పుడు సంపూర్ణ పరివర్తనను ప్రత్యక్షం చేయండి. మీ గురించి మీరు వర్ణించేటప్పుడు కూడా ఇదే చెబుతున్నారు. చాలా పరివర్తన అయ్యాము అయినా కానీ.. ఈ అయినా కానీ అని ఎందుకు వస్తుంది. ఈ మాట కూడా సమాప్తం అయిపోవాలి ప్రతి ఒక్కరిలో ఏదైతే ముఖ్య సంస్కారం ఉంటుందో దానిని మీరు స్వభావం అని అంటుటారు ఆ ముఖ్య సంస్కారం అంశమాత్రంగా కూడా ఉండకూడదు. ఇప్పుడైతే మిమ్మల్ని మీరు తప్పించుకుంటున్నారు, ఏమీ పరవాలేదు అంటున్నారు నా భావం ఇదికాదు, నా స్వభావమే అంత, నా సంస్కారమే అంత అంటున్నారు. ఇది సంపూర్ణ స్వభావమా? ప్రతి ఒక్కరికి ఏదైతే తమ ముఖ్య సంస్కారం ఉంటుందో అదే ఆది సంస్కారం. దానిని కూడా ఎప్పుడైతే పరివర్తనలోకి తీసుకువస్తారో అప్పుడే సంపూర్ణంగా తయారవుతారు. చిన్న చిన్న పొరపాట్లను పరివర్తన చేసుకోవడం సహజం కానీ ఇప్పుడు అంతిమ పురుషార్థం ఏమిటంటే మీలో ఉన్న ముఖ్యసంస్కారాలను పరివర్తన చేసుకోవాలి. అప్పుడే సంఘటిత రూపంలో ఏకీరస స్థితి తయారవుతుంది. ఇప్పుడు అర్థమైందా. ఇది చేయడం సహజమే కదా? అనుసరించడం ఎప్పుడూ సహజంగా ఉంటుంది. మీమీ ముఖ్యసంస్కారాలు ఏవైతే ఉంటాయో వాటిని తొలగించుకుని బాప్‌దాదా యొక్క సంస్కారాలను అనుసరించడం సహజమా లేక కష్టమా? దీనిలో అనుసరించడం అనేది కూడా నిజమైనదిగానే ఉంటుంది. అందరూ సంస్కారాల్లో బాప్‌దాదాతో సమానులేనా, ఒక్కొక్కరు బాప్‌దాదా సమానంగా అయిపోతే ఒక్కొక్కరిలో బాప్‌దాదా యొక్క సంస్కారాలు కనిపిస్తాయి అప్పుడు ఎవరి ప్రత్యక్షత జరుగుతుంది బాప్‌దాదా యొక్క ప్రత్యక్షత జరుగుతుంది. భక్తిమార్గంలో చెబుతారు కదా ఎక్కడ చూసినా నువ్వే నువ్వు. కానీ ఇక్కడ ప్రత్యక్షంలో అలా కనిపించాలి. ఎవరిని చూసినా కానీ వారిలో బాప్‌దాదా యొక్క సంస్కారాలు


Created by Universal Document Converter

ప్రత్యక్షంలో కనిపించాలి. ఇది కష్టమా... కష్టమని ఎప్పుడనిపిస్తుందంటే అనుసరించడానికి బదులు మీ బుద్ధిని ఉపయోగించినప్పుడు మీ సంకల్పాల జాలంలో మీరే చిక్కుకుపోతున్నారు. కానీ ఎలా బయటపడాలి అని అడుగుతున్నారు. బయటపడే పురుషార్థం కూడా ఎప్పుడు చేస్తున్నారంటే పూర్తిగా దాంట్లో చిక్కుకుపోయిన తరువాత అప్పుడు సమయం కూడా పడుతుంది మరియు శక్తి కూడా పడుతుంది. ఒకవేళ బాబాని అనుసరించుకుంటే వెళ్తే ఈ సమయం, శక్తి రెండూ వ్యర్థం అవ్వవు కదా, జమ అవుతాయి. కష్టాన్ని సహజంగా చేసుకునేటందుకు అంతిమ పురుషార్థంలో సఫలత పొందేటందుకు ఏ పాఠాన్ని పక్కా చేసుకోవాలి. ఫాలో ఫాదర్. ఇది మొదటి పాఠం. ఈ మొదటిపాఠం అంతిమ స్థితిని తీసుకువస్తుంది. అందువలన ఈ పాఠాన్ని పక్కా చేసుకోండి. దీనిని మర్చిపోకండి. సదాకాలికంగా మరిచిపోనివారిగా ఏకీరసంగా తయారయిపోతారు. మంచిది.

**ఈవిధంగా తీవ్ర పురుషార్థి, సదా ఏకీరస, ఏకీమత మరియు ఒకని సంలగ్నతలో ఉండే శ్రేష్ఠాత్మలకు నమస్తే.**

## ప్రత్యక్షత కొరకు పురుషార్థం 19-4-73

**నికృష్టుల నుండి శ్రేష్ఠంగా లేదా భాగ్యహీనుల నుండి భాగ్యవంతులుగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -**

మిమ్మల్ని మీరు బాప్‌దాదాకి సమీపంగా ఉండే పదమాపద భాగ్యశాలీగా శ్రేష్ఠ ఆత్మలుగా భావిస్తున్నారా? ఎవరు ఎవరికి సమీపంగా ఉంటారో వారిలో సమీపంగా ఉన్నవారి యొక్క గుణాలు స్వతహాగా మరియు సహజంగానే వచ్చేస్తాయి. అందువలనే సాంగత్యం యొక్క రంగు తప్పకుండా అంటుతుందని అంటారు. ఆత్మలైన మీరు సదా బాప్‌దాదాకి సమీపంగా అనగా శ్రేష్ఠ సాంగత్యంలో ఉంటున్నారు. కనుక మీ గుణాలు సంస్కారాలు తప్పకుండా బాప్‌దాదా సమానంగానే ఉండి ఉండాలి. నిరంతరం శ్రేష్ఠ సాంగత్యంలో ఉండే పిల్లలైన మీలో సదా ఆ ఆత్మిక రంగు అంటి ఉన్నట్టు అనుభవం చేసుకుంటున్నారా? పిల్లలైన మీరు స్వయాన్ని ప్రతి సమయం ఆత్మిక రంగులో రంగరించబడిన ఆత్మలుగా భావిస్తున్నారా? స్థూల రంగు ఎలాగైతే స్పష్టంగా కనిపిస్తుందో అదేవిధంగా చెడుసాంగత్యంలో ఉండే ఆత్మల యొక్క మాయారంగు కూడా దాగి ఉండదు. చెప్పండి కనిపిస్తుంది కదా? తలలు ఊపుతూ అందరూ అవును అని జవాబిచ్చారు. అదేవిధంగా శ్రేష్ఠ సాంగత్యంలో ఉండేవారి ఆత్మికరంగు కూడా అందరికీ కనిపించాలి. వారిని ఎవరు చూపినప్పటికీ వీరు ఆత్మిక రంగులో రంగరించబడి ఉన్నారని అర్థమవ్వాలి. ఈవిధంగా మీ ద్వారా అందరికీ అర్థమవుతుందా లేక ఇప్పటికీ గుప్తంగా ఉన్నారా? ఈ ఆత్మికరంగు గుప్తంగానే ఉండిపోవాలా? ఎప్పుడు ప్రత్యక్షం అవ్వాలి? అంతిమంలో ప్రత్యక్షం అవుతారా? ఆ తారీఖు ఏమిటి? అంతిమ తారీఖు అనేది అందరి ప్రత్యక్షతపై ఆధారపడి ఉంది. డ్రామా ప్లాను అనుసారంగా శ్రేష్ఠ ఆత్మలైన మీకు పశ్చాత్తాపంతో కూడా సంబంధం ఉంది. ఎప్పటి వరకు పశ్చాత్తాప పడరో అప్పటి వరకు ముక్తిధామానికి వెళ్లే వారసత్వం పొందలేరు. అందువలన ఎవరైతే నిమిత్తమై ఉన్నారో వారినే అడగాలి కదా? నిమిత్తులు ఎవరు? మీరందరూ


Created by Universal Document Converter

కదా? ఇప్పుడు మీ ఎదురుగానే మీ సంపూర్ణ స్థితి ప్రత్యక్షం కాకపోతే ఇతరుల ముందు ఏవిధంగా ప్రత్యక్షం అవుతుంది? మీ సంపూర్ణ స్థితి మీకు శ్రేష్ఠంగా కనిపిస్తుందా అలాంటివారు చేయి ఎత్తండి. వాస్తవానికి సంపూర్ణ స్థితి అంటే ఏమిటో జ్ఞానం అయితే అందరికీ ఉంది. కానీ స్వయాన్ని ఏవిధంగా భావిస్తున్నారు. సమీపంగా ఉంటారు కనుక సమానంగా అవుతారు కదా మరి మీ సంపూర్ణ స్థితి కనిపిస్తుందా? నేనెవరు అనే చిక్కు ప్రశ్నకు సమాధానం దొరకలేదా? కల్ప పూర్వం నేనెవరు మీ సంపూర్ణ స్థితిని మీరు మరిచిపోయారా? ఇతరులకైతే ఐదువేల సంవత్సరాలు అనే విషయాన్ని మొదట స్మృతి ఇప్పిస్తారు. మొట్టమొదటిసారిగా ఎవరైనా వస్తే ఇంతకుముందు మీరెప్పుడైనా కలిసారా అని అడుగుతారు కదా మీరు అంటే ఇతరులకు కల్పపూర్వ విషయాన్ని జ్ఞాపకం చేయిస్తున్నారు అలా జ్ఞాపకం చేయించే మీకు మీ యొక్క కల్ప పూర్వపు స్థితి గుర్తుండే ఉంటుంది కదా! దర్పణం స్పష్టంగా లేదా? ఎప్పుడైతే దర్పణం స్పష్టంగా మరియు శక్తివంతంగా ఉంటుందో అప్పుడు ఎవరు ఎలాంటివారో అలాగే కనిపిస్తారు. విశేష ఆత్మలు మరియు సర్వ శ్రేష్ఠాత్మలైన మీరు మీ శ్రేష్ఠ స్థితినిచూసుకోలేరా? వినాశనం జరగడంలో ఎంత వరకు ఆలశ్యం జరుగుతుందంటే ఎప్పటి వరకైతే నిమిత్త ఆత్మలైన మీరు మీ యొక్క సంపూర్ణ స్థితిని స్పష్టంగా సాక్షాత్కారం చేసుకోవాలి అంతవరకే వినాశనం ఆగి ఉంటుంది. ఇప్పుడు చెప్పండి వినాశనానికి ఎంత సమయం ఉంది త్వరలో జరుగుతుందా ఆలశ్యముందా? ఈరోజు సద్గురువారం కదా? కనుక ఈరోజు వతనంలో ఆత్మిక సంభాషణ జరుగుతుంది. ఏ ఆత్మిక సంభాషణ? వర్తమాన స్థితి ఎంతవరకు నెంబర్‌వారీగా పురుషార్థానికి నడుస్తుందని దీంట్లో ఏమి ఫలితం వచ్చింది. మొదటి ప్రశ్న యొక్క ఫలితంలో 50 శాతం కంటే ఎక్కువ మంది లేరు. ఆ మొదటి ప్రశ్న ఏమిటి? ఈ సంవత్సరం యొక్క గొప్పతనం ఏదైతే చెప్పారో, ఈ సంవత్సరం విశేష రూపంలో స్మృతియాత్రలో ఉండాలి లేదా అవ్యక్త స్తితిలో స్థితులై వరదానాన్ని పొందాలి అని ఏదైతే డైరెక్షన్ ఇచ్చారో ఆ డైరెక్షన్ అనుసారంగా ఈ సంవత్సరం మొదట్లో ఏదైతే ధ్యాస మరియు స్థితి ఉందో అది ఇప్పుడు ఉందా? అవ్యక్త వాతావరణాన్ని అవ్యక్త అనుభవాన్ని మొదట్లో చేసుకున్నారు ఆ ఆత్మిక స్థితి ఇప్పుడు కూడా ఉందా? స్థితిలో లేదా అనుభవంలో ఇప్పుడు తేడా ఉందా అన్ని సేవాకేంద్రాల యొక్క ఆకర్షణీయమైన వాతావరణం మిమ్మల్ని అందరినీ కూడా ఆకర్షితం చేసిందో అలాంటి వాతావరణాన్ని సేవచేస్తూ కూడా తయారుచేయలేరా? ఈ ప్రశ్నకు ఫలితం చెప్పాను. దీంట్లో 50 శాతం ఫలితం కూడా లేదు. ఇక రెండో ప్రశ్నలో ఫలితం 60 శాతం ఉంది. ఆ ప్రశ్న ఏమిటి? సేవ యొక్క ఫలితం లేదా ఉత్సాహ ఉల్లాసాల్లో ఫలితం చాలా బాగుంది. కానీ సమానత ఎంత వరకు ఉంది సమానతను సరిచేసుకుంటే చాలా త్వరగా మాస్టర్ సఫలతామూర్తులై మీ ప్రజలకు మరియు భక్తులకు దయ చూపించి ఈ దు:ఖ ప్రపంచం నుండి దాటించగలరు. ఇప్పుడు భక్తుల యొక్క పిలుపు స్పష్టంగా మరియు సమీపంగా వినిపించడం లేదు. ఎందుకంటే మీ స్థితియే మీకు స్పష్టంగా లేదు. ఇది రెండవ ప్రశ్న యొక్క ఫలితం. ఇక మూడవ ప్రశ్న సంబంధ సంప్రదింపుల్లో మీతో మీరు లేక ఇతరాత్మలతో ఎంతవరకు సంతుష్టంగా ఉన్నారు సేవలో అయినా లేదా ప్రవృత్తిలో అయినా సేవాకేంద్రం కూడా ప్రవృత్తి యే కదా? ఇలా ప్రవృత్తిలో లేదా సేవలో సంతుష్టత ఎంతవరకు వచ్చింది? దీంట్లో చాలా తక్కువ మంది పాసయ్యారు. ఎక్కువ మంది సగం సగం ఉన్నారు. ఇప్పుడే ఉంటున్నారు ఇప్పుడే ఉండడం లేదు. ఈరోజు ఉంటుంది రేపు ఉ ండడం లేదు. దీనినే 50-50 (సగం సగం) అంటారు. ఈ మూడు ప్రశ్నల ఆధారంగా జరుగుతున్న

Created by Universal Document Converter

ఈ సంవత్సరం యొక్క ఫలితం స్పష్టమైంది కదా? ఈ సంవత్సరంలో విశేష వరదానం తీసుకోగలరు అని చెప్పాను కదా. కానీ ఒక్క నెల మాత్రమే వరదాని మాసంగా భావించి ధ్యాసపెట్టారు. నెమ్మదినెమ్మదిగా సమయానుసారం ఇప్పుడు వరదాని సంవత్సరమని మరిచిపోతూ వచ్చారు. అందువలన ఈ వరదాని సంవత్సరంలో వరదానం తీసుకోవాలని ఎంతగా స్మృతిలో ఉంటారో అంత సహజంగా వరదానాన్ని కూడా పొందగలరు ఒకవేళ మరిచిపోయినట్లయితే విస్మృతిలోకి వచ్చినట్లయితే చాలా విఘ్నాలను కూడా ఎదుర్కోవలసి ఉంటుంది. అందువలన నలువైపులా ఉన్న బ్రాహ్మణ పరివారం యొక్క ఆత్మలందరూ అన్ని రకాల విఘ్నాలను తొలగించుకునేటందుకు ఎలాగైతే మొదటినెలలో స్మృతి యొక్క లేదా సంలగ్నత యొక్క అగ్నిని ప్రజ్వలింప చేసుకున్నారో అలాగే ఇప్పుడు కూడా అలాంటి అవ్యక్త వాతావరణాన్ని తయారుచేయండి. ఒకవైపు -వరదానం, రెండవ వైపు - విఘ్నం. రెండింటికీ ఒకదానితో ఒకటి సంబంధం ఉంది. కేవలం మీకోసం మీరు విఘ్న వినాశకులుగా అవ్వడం కాదు. మీ బ్రాహ్మణ కులం యొక్క, సర్వాత్మల యొక్క విఘ్నాలను వినాశనం చేసేటందుకు సహయోగులుగా అవ్వండి. ఈ వేగాన్ని ఇప్పుడు పెంచండి. నడుస్తూ.. నడుస్తూ.. మధ్యమధ్యలో వేగాన్ని తగ్గించేస్తున్నారు. అందువలన ప్రత్యక్షత జరగడంలో కూడా డ్రామాలో ఇంత ఆలస్యం జరుగుతూ ఉంది. మీరు ఇలా చేసినప్పుడే స్వయాన్ని కూడా ప్రత్యక్షం చేసుకోగలరు. స్వయంలో సర్వశక్తివంతుని యొక్క ప్రత్యక్ష రూపాన్ని అనుభవం చేసుకోండి. ఒకటి రెండు శక్తులను కాదు. సర్వశక్తివంతుని యొక్క సర్వశక్తులను అనుభవం చేసుకోండి. మీరు మాస్టర్ సర్వశక్తివంతులు, రెండు లేదా నాలుగు శక్తులు కలిగిన వారి యొక్క సంతానం కాదు మీరు, సర్వశక్తివంతుడిని ప్రత్యక్షం చేయండి. మంచిది.

**మాస్టర్ దయాసాగరులకు, మాస్టర్ జ్ఞానసాగరులకు, మాస్టర్ సఫలతామూర్తులకు, సదా సర్వశ్రేష్ఠ ఆత్మిక సాంగత్యం యొక్క రంగులో ఉండే విశేష ఆత్మలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఎలాంటి పేరుయో అలాంటి పని .... 21-4-73

**పూజ్యనీయులుగా తయారుచేసే పరమపూజ్యపిత రాజయుక్తులుగా తయారుచేసే రక్షకుడు, వరదాని మహాదాని మదువననివాసీ అక్కయ్యలను చూస్తూ శివబాబా మాట్లాడుతున్నారు -**

ఈ గ్రూపుకు ఏ పేరుపెట్టాలి? మధువననివాసీలను ఎలా పిలవాలి? ఎవరైతే ఇక్కడ కూర్చుని ఉన్నారో వారందరూ స్వయాన్ని పదమాపద భాగ్యశాలిగా భావించి నడుస్తున్నారా? మధువన నివాసీల కారణంగానే మధువనానికి మహిమ ఉంది మధువన వాతావరణాన్ని తయారుచేసేవారెవరు? మధువనం యొక్క మహిమ ఏదైతే పాడుతూ ఉంటారో అదే మహిమ మీ ప్రతి ఒక్కరి జీవితంలో అనుభవం చేసుకుంటున్నారా? మధువనాన్ని గొప్ప భూమి అని అంటారు. అలాంటి గొప్ప భూమిలో నివసించేవారు కూడా తప్పకుండా గొప్ప ఆత్మలై ఉంటారు. కనుక మేము మహానాత్మలం ఈ ఆత్మిక నషాలో ఉంటున్నారా? గొప్ప ఆత్మ యొక్క ప్రతి పని మరియు ప్రతి సంకల్పం గొప్పగా ఉంటుంది. ఇలాంటి మహానాత్మలేనా? వారి యొక్క ఒక్క సంకల్పం కూడా


Created by Universal Document Converter

సాధారణంగా లేదా వ్యర్థంగా ఉండదు మరియు వారి యొక్క ఒక్క కర్మ కూడా సాధారణంగా లేదా అర్థం లేకుండా ఉండదు ఎందుకంటే వారి యొక్క ప్రతి అడుగు ప్రతి చూపు అర్థసహితంగా ఉంటుంది. ఈవిధమైన అర్థస్వరూప మహానాత్మలేనా? అలాంటివారిని మహాన్ అనగా మధువననివాసిలు అని అంటారు. మీ పేరు మధువన నివాసి అంటే తప్పకుండా అర్థసహిత పేరు అయి ఉంటుంది కదా? ఈవిధంగా రోజూ మీ లెక్కాచారాన్ని పరిశీలించుకుంటున్నారు కదా? ఈ కర్మేంద్రియాల ద్వారా ఏదైతే కర్మ జరుగుతుందో అది అర్థసహితంగా అవుతుంది కదా! గడుస్తున్న సమయం అంతా సఫలం అవుతుంది కదా అనగా మహాన్ కార్యంలో ఉపయోగించారా? మీ లెక్కాచారాన్ని ఈవిధంగా చూసుకుంటున్నారా లేక స్థూలంగా పైపైకి చూసుకుంటున్నారా? ఈరకంగా మేము పరిశీలన చేసుకుంటున్నాము అనేవారు చేయి ఎత్తండి. మహానాత్మల ప్రతి కర్మ చరిత్ర రూపంలో మహిమ చేయబడుతుంది. మహానాత్మల హర్షితముఖం. ఆకర్షణీయమూర్తి మరియు అవ్యక్తమూర్తి విగ్రహ రూపంలో స్మృతిచిహ్నంగా ఉంటుంది. ఇప్పుడు స్వయాన్ని చూసుకోండి రోజంతటిలో మా ముఖం లేదా ముఖకవళికలు ఆ విధంగా ఉంటున్నాయా? మీ ముఖం మూర్తి అయ్యి పూజింపబడాలి. మన కర్మ చరిత్ర రూపంలో మహిమ చేయబడాలి ఆవిధంగా ఉన్నారా? ఇక్కడికి నేర్చుకోవడానికి లేదా చదువుకోడానికి వచ్చారు. అయితే మీ అంతిమ లక్ష్యం ఏమిటి? లేదా సంగమయుగం యొక్క లక్ష్యం ఏమిటి? ఇదే కదా? సంగమయుగం యొక్క కర్మయే చరిత్ర రూపంలో మహిమ చేయబడుతుంది. సంగమయుగం యొక్క ప్రత్యక్ష జీవితమే దేవతారూపంలో పూజింపబడుతుంది. అది ఎప్పుడు జరిగింది? ఇప్పటి మహిమయే కనుక ఇప్పుడే జరుగుతుంది కదా? సత్యయుగంలో ఆవిధంగా తయారవుతారా? అక్కడ హర్షితముఖం ఉన్నా కానీ మీరు హర్షితముఖంతో ఉన్నారు అని ఎవరైనా అంటారా? ఇప్పుడైతే అంటారు ఎవరైతే సదా హర్షితంగా ఉండరో వారు వర్ణన చేస్తారు వీరు హర్షితముఖీ అని. ఇలాంటి మూర్తి లేదా ఇలాంటి కర్మ ప్రత్యక్షంలో ఉందా? ఇది వింటున్నప్పుడు మీరు నవ్వుకుంటున్నారు లేదా అనుభవం చేసుకుంటున్నారు. ఆ నవ్వు ఎంత సమయం ఉంటుంది? అనుభవం చేసుకుంటున్నారు కనుకే నవ్వుకుంటున్నారు కదా అదేవిధంగా ప్రతిరోజూ మీయొక్క ప్రతి కర్మను అనుభవం చేసుకోవడం ద్వారా లేదా పరిశీలన చేసుకోవడం ద్వారా ఎవరడిగినా కానీ వెంటనే జవాబివ్వగలరు. ఇప్పుడైతే ఆలోచిస్తున్నారు చేయి ఎత్తాలా వద్దా అని. నిశ్చయంతో చేయి ఎందుకు ఎత్తలేకపోతున్నారు? ఎందుకు సంకోచిస్తున్నారు? కారణం ఏమిటి? ఈవిధంగా మీ సంపూర్ణ స్థితిని స్వరూపంలోకి తీసుకురండి. కేవలం మాటల్లోకి కాదు, స్వరూపంలోకి. ఎవరు మీ ఎదురుగా వచ్చినా కానీ మీ జడచిత్రాల ఎదురుగా వెళ్ళినప్పుడు మిమ్మల్ని గొప్పగా భావిస్తారు తమని తాము పాపులుగా లేదా నీచులుగా భావిస్తారు. అంటే ఒక్కసెకెనులో తమని తాము సాక్షాత్కారం చేసుకుంటారు ఆ విగ్రహం అయితే చెప్పదు నీవు నీచుడవు అని కానీ తమకు తామే సాక్షాత్కారం చేసుకుంటారు. అదేవిధంగా మీ ఎదురుగా ఎవరు వచ్చినా కానీ వీళ్ళేమిటి నేనేమిటి అని అనుభవం చేసుకోవాలి. ఇలాంటి స్థితి మీకు రావాలి కదా? అది ఎప్పుడు వస్తుంది? జ్ఞానం యొక్క కోర్సు సమాప్తి అయింది. రివైజ్ కోర్సు నడుస్తుంది. కేవలం థియరీలో మాత్రమే రివైజ్ అవుతుందా లేక ప్రాక్టికల్‌లో కూడా రివైజ్ అవుతుందా? ప్రత్యక్షంగా కోర్సు పూర్తవ్వాలి కదా? లేక రివైజ్ కోర్సు పూర్తయినతరువాత ప్రత్యక్షంగా చూపిస్తారా? ఏమంటారు? దీనికోసం సమయం గురించి ఎదురుచూస్తున్నారా? సమయం వస్తే సరైపోతాయి అని అనుకుంటున్నారా? ఈ క్లాసు ఎప్పుడైనా చేసారా? మీ పురుషార్థాన్ని


Created by Universal Document Converter

తీవ్రం చేసేటందుకు మీ శక్తిని అనుసరించి అప్పుడప్పుడు ప్లాన్లు తయారుచేసుకుంటారు. లేదా తయారైన ప్లాన్ ప్రకారం నడుచుకుంటారు. బాప్‌దాదా ఇదే చూస్తున్నారు ఎవరైతే మధువననివాసీలుంటారో వారు అందరి ఎదురుగా ఉదాహరణలాంటివారు మొదట ఉదాహరణనే తయారుచేస్తారు. మధువననివాసీలు ఉదాహరణ. లేక ఉదాహరణ ఇప్పుడు తయారుచేస్తున్నారా? ఉదాహరణ తయారైన తరువాత దానిని చూపించి చెబుతారు ఈవిధంగా తయారవుతుందని. అది చూసిన తరువాత ఇతరులు వ్యాపారం చేస్తారు. మొదట వస్తువుని ఉదాహరణగా తయారుచేస్తారు. అలాగే మీరు ఉదాహరణగా తయారైతే బాప్‌దాదా మీవైపు చూపిస్తు ఈవిధంగా తయారవుతారు అని చెప్పారు. ఇలా ఉదాహరణగా తయారయ్యేటందుకు కష్టమైన పురుషార్ధం ఏమి లేదు చాలా సహజమైన పురుషార్ధం. ఆ సహజమైన పురుషార్ధం ఏమిటంటే ఒక్కమాటలో చెప్పాలంటే బాబా యొక్క రూపాన్ని ఎదురుగా పెట్టుకోండి ఒక్కమాటలో పురుషార్ధం ఇది చాలా సహజం కదా? సదా బాబా యొక్క గుర్తును ఎదురుగా పెట్టుకుంటే పురుషార్ధం సహజమైపోతుంది. పురుషార్ధం సహజం అయిపోతే మీరు ఉదాహరణగా అయిపోతారు. మధువన నివాశీలకు ఎన్ని ఇంజన్లు ఉన్నాయి (నాలుగు అని ఎవరో చెప్పారు) మరైతే మీరు సెకెనులో చేరుకోవాలి కదా అందరికంటే సహజ పురుషార్ధం యొక్క లాభం లేదా స్వర్ణిమ అవకాశం మధువన నివాశీలకు లభించి ఉంది. ఇది కూడా ఒప్పుకుంటారు ఒప్పుకోవడంలో తెలుసుకోవడంలో తెలివైన వారు మరియు చెప్పడంలో కూడా తెలివైనవారే. ఒప్పుకున్న విధంగా తయారవడంలో ఆలస్యం ఎందుకు జరుగుతుంది? ఇక్కడ ఎంతెంత మహిమాయోగ్యులుగా అవుతారో అక్కడ అంతంత పూజ్యనీయులుగా తయారవుతారు. ఇక్కడ మీ కర్మలు చూసి శ్రేష్టంగా భావించకపోతే పూజించేవారు కూడా మిమ్మల్ని శ్రేష్టంగా భావించి పూజారిగా ఏ విధంగా అవుతారు? ఎంతెంత ఇక్కడ గౌరవనీయులో అంతంత పూజ్యనీయులు అనే లెక్క ఉంది. ఎవరైతే పూజ్యనీయులుగా తయారవుతారో వారిని చూసి అందరూ హర్షిస్తారు. మరిప్పుడు ఆవిధంగా తయారవ్వాలా లేక కేవలం చూసి సంతోషించాలా? ఎంతెంత గాయనాయుక్తులుగా అవుతారో అంతంత రాజయుక్తులుగా అవ్వండి. పాటలు పాడడంలో చాలా తెలివైనవారు పాటలు వినడానికి కూడా ఎంత మంది కోరికతో ఉంటారు దీంట్లో అయితే పాస్ అయిపోయారు కదా. ఎంతెంత గాయనాయుక్తులో అంతంత రాజయుక్తులుగా కూడా అవ్వండి. రాజయుక్తులు అనగా వారి యొక్క ప్రతి అడుగులో ఏదైతే చేస్తారో అందులో రహస్యం నిండి ఉంటుంది. ఈవిధంగా రాజయుక్తంగా మరియు గాయనాయుక్తంగా తయారవ్వాలి రెండింటి సమానత సరిగా ఉంచు కోవాలి. మధువననివాసీలు చాలా అదృష్ట సితారీలు. ఎంత అదృష్టవంతులో అంతగా అందరికీ ప్రియంగా కూడా తయారవ్వండి. కేవలం మీ అదృష్టంలోనే సంతోషపడిపోకండి మీ అదృష్టం యొక్క పరిశీలన మీరు ప్రియంగా అవ్వడం ద్వారా తెలుసుకోవచ్చు. ఎవరైతే అదృష్టవంతులుంటారో వారందరికీ ప్రియంగా తప్పకుండా ఉంటారు. ఇప్పుడు అందరూ చూస్తున్నారు వెళ్తున్నారు కానీ ఇప్పుడు అందరికీ స్నేహాన్ని ఇచ్చి. అందరితో స్నేహం చేసే కార్యాన్ని చేయండి. జ్ఞానం ఇవ్వడం, జ్ఞానం తీసుకోవడం ఈ స్థితిని దాటేసారు. ఇప్పుడు స్నేహాన్ని ఇవ్వండి మరియు తీసుకోండి. ఎవరు ఎదురుగా వచ్చినా, సంబంధంలోకి వచ్చినా వారికి స్నేహాన్ని ఇవ్వండి మరియు తీసుకోండి అలాంటివారినే సర్వుల స్నేహీ మరియు ప్రియమైనవారు అని అంటారు. జ్ఞానదానం బ్రాహ్మణులకు చేయాల్సిన అవసరం లేదు. అది అజ్ఞానులకు చేయాలి. బ్రాహ్మణ పరివారంలో ఈ దానం యొక్క


Created by Universal Document Converter

మహాదానిగా అవ్వండి. మహిమ ఉంది కదా దానం ఇస్తే గ్రహణం వదిలిపోతుందని అదేవిధంగా ఏదైతే బలహీనతలు ఉండిపోయాయో ఆ అన్నిరకాల గ్రహణాలు ఈ వరదానంతో వదిలిపోతాయి. ఇప్పుడు చూస్తాను ఎవరెవరు మహాదానిగా అవుతారో స్నేహం అనేది కేవలం మాటలకు సంబంధించినది కాదు. సంకల్పంలో కూడా ఎవరిపట్ల స్నేహానికి బదులు మరేది ఉత్పన్నం కాకూడదు. ఎప్పుడైతే అందరిపట్ల స్నేహం ఉంటుందో ఆ స్నేహానికి బదులుగా సహయోగం లభిస్తుంది. సహయోగానికి ఫలితం సఫలత. ఎక్కడ సర్వుల సహయోగం ఉంటుందో అక్కడ సఫలత సహజంగానే వస్తుంది. అప్పుడు అందరూ సఫలతామూర్తులు అయిపోతారు. ఇప్పుడు దీని యొక్క ఫలితం చూస్తాను. మంచిది.

## అలౌకిక జాతకం .... 24-4-73

**జ్ఞాన సాగరుడు, సర్వ మహాన్ శ్రేష్ఠ మత దాత, కర్మల రేఖల యొక్క జ్ఞాత, సర్వాత్మల పిత శివబాబా మాట్లాడుతున్నారు -**

సర్వశక్తివాన్ స్వరూపంలో స్థితి అయ్యి ఉన్నారా? ఒక్క సెకెనులో మీ సంపూర్ణ స్థితిలో స్థితులు కాగలుగుతున్నారా? ఒక్క సెకెనులో ఏ స్థితిలో మిమ్మల్ని మీరు స్థితులు చేసుకోవాలనుకుంటే ఆ స్థితిలో స్థితులు కాగలుగుతున్నారా? ఎంత సమయం మరియు ఏ సమయంలో కావాలంటే ఆ సమయంలో స్థితులయ్యే అభ్యాసులేనా లేక ఇప్పటి వరకు కూడా ప్రకృతి ద్వారా వచ్చే పరిస్థితులు స్థితిని తమవైపుకు ఎంతో కొంత ఆకర్షితం చేసుకునే విధంగా ఉండాలి. అన్నింటికంటే ఎక్కువగా మీ దేహం యొక్క కర్మలఖాతా మిగిలిపోయిన కర్మభోగం రూపంలో వచ్చే పరిస్థితులు తమవైపుకు ఆకర్షితం చేస్తున్నాయా? ఈ ఆకర్షణ కూడా సమాప్తం అయిపోవాలి. ఇలాంటివారినే సంపూర్ణ నష్టోమోహ అని అంటారు. ఏ వస్తువుతో మోహం అనగా సంలగ్నత ఉంటుందో అది మిమ్మల్ని తరచుగా తనవైపునకు ఆకర్షితం చేస్తుంది. దేహ ప్రపంచం యొక్క లేదా దేహం యొక్క ఏ పరిస్థితి మీ స్థితిని కదిలించకూడదు. ఈ స్థితి గురించే గాయనం ఉంది. కల్పపూర్వపు సంపూర్ణ స్థితికి గాయనమే అంగదుడు. బుద్ధి అనే పాదాన్ని ప్రకృతి యొక్క పరిస్థితులను కదిలించలేక పోయాయి. ఈవిధంగా తయారయ్యారా? లక్ష్యం అయితే ఇదే కదా? ఇప్పుడు లక్ష్యం మరియు లక్షణాల్లో తేడా ఉంది. కల్పపూర్వపు మహిమ మరియు వర్తమాన ప్రత్యక్ష జీవితంలో తేడా ఉంది. ఈ తేడాను తొలగించుకునేటందుకు తీవ్ర పురుషార్థం యొక్క యుక్తులు ఏమిటి? యుక్తులు ఏమిటో తెలుసుకూడా అయినా కానీ తేడా ఎందుకు ఉంది? నేత్రాలు లేవా? నేత్రం కూడా ఉంది కానీ ఆ నేత్రాన్ని సరైన సమయానికి ఉపయోగించే యోగ్యత లేదా? ఎంత యోగ్యతయో అంత మహానత కనిపిస్తుంది? మహానత లేకపోవడానికి కారణం ఏమిటో తెలుసా? ముఖ్యమైన నమ్మకం దానిగురించి ఎప్పుడూ చెబుతూనే ఉంటారు. ఆ నమ్మకం యొక్క మహీనత లేదు, మహీనత రావడం ద్వారా మహావీరత వస్తుంది. మహావీరత అనగా మహానత. కనుక ఏ విషయం లోపంగా ఉంది మహీనత. మహీన వస్తువు దేంట్లో అయినా ఇమడగలదు. మహీనత లేకుండా ఏ వస్తువు ఎక్కడ ఇమడ్చాలన్నా ఇమడదు. వస్తువు ఎంత మహీనంగా ఉంటుందో అంత గౌరవప్రదంగా,


Created by Universal Document Converter

శక్తివంతంగా ఉంటుంది. మిమ్మల్ని మీరు అడగండి - మొదటి నమ్మకం లేదా అన్ని నమ్మకాల కన్నా శ్రేష్ట నమ్మకం ఏది? శ్రీమతమే మీ నమ్మకం. అయితే శ్రీమతంలో మొదటి శ్రీమతం ఏమిటి? (దేహసహితంగా అన్నింటినీ మరిచిపోవాలి) వదలండి లేదా మరిచిపోండి. మరచిపోవడం కూడా వదలడమే. దగ్గరగా ఉన్నాకానీ ఒకవేళ మరిచిపోతే వదిలేసినట్టే కదా! కనుక మరిచిపోవడం కూడా వదలడమే. చూడండి, సన్యాసులకు మీరు శపథం చేస్తారు, వారిలా మీరు వదల్లేదు. వారు ఇల్లువాకిలి వదిలేసామంటారు కానీ మీరు వదల్లేదు ఎందుకంటే మీరు మరిచిపోయారు. అదేవిధంగా పరిస్థితులు అనుసారంగా బాహ్యరూపానికి ఎవరైనా ఏదైనా వదిలారు లేదా దూరమయ్యారు కానీ మనసుతో దానిని మరిచిపోలేకపోతే దానిని వదలడం అంటారా? ఇక్కడ వదలటం అంటే అర్ధమేమిటి? మనసుతో మరిచిపోవడం. మీరు మనసుతో మరిచిపోయారు కదా! మరి మీరు వదిలేరా లేక ఇప్పుడు ఇంకా వదలాలా? ఇప్పటి వరకు కూడా వదలాలనే అంటున్నారా? అలా అంటే చాలాకాలంగా వదిలేసినవారి జాబితా నుండి తొలగి ఇప్పటి నుండి వదలాల్సిన వారి జాబితాలోకి వచ్చేస్తారు. ఎవరు ఎప్పుడు మనసుతో త్యాగం చేసారో అంటే దేహ బంధనాన్ని కానీ లేదా దేహ సంబంధాలను కానీ ఒక్కసెకెండులో ఏదైతే త్యాగం చేశారో ఆ తిధి మరియు తారీఖు వేళ అన్నీ డ్రామాలో లేదా బాప్‌దాదా దగ్గర నిర్ణయించబడి ఉన్నాయి. ఈ రోజుల్లో జ్యోతిష్యులు అనగా అనగా జ్యోతిష్యం తెలిసిన వారు జన్మించిన తిధి మరియు వేళ ఆధారంగా తమకున్న జ్ఞానంతో భవిష్య జాతకాన్ని తయారుచేస్తారు. ఆ జాతకానికి ఆధారం తిధి మరియు వేళ. అదేవిధంగా ఇక్కడ కూడా మరజీవ జన్మ యొక్క తిధి వేళ మరియు స్థితి. వారు పరిస్థితిని చూస్తారు. ఎలాంటి పరిస్థితిలో జన్మించారని. కానీ ఇక్కడ ఆ వేళలో ఉన్న స్థితిని చూస్తారు. జన్మ తీసుకుంటూనే ఏ స్థితిలో ఉన్నారు. దాని ఆధారంగానే ఇక్కడ కూడా ప్రతి ఒక్కరి భవిష్య ప్రాలబ్ధానికి ఆధారం. అదేవిధంగా మీరు కూడా ఈ మూడు విషయాలు అనగా తిధి, వేళ మరియు స్థితిని తెలుసుకుని మీ సంగమయుగం యొక్క ప్రాలబ్ధం లేదా సంగమయుగం యొక్క భవిష్య స్థితి మరియు భవిష్య జన్మ యొక్క ప్రాలబ్ధం మీకు మీరే తెలుసుకోవచ్చు. ఒక్కొక్క విషయం యొక్క ప్రాప్తి ప్రత్యక్ష జీవితంతో సంబంధం ఉంది ఇది మీ అదృష్టాన్ని తెలుసుకునే నేత్రం. దీనిద్వారా ప్రతిఒక్కరూ తమ యొక్క అంతిమ స్థితి యొక్క నెంబరును తెలుసుకోవచ్చు. ఎలాగైతే జ్యోతిష్యులు చేతిలోని రేఖల ద్వారా జాతకాన్ని తెలుసుకుంటారో అలాగే మీరు మాస్టర్ త్రికాలదర్శి, త్రినేత్రి, జ్ఞాన స్వరూపులు అనగా మాస్టర్ జ్ఞాన సాగరులు అయిన కారణంగా మీ మరజీవజీవితం యొక్క ప్రత్యక్ష కర్మ అనే రేఖల ద్వారా సంకల్పాలనే సూక్ష్మ రేఖల ద్వారా మీ సంకల్పాలను చిత్రంలోకి తీసుకువస్తే అది ఏ రూపంలో కనిపిస్తుంది? మీ సంకల్ప రేఖల ఆధారంగా లేదా మీ కర్మల రేఖల ఆధారంగా మీ జాతకాన్ని మీరు తెలుసుకోవచ్చు. సంకల్ప రూపీ రేఖలు నిదానంగా అనగా స్పష్టంగా ఉన్నాయా? కర్మ అనే రేఖలు శ్రేష్టంగా అనగా స్పష్టంగా ఉన్నాయా? ఒకటి పరిశీలించుకోవచ్చు. చాలాకాలం నుండి స్థితిలో లేదా సంప్రదింపుల్లో శ్రీమతానుసారంగా గడిపారా? ఇదే కాలము అనగా సమయాన్ని చూడడం. సమయం అనగా వేళ యొక్క ప్రభావం కూడా జాతకంపై చాలా ఉంటుంది అదేవిధంగా ఇక్కడ కూడా సమయం అనగా చాలా సమయం యొక్క లెక్కతో సంబంధం ఉంది. చాలాకాలం అనగా స్థూల తారీఖు సంవత్సరాల లెక్కకాదు. ఎప్పుడైతే జన్మ తీసుకున్నారో అప్పటి నుండి చాలా సమయం సంలగ్నత ఉండాలి. అన్ని సబ్జెక్టుల్లో యదార్ధ రూపంతో చాలాకాలంగా ఎంతవరకు ఉంటున్నారు దాని యొక్క లెక్కే మీకు


Created by Universal Document Converter

జమ అవుతుంది. కొందరు 35 సంవత్సరాల నుండి జ్ఞానంలో ఉంటున్నారు కానీ తమ పురుషార్థం యొక్క సఫలతలో చాలా సమయం గడపలేదు. వారిది చాలాకాలంగా లెక్కించబడదు. ఇంకొకరు 35 సంవత్సరాలకు బదులు 15 సంవత్సరాల నుండి వస్తున్నారు. కానీ ఆ పదిహేనేళ్లలో చాలా సమయం పురుషార్థంలో సఫలం చేసుకున్నారు. వారి లెక్క ఎక్కువగా ఉంటుంది. చాలాకాలం సఫలం చేసుకోవాలి అనే ఆధారంతో సమయం లెక్కించబడుతుంది. కనుక వేళయే ఆధారం అయింది కదా? చాలాకాలం సంలగ్నతలో నిమగ్నమయ్యేవారికి ప్రాలబ్ధం కూడా చాలాకాలానికి ప్రాప్తిస్తుంది. కొద్దికాలమే సఫలం చేసుకునేవారికి కొద్దికాలమే అనగా 21 జన్మల్లో కొన్ని జన్మల ప్రాలబ్ధమే లభిస్తుంది. మిగిలినదంతా సాధారణ ప్రాలబ్ధం. అందువలనే జ్యోతిష్యులు వేళకు చాలా గొప్పతనం ఇస్తారు. అదేవిధంగా చాలాకాలం నుండి నిర్విఘ్నంగా అనగా కర్మల రేఖ స్పష్టంగా ఉండాలి. దాని ఆధారంగా కూడా జాతకం తయారవుతుంది. చేతి గీతల్లో కూడా మధ్యలో గీత ఖండితం అయిపోయిందనుకుంటే శ్రేష్ఠ భాగ్యంగా లెక్కించబడదు. లేదా దీర్ఘాయుష్షుగా అంగీకరించబడదు అదేవిధంగా ఇక్కడ కూడా ఒకవేళ మధ్యమధ్యలో విఘ్నాల కారణంగా బాబాతో జోడించబడిన బుద్ధిలైన్ కట్ అయిపోతే లేదా క్లియర్‌గా లేకపోతే ఉన్నత ప్రాలబ్ధం పొందలేరు. ఈవిధంగా ఇప్పుడు మీకు మీరే మీ జాతకం ఏమిటో తెలుసుకోవచ్చు. ఏ పదవి యొక్క ప్రాప్తి మీకు నిర్ణయించబడిందో తెలుసుకోవచ్చు. జాతకంలో దశలు కూడా చూస్తారు. బృహస్పతి దశ అని ఉంటుంది. ఇలా చాలాకాలం బృహస్పతి దశ ఉందా లేక తరచూ దశ మారుతుందా? ఒక్కొక్కసారి బృహస్పతి దశ, ఒక్కొక్కసారి రాహు దశ ఇలా ఉందా? తరచుగా మారుతుంటే అనగా నిర్విఘ్నంగా లేకపోతే ప్రాలబ్ధం కూడా చాలా సమయం నిర్విఘ్న రాజ్యంలో పొందలేరు. కనుక ఈ దశలను కూడా పరిశీలించుకోండి. ఆది నుండి ఇప్పటి వరకు నా దశ ఏ విధంగా ఉంది? అలాగే జాతకం రాశి కూడా చూస్తారు. ఇక్కడ ఏ రాశి? ఇక్కడ మూడు రాశులున్నాయి. ఒకటి - మహారథీ రాశి, రెండు - గుర్రపు సవారీ, మూడు - కాల్బలం. ఈ మూడింటిలో మీ రాశి ఏదో చూసుకోండి మొదటి నుండి అనగా జన్మ తీసుకున్న దగ్గర నుండి మీ పురుషార్థం యొక్క రాశి మహారథీగా ఉందా, గుర్రపు సవారీగా ఉందా లేక కాలిబలంగా ఉందా ఈ రాశి ఫలితంతో జాతకం తెలిసిపోతుంది. మాస్టర్ త్రికాలదర్శి జ్ఞానస్వరూపులై మీ జాతకాన్ని మీరే పరిశీలించుకోండి మరియు మీ భవిష్యత్తుని చూడండి. రాశిని లేదా దశని లేదా రేఖల్ని మార్చుకోవచ్చు కూడా పరిశీలించుకున్న తరువాత మార్చుకునే సాధనాన్ని అవలంబించాలి. స్థూల జ్యోతిష్య శాస్త్రంలో కూడా ఏదొక సాధనాన్ని చెబుతారు అలాగే ఇక్కడ సాధనం ఏమిటో మీకు తెలుసు ఆ సాధనాల ద్వారా సంపూర్ణ ప్రాప్తింపచేసుకోండి. అర్థమైందా!

**ఈవిధంగా జ్ఞాన స్వరూపులు బుద్ధి ద్వారా సిద్ధిని ప్రాప్తింపచేసుకునేవారు, తమ జీవితంతో సంపూర్ణతను ప్రత్యక్షంగా చూపించేవారు, స్వస్థితి ఆధారంగా పరిస్థితిని దాటేవారు, మహావీరులకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# అధికారి మరియు ఆధీనులు......4-5-73

సర్వశక్తివంతుడు, నెంబర్‌వన్ ఆర్టిస్టుగా తయారుచేసేవారు, భాగ్యవిధాత సర్వాత్మల అదృష్టాన్ని మేల్కొలిపే బాబా మాట్లాడుతున్నారు -

ధ్వనిలోకి వచ్చే అభ్యాసం ఎంతగా నిరంతరం మరియు స్వతహా రూపంలో ఉందో అంతగానే ధ్వనికి అతీతంగా ఆత్మ అయిన మీ యొక్క స్వధర్మం అనగా శాంతి స్వరూప స్థితిని అనుభవం చేసుకోవడం అనేది స్వతహాగా మరియు నిరంతరం చేసుకుంటున్నారా? రెండు అభ్యాసాలు సమానంగా అనుభవం అవుతున్నాయా లేక 84 జన్మలుగా శరీరధారి అయిన కారణంగా ఆ సంస్కారం చాలా కఠినమైపోయిందా? 84 జన్మలు మాటల్లోకి వస్తునే ఉంటారు మరి 84 జన్మల సంస్కారాన్ని ఒక్కసెకనులో పరివర్తన చేసుకోగలుగుతున్నారా అనగా వాణికి అతీతమైన స్థితిలో స్థితులు కాగలుగుతున్నారా లేక ఆ సంస్కారం మాటిమాటికి తనవైపుకు ఆకర్షిస్తుందా? ఏమని భావిస్తున్నారు? 84 జన్మల సంస్కారం ప్రబలంగా ఉందా లేక ఈ సౌభాగ్యశాలి సంగమయుగం యొక్క ఒక్క సెకెనులో అశరీరిగా వాణికి అతీతంగా మీ అనాది స్థితి యొక్క అనుభవం ప్రబలంగా ఉందా? దాంట్లో పోలిస్తే ఈ శక్తిశాలి స్థితి తనవైపునకు ఆకర్షిస్తుందా లేక 84 జన్మల సంస్కారం శక్తిశాలిగా ఉందా? అవి 84 జన్మలు ఇది ఒక్కసెకెను యొక్క అనుభవం. అయినా కానీ ఏది శక్తివంతమైన అనుభవం? ఏమనుకుంటున్నారు? ఏది ఎక్కువ ఆకర్షిస్తుంది? ఆ అనుభవమా లేక ఈ అనుభవమా? వాణిలోకి వచ్చే సంస్కారమా లేక వాణికి అతీతంగా వెళ్ళే అనుభవమా? వాస్తవానికి ఇక్కడ ఈ ఒక్కసెకెను యొక్క అనుభవం చాలా సమయం యొక్క అనుభవానికి ఆధారం. ఒక్క సెకెనులో అనేక ప్రాప్తులను అనుభవం చేయించేది. అందువలన ఈ ఒక్క సెకెను అనేక సంవత్సరాలతో సమానం. ఇలా అనుభవం చేసుకుంటున్నారా? ఎప్పుడు కావాలంటే అప్పుడు ఎలా కావాలంటే అలా మీ నోటిని నడిపించగలుగుతున్నారా? సెకెను అని దీనినే అంటారు. ఈ శరీరాన్ని నడిపించే మాస్టర్ యజమాని స్థితి యొక్క అనుభవం అవుతుందా. యజమాని అయ్యారా? శరీరానికి యజమాని అయ్యారా? యజమానికిగా ఎవరు కాగలరు తెలుసా? యజమానిగా ఎవరు అవుతారంటే ఒకవేళ బిడ్డగా కాకపోతే మీరు మీ శరీరానికి కూడా యజమానిగా కాలేరు. సర్వశక్తివంతుని సంతానం మీ ప్రకృతికి యజమానిగా కాలేరా? మేము పిల్లలము మరియు యజమానులము. ఇప్పుడు ఈ ప్రకృతికి యజమానులం. తరువాత విశ్వానికి యజమానులు అవుతాము. ఈవిధంగా ఎంతగా పిల్లవాని స్మృతి ప్రీతి స్మృతి ఉంటుందో అంతగా యజమాని స్థితి యొక్క నషా ఉంటుంది. సంతోషం ఉంటుంది మరియు అదే ఆనందంలో లీనమై ఉంటారు. ఒకవేళ ఎప్పుడైనా ప్రకృతికి ఆధీనం అవుతున్నారంటే దానికి కారణం ఏమిటి? మీ మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిని మరిచిపోతున్నారు. మీ అధికారాన్ని సదా ఎదురుగా పెట్టుకోవడం లేదు. అధికారి అయిన వారు ఎప్పుడూ దేనికీ ఆధీనం అవ్వరు. స్వయాన్ని ఎవరెడీగా మరియు ఆల్‌రౌండర్‌గా భావిస్తున్నారా? ఎవరెడీ అంటే అర్థం ఏమిటి? ఎలాంటి పరిస్థితి అయినా గానీ, ఎలాంటి పరీక్షలు అయినా కానీ శ్రీమతం ప్రమాణంగా ఏ స్థితిలో స్థితులవ్వాలనుకుంటున్నారో దాంట్లో స్థితులు కాగలుగుతున్నారా? అనగా బాబా ఆజ్ఞానుసారం ఎవరెడీయేనా? ఆజ్ఞ అనగా శ్రీమతం. సంకల్పం కూడా శ్రీమతానుసారంగానే నడవాలి. ఇలాంటి ఎవరెడీయేనా? ఒక్కసెకెనులో సాక్షి స్థితిలో స్థితులవ్వండి అనేది శ్రీమతం. మరి ఆ సాక్షి స్థితిలో


Created by Universal Document Converter

స్థితువడంలో ఒక్కసెకెనుకు బదులు రెండు సెకెనుల పడితే వారిని ఎవరెడీ అంటారా? సైన్యంలో ఉన్నవారికి ఆర్డర్ వస్తుంది స్టాప్ అని, అప్పుడు వెంటనే స్టాప్ అయిపోతారు కదా. స్టాప్ అని అనిన తరువాత ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేరు. అదేవిధంగా శ్రీమతం లేదా ఆజ్ఞ లభించింది ఒక్క సెకెనులో ఆ స్థితిలో స్థితులయిపోవాలి. మరో సెకెను కూడా పట్టకూడదు అలాంటి వారిని ఎవరెడీ అంటారు. ఆ స్థితిలో ఒక్క సెకెనులో స్థితులయిపోవాలి. ఒక్క సెకెనులో స్వయాన్ని స్థితులు చేసుకునే పురుషార్థాన్ని తీవ్ర పురుషార్థం అంటారు. అందరూ తీవ్ర పురుషార్థులేనా? పురుషార్థి స్థితి నుండి ఇప్పుడు దాటేసారు కదా? అందరూ ఇప్పుడు తీవ్ర పురుషార్థీ స్థితికి చేరుకున్నారా? ఈవిధంగా స్వయాన్ని అనుభవం చేసుకుంటున్నారా? కొంచెం కూడా సంకల్పంలో కూడా అలజడి ఉండకూడదు. ఇలాంటి స్థితిని అనుభవం చేసుకుంటూ వెళ్తున్నారా? ఈ లెక్క ప్రకారం అందరూ ఎవరెడీగా ఉన్నారా? శస్త్రధారి శక్తిసేన ఈ స్థితి వరకు చేరుకున్నారా లేక చేరుకుంటున్నారా? ఇంకా చేరుకోలేదా? ఏమని భావిస్తున్నారు? దీంట్లో పాండవులు నెంబర్ వన్ లేక శక్తులా? అద్భుతం ఏమిటంటే పాండవులు వాతావరణం లేదా వాయుమండలం యొక్క సంపర్కంలోకి వస్తూ కూడా తమ స్థితిని ఈవిధంగా తయారుచేసుకోవాలి. ఎలా అంటే మీ కారు లేదా ఏదైనా వాహనం ఎక్కడ కావాలంటే అక్కడ ఆపగలరా లేదా అదేవిధంగా మీ యొక్క ప్రతి కర్మేంద్రియాన్ని ఎప్పుడు కావాలంటే ఎలా కావాలంటే అలా ఉపయోగించగలరు. ఉపయోగించకూడదనుకుంటే కర్మేంద్రియాలను అదుపులో పెట్టుకోగలరు. మీ బుద్ధిని ఎక్కడ కావాలంటే ఎంత సమయం కావాలంటే అంత సమయం ఆ స్థితిలో స్థితులు చేయగలుగుతున్నారా? పాండవులు మొదటి నెంబర్ కాదా? ఏ విషయంలో మిమ్మల్ని మీరు రక్షించుకోవాలో దాంట్లో శక్తులను ముందు పెట్టేస్తున్నారు. శక్తులను ఢాలుగా తయారు చేసుకుంటున్నారా? శక్తులు కూడా తక్కువ కాదు. శక్తులు పాండవులకు అదనపు సహాయాన్ని ఇస్తారు. శక్తులు మహాదాని కనుక ఇలాంటి ఎవరెడీగా తయారు చేయాలి.

మంచిది. ఆల్‌రౌండర్ అంటే అర్థమేమిటి? ఆల్‌రౌండర్ అంటే అర్థమేమిటో తెలుసా? మీరు ఆల్‌రౌండర్ కదా? సంపూర్ణ స్థితిలో ఆల్‌రౌండర్ స్థితి అంటే ఏమిటి? దీంట్లో మూడు విశేష విషయాలు ధ్యాసపెట్టుకోవాలి. ఎవరైతే ఆల్‌రౌండర్‌గా ఉంటారో వారు 1. సేవలో ఉంటారు 2.స్వభావ సంస్కారాల్లో కూడా అందరితో కలిసిపోయే విశేష గుణం కలిగి ఉంటారు. 3. ఏ స్థూల కార్యం అయినా కానీ దానిని మీరు కర్మణ అని అంటారు. ఈ కర్మణా సబ్జెక్టులో కూడా ఎక్కడ ఏ సమయంలో ఇమిడిపోవాలంటే అక్కడ ఇమిడిపోతారు. చాలా కాలం నుండి ఆ పనిచేస్తున్నవారిలా ఇమిడిపోతారు. ఏమి కొత్తదనం ఉండదు. ప్రతి పనిలో బాగా పాతవారిలా అన్నీ తెలిసినవారిలా కనిపిస్తారు. ఇలా మూడు విషయాల్లో ఎవరైతే ప్రతి సమయం ఇమిడిపోతారో, నిమగ్నమైపోతారో వారినే ఆల్‌రౌండర్ అని అంటారు. ఎందుకంటే ఈ ఒకొక్క విషయం ఆధారంగానే కర్మ రేఖలు తయారవుతాయి లేదా ఆత్మలో సంస్కారాల రికార్డింగ్ జరుగుతుంది. కనుక ఈ అన్ని విషయాలతో ప్రాలబ్ధానికి చాలా సంబంధం ఉంది. ఏ విషయంలో అయినా 90% ఉండి, 10% లోపం ఉన్నా ప్రాలబ్ధంలో కూడా ఆ కొద్దిపాటి లోపం యొక్క ప్రభావం పడుతుంది. ఈ సూక్ష్మ లోపం కారణంగా నెంబర్ తగ్గిపోతుంది. చూడడానికి అసామాన్య పురుషార్థిగా కనిపిస్తారు ముఖ్యవిషయాలలో సమానంగా కనిపిస్తారు కానీ లోతైన రూపంతో చూస్తే ఎంతోకొంత శాతం లోపంగా ఉన్న కారణంగా అసామాన్యులుగా కనిపిస్తున్నప్పటికీ నెంబర్‌లో తేడా వచ్చేస్తుంది. దీని

Created by Universal Document Converter

ఆధారంగా మా నెంబర్ ఏమిటి అనేది మీకు మీరే తెలుసుకోవచ్చు. మూడు విషయాల్లో ఎంత శాతం ఉందో చూసుకోండి. మూడు విషయాలు నాలో ఉన్నాయి అనుకుని కేవలం దీంట్లో సంతోషం అయిపోకండి. దీని ద్వారా నెంబర్ తయారవదు. ఎంత శాతంలో ఉన్నాయో దాని అనుసారంగా నెంబర్ తయారవుతుంది. ఈవిధమైన ఎవరెడీ మరియు ఆల్‌రౌండర్ అయ్యారా? అందరూ ఫస్ట్‌లో రావాలి అనే లక్ష్యం ఉంది కదా. లాస్ట్‌లో వచ్చినా పరవాలేదు అనే లక్ష్యం అయితే లేదు కదా. ఎంత లభిస్తే అంతేమంచిది ఇలాంటి లక్ష్యం ఉందనుకోండి వారిని ఏమంటారు. ఇలాంటి నిర్బల ఆత్మకు ఏ టైటిల్ లభిస్తుంది? ఇలాంటి ఆత్మలకు కూడా శాస్త్రాల్లో మహిమ ఉంది. ఒకటి - వారి టైటిల్ ఏమిటో చెప్పండి; రెండు - వారి మహిమ ఏమిటో చెప్పండి. ఇలాంటి ఆత్మల యొక్క మహిమ ఏమిటంటే భగవంతుడు భాగ్యాన్ని పంచిపెడుతున్నప్పుడు వారు నిద్రపోయారు. సోమరితనం అనేది కూడ సగం నిద్ర. సోమరితనంలో ఉండడం కూడా నిద్రపోతున్న స్థితియే. సోమరిగా ఉన్నా కూడా నిద్రపోతున్నారనే అంటారు. వీరి టైటిల్ ఏమిటి? ఇలాంటి వారిని వచ్చిన అదృష్టాన్ని పోగొట్టుకున్నవారంటారు. భాగ్యవిధాతకు పిల్లలుగా అయ్యారు అనగా అధికారిగా అయ్యారు. భాగ్యం ఎదురుగా వచ్చింది అనగా భాగ్యవిధాత తండ్రి ఎదురుగా వచ్చారు. ఎదురుగా వచ్చిన భాగ్యాన్ని తయారు చేసుకునేదానికి బదులు పోగొట్టుకున్నారు. ఇలాంటి వారిని ఏమంటారు? భాగ్యహీనులు. వీరు ఎప్పుడూ సుఖం పొందలేరు. ఇలా తయారయ్యేవారు ఎవరూ లేరు కదా? మీ అదృష్టాన్ని తయారుచేసుకునేవారు కదా? ఎలాంటి అదృష్టం మీరు తయారుచేసుకుంటారో అలాంటి భవిష్య ప్రాలబ్ధం అనే చిత్రం తయారవుతుంది. మీ భవిష్య చిత్రం మీకు తెలుసా? మీ చిత్రాన్ని గీసుకునే చిత్రకారులు మీరు కదా? ఎంతవరకు మీ అదృష్టాన్ని తయారుచేసుకున్నారనేది మీకు తెలుసు కదా? ఇప్పుడు చిత్రాన్ని గీస్తున్నారా లేక కేవలం ఫైనల్ టచింగ్స్ మాత్రమే మిగిలి ఉన్నాయా? చిత్రం తయారుచేసుకున్నట్లయితే అది తప్పకుండా ఎదురుగా వస్తుంది. ఒకవేళ ఎదురుగా రావడం లేదంటే ఇంకా తయారు చేసుకోవడంలో నిమగ్నమై ఉన్నారు. తయారైపోతే అది మాటిమాటికి ఎదురుగా ఉంటుంది. అందరూ నెంబర్‌వన్ ఆర్టిస్టులు కదా! సెకెండ్ నెంబర్ లేదా థర్డ్ నెంబర్ కాదు కదా. చాలామంది మంచి ఆర్టిస్టులుగా ఉంటారు కానీ విశాల హృదయులుగా లేకపోతే ఏదొకటి లోపం చేస్తారు. ఆర్టిస్టు మంచివారు, మంచి సామాన్లు కూడా లభించాయి అయినా కానీ విశాల హృదయులు అవ్వండి. అంటే మీ సంకల్పాన్ని కర్మను, వాచా, సమయాన్ని, శ్వాసను ఈ అన్ని ఖజానాలను విశాల హృదయంతో ఉపయోగించండి. అప్పుడు మీ చిత్రం మంచిగా తయారవుతుంది. కొందరి దగ్గర ఇవన్నీ ఉన్నా కానీ ఉపయోగించడం లేదు పొదుపు చేస్తున్నారు. దీంట్లో ఎంత విశాల హృదయులు అవుతారో అంతగా మీ చిత్రం ఫస్ట్‌క్లాస్‌గా తయారవుతుంది. సమయాన్ని కూడా పొదుపు చేయకూడదు. ఈ కార్యం చేయడంలో పొదుపుచేయకూడదు. వ్యర్థ కార్యాలుచేయడంలో సమయాన్ని పొదుపుచేయాలి. శ్రేష్ఠ కార్యం చేయడంలో సమయాన్ని పొదుపు చేయకూడదు. చెప్పాను కదా - యదార్థ పొదుపు అంటే ఏమిటో. ఒకని పేరు ప్రసిద్ధి చేసేవారిగా అవ్వాలి. ఒకని పేరునే సదా స్మృతిలో ఉంచుకోవాలి. అలాంటి వారే పొదుపు చేయగలరు. ఒకని పేరును ప్రసిద్ధి చేసేవారిగా కాకపోతే నిజమైన పొదుపు చేయలేరు ఎంత ప్రయత్నించినా కానీ.

**ఈవిధంగా సదా స్వధర్మం అనగా వాణీకి అతీత స్థితిలో స్థితులై వాణిలోకి వచ్చేవారికి, సదా సర్వశక్తులను కార్యంలో ఉపయోగించే మాస్టర్ సర్వ శక్తివంతులకు, ఎవరెడీ ఆల్‌రౌండర్ పిల్లలకు ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# సర్వోన్నత స్వమానం ...8-5-73

సర్వ ఖజానాలతో నిండుగా చేసేవారు, మహాదాని, వరదాని, మహాత్యాగి, పదమాపద భాగ్యశాలిగా తయారు చేసేవారు, వరదానిమూర్తి శివబాబా మాట్లాడుతున్నారు -

వర్తమాన సమయంలో స్వయం ఏ స్వమానంలో ఉన్నట్లు భావిస్తున్నారు? మీ స్వమానాల గురించి తెలుసా? అన్నింటికంటే ఉన్నత స్వమానం ఇప్పుడే ఉంటుంది, ఇది తెలుసా? కానీ ఆ స్వమానం ఏమిటి? దానిని వర్ణిస్తేనే తెలిసిపోవాలి, దీనికంటే ఉన్నత స్వమానం మరేదీ ఉండదని, అది ఏ స్వమానం? ఈ పమయం యొక్క అన్నింటికంటే ఉన్నత స్వమానం ఏమిటంటే ఇప్పుడు మీరు తండ్రికి కూడా యజమాని అవుతున్నారు. విశ్వానికి యజమానిగా అవ్వడానికి ముందు విశ్వ రచయితకి యజమానిగా అవుతున్నారు. శివబాబాకి కూడా మీరు యజమానులు. అందువలనే యజమానికి నమస్కారం అని చెప్తారు. సుపుత్రులు అయిన పిల్లలు తండ్రికి కూడా యజమానులు. ఈ సమయంలో తండ్రిని కూడా మీవారిగా చేసేసుకున్నారు. కల్పమంతటిలో ఈవిధంగా తండ్రిని మీ వారిగా ఎప్పుడూ చేసుకోలేరు. బాబా కూడా ఈ సమయంలో ఎవరి బంధనలో ఉన్నారు. (పిల్లల యొక్క బంధనలో) మరయితే రచయితని కూడా బందనలో బంధించేవారు మీరు. ఈ స్వమానాన్ని ఎప్పుడు అనుభవం చేసుకోగలరు? రచయితని సేవాధారిగా చేసుకునేవారు, తండ్రిని మీకు బానిసగా చేసేసుకున్నారు మీ సేవ కోసం. ఇది శుద్ధ స్వమానం. దీంట్లో అభిమానం ఉండదు. ఎక్కడ స్వమానం ఉంటుందో అక్కడ అభిమానం ఉండదు. తండ్రిని మీ సేవాధారిగా చేసుకున్నారు; దీంట్లో ఎలాంటి అభిమానం ఉండదు. ఈవిధంగా అభిమానం యొక్క నామరూపాలు లేని, మీ యొక్క శుద్ధ స్వమానంలో స్థితులై ఉంటున్నారా?

ఏవిధంగానైతే బాబా సదా అలాగే పిల్లలు, మధురమైన పిల్లలూ, విశ్వయజమాని పిల్లలు అంటూ పిల్లలను తన శిరోకిరీటాలుగా చేసుకుంటారో ఆవిధంగా శిరోకిరీటాల స్థితిలో స్థితులై ఉంటున్నారా? బ్రాహ్మణులకు పిలక ఏ స్థానంలో ఉంటుంది? శిరస్సుపై ఉంటుంది కదా! అంటే బ్రాహ్మణులు పిలక వంటివారు అనగా తండ్రి యొక్క శిరోకిరీటాలు. బాబా ఎలాగైతే పిల్లలకు స్వమానం ఇస్తూ తన సమానంగా తయారుచేస్తారో అలాగే మీరందరు కూడా ప్రతీ ఒక్క ఆత్మకు సదా స్వమానాన్ని ఇస్తూ తండ్రి సమానంగా తయారు చేస్తూ ఉన్నారా? ఒకే తండ్రి నుండి తీసుకోవటం మరియు అందరికీ ఇవ్వటం అనేది ఈ సమయంలో తప్ప మరెప్పుడూ ఉండదు అని సదా స్మృతి ఉంటుందా? ఆత్మలైన మీరు ఆత్మల నుండి తీసుకోవటం కాదు, మీరు వారికి ఇవ్వాలి. కేవలం ఒక్క తండ్రి నుండి మాత్రమే తీసుకోవాలి. ఏదైతే తీసుకున్నారో అది అందరికీ ఇవ్వాలి. దాతలు కదా! మరయితే ఇది సదా స్మృతిలో ఉంటుందా? లేక ఎక్కడైతే ఇవ్వాలో అక్కడ కూడా తీసుకోవాలనే కోరిక పెట్టుకుంటున్నారా? ఒకవేళ ఆత్మ. ఆత్మ ద్వారా ఏదైనా తీసుకోవాలనే కోరిక పెట్టుకున్నట్లయితే అక్కడ ఏమి ప్రాప్తిస్తుంది? అల్పకాలికంగానే లభిస్తుంది కదా! అల్పజ్ఞ ఆత్మల ద్వారా ప్రాప్తించేది కూడా అల్పకాలికంగానే ఉంటుంది. సర్వజ్ఞుడైన తండ్రి ద్వారా సదాకాలిక ప్రాప్తి లభిస్తుంది. ఎక్కడ తీసుకోవాలో అక్కడ తీసుకుని, ఎక్కడ ఇవ్వాలో అక్కడ ఇస్తున్నారా? లేక అప్పుడప్పుడు మార్చేస్తున్నారా? ఒకవేళ ఆత్మ, ఆత్మకి ఏదైనా ఇస్తున్నా కానీ బాబా నుండి తీసుకున్నదే ఇస్తున్నారు కదా? కనుక ఎవరి నుండి కొంచెం కూడా ఏదైనా తీసుకోవాలనే కోరిక అనేది మిమ్మల్ని స్వమానం నుండి క్రిందకి పడేస్తుంది.


Created by Universal Document Converter

అదేవిధంగా మీరు కూడా ఎప్పుడైనా ఏ ఆత్మకి అయినా బాబా ద్వారా లభించిన ఖజానా ఇవ్వటానికి నిమిత్తమవుతుంటే అప్పుడు కూడా ఏమి స్మృతి ఉంటుంది? ఆత్మ దగ్గర తనదంటూ ఏమైనా ఉందా? బాబా ఇచ్చినదే తమదిగా చేసుకున్నారు. కనుక ఇతరులకు ఇవ్వటానికి నిమిత్తమవుతున్నప్పుడు కూడా ఆ సమయంలో కూడా బాబా యొక్క ఖజానాను ఇస్తున్నాను అని స్మృతి లేకపోతే ఆ ఆత్మల యొక్క శ్రేష్ఠ సంబంధాన్ని జోడించలేరు. ప్రతీ కర్మ చేస్తూ ఈ స్మృతిలో ఉంటున్నారా? మీ శ్రేష్ఠ స్వమానం యొక్క నషా కూడా ఉండాలి. దాంతో పాటు ఇంకా ఏమి ఉంటుంది? (సంతోషం) బుద్ధిలో నషా ఎంతగా ఉంటుందో కర్మ అంతగా నమ్రత ఉండాలి. నయనాలలో సదా నమ్రత ఉంటుంది, అందువలన ఈ నషాలో ఎప్పుడూ నష్టం ఉండదు. అర్ధమైందా?

కేవలం నషా పెట్టుకోవటమే కాదు. ఒకవైపు అతి నషా, రెండవ వైపు అతి నమ్రత. చెప్పాను కదా - ఉన్నతోన్నతమైన తండ్రి కూడా పిల్లల ముందు బానిస అవుతున్నారు అంటే అది నమ్రత అయ్యింది కదా! ఎంత ఉన్నతమో అంత నమ్రత - ఈవిధంగా సమానత ఉంటుందా? లేక ఏ సమయంలో నషాలో ఉంటున్నారో అప్పుడిక ఏమీ తెలియటం లేదా? ఎందుకంటే ఎప్పుడైతే మీరు మీ యొక్క ఈ స్వమానం యొక్క నషాలో ఉంటారో మేము విశ్వరచయితకి కూడా యజమానులం అని, ఆవిధంగా నషాలో ఉండేవారి కర్తవ్యం ఏమిటి? విశ్వకళ్యాణం, విశ్వకళ్యాణమనేది నమ్రత లేకుండా జరగదు. బాబాని కూడా మీవారిగా ఎప్పుడు చేసుకోగలిగారంటే బాబా కూడా నమ్రతతో పిల్లలకు సేవాధారిగా అయినప్పుడు. ఆవిధంగా తండ్రిని అనుసరించండి.

బాబా నుండి ఎన్ని ఖజానాలు లభించాయి? సదా ఇదే పరిశీలించుకోండి. మీరు ఎన్ని ఖజానాలకు యజమానులో తెలుసా? (లెక్కలేనన్ని) అయినా కానీ ముఖ్యమైనవి వర్ణించవచ్చు కదా! ఈ సంగమయుగంలో ముఖ్యమైన ఖజానాలు ఎన్ని? మీకు ఎన్ని లభించాయి? అన్నింటికంటే ఉన్నతమైన ఖజానా - తండ్రి లభించారు. మొదటి నెంబరు ఖజానా ఇదే కదా! ఎవరికైనా కానీ తాళంచెవి లభించిందంటే అన్నీ లభించినట్లే. అదేవిధంగా బాబా లభించారంటే అన్నీ లభించినట్లే. ఇంకా ఏమి లభించాయి? వాటిని కూడా వెనువెంట వర్ణన చేయండి. జ్ఞానం కూడా లభించింది. అష్టశక్తులు కూడా లభించాయి. ఒకొక్క శక్తిని వేర్వేరుగా వర్ణించండి. వేర్వేరు శక్తులు కూడా ఖజానా రూపంలో ఉంటాయి. అదేవిధంగా బాబా యొక్క గుణాలను ఎలా అయితే వర్ణిస్తున్నారో అదేవిధంగా ఆ గుణాలను కూడా ఖజనాల మాదిరిగా వర్ణన చేయవచ్చు. అదేవిధంగా ఈ సంగమయుగి సమయం యొక్క ఒక్క సెకండు కూడా ఖజానా. ఎలాగైతే ఖజానా ద్వారా ప్రాప్తి లభిస్తుందో అలాగే ఈ సంగమయుగి ఒకొక్క సెకండు ద్వారా శ్రేష్ఠ ప్రాప్తిని మీరు పొందవచ్చు. కనుక ఈ సంగమయుగి సమయం కూడా అనగా ఒకొక్క సెకండు అనేక కోటానుకోట్ల కంటే ఎక్కువ గొప్ప ఖజానా. అనేక కోట్లను కలిపి ఒకవైపు మరియు సంగమయుగం యొక్క ఒక్క సెకండు మరోవైపు పెడితే సంగమయుగం యొక్క ఒక్క సెకండే శ్రేష్ఠంగా లెక్కించబడుతుంది. ఎందుకంటే ఆ సెకండు ద్వారానే సదాకాలిక ప్రాలబ్దం ప్రాప్తిస్తుంది. అందరికీ చెప్తారు కదా - ఒక్క సెకండులో ముక్తి - జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని తీసుకోండి అని. అంటే ఒక్క సెకండు కూడా చాలా విలువైనది కదా! కనుక సంగమయుగం యొక్క సమయం కూడా గొప్ప ఖజానా.

ఇప్పుడు ఈ ఖజానాలను పరిశీలించుకోండి - మేము ఈ ఖజానాలన్నింటినీ స్వయంలో ఎంత వరకు ధారణ చేశాము? కొన్ని ఖజానాలు ధారణ అయ్యాయి, కొన్ని అవ్వలేదు... ఇలా లేరు



Created by Universal Document Converter

కదా? ఏ ఖజానా అయినా కానీ సగమే లేదు కదా! వంచితులుగా అయితే ఉండరు కానీ సగమే ప్రాప్తించింది అంటే కూడా చంద్రవంశీ అయిపోయారు, సూర్యవంశీ అవ్వలేదు. సూర్యవంశీయులు అనగా సంపన్నులు. ఏ విషయంలోనైనా సంపన్నులుగా లేకపోతే సూర్యవంశీ అని అనరు. కనుక ఖజానాలన్నింటినీ ఎదురుగా పెట్టుకుని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – ఈ ఖజానాల ఎంత వరకు ఉంది? ఎంత శాతంలో ఉంది? కొంచెంలోనే సంతోషం అయిపోయేలా ఉండకూడదు. కనుక ఈ ఖజానాలన్నింటినీ పరిశీలించుకోవాలి దాంతోపాటు లభించిన ఖజానాలను మహాదాని అయ్యి ఇస్తున్నానా లేక స్వయం కోసమే పెట్టుకుంటున్నానా ఇది కూడా పరిశీలించుకోండి. మహాదానిగా ఎవరైతే ఉంటారో వారు తమవి కూడా ఇతరులకి ఇచ్చేస్తారు. అయినా కానీ వారు బికారి అవ్వరు. ఎందుకంటే ఎవరైతే ఇస్తారో వారికి స్వతహాగానే ఖజానాలు పెరిగిపోతాయి. అదేవిధంగా పవిత్రత అనే ఖజానాను ఎంత వరకు అందరికీ ఇచ్చాను అనేది కూడా పరిశీలించుకోండి. అలాగే అతీంద్రియ సుఖం యొక్క ఖజానా గురించి కూడా చూసుకోండి. ఎక్కువ మీ కోసం ఉపయోగిస్తున్నారా లేక విశ్వ సేవ కోసం ఉపయోగిస్తున్నారా? మీ కోసం అయితే మీకు లభించాయి కదా? కానీ ఇప్పుడు విశ్వ సేవ కోసం ఉపయోగించే సమయం. కనుక పరిశీలించుకోండి – ప్రతీ ఖజానాను స్వయం కోసం ఎంత ఉపయోగిస్తున్నాను మరియు ఇతరుల కోసం ఎంత ఉపయోగిస్తున్నాను? దీనినే సంపూర్ణ స్థితి అని అంటారు. మరయితే సర్వ ఖజానాలను ఇతరుల కోసం ఉపయోగిస్తున్నారా? జ్ఞాన ఖజానాను, శక్తుల ఖజానాను మీకోసమే ఉపయోగిస్తూ ఉన్నట్లయితే అది కూడా సంపూర్ణ స్థితి కాదు. ఇప్పుడు ఇతరుల కొరకు ఉపయోగించే సమయం. ఒకవేళ ఇప్పటికీ సర్వ ఖజానాలను స్వయం కోసమే ఉపయోగిస్తూ ఉన్నట్లయితే ఇతరుల కొరకు మహాదాని లేదా వరదానిగా ఎప్పుడు అవుతారు? ఇప్పుడిక మీ కోసం ఉపయోగించనవసరం లేకుండా ఉండాలి, ఈ అభ్యాసం చేయండి. సర్వ ఖజానాలను ఇతరుల కోసమే ఉపయోగించినట్లయితే మీరు ఖాళీ అయిపోతారా? ఎలాగైతే బాబా తన విశ్రాంతి సమయాన్ని కూడా శరీరానికి ఏదైతే అవసరమో ఆ సమయాన్ని కూడా తన కోసం కాకుండా విశ్వకళ్యాణార్థం ఉపయోగించారో అదేవిధంగా సర్వశక్తులను కూడా విశ్వకళ్యాణం కోసం ఉపయోగించండి, మీ కోసం కాదు. అందరూ బాబా సమానంగా అవ్వాలంటే బాబా సమాన స్థితిని కూడా ధారణ చేయాలి కదా! ఇతరులకి ఇవ్వటంలో నిమగ్నం అయిపోతే స్వయం సర్వ విషయాల్లో సంపన్నం అవ్వటం అనుభవం చేసుకుంటారు. ఇతరులని చదివించటంలో మీరు చదువుకున్నట్లే కదా! ఇప్పుడు డబల్ సమయం అనగా మీ కోసం వేరుగా, ఇతరుల కోసం వేరుగా ఉపయోగిస్తున్నారు. కానీ ఇప్పుడు ఒకే సమయంలో రెండు పనులు చేయండి. ఎందుకంటే సమయం తక్కువగా ఉంది. సమయం తక్కువగా ఉంటే డబల్ కోర్సు చదవాల్సి ఉంటుంది. ఇది కూడా అంతే. సమయం సమీపంగా వస్తూ ఉంది. ఇతరులకి ఇవ్వటంతో పాటు మీ కోసం కూడా జమ చేసుకోండి. మీ కోసం ఉపయోగించుకోకండి. ఒకవేళ ఇప్పటి వరకు కూడా మీ కోసమే ఉపయోగిస్తూ ఉన్నట్లయితే లేదా సమయం పోగొడుతూ ఉన్నట్లయితే విశ్వ మహారాజులుగా కాలేరు. లక్ష్యం అయితే విశ్వమహారాజులు అవ్వాలని కదా! మొదట్లో జ్ఞాన గంగలు వెలువడినప్పుడు ఆసమయంలో వారి సేవ యొక్క విశేషత ఏమిటి? ఆ సమయంలో వచ్చిన వారసులలో మరియు ఈ సమయంలో వస్తున్న ఆత్మలలో తేడా ఉంది ఎందుకు? ఆ సమయంలో నాది అనేది లేదు, విశ్వ కళ్యాణార్థం తమదంతా ఇవ్వాలనే భావన వారికి ఉంది. పొదుపు మరియు ఒకని పేరునే ప్రసిద్ధి చేసేవారు

Created by Universal Document Converter

(ఏకానమి మరియు ఏక్‌నామి). ఖజానాలన్నింటినీ పొదుపు చేసేవారు. వ్యర్థం చేసేవారు కాదు. సమయం మరియు శక్తి ఏవైతే ఉన్నాయో వాటిని ఇతరుల కోసం ఇచ్చేవారు. అనగా మహాదాని స్థితి ఉండేది. ఎందుకంటే విశేషంగా నిమిత్తమయ్యారు. మరి అప్పటి స్థితి మరియు ఇప్పటి స్థితి రెండింటినీ చూడండి. ఎంత తేడా ఉంటుందో! ఇప్పటి వారికి మొదట స్వయం యొక్క సాధనాల గురించి ఆలోచిస్తారు ఆ తర్వాత సేవా సాధనం అంటే మొదట సౌకర్యాలు తర్వాత సేవ. కానీ ఆదిలో మొదట సేవ, తర్వాత సౌకర్యాలు లభించినా లభించకపోయినా పర్వాలేదు. సౌకర్యాలు ఉంటే సేవ చేస్తాం అనేది ఆలోచనమాత్రంగా కూడా ఉండేది కాదు. సాధనాలు ఉంటే సేవ చేస్తాం, సహయోగులు ఉంటే సేవ చేస్తాం, మంచి భూమి అయితే సేవ చేస్తాం... ఇలాంటి సంకల్పాలు ఉండేవి కావు. ఎక్కడికి వెళ్ళినా ఎలాంటి పరిస్థితి అయినా, ఎలాంటి సౌకర్యాలు ఉన్నా సహనశక్తితో సేవని వృద్ధి చేయాలి. ఇదే మహాదాని స్థితి. స్వయం యొక్క త్యాగం ద్వారా ఇతరుల యొక్క భాగ్యం తయారవుతుంది. ఎక్కడ స్వయం యొక్క త్యాగం ఉండదో అక్కడ ఇతరుల యొక్క భాగ్యం తయారవ్వదు. కనుక ఆదిలో వారి స్థితిలో స్వయం యొక్క సర్వ సుఖాల త్యాగం ఉండేది, దాని ద్వారానే భాగ్యం తయారయ్యింది. ఎంత త్యాగమో అంత ఇతరుల యొక్క భాగ్యం తయారుచేస్తున్నారు ఇప్పుడు కనుకనే వారసులు గుప్తం అయిపోయారు. ఇప్పుడు మరలా అదే మహాత్యాగిగా అయ్యే సంస్కారం లేదా సదా సర్వప్రాప్తులు ఉన్నప్పటికీ, సర్వ సాధనాలు ఉన్నప్పటికీ సాధనాలలోకి రాకండి, సాధనలో ఉండండి. ఇప్పుడు సాధన తక్కువ, సాధనాలు ఎక్కువ. ఆదిలో సాధనాలు తక్కువ, సాధన ఎక్కువ. అందువలన ఇప్పుడు నిరంతరం ఆ సాధనలో ఉండండి అంటే సాధనాలు ఉన్నా కానీ త్యాగవృత్తిలో ఉండండి. దీని ద్వారా కొద్ది సమయంలో ఉన్నత ఆత్మల భాగ్యం తయారవుతుంది. బాప్‌దాదా అందరి చేతులలో ఆత్మల యొక్క భాగ్యం తయారుచేసే రేఖను గీసుకునే అధికారం ఇచ్చారు. మీ త్యాగం యొక్క లోపం కారణంగా అనేకాత్మల భాగ్యరేఖను సంపన్నం చేయలేకుండా ఉండకూడదు. చాలా భాద్యత ఉంది. ఎలాగైతే సమయం సమీపంగా వస్తూ ఉందో అలాగే సంకల్పాలను కూడా వ్యర్థంగా పోగొట్టకుండా ఉండే భాద్యత ప్రతీ ఆత్మపై పెరుగుతూ ఉంటుంది. ఇప్పుడు మీరు బాల్యంలో ఉన్నట్లు భావించకండి. చిన్నతనంలో ఏమి చేసినా బావుంటుంది. పిల్లలుగా ఉన్నప్పుడు సోమరిగా ఉన్నా బావుంటుంది, పెద్దవారిగా అయిన తర్వాత సోమరిగా ఉంటే బావుండదు అందువలన సమయాన్ని అనుసరించి మీ స్వమానాన్ని కాపాడుకుంటూ భాద్యతను సంభాళిస్తూ వెళ్ళండి. అర్థమైందా? మంచిది.

**బాబాని సర్వ సంబంధాలతో తమవారిగా చేసుకునేవారికి, సదా సర్వఖజానాలను సర్వాత్మల కోసం దానం ఇచ్చే మహాదాని, వరదాని, మహాత్యాగి మరియు పదమాపద భాగ్యవంత పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter

# అంతిమ పురుషార్థం...... 16-5-73

**మూర్ఛితులను స్మృతిలోకి తీసుకువచ్చేవారు, సర్వులకు సహయోగం ఇచ్చేవారు మనుష్య ఆత్మలను దేవాత్మలుగా తయారుచేసేవారు సర్వశక్తివాన్ శివబాబా మాట్లాడుతున్నారు -**

స్వయాన్ని సర్వశక్తులతో సంపన్నమూర్తిగా అనుభవం చేసుకుంటున్నారా? బాప్‌దాదా ద్వారా ఈ శ్రేష్ఠ జన్మ యొక్క వారసత్వంగా ఏమి ప్రాప్తించింది? వారసత్వానికి అధికారి అనగా సర్వశక్తులకు అధికారిగా అవ్వడం. సర్వశక్తులకు అధికారి అనగా మాస్టర్ సర్వశక్తివంతులుగా అయ్యారా? మాస్టర్ సర్వశక్తివంతులుగా అవ్వడం ద్వారా ఏదైతే ప్రాప్తి స్వరూపాన్ని అనుభవం చేసుకుంటారో ఆ అనుభవంలో నిరంతరం స్థితులై ఉంటున్నారా లేక దీంట్లో తేడా ఉందా? వారసత్వానికి అధికారిగా అవ్వడంలో కేవలం రెండు విషయాలు బుద్ధిలో ఉంచుకోవడం ద్వారా ఆ తేడా సమాప్తం అయిపోయి నిరంతరం ఆ స్థితిని తయారుచేసుకోగలరు, ఆ రెండుమాటలు ఏవి? అవేమిటో మీకు తెలుసుకూడా మరియు చేస్తున్నారు కూడా కానీ నిరంతరం చేయడంలేదా? ఒకటి స్మృతిని యదార్థంగా తయారుచేసుకోవడం రెండు కర్మని యదార్తంగా తయారుచేసుకోవడం. ఆ రెండు మాటలు ఏవి? ఒకటి స్మృతి శక్తిశాలిగా తయారుచేసుకునేటందుకు సదా సంబంధం జోడించబడే ఉండాలి మరియు కర్మని శ్రేష్ఠంగా తయారుచేసుకునేటందుకు సదా దిద్దుబాటు చేసుకుంటూ ఉండాలి (కనెక్షన్ మరియు కరెక్షన్) ప్రతి కర్మలో దిద్దుబాటు చేసుకోవడం లేదు అందువలన మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో నిరంతరం స్థితులు కాలేకపోతున్నారు ఈ రెండు మాటలు ఎంత సరళమైనవి ఇక్కడికి వచ్చిందే అందుకోసమే కదా ఏ కర్తవ్యం కోసం వచ్చారో దానిని చేయడం కష్టమా? కష్టంగా ఎవరికి అనుభవం అవుతుంది? బలహీనంగా ఉన్నవారికి. అలాంటివారు కష్టంగా ఎందుకు అనుభవం చేసుకుంటారు? సంబంధం జోడించబడి ఉన్నా కానీ అప్పుడప్పుడు కష్టంగా అనుభవం చేసుకుంటారు. ఎందుకంటే శ్రమించరు తెలిసో మరియు అర్థం చేసుకుంటారు కూడా నడుస్తారు కాని నడుస్తూ నడుస్తూ మరలా విశ్రాంతికి ఇష్టమైనవారిగా అయిపోతారు. బాప్‌దాదాకి ఇష్టమైవారిగా కాదు విశ్రాంతికి ఇష్టమైనవారిగా అయిపోతారు అందువలన తెలిసినా కానీ అలాంటి స్థితే తయారవుతుంది. ఇలాంటి విశ్రాంతికి ఇష్టమైన వారు బాబా సమానంగా శ్రేష్ఠ కర్మ చేయడంలో శ్రేష్ఠ స్థితిని పొందలేరు. అందువలన ప్రతి సంకల్పాన్ని ప్రతికర్మను సరిదిద్దుకోండి మరియు బాప్‌దాదా యొక్క కర్మలతో సంబంధం జోడించండి. ఇది బాబా సమానంగా ఉందా అని చూడండి. శ్రేష్ఠాత్మలైన మీ యొక్క అంతిమ పురుషార్థం ఏమి మిగిలి ఉంది? అంతిమ స్థితి యొక్క అంతిమ పేపర్ యొక్క ప్రశ్న ఏమిటో తెలుసా? తెలిసిన వాళ్ళు తప్పక పాస్ అవుతారు కదా? మీ అందరికీ అంతిమ పరీక్ష యొక్క అంతిమ ప్రశ్న ఏమిటో తెలుసా? మీ లాస్ట్ ప్రశ్న ఏమిటో మీ భక్తులకు కూడా తెలుసు వారు కూడా వర్ణిస్తూ ఉంటారు మీ భక్తులకు తెలుసు కానీ మీకు తెలీదా! అంటే భక్తులు మీకంటే తెలివైనవారిగా అయిపోయారా ఈనాటి శ్రేష్ఠాత్మల యొక్క కల్పపూర్వక ఫలితం భక్తులకు తెలుసు కానీ మీరు మీ వర్తమాన పురుషార్థం యొక్క అంతిమ స్థితిని మరిచిపోయారు. ఆ అంతిమ స్థితిని మాటిమాటికి వింటుంటారు మహిమ కూడా చేస్తుంటారు గీతాభగవానుడి ద్వారా గీతాజ్ఞానం అంతా విన్న తరువాత అంతిమ స్థితిని ఏవిధంగా వర్ణిస్తారు (నష్టోమోహ స్మృతిర్లబ్ధ:) భక్తులు మీ యొక్క స్థితిని ఈ విధంగా వర్ణన చేస్తున్నారు మరైతే అంతిమ పేపర్‌లో ప్రశ్న ఏమిటి? స్మృతి స్వరూపంగా ఎంతవరకు అయ్యారు

Created by Universal Document Converter

మరియు నష్టోమోహాగా ఎంతవరకు అయ్యారు. ఇదే అంతిమ ప్రశ్న. ఈ అంతిమ ప్రశ్నను సంపూర్ణంగా ప్రత్యక్షంలోకి తీసుకువచ్చేందుకు ఈ రెండు మాటలను ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. ఇప్పుడిక అందరూ పాస్‌విత్‌ఆనర్ అయిపోతారు కదా. అంతిమ ఫలితం ప్రకటించడానికి ముందే ప్రశ్న ప్రకటించబడిపోయింది. అయినా కానీ 108 మందే వచ్చారు. అంత కష్టమా ఏమిటి? మొదటిరోజే ఈ ప్రశ్న తెలిసిపోయింది. జన్మ తీసుకున్నరోజే అంతిమ ప్రశ్న ఏమిటో చెబుతారు. ఇప్పుడు శ్రేష్ఠాత్మలైన మీరందరూ ఎవరైతే కూర్చుని ఉన్నారో వారందరూ పాస్ అయ్యేవారే కదా? చెప్పాను కదా పాస్ అయ్యేటందుకు పాస్ అనే మాటను మరో అర్ధంతో ప్రత్యక్షంలోకి తీసుకురండి అదేమిటంటే ఏదైతే జరిగిపోయిందే అది పాస్ అయిపోయింది అనగా జరిగిపోయింది. జరిగిపోయిందేదో జరిగిపోయిందిగా భావించి నడుస్తూ వెళ్లండి అప్పుడు మీరు పాస్ అయిపోలేరా? అలాగే పాస్ అనే మాటను హిందీలో ఉపయోగించినప్పుడు తోడు అనే అర్థం వస్తుంది. మీరు బాప్‌దాదాకి దగ్గరగా ఉన్నారు. ఈ రకంగా ఈ మాటను మూడురూపాలతో స్మృతిలో ఉంచుకోండి. పాస్ అయ్యారు, బాబాకి దగ్గరగా ఉండాలి మరియు పాస్ అయిపోయింది. అప్పుడు ఫలితం ఏమి వస్తుంది? సంఘటనకు స్మృతిచిహ్నంగా విజయీమాల ఏదైతే మహిమ చేయబడుతుందో ఆ విజయీమాలలో మణులుగా తప్పకుండా అయిపోతారు.

బాప్‌దాదా పిల్లలను సదా తనదగ్గరే ఉండమని ఆహ్వానిస్తుంటే తనతోపాటు ప్రతి చరిత్రను అనుభవం చేసుకోమని ఆహ్వానిస్తుంటే ఇలాంటి శ్రేష్ఠ ఆహ్వానాన్ని స్వీకరించడం లేదు ఎందుకు? కల్పమంతటిలో ఆత్మలైన మీకు శ్రేష్ఠాత్మల ద్వారా లేదా సాధారణ ఆత్మల ద్వారా రకరకాల ఆహ్వానాలు లభిస్తూ ఉంటాయి. కానీ ఈ ఆహ్వానం అయితే ఇప్పుడు లేకుండా మరెప్పుడూ లేదు. ఈ ఆహ్వానాన్ని స్వీకరించాలి అనగా మిమ్మల్ని మీరు బాబాకి దగ్గరగా పెట్టుకోవాలి. దీంట్లో కష్టం ఏముంది. ఆహ్వానం మేర స్వయం చేరుకోవాల్సి ఉంటుందంతే. ఇక మిగతా బాధ్యత అంతా ఆహ్వానించినవారిపై ఉంటుంది. మిమ్మల్ని మీరు బాబాకి దగ్గరగా తీసుకువెళ్ళాలి అంటే బుద్ధితో బాబాకి దగ్గరగా ఉండాలి. దీంట్లో శ్రమ ఏముంది? ఈరోజుల్లో ఎవరైనా సాధారణ వ్యక్తికి ఈ రోజు నువ్వు నాతో ఉండాలని ప్రెసిడెంట్ ఎవరైనా ఆహ్వానిస్తే ఏమి చేస్తారు (ధైర్యం పెట్టుకోలేరు) అయితే వారు ధైర్యం ఇస్తే ఏమి చేస్తారు, ఆలస్యం చేస్తారు. మరైతే బాబా యొక్క ఆహ్వానాన్ని సదా ఎందుకు స్వీకరించలేకపోతున్నారు. మిమ్మల్ని లాగే త్రాళ్లు ఏవైనా ఉన్నాయా? పిల్లలు శక్తివంతులా లేక తండ్రియా? అతి శక్తివంతులు ఎవరు? ఎవరు ఎంత శక్తిశాలి అయినా దాని నుండి ప్రాప్తించేది ఏమిటి, ప్రాప్తి యొక్క అనుభవీ స్వరూపం ఆధారంగా ఆ ఆకర్షణలో ఆకర్షితం అయిపోవడం బ్రాహ్మణాత్మలకు శోభిస్తుందా? బ్రాహ్మణాత్మలకు లేదా శ్రేష్ఠాత్మలకు ప్రభావశాలి అయిన మాయ కూడా ఏ రూపంలో కనిపిస్తుంది కాగితపు పులి వలే అనుభవం అవుతుందా? ప్రభావశాలి అయిన మాయ మాకోసం కాగితపు పులిలాంటిది అనగా ఆటబొమ్మ అని అనేవారు చేయి ఎత్తండి. మాయని కాగితపు పులిలా చేసుకోలేదా? ప్రాణంలేనిది కాదా మాయ? అలంకారం కోసం పెట్టుకున్నదానిని చూసి స్వయం భయపడరు, ఇతరులు భయపడతారు. ఇప్పుడు మాయలో ప్రాణం ఉందా? అప్పుడప్పుడు ప్రాణం పోసుకుంటుందా? మాయని మూర్ఛితంగా చేయలేదా? మూర్ఛితం అయిపోయిందా ఇప్పటికీ బ్రతికే ఉందా, మూర్ఛితం చేసారా? మీకోసం మాయ చనిపోయిందా? ఏ స్థితి వరకు వచ్చింది? చనిపోయిందా, కాలిపోయిందా లేక మూర్ఛితం అయిపోయిందా? మూడు స్థితులు కొందరికీ మూర్ఛిత రూపంలో, కొందరికీ చనిపోయింది,


Created by Universal Document Converter

కొందరికి కాలిపోయింది. అంటే నామరూపాలు లేకుండా అయిపోయింది. ఇప్పుడు ప్రతి ఒక్కరు మిమ్మల్ని మీరు చూసుకోండి ఏ స్థితి వరకు చేరుకున్నారో. మాయని మూర్ఛితం చేయడానికి బదులు స్వయం మూర్ఛితం అయిపోవడం లేదు కదా? సంజీవని మూలిక సదా వెంట ఉంచుకుంటే ఎప్పుడూ కూడా మూర్ఛితులు కాలేరు. మూర్ఛితం చేసేవారు ఎప్పుడు మూర్ఛితులు కారు. బ్రాహ్మణ జీవతం యొక్క కర్తవ్యమే ఇది. జన్మతీసుకునేముందు ఏమి ప్రతిజ్ఞ చేశారు? మాయాజీత్, జగత్‌జీత్‌గా అవుతామని ప్రతిజ్ఞ చేశారు కదా ఇదే మీ జన్మ కర్తవ్యం. జన్మించినప్పటి నుండి చేసేపని కష్టమని ఎలా అనిపిస్తుంది? మంచిది

**సదా తెలివిలో ఉండేవారు, సదా సర్వశక్తులతో సంపన్నంగా ఉండేవారు, సదా బాప్‌దాదాతో పాటు ఉండేవారు, సదా బాబా కర్తవ్యంలో చేయి అందించేవారు, సదా సహయోగి, సదా విజయీ శ్రేష్ఠాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## ఎలాంటి లక్ష్యమో అలాంటి లక్షణాలు ...... 17-5-73

**జ్ఞానసాగరుడు, సర్వశక్తివంతుడు, ఆనంద సాగరుడు, దయా సాగరుడు, కళ్యాణకారి బాబా మాట్లాడుతున్నారు -**

బాబా యొక్క విశేషతలు ఏవైతే ఉన్నాయో వాటిని మీలో అనుభవం చేసుకుంటున్నారా? అందరికీ కూడా ఈ చదువు యొక్క ముఖ్య నాలుగు సబ్జెక్టుల గురించి చెబుతుంటారు కదా అదేవిధంగా బాబా యొక్క ముఖ్యమైన నాలుగు విశేషతలు ఏమిటో తెలుసా? నాలుగు సబ్జెక్టులను అనుసరించి నాలుగు విశేషతలు. ఒకటి - జ్ఞాన సాగరులు, రెండు - సర్వశక్తివంతులు, మూడు - సేవాధారి నాలుగు - దయాసాగరులు. ముఖ్యమైన ఈ నాలుగు విశేషతలను స్వయంలో అనుభవం చేసుకుంటున్నారా? ఈ నాలుగింటి శాతంలో చాలా తేడా ఉందా లేక కొంచెమే ఉందా? తండ్రిని అనుసరించేవారే కదా! నాలుగు సబ్జెక్టులు జీవితంలో సహజ రూపంలో ఉన్నాయా లేక ఎక్కడ దిగడం అనేది సహజ రూపంలో ఉందా? ఎంత శాతం సహజరూపంలో ఉంది. 14 కళల వరకు సహజ రూపంలో ఉన్నాయా సంపూర్ణ స్థితిని పొందేటందుకు ఇప్పుడు పురుషార్థం యొక్క వేగం తీవ్రం అవ్వకపోతే సమయం అనుసారంగా స్వయాన్ని సంపన్నంగా తయారుచేసుకోగలరా? తాత్కాలికంగా కార్యం కోసం బాప్‌దాదా యొక్క లేదా మీ మతం అనుసారంగా ఏదైతే స్థితి తయారవుతుందో అది వేరే విషయం. కానీ అంతిమ స్థితిని అనుసరించి అంతేవేగంతో ముందుకు వెళ్తున్నారా? మీ వేగంతో మీరు సంతుష్టులేనా? దీనికొరకు కూడా ప్లాన్ తయారుచేసుకుంటున్నారా లేక కేవలం సేవ కొరకే ప్లాన్ తయారుచేస్తున్నారా? సేవ కోసం ఎలాఅయితే రకరకాల ప్లాన్లు తయారుచేస్తారో అదేవిధంగా మీ పురుషార్థం యొక్క వేగంతో మీరు సంతుష్టంగా ఉండేటందుకు ఏదైనా ప్లాన్ తయారుచేస్తున్నారా? ప్రత్యక్షప్రాప్తి లేదా సఫలత లభించినప్పుడే దాని అనుసారంగానే వేగం తీవ్రం అవుతుంది. మీ వేగంతో మీరు సంతుష్టంగా ఉన్నప్పుడు తిరిగి మరలా శక్తిశాలి ప్లాన్ తయారుచేయాలి కదా! సేవలో సఫలత తక్కువగా ఉంటుందంటే దానికొరకు ఏదొక కొత్త


Created by Universal Document Converter

విషయాలు ఆలోచిస్తున్నారు కదా? రకరకాల పద్ధతుల్లో నడుచుకుని ఈ భూమిని సరిచేయడానికి ప్రయత్నిస్తున్నారు కదా! స్వయం చేయలేకపోయినా కానీ సంఘటన యొక్క సహయోగం ద్వారా సరిచేస్తున్నారు కదా అలాగే ఈ విషయం గురించి కూడా అంతే స్పష్టంగా ఉన్నారా? మీపట్ల మీకు అంత సంలగ్నత ఉందా, మీ గురించి మీకు ఎంత చింత ఉంది. ఏమి ప్లాన్ తయారుచేస్తున్నారు. మీ వేగాన్ని పెంచుకునేటందుకు ఏదైనా కొత్త ప్లాన్ తయారుచేసారా? ఏకాంతంలో ఉంటూ స్మృతియాత్రను పెంచుకునేటందుకు ఏదైనా ప్లాన్ తయారుచేశారా. ఎలా అయితే ఎవరైతే విశేష సేవా వేదికపైకి వస్తారో వారు తమ యొక్క ప్రతి పనిని సెట్ చేసుకునే ప్లాన్ తయారు చేసుకోవాల్సి ఉంటుంది.

అదేవిధంగా అమృతవేళ మీ పురుషార్ధం యొక్క ప్లాన్ సెట్‌చేసుకోవాలి. ఏదొక విషయంపై లేదా ఏదొక బలహీనతపై విశేష ధ్యాస పెట్టి పురుషార్ధం యొక్క ధ్యాస పెట్టుకోవాలి. ప్రతి ఒక్కరు తమతమ ధైర్యాన్ని అనుసరించి ఆ ప్లాన్ బుద్ధిలో పెట్టుకోవాలి. రోజంతటిలో ఏది ప్రత్యక్షంలోకి తీసుకురావాలో, ఎంత శాతం ప్రత్యక్షంలోకి తీసుకురావాలో బుద్ధిలో పెట్టుకోవాలి. ఈవిధంగా మీ దినచర్యతో పాటు ఈ ప్లాన్ కూడా సెట్ చేసుకోండి. రాత్రి పరిశీలించుకోండి. సెట్ చేసుకున్న మీ విషయాన్ని ఎంత వరకు ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారు. ఎంత శాతం ధారణ చేయగలిగారు. ఒకవేళ చేయలేకపోతే దానికి కారణం ఏమిటో కూడా పరిశీలించుకోవాలి. ఒకవేళ చేసినట్లయితే ఏ విశేష యుక్తి ఆధారంగా మీలో ఉన్నతిని అనుభవం చేసుకున్నారో రెండింటి యొక్క రిజల్టు ఎదురుగా తెచ్చుకోవాలి. ఈరోజు ఒక లక్ష్యం పెట్టుకున్నారు కానీ దాంట్లో అంత సఫలత రాలేదు. ఏం ప్లాన్ అయితే తయారు చేసారో అది ప్రత్యక్షంలోకి తీసుకురాలేకపోయారు అయినా కానీ దానిని వదిలేయకూడదు.

స్థూల కార్యంలో కూడా లక్ష్యం పెట్టుకున్నప్పుడు ఏ కారణంగా అయినా అది సగమే చేయగలిగితే దానిని పూర్తి చేయడానికి మరలా ప్రయత్నిస్తారు కదా అదేవిధంగా ఒకరోజు యొక్క ఈ కార్యాన్ని లక్ష్యంగా పెట్టుకుని సంపన్నంగా చేయాలి. ఒకవిషయంపై విశేష ధ్యాసపెట్టడం ద్వారా విశేష బలం లభిస్తుంది. ఏ కార్యం చేస్తున్నా అదే స్మృతి వస్తుంది అనగా స్మృతి స్వరూపులుగా అయిపోతారు. బాహ్య జ్ఞానంలో కూడా ఏ పాఠాన్ని అయినా పక్కా చేసుకోవాలంటే దానిని రెండుసార్లు, మూడు సార్లు, నాలుగు సార్లు పక్కాగా చేసుకుంటారు. దానిని వదిలిపెట్టరు అదేవిధంగా దీంట్లో కూడా మీరు లక్ష్యం పెట్టుకుని ఒక్కొక్క విషయాన్ని పూర్తిచేస్తూ వెళ్లండి దీంట్లో సోమరిగా కాకండి. అనుకున్నాము, ప్లాన్ తయారుచేసుకున్నాము కానీ ప్రత్యక్షంలోకి తీసుకురావడంలో ఒకవేళ ఏ పరిస్థితి అయినా ఎదురైతే ఇది చేసి తీరాల్సిందే అని సంకల్పంలో దృఢత ఉండాలి. ఈ దృఢత ఎంతగా ఉంటుందో అంతగా సంపూర్ణతకు సమీపంగా వెళ్ళగలరు. వర్తమాన సమయంలో ప్లాన్ కూడా ఉంది. కానీ ఏది లోపం? దృఢత. దృఢ సంకల్పం చేయడం లేదు. విశేష రూపంగా ధ్యాస పెట్టి చేసి చూపించడంలో లోపం ఉంది. మహారథీలు అనగా సేవాధారీ శ్రేష్ఠాత్మలు. సేవతోపాటు స్వసేవ గురించి కూడా ధ్యాపెట్టాలి. ఒకటి – స్వ సేవ. రెండు – విశ్వ కళ్యాణసేవ. రెండింటి సమానత సరిగా ఉంటుందా? ఇప్పుడు ఈ రకంగా మీ శ్రేష్ఠ సంకల్పాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురండి. కేవలం ఆలోచించడం కాదు. ఆలోచిస్తూ. ఆలోచిస్తూ.. సమయాన్ని గడిపేయకండి అని మీరు ఇతరులకు చెబుతారు కదా! అదేవిధంగా మీ ఉన్నతికి కొరకు ప్లాన్ ఆలోచిస్తూ దృఢ సంకల్పంతో ప్రత్యక్షంలోకి తీసుకురండి. రోజూ ఒక విశేషతను ఎదురుగా ఉంచుకుని మీకోసం


Created by Universal Document Converter

ఒక ప్లాన్ తయారుచేసుకుని ప్రత్యక్షంలోకి తీసుకువచ్చినట్లయితే కొద్ది రోజుల్లోనే మీలో గొప్ప తేడాని అనుభవం చేసుకుంటారు. ఈ విశేష వరదాన భూమిలో కూడా మీ ఉన్నతి కోసం కొన్ని ప్లాన్లు తయారుచేసుకుంటారు అవునా, లేదా. కేవలం సేవ కొరకే మీటింగ్ చేసుకుని వెళ్ళిపోతారా? మీ ఉన్నతి కొరకు రాత్రి సమయం అనేది అందరికీ ఉంది కదా! విశేష సేవ కోసం ఏదైనా ప్లాన్ చేసినప్పుడు దానిని ప్రత్యక్షంలోకి తీసుకురావడంలో ఆ రోజుల్లో నిద్రాజీత్‌గా అవ్వడం లేదా మీరు. అదేవిధంగా మీ ఉన్నతి కోసం కూడా నిద్రని త్యాగం చేసినా కానీ మీకు సమయం లభించదా. మీకు ఇక వేరే పనులు ఏమున్నాయి? ఇతర ప్లాన్లు ఏవిధంగా అయితే తయారుచేస్తున్నారో అదేవిధంగా మీ ఉన్నతికోసం కూడా ఏదో ఒక విశేష ప్లాన్‌ప్రత్యక్షంలోకి తీసుకురావాలి. ఈవిధంగా ఏవైతే ఉన్నతి యొక్క సాధనను ప్రాక్టికల్‌లోకి తీసుకువస్తారో వారికి అన్నివైపులా సహయోగమనే లిఫ్ట్ లభిస్తుంది. లక్ష్యం పెట్టుకుంటూ కూడా దాని అనుసారంగా ప్రత్యక్షంలో లక్షణాలు రావడం లేదు. దానికి కారణం మరియు నివారణ కూడా తెలుసు. జ్ఞాన సాగరులు అయిపోయారు కానీ ఇక ఏమి లోటు ఉంది. ప్లాన్లు ప్రత్యక్షంలోకి తీసుకురాకపోవడానికి కారణం ఏమిటి? శక్తివంతులు అవ్వని కారణంగా జ్ఞానాన్ని ప్రత్యక్షంలోకి తీసుకురాలేకపోతున్నారు. శక్తివంతులుగా అయ్యేటందుకు ఏమి చేయాల్సి ఉంటుంది? దీనికొరకు ప్రాక్టికల్ ప్లాన్ తయారుచేయండి. ఇప్పటి వరకు మీరే తయారుకాకపోతే మీ వంశావళిని ఎప్పుడు తయారుచేస్తారు. ప్రజలు ఎప్పుడు తయారవుతారు. కనుక ఈసారి ప్రత్యక్షంలో ఏదొకటి చేసి చూపించాలి. పురుషార్ధంలో ప్రతి ఒక్కరికి చాలా మంచి అనుభవాలు అవుతుంటాయి. ఆ అనుభవాలను ఇచ్చిపుచ్చుకుంటూ పరస్పర ఉన్నతి సాధనాలు వింటూ ఉంటే మీలో కూడా బలం నిండుతుంది. ఇలాంటి క్లాస్ ఎప్పుడైనా చేసుకుంటున్నారా? మంచిది.

## భవిష్య ప్లాన్ ...... 25-5-73

**విశ్వపరివర్తకులు, విశ్వకళ్యాణకారి, వరదాని, మహాదాని, దృష్టి ద్వారా అద్భుతం చేసే బాబా మాట్లాడుతున్నారు -**

స్వయాన్ని విశ్వ పరివర్తకులుగా లేదా విశ్వ కళ్యాణకారీగా భావిస్తున్నారా? విశ్వంలో ప్రతి ఆత్మకు సందేశం ఇచ్చేవారిగా భావించి విశ్వంలో ఎంత వరకు సందేశం ఇచ్చారు. దీని యొక్క లెక్క తీస్తున్నారా ఎక్కడెక్కడ సందేశం ఇచ్చే కర్తవ్యం ఎక్కువ జరగాలో దానికోసం కొత్త కొత్త ప్లాన్స్ తయారుచేస్తున్నారా? ఎవరికి ఏ కర్తవ్యమో లేదా బాధ్యత ఉంటుందో ఆ కర్తవ్యం అనుసారంగా సదా ప్లాన్లు వేస్తుంటారు. అదేవిధంగా ఎక్కడైనా సందేశం ఇచ్చేటందుకు లేదా బాబా పరిచయం యొక్క ధ్వనిని వ్యాపింపచేసేటందుకు ఇప్పటి వరకు ఏదైతే భిన్నభిన్న ప్లాన్లు ప్రత్యక్షంలోకి తీసుకువచ్చారో వాటన్నింటిలో ముఖ్య ప్రయత్నం ఇదే చేసారు. ఏ భూమిలో లేదా ఏ స్థానంలో సందేశం ఇవ్వాలో అక్కడ మొదట వేదిక తయారు చేస్తారు. ఉపన్యాసం తయారు చేస్తారు పబ్లిసిటీ యొక్క భిన్న భిన్న సాధనాలు అవలంబిస్తారు. వాటిద్వారా ఆ స్థానంలో ఆత్మలకు సందేశం ఇచ్చే కర్తవ్యం చేస్తూ ఉన్నారు. కానీ ఈ సాధనాల ద్వారా ఇప్పటి వరకు విశ్వంలోని అంశమాత్రపు ఆత్మలకు మాత్రమే సందేశం ఇవ్వగలిగారు. ఇప్పుడు కొద్ది సమయంలో మొత్తం విశ్వంలోని

Created by Universal Document Converter

ఆత్మలకు సందేశం ఇచ్చే లేదా జ్ఞానము మరియు యోగం యొక్క పరిచయం ఇచ్చే లేదా బాబాని గ్రహింపజేసే కర్తవ్యం చేయాల్సిందే దీంతో పాటు ఈ ప్రకృతిని కూడా పావనంగా తయారుచేయాలి అప్పుడే విశ్వ పరివర్తన జరుగుతుంది. దీనికొరకు కొద్ది సమయంలో చాలా గొప్పకార్యం చేసేటందుకు భవిష్య ప్లాన్ ఏదైనా తయారుచేసారా, ఆ రూపురేఖ బుద్ధిలోకి వస్తుందా? ఇప్పుడు ఏదైతే చేస్తున్నారో అదే రూపురేఖయా లేక కొంచెం భిన్నమైనదా అది ఏమిటో ముందుగానే చూడగులుగుతున్నారా లేక నడుస్తూ నడుస్తూ చూస్తారా ఒకవేళ స్పష్టంగా తెలిస్తే రెండుమాటల్లో చెప్పండి. సమయం తక్కువగా ఉంది కనుక. ప్లాన్ కూడా చిన్నదిగా ఉండాలి. కానీ శక్తివంతంగా ఉండాలి. ఆ రెండు మాటలు ఏమిటి? భవిష్య ప్లాన్ ప్రత్యక్షంలోకి ఆ రెండు మాటల ఆధారంగానే వస్తుంది. ఆ రెండు మాటలు ఇంతకుముందు కూడా చెప్పాను. ఒకటి – సాక్షాత్తు బాబా సమానమూర్తి, మరియు రెండు – సాక్షీ మరియు సాక్షాత్కారమూర్తి. ఎప్పటి వరకు ఈ రెండు మూర్తులుగా తయారుకారో, అప్పటి వరకు విశ్వపరివర్తనను కొద్ది సమయంలో చేయలేరు. ఈ ప్లాన్ ప్రత్యక్షంలోకి తీసుకువచ్చేటందుకు సేవలో ఎలాగైతే వేదికను మరియు ఉపన్యాసాన్ని తయారుచేసుకుంటారో, అలాగే ఇప్పుడు మీ స్థితి అనే వేదికను తయారుచేసుకోవలసి ఉంటుంది. మీ ముఖకవళికల ద్వారా భవిష్యత్తును సాక్షాత్కారం చేయించేటందుకు ఎలాగైతే భిన్నభిన్న పాయింట్లు ఆలోచించి వేదికను తయారుచేస్తారో అలాగే మీ ముఖంలో ఏవైతే ముఖ్య కర్మేంద్రియాలున్నాయో వాటి ద్వారా బాబా యొక్క చరిత్రను బాబా యొక్క కర్తవ్యాన్ని సాక్షాత్కారం చేయించాలి. బాబా గుణాలు కూడా సాక్షాత్కారం అవ్వాలి. ఇటువంటి భిన్న భిన్న పాయింట్లు తయారు చేయాలి. నయనాల ద్వారా అనగా దృష్టి ద్వారా అద్భుతం చేయగలగాలి. నయనాల దృష్టి ద్వారా ఆ ఆత్మల యొక్క దృష్టి, వృత్తి, స్మృతి మరియు కృతిని పరివర్తన చేసేయండి. మస్తకం ద్వారా మీ యొక్క లేక అందరి యొక్క స్వరూపాలను సాక్షాత్కారం చేయించండి. పెదవుల ద్వారా ఆత్మిక చిరునవ్వు ద్వారా అవినాశీ సంతోషం యొక్క అనుభవం చేయించండి. ఇలా మొత్తం ముఖం ద్వారా వర్తమాన శ్రేష్ట పదవి మరియు భవిష్య పదవి యొక్క సాక్షాత్కారం చేయించండి. మీ శ్రేష్ట సంకల్పం ద్వారా ఇతరాత్మల యొక్క వ్యర్ధ సంకల్పాలు లేదా వికల్పాలు అనే ప్రవాహంలో కొట్టుకు వెళ్ళిపోతున్న నావను మీ శక్తితో అల్పకాలికంగా ఒడ్డున చేర్చి చూపించండి. వ్యర్ధ సంకల్పాలను శుద్ధ సంకల్పాల్లోకి పరివర్తన చేసేయండి. మీ యొక్క ఒక్క మాట ద్వారా చాలా సమయం నుండి తపిస్తున్న ఆత్మలకు తమ గమ్యాన్ని చేరుకునే అనుభవం చేయించండి. ఆ ఒక్క మాట ఏమిటి? శివబాబా. శివబాబా అనడం ద్వారా గమ్యం లభించేస్తుంది. మీ యొక్క ప్రతి కర్మ అనగా చరిత్ర ద్వారా. చరిత్ర అనేది కేవలం తండ్రికే కాదు. శ్రేష్ట ఆత్మలైన మీ యొక్క ప్రతి శ్రేష్ట కర్మ కూడా చరిత్రయే. సాధారణ కర్మను చరిత్ర అని అనరు. కనుక ప్రతి శ్రేష్ఠ కర్మ రూపీ చరిత్ర ద్వారా బాబా యొక్క చిత్రాన్ని చూపించండి. ఎప్పుడైతే ఇలాంటి ఆత్మిక ప్రత్యక్ష ఉపన్యాసం చెబుతారో అప్పుడే కొద్ది సమయంలో విశ్వపరివర్తన ....... దీనికొరకు వేదిక కూడా కావాలి. వేదికను తయారుచేయడంలో ఏవేమి ముఖ్య సాధనాలు కావాలి. అదైతే మీకు తెలును కదా. మీ యొక్క ముఖ్యమైన గుర్తు ఏమిటంటే వేదికను తెలుపురంగులో తయారుచేస్తారు. మీకు ఇదే ముఖ్య గుర్తు. ఎలాగైతే మీ దుస్తులు ప్రసిద్ధమో అలాగే మీ ఆత్మ యొక్క స్థితి కూడా లేదా బాహ్య వేదికకు కూడా అదే రూపాన్ని ఇస్తారు. స్థూల వేదికపై వేటిపైన అయితే ధ్యాస పెడతారో ఒక్క వస్తువును మరిచిపోయినా కానీ వేదిక సరైన విధంగా తయారుకాదు.


Created by Universal Document Converter

వేదిక యొక్క మెరుపు మంచిగా కనిపించదు. అదేవిధంగా మీ స్థితి అనే వేదిక ద్వారా ప్రత్యక్ష ఉపన్యాసం చెప్పాలి. దీనికొరకు కూడా ఈ అన్ని విషయాల యొక్క తయారీ ఉండాలి. లైట్ కావాలి అనగా డబల్‌లైట్ స్వరూపం యొక్క స్థితి కావాలి. ఇదైతే మీకు తెలుసు రెండు రకాల లైట్లు వేదికపై ఉన్నవారు తేలికగా లేకపోతే లేవటానికి, కూర్చోడానికి భారీగా అనిపిస్తే ఉపన్యాసం వినడానికి బదులు వారిని చూస్తారు. అలాగే ఇక్కడ కూడా స్థితి డబల్ లైట్‌గా ఉండాలి. ఇక మైక్ కూడా పవర్‌ఫుల్‌గా ఉండాలి. దూరం వరకు స్పష్టంగా వినిపించాలి. కనుక మైక్‌లో కూడా శక్తి ఉండాలి. ఒక సంకల్పం చేయండి లేదా ఒక దృష్టి వేయడం ద్వారా ఆ దృష్టి సంకల్పం లైట్‌హౌస్ వలే పనిచేయాలి. ఒక స్థానంలో ఉంటూ కూడా అనేక ఆత్మలపై మీ శ్రేష్ఠ సంకల్పం మరియు దివ్యదృష్టి యొక్క ప్రభావం పడాలి. ఇలాంటి శక్తిశాలి మైక్ తయారుచేయాల్సి ఉంటుంది. ఇప్పుడు మైక్ ఏమైంది, సంకల్పం మరియు దృష్టి. దివ్య మరియు ఆత్మిక దృష్టి. అదేవిధంగా తెలుపుదనం అనగా స్వచ్ఛబుద్ధి కావాలి. దాంట్లో కొంచెం కూడా మచ్చ ఉండకూడదు. వేదికపై ఏ చిన్నమచ్చ ఉన్నా తెలుపుదనం లేకపోయినా అందరి ధ్యాస అటువైపే ఉంటుంది. అదేవిధంగా స్లోగన్ల యొక్క అలంకారం కూడా కావాలి. స్థితి అనే వేదికపైన ఏ స్లోగన్ యొక్క అలంకారం కావాలి. స్థితి అనే వేదిక మనసా, వాచా, కర్మణా యొక్క ఉపన్యాసం ఈ వేదిక కొరకు ఏ స్లోగన్ కావాలి. నేను ఆత్మ, విశ్వకళ్యాణమనే శ్రేష్ఠ కర్తవ్యం కొరకు సర్వశక్తివంతుడైన తండ్రి ద్వారా నిమిత్తమై ఉన్నాను. ఈ సూక్తి స్మృతిలో ఉండాలి. ఈ స్థితిలో ఈ స్లోగన్ గుర్తులేకపోతే మీ స్థితి శుభ్రంగా అనిపించదు. విశేష ధారణలే మీ స్లోగన్స్. అలాగే మరో స్లోగన్ నేను ఆత్మ మహాదానీ మరియు వరదాని. ఏ ఆత్మలకైతే దానమిచ్చే మరియు తీసుకునే సాహసం లేదో వారికి కూడా వరదాత అయిన తండ్రి ద్వారా లభించిన వరదానాల ద్వారా మీ స్థితి యొక్క సహయోగం ద్వారా వరదానం ఇవ్వాలి. కనుక మీ స్లోగన్ ఏమిటి నేను మహాదాని మరియు వరదానీ. ఇది స్పష్టీకరణ. ఇక మూడవ విషయం ఆత్మనైన నేను నా యొక్క చరిత్ర మరియు మాట లేదా సంకల్పం ద్వారా నా మూర్తిలో ఆత్మలందరికీ బాప్‌దాదా యొక్క చిత్రాన్ని లేదా మూర్తిని సాక్షాత్కరింపచేయాలి.

ఈవిధంగా మీ స్థితిని సుందరంగా తయారుచేసే స్లోగన్స్ ఏవైతే ఉన్నాయో వాటిని కూడా స్మృతిలో ఉంచుకోవాలి. ఈవిధంగా మీ స్థితిని మరియు ఉపన్యాసాన్ని తయారుచేసుకోండి. వేదికపై కుర్చీలో కూర్చోండి అంటే మీ స్థితి అనే కుర్చీలో కూర్చోండి. ఈవిధంగా వేదిక, ఉపన్యాసము మరియు మీ స్టేటస్ మూడు కూడా అవసరం. అప్పుడు కొద్ది సమయంలో విశ్వాన్ని పరివర్తన చేయగలరు. ఇలా చేయడం వస్తుందా. స్థితి ఇంత గట్టిగా ఉండాలి. ఈ ధ్యాస పెట్టుకోవాలి. ఏకీరసంగా, అచంచలంగా, స్థిరంగా ఉండాలి. ఏ తుఫాను, ఏ వాతావరణం మీ స్థితిని కదిలించలేకుండా ఉండాలి. ఈవిధంగా మీ తయారీలు చేసుకోండి. ఇలాంటి అభ్యాసం ఉందా, ఈవిధంగా ఎవరెడీగా ఉన్నారా? ఎవర్ హేపీగా ఉన్నారా? సెకెనులో ఎలాంటి స్థితియో, ఎలాంటి స్థానమో, ఎలాంటి ఆత్మల యొక్క భూమియో, ఆ రకంగా కొద్ది సమయంలో మీ స్థితిని తయారుచేసుకుని ప్రాక్టికల్ ఉపన్యాసం చెప్పగలిగి ఉండాలి. అర్థమైందా. ఇదే భవిష్యప్లాన్. మంచిది.

**ఈవిధంగా సదా తమ స్థితి ద్వారా స్టేటస్ ద్వారా సర్వాత్మలకు తమ సంపూర్ణ స్థితిని మరియు తమ వాస్తవిక స్థితిని సాక్షాత్కారం చేయించే శ్రేష్ఠాత్మలకు, విశ్వకళ్యాణకారి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సంగమయుగం పురుషోత్తమ యుగం ....... 30-5-73

నిర్బలులకు బలం ఇచ్చేవారు, విశ్వయజమానిగా తయారుచేసేవారు. విశ్వకళ్యాణకారి, విశ్వపరివర్తనచేసే బాబా మాట్లాడుతున్నారు -

అందరూ మిమ్మల్ని మీరు పాండవసేన యొక్క మహావీర్ లేదా మహావీరినిగా భావిస్తున్నారా? మహావీర్ అనగా స్వయాన్ని శక్తిశాలిగా భావిస్తున్నారా? ఎవరైనా నిర్బల ఆత్మ మీ ఎదురుగా వచ్చినట్లయితే వారికి బలమిచ్చేవారిగా తయారయ్యారా లేక ఇప్పటి వరకు స్వయంలోనే బలం నింపుకుంటున్నారా? మీరు దాతలా లేక తీసుకునేవారిగా అయ్యారా? సర్వశక్తుల యొక్క వారసత్వాన్ని ప్రాప్తింపచేసుకున్నారా లేక ఇప్పుడు ప్రాప్తింపచేసుకోవాలా? ఇది ప్రాప్తి చేసుకునే సమయమా లేక ప్రాప్తించే సమయమా. మహాన్‌గా తయారయ్యేటందుకు శ్రమించాల్సిన సమయమా లేక, బాబా నుండి తీసుకున్న సేవకు బదులు ఇవ్వాల్సిన సమయమా? ఒకవేళ అంతిమం వరకు ఎవరో ఒకరి ద్వారా ఏదో ఒక విధమైన సేవ తీసుకుంటుంటే సేవకు బదులు భవిష్యత్తులో ఇస్తారా? భవిష్యత్తులో ప్రాలబ్ధాన్ని అనుభవిస్తారు. లేక బదులిచ్చే సమయమా? ఈ అన్ని విషయాలను బుద్ధిలో పెట్టుకుని మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. మా యొక్క అంతిమ పాత్ర లేదా భవిష్యత్తు ఏవిధంగా ఉంటుంది. ఎప్పుడైతే ఇప్పటి నుండే సర్వాత్మలకు బాబా ఖజనా ఇచ్చేటందుకు దాతగా అవుతారో మీ శక్తుల ద్వారా దప్పికతో లేదా తపిస్తున్న ఆత్మలకు ప్రాణదానం ఇస్తారో, వరదాత అయి ప్రాప్తించిన వరదానాల ద్వారా వారిని కూడా బాబాకి సమీపంగా తీసుకువస్తారో మరియు బాబా యొక్క సంబంధంలోకి తీసుకువస్తారో అప్పుడే ఇప్పటి దాత స్థితి యొక్క సంస్కారం భవిష్యత్తులో 21జన్మల వరకు రాజ్యపదవి అనగా దాత స్థితి యొక్క సంస్కారాన్ని నింపుకోగలరు. ఈ సంగమయుగాన్ని పురుషోత్తమ సంగమయుగం లేదా సర్వశ్రేష్ఠ యుగమని ఎందుకంటారు. ఎందుకంటే ఆత్మ యొక్క అన్ని రకాల సంస్కారాలు అనగా ధర్మం యొక్క రాజ్యం యొక్క శ్రేష్ట సంస్కారాల యొక్క శ్రేష్ఠ సంబంధాల యొక్క మరియు శ్రేష్ఠ గుణాల యొక్క శ్రేష్ఠత అంతా ఇప్పుడే రికార్డింగ్ వలే నిండుతూ ఉంటుంది. 84 జన్మల వృద్ధికళ మరియు దిగిపోయే కళ రెండు సంస్కారాలు ఈ సమయంలోనే ఆత్మలో నిండుతాయి. రికార్డింగ్ చేసుకునే సమయం ఇప్పుడు నడుస్తుంది. హద్దులోని రికార్డింగ్ చేసుకునేటప్పుడు ఎంత ధ్యాసపెడతారు. హద్దులో రికార్డింగ్ చేసుకునేవారు కూడా మూడు విషయాలపై ధ్యాసపెడతారు. అవి ఏమిటి వాయుమండలం, వృత్తి మరియు వాణి, ఈ మూడింటిపై ధ్యాసపెడతారు. వృత్తి చంచలం అవుతుంది. ఏకాగ్రంగా లేకపోతే వాణిలో ఆకర్షణ చేసే రసం ఉండదు. అనగా ఏ రకమైన పాట పాడుతుంటారో ఆ రూపంలో స్థితులై పాడుతుంటారు. ఏదైనా విచారకరమైన గీతం పాడేటప్పుడు ఆ దు:ఖ రూపాన్ని ధారణ చేసి పాట పాడకపోతే వినేవారికి ఆ పాట ద్వారా ఏ రసం రాదు. ఇలా హద్దులోని పాటలు పాడేవారు లేదా రికార్డింగ్ చేసేవారు ఈ అన్ని విషయాలపై ధ్యాస ఇస్తారు. మరైతే మీరు బేహద్ రికార్డింగ్ చేసుకునేవారు. కల్పమంతటికి రికార్డింగ్ చేసుకునేవారు. మరి మీరు ప్రతి సమయం ఈ అన్ని విషయాలపై ధ్యాసపెడుతున్నారా? ప్రతి సెకెండు రికార్డింగ్ జరుగుతుంది అని ధ్యాస పెడుతున్నారా? ఇంత ధ్యాస ఉంటుందా? రికార్డింగ్ చేస్తూ. చేస్తూ.. ఉల్లాసానికి బదులు సోమరితనంలోకి వచ్చేస్తే ఎలాంటి రికార్డింగ్ జరుగుతుంది. రికార్డింగ్ చేసే సమయంలో ఎవరైనా నిర్లక్ష్యంగా ఉంటారా. మీరు కూడా రికార్డింగ్ చేసుకునేటప్పుడు నిర్లక్ష్యంలోకి

Created by Universal Document Converter

వస్తున్నారా లేక సదా ఉల్లాసంగా ఉంటున్నారా? చేసుకున్న రికార్డింగ్ అంతటినీ రోజంతటి రికార్డింగ్‌ను సాక్షి అయి చూసుకుంటున్నారా రికార్డింగ్ ఎలా జరిగిందో. మామూలుగా టేప్‌లో కూడా రికార్డింగ్ చేసుకున్న తరువాత మరలా చూసుకుంటారు లేదా వింటారు ఎలా రికార్డింగ్ అయింది, సరిగా అయిందా లేదా. అదేవిధంగా మీరు కూడా సాక్షి అయి చూసుకుంటున్నారా చూసుకుంటే ఏమనిపిస్తుంది. సరిగ్గా నింపుకున్నారో లేదో పరిశీలించుకున్నారా? ఇంతకంటే మంచిగా నింపుకోవాలని మిమ్మల్ని మీరు చూసుకున్నప్పుడు అనిపిస్తుందా. అసలైతే ఫలితం చూసుకుంటున్నారు కదా. ప్రతిరోజు సాక్షి అయి స్వయాన్ని సదా పరిశీలించుకుంటున్నాం అని భావించేవారు చేయి ఎత్తండి. అప్పుడు పరిశీలించుకోవడం మిస్ అవ్వడం లేదు కదా (కొద్దిమందే చేయి ఎత్తారు) ఇప్పటికి పరిశీలకులుగా అవ్వలేదా. పరిశీలకులుగా కాలేని వారు నిర్మాతలుగా ఎలా అవుతారు. మరిచిపోతున్నారా? సమయం అటుఇటు అవ్వడం అనేది జరుగుతుంటుంది కానీ, మరిచిపోవడం అనేది జరుగకూడదు. అమృతవేళ ఆత్మ యొక్క దినచర్య తయారు చేసుకుంటారు లేదా నిర్ణయించుకుంటారు. మరలా దానిని పరిశీలించుకోవడం మరిచిపోతున్నారా లేక దినచర్య నిర్ణయించుకోవడమే రావడం లేదా. ఆత్మ కొరకు దినచర్య నిర్ణయించుకోవడం రావడం లేదా. ఇదైతే చాలా సాధారణ విషయం. ఈ సాధారణ నియమాన్ని కూడా మరిచిపోతున్నట్లయితే దీనిని బట్టి ఏమి తెలుస్తుంది ఆత్మ ఇప్పటి వరకు కూడా నిర్బలంగానే ఉంది. మిమ్మల్ని మీరు ఈశ్వరీయ నియమాలు లేదా ఈశ్వరీయ మర్యాదలకు అనుగుణంగా నడిపించుకోలేకపోతున్నారంటే ఇక మీరు విశ్వాన్ని మర్యాదాపూర్వకంగా నియమపూర్వక రాజ్యాన్ని ఎలా నడిపించగలరు. సంగమయుగీ రాజ్యపదవికి అధికారిగా కానివారు భవిష్యరాజ్యపదవిని ఎలా పొందగలరు. ఈ సంఘటన యొక్క టీచర్స్ ఎవరు. ఫలితం ఇంత తక్కువగా ఉండడానికి బాధ్యులు ఎవరు. వచ్చినటువంటి టీచర్స్ మీకు మీరు పరిశీలకులేనా. ఎవరూ ధైర్యంతో చేయి ఎత్తడం లేదు. ఇప్పుడిప్పుడే ప్రపంచ యుద్ధం ప్రకటించబడితే ఏమవుతుంది (ఎవరో చెప్పారు ఆ సమయంలో నిలబడిపోతాం అని) సమయానికి నిలబడితే వారిని ఏమంటారు. ప్రకృతి ఆధారంగా పురుషుడు నడిస్తే ఆ పురుషుడిని ఏమంటారు. సమయం కూడా ప్రకృతియే కదా. పురుషుడు ప్రకృతి ఆధారంగా నడిస్తే వారిని పాస్‌విత్‌ఆనర్ అని అంటారా? సమయం అనే దెబ్బపడడం ద్వారా నడుస్తుంటే వారిని ఏమంటారు? ఇలాగే అనుకున్నారా, దెబ్బతగలడం ద్వారా నడిచేవారిగా అవుతామని. వర్తమాన సంఘటన అయితే చాలా బలహీనంగా ఉంది. ఎక్కువమంది బలహీనంగా ఉన్నారు. మంచిది అయినా కానీ జరిగిపోయిందేదో జరిగిపోయింది. ఇప్పటి నుండి మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోండి. ఇప్పుడు ఇంకా సమయం ఉంది కానీ చాలా తక్కువ ఉంది. ఇప్పుడైతే బాప్‌దాదా మరియు సహయోగి శ్రేష్ఠాత్మలు పురుషార్థీ ఆత్మలైన మీకు ఒకటికి వేయిరెట్లు సహయోగం ఇచ్చి, తోడు ఇచ్చి, స్నేహం ఇచ్చి మరియు సంబంధం రూపంలో బలం నింపి ముందుకు తీసుకువెళ్తున్నారు. కానీ కొంచెం సమయం తరువాత ఇవన్నీ అనగా ఈ సహాయం లభించడం కూడా ఆగిపోతుంది. అందువలన ఇప్పుడే మీరు ఏది తీసుకోవాలంటే అది తీసుకోవచ్చు. ఆ తరువాత తండ్రి రూపం యొక్క స్నేహం మారిపోయి ఉన్నత న్యాయాధికారి రూపంలోకి బాబా వచ్చేస్తారు. న్యాయాధికారి ముందు ఎవరు ఎంత స్నేహ సంబంధీకులు అయినా నియమం అంటే నియమమే. ఇప్పుడు ప్రేమ యొక్క సమయం తరువాత నియమం యొక్క సమయం ఉంటుంది. ఆ సమయంలో సహాయం లభించదు. ఇప్పుడు ప్రాప్తి యొక్క సమయం కొద్ది

Created by Universal Document Converter

సమయం తరువాత ప్రాప్తి సమయం బదులు పశ్చాత్తాప సమయం వస్తుంది. ఆ సమయంలో మేల్కొంటారా అయినా కానీ బాప్‌దాదా పిల్లలందరికీ చెబుతున్నారు కొద్ది సమయంలో చాలా సమయం యొక్క ప్రాలబ్ధాన్ని తయారుచేసుకోండి. సమయం గురించి ఎదురు చూడడంలో నిర్లక్ష్యంగా అవ్వకండి. మా యొక్క ప్రతి కర్మ 84 జన్మల యొక్క రికార్డింగ్ నింపుకోవడానికి ఆధారమని సదా గుర్తుపెట్టుకోండి. మీ వృత్తి వాయుమండలం మరియు మీ వాణిని యదార్ధ రూపంలో సెట్ చేసుకోండి. వారు కూడా వాతావరణాన్ని తయారుచేస్తారు అదేవిధంగా మీరు కూడా మీ వాతావరణాన్ని అంతర్ముఖత యొక్క శక్తితో శ్రేష్టంగా తయారుచేసుకోండి. వృత్తిని శ్రేష్టంగా మరియు వాణిని కూడా రాజయుక్తంగా యుక్తియుక్తంగా తయారుచేసుకోండి. అప్పుడే ఈ ఫలితం మారుతుంది. మారుతుంది కదా? అంగీకారమేనా. మేము పంచతత్వాలను కూడా మారుస్తాం అని శపథాలైతే చాలా పెద్ద పెద్దవి చేస్తున్నారు కానీ పరిశీలకులుగా అవ్వకుండా నిర్మాతలుగా ఎలా అవుతారు. ఇప్పటి నుండి ఫిర్యాదులన్నీ సమాప్తం అయిపోవాలి. ఇప్పటి నుండి బలహీనతలన్నీ వదిలిపోతాయి, అంతిమం వరకు ఇవి ఉండవు అని భావించేవారు చేయి ఎత్తండి. వీరి యొక్క బాధ్యత ఎవరిపై ఉంది(కొంతమంది అన్నారు దీదీ పైన, కొంతమంది అన్నారు బాప్‌దాదా పైన) బాప్‌దాదా చేస్తే బాప్‌దాదా పొందుతారు. చేసే సమయంలో బాప్‌దాదా కానీ పొందే సమయంలో.. భవిష్య పదవిని పొందడానికి త్యాగం చేయండి,అప్పుడు చేయడానికి కూడా త్యాగం చేయాలి. కానీ అది చేయలేరు. ఎందుకంటే ముక్తిధామంలోనే ఉండిపోలేరు కనుక ప్రతి ఒక్కరు మీ బాధ్యతను మీరు తీసుకోవాలి. దీదీ, దాదీ లేదా టీచర్లది బాధ్యత అని అనుకుంటే మీరు భవిష్యత్తులో వారికి ప్రజలుగా అవుతారు కానీ రాజులుగా కాదు. ఇది కూడా ఆధీనంగా ఉండే సంస్కారం. ఆధీనంగా ఉండేవారు ఎప్పటికీ అధికారిగా కాలేరు. విశ్వరాజ్యభాగ్యాన్ని పొందలేరు. అందువలన స్వయం యొక్క బాధ్యత మరియు మొత్తం విశ్వం యొక్క బాధ్యత తీసుకునేవారే విశ్వమహారాజుగా కాగలరు. విశ్వ కళ్యాణకారీ తండ్రి యొక్క సంతానమై ఉండి స్వకళ్యాణం చేసుకోలేకపోతున్నారు ఇది బాగుంటుందా కలియుగం యొక్క కర్మభోగానికి గుర్తుగా ఒకటి చెబుతారు. ఎవరైనా లక్షాధికారిగా ఉండి ఒక్కరూపాయి కూడా స్వయం సుఖానికి ఉపయోగించుకోకపోతే ఏమంటారు. అలాగే సర్వశక్తుల ఖజానాకు యజమానిగా ఉండి స్వయం కోసం చిన్న శక్తిని కూడా ఉపయోగించుకోలేకపోతే వారిని ఏమంటారు. సంగమయుగీ బ్రాహ్మణుల గుర్తు అయినా ఇది. ఇప్పుడు మీరు సంగమయుగీలేనా లేక ఒకపాదం కలియుగంలో పెట్టారా? సంగమయుగంలో స్థిరంగా ఉండలేమేమో అక్కడికి వెళ్ళిపోదాం అని అనుకుంటున్నారా? సంగమయుగానికి ఇది గుర్తు కాదు. అందువలన ఇప్పటి నుండి తీవ్ర పురుషార్థి అయి దృఢ సంకల్పం తీసుకోండి. చేయాల్సిందే మరియు తయారవ్వాల్సిందే. చూస్తాము, ప్లాన్ తయారుచేస్తాము దీనిని కూడా తీవ్రపురుషార్థం అని అనరు. ఏంప్లాన్ తయారుచేస్తారు తయారై లేరా? త్రికాలదర్శులకు ప్లాన్ తయారుచేసుకోవడంలో సమయం పట్టదు. ఎందుకంటే వారికి మూడుకాలాలు స్పష్టంగా ఉంటాయి. అన్నిపనులు సెకెనులో చేసేస్తారు. ఇలాంటి తీవ్రగతిని తయారుచేసుకోండి. తీవ్రవేగంతో వెళ్ళేవారే సద్గతిని పొందగలరు.

**మంచిది. ఈవిధమైన అశావంతులకు, బాప్‌దాదా యొక్క శ్రేష్ట సంకల్పాలను సాకారం చేసేవారికి, ప్రతి సంకల్పం కర్మ మరియు మాటను పరిశీలించుకునేవారికి, ప్రతి సెకెను ప్రతి సంకల్పంలో స్వకళ్యాణం మరియు విశ్వకళ్యాణం చేసేవారికి, విశ్వకళ్యాణకారీ, విశ్వ పరివర్తక అత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# సర్వ శక్తుల యొక్క స్టాక్ ....1-6-73

**విఘ్నవినాశకులు, సర్వశక్తివంతుడు, మహాదాని అయిన శివబాబా మాట్లాడుతున్నారు -**

స్వయాన్ని విఘ్నముక్తులుగా భావి.డైతే స్వయం విఘ్నముక్తులు అవుతారో అప్పుడే ఇతరులను కూడా రకరకాల విఘ్నాల నుండి రక్షించగలరు. స్వయంలోనే మానసిక విఘ్నం ఉంటే ఇతరులని విఘ్నముక్తులుగా ఎప్పటికీ చేయలేరు. ఇప్పుడు ఎలాంటి సమయం రానున్నదంటే ఈ ప్రపంచానికంతటికీ నిప్పు అంటుకోనున్నది. ఆ అగ్ని నుండి మిమ్మల్ని మీరు రక్షించుకునే టందుకు కొన్ని ముఖ్య విషయాలు అవసరం. మామూలుగా కూడా ఎక్కడైనా అగ్ని అంటుకుంటే ఆ అగ్ని నుండి రక్షించుకునేటందుకు మొదట ఏది అవసరం అవుతుంది? వినాశన అగ్ని నలువైపుల అంటుకున్నప్పుడు ఆ సమయంలో శ్రేష్టాత్మలైన మీ యొక్క మొట్టమొదటి కర్తవ్యం ఏమిటి? శాంతిదానం. అనగా శీతలత యొక్క నీరుని అందించటం. నీరు వేసిన తర్వాత ఏమేమి చేయాలి? ఎవరికి ఏది అవసరమో ఆ అవసరాలన్నీ పూర్తి చేయాలి. కొందరికి విశ్రాంతి అవసరం, కొందరికి గమ్యం కావాలి... ఈవిధంగా ఎవరికి ఏది కావాలంటే ఆ అవసరాలను పూర్తి చేయాలి. మీరు ఏ అవసరాలను పూర్తి చేయాలో మీకు తెలుసా? ఆ సమయంలో ప్రతీ ఒక్కరికీ వేర్వేరు శక్తులు అవసరం అవుతాయి. కొందరికి సహనశక్తి అవసరం అవుతుంది, కొందరికి సర్దుకునే శక్తి అవసరం అవుతుంది, కొందరికి నిర్ణయశక్తి అవసరం అవుతుంది, మరికొందరికి తమని తాము పరిశీలించుకునే శక్తి అవసరం అవుతుంది, కొందరికి ముక్తి అనే గమ్యం అవసరం అవుతుంది. ఈవిధంగా రకరకాల శక్తులు ఆ సమయంలో ఆ ఆత్మలకు అవసరం అవుతాయి. బాబా పరిచయం ద్వారా ఒక్క సెకనులో అశాంతి ఆత్మలను శాంతి చేసే శక్తి కూడా ఆ సమయంలో అవసరం అవుతుంది. దానిని ఇప్పటి నుండే జమ చేసుకోవాలి. లేకపోతే ఆ సమయంలో అంటుకున్న అగ్ని నుండి ఏవిధంగా రక్షించగలరు? ప్రాణదానం ఎలా ఇవ్వగలరు? కనుక మిమ్మల్ని మీరు ముందుగానే తయారు చేసుకునేటందుకు చూసుకోవలసి ఉంటుంది. ఎలాగైతే 6 నెలలకి సరిపడా స్టాకుని జమ చేసుకుంటారో ఆ 6 నెలల్లో ఏయే వస్తువులు అవసరం అవుతాయో అవన్నీ జమ చేసుకుంటారు. ఏమేమి కావాలో చూసుకుంటారు వాటి స్టాకు పెట్టుకుంటారు. అదేవిధంగా ఈ స్టాకుని కూడా పరిశీలిస్తున్నారా? విశ్వంలోని ఆత్మలందరికీ శక్తిదానం ఇవ్వవలసి ఉంటుంది. ఇంత స్టాకు జమ అయ్యి ఉందా? మీకు మీరు ఆ శక్తి ఆధారంగా నడవాలి మరియు ఇతరులకి కూడా శక్తిని ఇవ్వగలగాలి, ఎవ్వరూ వంచితులుగా మిగిలిపోకూడదు. ఒకవేళ మీ దగ్గర శక్తులు జమ అయ్యి లేకపోతే మరియు ఒక్క ఆత్మ అయినా వంచితంగా ఉండిపోతే ఆ భారం ఎవరిపై ఉంటుంది? నిమిత్తమైన వారిపై. కనుక సదా ప్రతీ శక్తి యొక్క స్టాకుని జమ చేసుకోండి. ఎవరి దగ్గర సర్వశక్తుల స్టాకు జమ అయ్యి ఉంటుందో వారే ముఖ్యమైనవారిగా మహిమ చేయబడతారు. నక్షత్రాలు ఎలాగైతే నెంబరువారీగా ఉంటాయో అలాగే ఎవరి దగ్గర అయితే సర్వశక్తుల స్టాకు జమ అయ్యి ఉంటుందో వారు అదృష్ట సితారల రూపంలో విశ్వాత్మలందరి మధ్యలో కనిపిస్తారు. కనుక సర్వశక్తుల స్టాకు జమ అయ్యి ఉందా అని పరిశీలించుకోవాలి. మహారథీలకు ప్రతీ సమయం ప్రతీ సంకల్పంపై ముందుగానే ధ్యాస ఉంటుంది. మహారథీలు పరిశీలన చేసుకునే రూపురేఖయే వేరుగా ఉంటుంది. వారికి యోగశక్తి ఉంటుంది కనుక స్వతహాగానే యుక్తీయుక్త సంకల్పం, మాట, కర్మ చేస్తారు. ఇప్పుడిది స్వతహాసిద్ధమైపోయింది. మహారథీలు పరిశీలించుకునే రూపురేఖ

Created by Universal Document Converter

ఇది. సర్వశక్తులలో ఏయే స్టాకు జమ అయ్యి ఉంది, జమ అయిన ఆ స్టాకు ద్వారా ఎంతమంది ఆత్మలకి కళ్యాణం చేయగలం. ఎలాగైతే స్థూల స్టాకుని చూసుకుంటారో మరియు జమ చేసుకుంటారో మరియు అది మీ విధియో అలాగే సర్వశక్తుల స్టాకు జమ చేసుకునే భాద్యత కూడా మీదే. ఆల్‌రౌండర్ అయిన వారు ప్రతీ వస్తువు యొక్క స్టాకుని అవసరాన్ని అనుసరించి జమ చేసుకుంటూ ఉండాలి. అమృతవేళ లేచి స్వయాన్ని ధ్యాస అనే పట్టాలపై నడిపించుకోవాలి. వాహనం పట్టాలపైనే సరిగ్గా నడుస్తుంది. పట్టాలపై ఉంటే అటుఇటు అయ్యే అవకాశం లేదు. కనుక ఇప్పుడు ఈ స్టాకుని జమ చేసుకునేటందుకు పరిశీలించుకోవాలి. విశ్వమంతటి యొక్క భాద్యత పిల్లలైన మీపై ఉంది, కేవలం భారతదేశం యొక్క బాధ్యతయే కాదు. మహారథీల యొక్క ప్రతీ కర్మ మహాన్‌గా ఉండాలి. ఎవరితో? గుఱ్ఱపు సవారీలు, కాలిబలం వారికంటే కూడా మంచిగా ఉండాలి. మంచిది.

## సర్వ శ్రేష్ఠ శక్తి - పరిశీలనాశక్తి....8-6-73

**సర్వశక్తులను నింపే సర్వశక్తివంతుడైన శివబాబా మాట్లాడుతున్నారు -**

సర్వశక్తులలో విశేష శక్తి ఏమిటో తెలుసా? స్వయాన్ని మాస్టర్ సర్వశక్తివంతులుగా భావిస్తున్నారా? సర్వశక్తులలో సర్వ శ్రేష్ఠ శక్తి ఏది? మామూలుగా కూడా చదువులో అనేక సబ్జెక్టులు ఉంటాయి కానీ వాటిలో ఒకటి విశేషంగా ఉంటుంది. అదేవిధంగా సర్వశక్తులు అవసరమే కానీ ఈ అన్ని శక్తులలో అన్నింటికంటే శ్రేష్ఠ శక్తి ఏది? ఆ శక్తి చాలా అవసరం, అది లేకుండా మహారథీ లేదా మహావీరులు అవ్వటం కష్టం. వాస్తవానికి అన్ని శక్తులూ అవసరమే, పరస్పర సంబంధం ఉంటుంది. అయినప్పటికీ మొదటి నెంబర్ శక్తి ఏది? ఆ శక్తి సర్వశక్తులను తీసుకొస్తుంది. ఆ శక్తి ఏది? (పరిశీలనా శక్తి) స్వయాన్ని అనుభూతి చెందటం కూడా పరిశీలనాశక్తియే. స్వ అనుభూతి అంటే మిమ్మల్ని మీరు పరిశీలించుకోవటం మరియు తెలుసుకోవటం అని అర్థం. మొదట బాబాని పరిశీలించారు, అప్పుడే బాబాని తెలుసుకున్నారు లేదా గ్రహించారు. గ్రహించిన తర్వాత బాబాకి సమీపంగా అయ్యారు లేదా బాబా సమానంగా కాగలుగుతున్నారు. కనుక పరిశీలనా శక్తి నెంబర్‌వన్ శక్తి, పరిశీలించటం అనగా సాధారణ భాషలో గ్రహించటం అని అంటారు. జ్ఞానానికి మొట్టమొదటి ఆధారం కూడా తండ్రిని గ్రహించటం అంటే పరిశీలించటం. బాబా యొక్క కర్తవ్యం నడుస్తుంది అని తెలుసుకోవటం. కనుక మొదట పరిశీలనాశక్తి అవసరం. పరిశీలనాశక్తిని జ్ఞాన సాగర స్థితి అని అంటారు. పరిశీలనాశక్తి యొక్క విస్తారం ఏమిటి మరియు పరిశీలనాశక్తి ద్వారా ఏమేమి ప్రాప్తిస్తాయి ... ఈ విషయంపై పరస్పరం ఆత్మిక సంభాషణ చేసుకోవచ్చు. ఇద్దరు ఆటగాళ్ళు పరస్పరం సమానులు అయితే ఆటలో కూడా చాలా మజా వస్తుంది. సమానంగా ఉన్నప్పుడు ఆటలో కూడా మిలనం జరుగుతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా ఆట ఆడుకుంటూ ఆడుకుంటూ పరస్పరం స్నేహితులు అయిపోతారు. అది స్థూల ఆట, ఇక్కడ ఆడుకుంటూ ఆడుకుంటూ ఆత్మలలో సమీపత యొక్క మిలనం జరుగుతుంది. అంటే ఆత్మల యొక్క స్వభావ సంస్కారాలు కలుస్తాయి. ఆడేటటువంటి ఆటగాడు తన సాతీ చాలా పక్కాగా ఉన్నట్లయితే జీవితాంతం ఆ తోడుని నిలుపుకుంటారు. అదేవిధంగా ఆత్మిక ఆటతో పాటు అంతిమం వరకు పరస్పరం కలిసే ఉంటారు. ఇలా మీరు కలిసి ఉన్న దానికి గుర్తుగానే

Created by Universal Document Converter

మాల తయారవుతుంది. అన్ని విషయాలలో అంతిమం వరకు ఒకరికొకరు సమీపం అవుతారు. ఒకరికొకరి స్వభావ సంస్కారాలు కలిసినప్పుడే పూసపూసతో కలిసి మాలగా తయారవుతుంది. ఇలా మీరందరు కలిసి ఉన్న దానికి గుర్తుయే మాల.

## ఆత్మిక యుద్ధవీరులు..... 13-6-73

సర్వ బంధన్ముక్తులు, త్రికాలదర్శి, సర్వశక్తివంతుడు, విశ్వకళ్యాణకారి, శ్రేష్ట కర్మను నేర్పించేవారు, శ్రేష్ట జీవితాన్ని తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని ఆత్మిక సైన యొక్క మహారధీగా భావిస్తున్నారా? సేన యొక్క మహారధీ అని ఎవరిని అంటారు? వారి లక్షణాలు ఎలా ఉంటాయి? మహారధీ అనగా రధంపై స్వారీ చేసేవారు. స్వయాన్ని రధికునిగా భావించేవారు. ముఖ్యమైన విషయం ఏమిటంటే స్వయాన్ని రధికునిగా భావించి ఈ రధాన్ని నడిపించేవారిగా అనుభవం చేసుకుంటున్నారా? ఒకవేళ యుద్ధమైదానంలో ఏ మహారధీ అయినా తన రధానికి అనగా స్వారీ చేసే రధానికి వశం అయిపోతే ఆ మహారధీ విజయీగా కాగలరా లేక తన సేన విజయం పొందటానికి విఘ్న రూపంగా అవుతారా? అలజడిని వ్యాపింపచేయడానికి నిమిత్తమవుతారు. అదేవిధంగా ఇక్కడ ఎవరైతే ఆత్మిక సేన యొక్క యుద్ధ వీరులు ఉన్నారో మీరు మీ రధానికి రధికులుగా అయ్యారా? ఎలాగైతే యుద్ధవీరుడు వ్యక్తులందరినీ మరియు వైభవాలన్నింటినీ విడిచి యుద్ధం మరియు విజయం అనే రెండు విషయాలపై ధ్యాస పెట్టి తన లక్ష్యాన్ని చేరుకోవటానికి నిమిత్తమవుతారు. అదేవిధంగా మిమ్మల్ని మీరు అడగండి - నాకు కూడా ఈ రెండు విషయాలే లక్ష్యంగా ఉన్నాయా లేక మరే ఇతర విషయాలు అయినా స్మృతిలో ఉంటున్నాయా? ఇలాంటి యుద్ధ వీరులుగా తయారయ్యారా? మీరు ఎక్కడైనా ఉండండి, కానీ స్మృతి ఉంచుకోండి - మేము యుద్ధమైదానంలో ఉపస్థితులై ఉన్న యుద్ధవీరులం. యుద్ధ వీరులు ఎప్పుడూ కూడా విశ్రాంతిని ఇష్టపడరు. యుద్ధవీరులు ఎప్పుడూ కూడా సోమరిగా లేదా నిర్లక్ష్యంగా ఉండరు. యుద్ధవీరులు ఎప్పుడూ కూడా శస్త్రాలు లేకుండా ఉండరు, సదా శస్త్రధారిగా ఉంటారు. యుద్ధవీరులు ఎప్పుడూ కూడా భయానికి వశీభూతం అవ్వరు, నిర్భయులుగా ఉంటారు. యుద్ధవీరులు యుద్ధం తప్ప మరే ఇతర విషయాన్ని బుద్ధిలో పెట్టుకోరు. సదా యుద్ధస్థితి మరియు విజయీగా అయ్యే స్మృతిలో ఉంటారు. అలాగే మీరందరు కూడా పరస్పరంలో విజయీ అవుతున్నారా? ఈ దృష్టితో ఒకరినొకరు చూసుకుంటున్నారా? ఆత్మిక యుద్ధవీరులు సదా ఇదే దృష్టిలో ఉంటారు - మేమందరం పరస్పర మహావీరులం, విజయీలం. ప్రతీ సెకను, ప్రతీ అడుగు యుద్ధమైదానంలో స్థితి అయ్యి ఉన్నారు. విజయీ అవ్వాలనే ఒకే సంలగ్నత ఉంటుంది. మీరందరు కూడా సర్వసంబంధాలను లేదా సర్వ ప్రకృతి సాధనాల నుండి మీ బుద్ధిని అతీతం చేసేశారా? వాటిని దూరం పెట్టేశారా? మీరు ఉండడానికి యుద్ధమైదానంలోనే ఉన్నారు కానీ బుద్ధి రూపి తీగ ఇతర సంబంధీకుల వైపు లేదా ఏదైనా ప్రకృతి సాధనం వైపు తగుల్కొని లేదు కదా! మిమ్మల్ని మీరు సంపూర్ణ స్వతంత్రులుగా భావిస్తున్నారా లేక ఏ విషయంలోనైనా పరతంత్రత


Created by Universal Document Converter

కూడా ఉందా? సంపూర్ణ స్వతంత్రత అనగా ఎప్పుడు కావాలంటే అప్పుడు దేహాన్ని ఆధారంగా తీసుకోవాలి, ఎప్పుడు కావాలంటే అప్పుడు దేహాభిమానానికి అతీతం అయిపోవాలి. కొంచెం కూడా ఈ దేహం మిమ్మల్ని తన వైపుకి ఆకర్షించుకోకూడదు, ఈవిధంగా దేహాభిమానం అనగా దేహంపై తగుల్పాటు నుండి స్వతంత్రులు అయ్యారా? మీ యొక్క పాత స్వభావాలతో స్వతంత్రులు అయ్యారా? మీ స్వభావంతో కూడా మీరు బంధించబడకూడదు. మీ సంస్కారాలతో కూడా మీరు స్వతంత్రులుగా ఉండాలి. మీ లౌకిక సంప్రదింపులు లేదా అలౌకిక సంప్రదింపుల యొక్క బంధన నుండి కూడా మీరు స్వతంత్రులుగా ఉండాలి. ఇలాంటి స్వతంత్రులుగా తయారయ్యారా? అలాంటి వారినే సంపూర్ణ స్వతంత్రులు అని అంటారు. ఇలాంటి స్థితికి చేరుకున్నారా? లేక ఇప్పటి వరకు ఏ చిన్న కర్మేంద్రియం అయినా కానీ మిమ్మల్ని తన బంధనలో బంధిస్తుందా?

చిన్న చీమ పెద్దపులిని లేదా మహారథీని అలజడి చేస్తుందంటే అలాంటి మహారథీని లేదా పెద్దపులిని ఏమంటారు? పెద్దపులి అని అంటారా? అంటే ఒక్క వ్యర్థ సంకల్పం మాస్టర్ సర్వశక్తివంతులైన మిమ్మల్ని అలజడి చేస్తుందంటే లేదా 84జన్మల యొక్క ఒక పాత జడజడీభూత సంస్కారం మాస్టర్ సర్వశక్తివంతులు, మహావీరులు, విఘ్నవినాశకులు, త్రికాలదర్శి, స్వదర్శనచక్రధారి అయిన మిమ్మల్ని అలజడి చేసేస్తుంది లేదా పురుషార్థాన్ని బలహీనం చేస్తుంటే అలాంటి మాస్టర్ సర్వశక్తివంతులను ఏమంటారు? ఏ సమయంలో ఇలాంటి స్థితిలో ఉంటారో ఆ సమయంలో మీ గురించి మీకే ఆశ్చర్యం అనిపించటం లేదా? నాకు వ్యర్థ సంకల్పాలు వస్తున్నాయి, పాత స్వభావ సంస్కారాలు నన్ను వశీభూతం చేసేస్తున్నాయి, బాబా స్మృతిలో నాకు అనుభవం అవ్వటం లేదు, బాబా ద్వారా నాకు ఏదీ ప్రాప్తించటం లేదు, చిన్న విఘ్నానికి కూడా భయపడిపోతున్నాను, నిరంతరం అతీంద్రియసుఖంలో హర్షితంగా ఉండలేకపోతున్నాను, సంతోషం అనుభవం అవ్వటం లేదు... ఇలాంటి మాటలు బ్రాహ్మణ కులభూషణులు మాట్లాడతారా? ఇలాంటి బ్రాహ్మణులను ఎలాంటి బ్రాహ్మణులు అని అంటారు? వీరిని నామధారి బ్రాహ్మణులు అని అంటారు. సత్యమైన బ్రాహ్మణులు మరియు నామధారి బ్రాహ్మణులు మరియు ద్వాపరయుగి బ్రాహ్మణులు, ఇలాంటి మాటలు మాట్లాడే బ్రాహ్మణులు... వీరిలో తేడా ఏమిటి? వర్తమాన సమయంలో బ్రాహ్మణులుగా తయారైన ఆత్మలు మిమ్మల్ని మీరు చూసుకోండి - బాహ్మణత్వం యొక్క మొదటి లక్షణం నా జీవితంలోకి తీసుకువచ్చానా? బ్రాహ్మణ జీవితం యొక్క మొదటి లక్షణం ఏమిటి? ఇతర సాంగత్యాలన్నింటినీ త్రెంచుకుని ఒక్క సాంగత్యాన్నే జోడించాలి. కానీ మీరు మీ కర్మేంద్రియాల వైపు జోడిస్తూ ఉంటే ఇది బ్రాహ్మణుల యొక్క మొదటి లక్షణమా? బ్రాహ్మణులైన మీ యొక్క మొట్టమొదటి ప్రతిజ్ఞ లేదా మరజీవ జన్మ యొక్క మొట్టమొదటి మాట ఏమిటి? నాకు ఒక్క శివబాబా తప్ప మరెవ్వరు లేరు - ఇదే మీ మొదటి ప్రతిజ్ఞ కదా! ఇదే మొదటి లక్షణం కూడా. మరి ఈ మొదటి లక్షణాన్ని లేదా ఈ మొదటి ప్రతిజ్ఞని లేదా మొదటి మాటని నిలుపుకున్నారా? ఒక్కరు అని చెప్తూ అనేకులతో జోడిస్తున్నారా? ఇలాంటి నామధారి బ్రాహ్మణులు విజయీగా పిలవబడతారా? ఇంత పెద్ద విశ్వంలో బ్రాహ్మణులైన మీది ఒక చిన్న ప్రపంచం, ఈ చిన్న ప్రపంచంలో ప్రతీ కార్యం చేస్తూ విశ్వంలో ఏ ఆత్మలనైతే మీరు చూస్తున్నారో వారందరినీ కేవలం కళ్యాణ భావంతోనే చూస్తున్నారా? సంబంధం లేదా తగుల్పాటు యొక్క భావన లేదు కదా! కేవలం ఈశ్వరీయ సేవాభావంతో చూస్తున్నారా? పంచతత్వాలను చూస్తూ ప్రకృతిని చూస్తూ ప్రకృతికి వశం అవ్వటం లేదు కదా! ప్రకృతిని కూడా సతోప్రదానంగా చేసే కార్యంలో స్థితి

Created by Universal Document Converter

అవుతున్నారా? ప్రకృతిని పరివర్తన చేసే మీరు ప్రకృతికి వశం అవుతారా? ఇప్పుడు ప్రకృతిని వశం చేసుకోలేకపోతే భవిష్యత్తులో సతోప్రదాన ప్రకృతి యొక్క సుఖాలను ఏవిధంగా పొందుతారు? కనుక ప్రకృతికి వశం అవ్వటం లేదు కదా! ఒకవేళ వశం అయితే అది ఎలాఉంటుందంటే వైద్యుడు రోగిని రక్షించడానికి బదులు వైద్యుడే రోగిగా అయినట్లు. అలాగే మీ కర్తవ్యం ప్రకృతిని పరివర్తన చేయటం, దానికి బదులు మీరు ప్రకృతికి వశం అయిపోతున్నారు. అలాంటి వారిని బ్రాహ్మణులు అని అంటారా? బ్రాహ్మణులుగా అయితే అందరు అయ్యారు కదా! నేను బ్రాహ్మణాత్మను కాదు అని ఎవరూ అనరు కదా! బ్రాహ్మణులుగా అవ్వటం అంటే ఇలాంటి లక్షణాలను ధారణ చేయటం. మరి మీరు ఇలాంటి లక్షణధారియేనా లేక నామధారియా? ఈవిధంగా మిమ్మల్ని మీరు అడగండి – బ్రాహ్మణ జన్మకి ఉన్న విశేషత మరే ఇతర జన్మల్లోను ఉండదు, బ్రాహ్మణ జన్మ యొక్క విశేషత ఏమిటంటే ఇతర జన్మలన్నీ ఆత్మల ద్వారా ఆత్మలకి జరుగుతుంది కానీ ఈ ఒక్క బ్రాహ్మణ జన్మయే పరంపిత పరమాత్మ ద్వారా స్వయంగా జన్మిస్తారు. దేవతాజన్మ కూడా శ్రేష్టాత్మల ద్వారా జరుగుతుంది, పరమాత్మ ద్వారా కాదు. కనుక బ్రాహ్మణ జన్మకున్న విశేషత కల్పమంతటిలో మరే ఇతర జన్మకీ లేదు. అలాంటి విశేషతా సంపన్న జన్మ ఇది, మరి అలాంటి జన్మ తీసుకున్నవారి విశేషత కూడా ఏవిధంగా ఉండాలి? తండ్రి యొక్క గుణాలు ఏవైతే ఉన్నాయో అవే బ్రాహ్మణాత్మల యొక్క గుణాలుగా ఉండాలి. ఆ గుణాలు కూడా ఈ బ్రాహ్మణ జన్మలో తప్ప మరే ఇతర జన్మలోను రావు. ఈ బ్రాహ్మణ జీవితంలో త్రికాలదర్శిగా, త్రినేత్రిగా, జ్ఞాన స్వరూపంగా అవుతున్నారు. ఆవిధంగా ఇతర జన్మల్లో అవుతారా? మరయితే కేవలం బ్రాహ్మణ జీవితం యొక్క గుణాలు లేదా విశేషతలు ఏవైతే ఉన్నాయో వాటిని ఈ బ్రాహ్మణ జీవితంలో అనుభవం చేసుకోకపోతే మరెప్పుడు చేసుకుంటారు? బ్రాహ్మణులు అయ్యి బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతను అనుభవం చేసుకోకపోతే బ్రాహ్మణులుగా అయ్యి ఏమి చేసినట్లు? మీరు ఇతర ఆత్మలకి చెప్తారు కదా – పరమాత్మ సంతానం అయ్యి ఉండి పరమాత్మను తెలుసుకోకపోతే మీరు గుడ్డిగవ్వతో సమానమని. అందరికీ మీరు ఇలా చెప్తారు కదా! కానీ మీరు వజ్రతుల్యజన్మ తీసుకుని కూడా జీవితాన్ని వజ్రతుల్యంగా తయారు చేసుకోవటం లేదు. చేతికి వజ్రం దొరికింది కానీ దానిని రాడుగా భావించి దాని విలువను గ్రహించకుండా ఉంటే అలాంటి వారిని ఏమంటారు? గొప్ప తెలివైనవారు అని అంటారా? మరో రకంగా అయితే చెప్పలేము కదా! ఇలా వ్యతిరేక అతితెలివైన వారిగా ఎప్పుడూ అవ్వటం లేదు కదా! బ్రాహ్మణ జన్మ యొక్క విలువను తెలుసుకోండి. ఇది సాధారణ విషయం కాదు. మేమే బ్రాహ్మణులుగా అయిపోయాము అని అనుకోకండి. సదా మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి – బ్రాహ్మణ జీవితాన్ని నిలబెట్టుకుంటున్నానా? మంచిది.

**ఈవిధంగా శ్రేష్ట జన్మ, శ్రేష్ట కర్మ, శ్రేష్ట జీవితం, శ్రేష్ట సేవలో సదా నడిచే శ్రేష్టాత్మలకు, విశ్వకళ్యాణకారి ఆత్మలకు, సర్వ బంధనాల నుండి సంపూర్ణ స్వతంత్రంగా ఉండే ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# విశేష ఆత్మల యొక్క విశేషత .....18-6-73

ప్రతీ కష్టాన్ని సహజం చేసేవారు, పర్వతాన్ని దూది వలె చేసేవారు, అసంభవాన్ని సంభవం చేసేవారు, సృష్టి రచయిత, విశ్వ కళ్యాణకారి బాబా మాట్లాడుతున్నారు -

ఈ సమయంలో మీరందరు మీ యొక్క శ్రేష్ఠ స్వమానం అనే సింహాసనంపై స్థితి అయ్యి ఉన్నారా? శ్రేష్ఠ స్వమానం యొక్క రూపం ఏమిటో తెలుసా? ఈ సమయంలో మీరందరు విశ్వ రచయిత యొక్క డైరెక్ట్ రచన, మొదటి రచన, సర్వ శ్రేష్ఠ రచన మరియు రచయిత యొక్క పిల్లలు, పిల్లల నుండి యజమానులు, బాప్‌దాదా యొక్క నయనరత్నాలు, హృదయసింహాసనాధికారులు, మస్తకమణులు మరియు బాప్‌దాదా యొక్క కర్తవ్యంలో సహాయకారులు అనగా విశ్వ కళ్యాణకారులు, విశ్వానికి ఆధారమూర్తులు, విశ్వం ముందు శ్రేష్ఠ ఉదాహరణ రూపాలు ... ఈవిధంగా సత్యమైన స్వమానం యొక్క స్మృతిలో ఉంటున్నారా? సదా స్వమానం అనే సింహాసనంపై స్థితి అయ్యి ఉంటున్నారా లేక సింహాసనంపై స్థితులు కాలేకపోతున్నారా? పేరే సింహాసనం; దీని అర్థం ఏమిటి? దీనిపై ఎవరు స్థితులు కాగలరు? సర్వశక్తిసంపన్నులే ఈ ఆసనంపై అనగా ఈ స్థితిలో స్థితులు కాగలరు. సింహం అనగా సింహమే. మీరు సింహంగా కాకపోతే సింహాసనంపై స్థితులు కాలేరు. సింహాసనం అనేది ఎవరి కోసం? సర్వశక్తివంతుని యొక్క మొదటి రచన. మరి మొదట రచనలో రచయిత సమానమైన సర్వ శక్తులు స్వరూపంలో కనిపిస్తున్నాయా? మొదటి రచనలో ఉండాల్సిన విశేషతలు ఏమిటో తెలుసా? ఆ విశేషత కారణంగానే మీరు విశ్వ రచయితకి కూడా యజమానిగా అవుతున్నారు. బాబా కంటే కూడా విశేష పూజాయోగ్యులుగా అవుతున్నారు. బాబా కూడా ఇలాంటి రచన యొక్క గుణగానం చేస్తున్నారు. వందనం చేస్తున్నారు. ఆ విశేషత ఏమిటి? బాబా యొక్క మహిమ ఆత్మలు చేస్తారు కానీ ఇలాంటి సర్వశ్రేష్ఠ ఆత్మల యొక్క మహిమ స్వయం సర్వశక్తివంతుడు చేస్తున్నారు. అంటే పరమాత్మ ద్వారా ఆత్మలైన మీకు మహిమ జరుగుతుంది. ఇలాంటి ఆత్మలను స్వయంగా పరమాత్మ ప్రతీ రోజూ మాటిమాటికీ స్మరించుకుంటూ ఉంటారు. అలాంటి విశేషాత్మలకి ఉండే ముఖ్య విశేషత ఏమిటి? దాని కారణంగానే వారు అంత శ్రేష్ఠంగా అయ్యారు. మీలో ఉన్న ఆ విశేషత ఏమిటో తెలుసా? బాబా కంటే కొన్ని విశేషతలు తప్పకుండా మీకే ఎక్కువ ఉన్నాయి. అవి ఏమిటో తెలుసా? ఏ విషయంలో బాబా కంటే ముందు మీరు ఉన్నారు? ఆ విశేషత ఏమిటో చెప్పండి. బాప్‌దాదా కంటే ఏ విషయంలో మీరు ముందున్నారు? అష్టరత్నాలలోకి కేవలం శక్తులే వస్తారా లేక పాండవులు కూడా వస్తారా? పరస్పరం సోదరులం అనగా ఆత్మిక స్థితిలో స్థితులై ఉండే ఆత్మయే అష్టరత్నాల్లోకి వస్తుంది. దీంట్లో శక్తులు పాండవులు అనే విషయం ఏమీ ఉండదు. ఆత్మిక స్థితి అనే విషయమే లెక్కించబడుతుంది. ఇరువురు వస్తారు. అష్టరత్నాలలో పాండవులకి కూడా అవకాశం ఉంటుంది. మంచిది. మొదటి విశేషత ఏమిటి? బాబాకి కూడా యజమానిగా చేస్తుంది ఆ విశేషత, బాబా కంటే కూడా శ్రేష్ఠంగా చేస్తుంది, ఆ విశేషత ఏమిటంటే తండ్రిని ప్రత్యక్షం చేయటం, తండ్రి యొక్క సంబంధానికి సమీపంగా తీసుకురావటం, తండ్రి యొక్క వారసత్వానికి అధికారిగా తయారు చేయటం, ఇది మొదటి రచన అయిన మీ యొక్క కర్తవ్యం. తండ్రి పిల్లల ద్వారానే ప్రత్యక్షమవుతారు. నిరాకార తండ్రి మరియు సాకార బ్రహ్మాబాబా ఇద్దరినీ కూడా మీ నిశ్చయం, మీ బ్రాహ్మణ జీవితం, మీ అనుభవం ఆధారంగా విశ్వం ముందు ప్రత్యక్షం

Created by Universal Document Converter

చేశారా? అప్పుడే మీరు విశేషాత్మలుగా పిలవబడతారు. తండ్రిని ప్రత్యక్షం చేసే విశేషత పిల్లలదే. అందువలన బాబా దానికి ఫలితంగా స్వయం గుప్తంగా ఉండి, విశ్వం ముందు శక్తిసేన, పాండవసేన అయిన మిమ్మల్ని ప్రఖ్యాతి చేస్తున్నారు. ఈ విశేషత పిల్లలదే. అందువలన బాబా కంటే కూడా ఎక్కువ పూజ్యనీయులుగా ఉంటున్నారు. మీ యొక్క ఈ విశేషత స్మృతిలో ఉంటుందా లేక మర్చిపోతున్నారా? సంగమయుగి బ్రాహ్మణుల యొక్క విశేషత - సదా స్మృతి స్వరూపులుగా ఉండటం. మరి బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత అనుభవం అవుతుందా? విస్మృతియే శూద్రత్వం. బ్రాహ్మణులుగా అయ్యి ఉండి కూడా విస్మృతిలోకి వచ్చేస్తూ ఉంటే శూద్రులు మరియు బ్రాహ్మణులలో తేడా ఏమిటి? మరజీవ జన్మ యొక్క అలౌకికత ఏమి ఉంది? విస్మృతి అనేది లౌకికత అనగా ఈ లోకం యొక్క ఆచారం. బ్రాహ్మణుల యొక్క ఆచారం - సదా స్మృతి స్వరూపంగా ఉండటం. ఎప్పుడైనా మీ లౌకిక కులం యొక్క ఆచారాలు లేదా మర్యాదలు మర్చిపోతారా? మరి బ్రాహ్మణ కులం యొక్క ఆచారాలు లేదా మర్యాదలు మర్చిపోవటం అనేది సంభవమైన విషయమేనా? బ్రాహ్మణుల యొక్క ఆచార వ్యవహారాలు అలౌకికమైనవి. ఆ ఆచారాల్లో నడవటం మీకు సర్వ సాధారణం మరియు సహజం ఎందుకంటే మీరే బ్రాహ్మణులు కనుక. ఇతర కులం యొక్క ఆచారాలు పాటించాలంటే కష్టంగా ఉంటుంది, కానీ ఇవి మీ యొక్క ఆది ఆచార వ్యవహారాలు. కనుక ఇవి మీ సహజ జీవితం. బ్రాహ్మణ జన్మ యొక్క సంస్కారాలు ఇవి, మరి ఇవి మీకు కష్టంగా ఎందుకు అనిపిస్తాయి! బ్రాహ్మణజీవితం యొక్క స్వభావం లేదా సంస్కారం ఏమిటి? సర్వ దివ్యగుణాలే బ్రాహ్మణుల స్వభావం, దీనినే దివ్య స్వభావం అని అంటారు. దివ్యగుణాలు బ్రాహ్మణుల యొక్క స్వాభావికత. అనగా బ్రాహ్మణ జీవితం యొక్క స్వభావమే సర్వ దివ్యగుణాలు. గంభీరత, రమణీయత, హర్షితముఖత, సహనశీలత, సంతోషం... ఇవన్నీ బ్రాహ్మణ జీవితం యొక్క స్వభావ సంస్కారాలు. మీరు విశ్వ సేవాదారులు. బ్రాహ్మణ జీవితం యొక్క స్వభావ సంస్కారాలే ఇవి అయినప్పుడు ఏ గుణాన్ని అయినా ధారణ చేయటం లేదా సేవాధారిగా చేసుకునేటందుకు కష్టం ఏమి ఉంది? నేను అనేది త్యాగం చేసి నిరంతర తపస్వి స్వరూపులుగా లేదా స్మృతి స్వరూపులుగా అవ్వటం సహజమైన మరియు సాధారణమైన విషయమే కదా! ఇతర జన్మ యొక్క సంస్కారాలు ఏవైనా మిగిలిపోతే వాటిని పరివర్తన చేసుకోవటం కష్టం అనిపిస్తుంది. మీరు కూడా బలహీనతకు వశమై సాకులు చెప్తారు - ఇది నా స్వభావం లేదా సంస్కారం అని అంటారు. అదేవిధంగా బ్రాహ్మణ జీవితం యొక్క ఆది స్వభావ సంస్కారాలు ఏవైతే ఉన్నాయో వాటి ప్రకారంగా నడవటం సహజమా లేక కష్టమా? ఈ దివ్యగుణ సంస్కారాలకి వ్యతిరేకంగా ఏదైనా కార్యం చేయమని ఎవరైనా చెప్తే అది బ్రాహ్మణులకి కష్టం అనిపించాలి. ఇప్పుడు మీ ప్రత్యక్ష జీవితంలో ఏమి ఉన్నాయి? శూద్రత్వం యొక్క స్వభావ సంస్కారాలు సహజ రూపంలో ఉన్నాయా లేక బ్రాహ్మణత్వం యొక్క స్వభావ సంస్కారాలు సహజ రూపంలో ఉన్నాయా? వీటి కోసం పురుషార్థం చేయవలసిన అవసరం లేదు, ఎందుకంటే ఇవి మీ జీవితం యొక్క నిజ సంస్కారాలు. ఇంతకు ముందు చెప్పాను కదా - మీ స్వమానం అనే సింహాసనంపై స్థితి అవ్వటం లేదు. మీ సింహాసనాన్ని వదిలేస్తున్నారు, తయారైన మీ భాగ్యాన్ని మర్చిపోతున్నారు. అందువలనే నిజ స్వభావ సంస్కారాలు కూడా కష్టంగా అనుభవం అవుతున్నాయి. అర్థమైందా! పిల్లలలో ఉన్న ఈ విషయం గురించి బాబా కూడా చెప్తారు. కష్టాన్ని సహజం చేసేవారు, పర్వతాన్ని రాయిగా లేదా దూదిగా చేసేవారు, దూది అనగా తేలికగా మరియు స్వచ్ఛంగా తయారుచేసేవారు, పర్వతం అనగా కష్టంగా, బరువుగా ఉండేది. ఈ మహిమ బాబాకి

Created by Universal Document Converter

ఉంది. ఎక్కడ పర్వతం ఎక్కడ దూది మరియు రాయి. మరి బాబాకి ఏదైతే మహిమ ఉందో అది మీది కాదా? కష్టాన్ని సహజం చేసేవారే బ్రాహ్మణులు అయినప్పుడు వారికి ఏవిషయం అయినా కష్టంగా అనుభవం అవుతుందా? సంభవమేనా? కనుక మీ స్వమానంలో స్థితులై మీ విశేషతని ప్రతీ సమయం స్మృతిలో ఉంచుకోండి. విశేషాత్మలు ప్రతీ సంకల్పం, ప్రతీ కార్యం విశేషంగా చేస్తారు మరియు శ్రేష్టంగా చేస్తారు. మంచిది.

**ఈవిధంగా సదా కష్టాన్ని సహజం చేసేవారు, సదా స్మృతి స్వరూపులు, బాబా సమానంగా ప్రతీ సంకల్పం, ప్రతీ సెకను విశ్వ కళ్యాణం యొక్క విశేష కార్యంలో ఉపయోగించేవారు, విశ్వకళ్యాణకారి మరియు బాప్‌దాదా యొక్క హృదయసింహాసనాధికారి శ్రేష్టాత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## సంలగ్నతకి సాధనం - విఘ్నం ....20-6-73

**వరదాత, సర్వుల కళ్యాణకారి, విఘ్న వినాశక శివబాబా మాట్లాడుతున్నారు -**

వరదాన భూమి నుండి వరదాత ద్వారా సర్వ వరదానాలను ప్రాప్తింప చేసుకుని తీవ్ర పురుషార్ధి అయ్యి వెళ్తున్నారా? పురుషార్ధంలో ఏదైతే పరివర్తన చేసుకున్నారా, అది అవినాశిగా చేసుకున్నారా లేక అల్పకాలికంగా మాత్రమే చేసుకున్నారా? ఎలాంటి పరిస్థితి వచ్చినా, ఏ పరిస్థితి వచ్చినా, ఏ విఘ్నం మిమ్మల్ని కదిలించడానికి వచ్చినా కానీ ఎవరి తోడు స్వయం సర్వశక్తివంతుడైన తండ్రి ఉంటారో వారి ఎదురుగా ఆ విఘ్నం ఏమి అయిపోతుంది? విఘ్నం పరివర్తన అయిపోయి ఏవిధంగా అయిపోతుంది? విఘ్నం అనేది సంలగ్నతని పెంచే సాధనంగా అయిపోతుంది. హర్షితంగా ఉంటారు కదా! ఒకవేళ ఏ పరిస్థితి అయినా లేదా వ్యక్తి అయినా విఘ్నం వేసేటందుకు నిమిత్తం అయినా కానీ వారి పట్ల ద్వేషము లేదా వ్యర్ధ సంకల్పాలు ఉత్పన్నం కాకూడదు. వారి గురించి కూడా ఓహో ఓహో అని రావాలి. మీరు ఇలాంటి దృష్టిని పెట్టుకున్నట్లయితే మీ అందరి దృష్టి చాలా ఉన్నతంగా అయిపోతుంది. ఎవరు ఏవిధంగా ఉన్నా కానీ మీ దృష్టి మరియు వృత్తి సదా శుభ చింతకులుగా మరియు కళ్యాణభావన కలిగి ఉండాలి. ప్రతీ విషయంలో కళ్యాణం కనిపించాలి. కళ్యాణకారి తండ్రి యొక్క సంతానం మీరు, కళ్యాణకారులు కదా! కళ్యాణకారిగా అయిన తర్వాత అకళ్యాణ విషయం అనేది ఏదీ ఉండదు. ఈ నిశ్చయం మరియు ఇలాంటి స్మృతి స్వరూపంగా అవ్వండి. అప్పుడు మీరు ఎప్పుడూ అలజడి అవ్వరు. ఎలాగైతే ఎవరైనా కానీ ఆకుపచ్చని లేదా ఎర్రని కళ్ళద్దాలు ధరించినట్లయితే వారికి అంతా ఆకుపచ్చగా లేదా ఎరుపు కనిపిస్తుంది. అలాగే మీరు కూడా మీ మూడవనేత్రానికి కళ్యాణకారి అనే కళ్ళజోడు పెట్టుకోండి. మూడవ నేత్రమే కళ్యాణకారి, దాంట్లో ఏదీ అకళ్యాణకారిగా కనిపించదు. అది జరగనే జరగదు. ఏదయితే అజ్ఞాని ప్రజలు అకళ్యాణంగా భావిస్తారో మీకు ఆ అకళ్యాణంలో కూడా కళ్యాణమే నిండి ఉంటుంది. ఉదాహరణకి ప్రజలు వినాశనాన్ని అకళ్యాణంగా భావిస్తారు. కానీ మీరు ఏమని భావిస్తారు? వినాశనం ద్వారానే గతి సద్గతి యొక్క ద్వారాలు తెరుచుకుంటాయి అని భావిస్తారు. ఈవిధంగా ఏ విషయం ఎదురుగా వచ్చినా కానీ అన్నింటిలో కళ్యాణం నిండి ఉంటుంది. ఈవిధంగా


Created by Universal Document Converter

నిశ్చయబుద్ధి అయ్యి నడవండి, అప్పుడు మీకు ఏమి ప్రాప్తిస్తుంది? ఏకీరస స్థితిలో స్థితులైపోతారు. ఏ విషయంలోను మీరు ఆగిపోకూడదు. ఎవరైతే ఆగిపోతారో వారు బలహీనులు. మహావీరులు ఎప్పుడూ ఆగరు. విఘ్నం రాగానే ఆగిపోరు.

## అలౌకిక ఖజానాలకి యజమాని ..... 23-6-73

**బలహీన ఆత్మలందరికీ బలాన్ని ఇచ్చేవారు, సర్వాత్మల తమోగుణి స్వభావ సంస్కారాలను పరివర్తన చేసేవారు మరియు పదమాపద భాగ్యశాలిగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు-**

స్వయాన్ని లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్‌గా భావించి నడుస్తున్నారా? వర్తమాన సమయం యొక్క స్థితిని అనుసరించి మీ అందరి యొక్క ఏ స్వరూపం విశ్వకళ్యాణ కర్తవ్యం చేయగలదు? ఆ స్వరూపం ఏమిటో తెలుసా? ఈ సమయంలో అవసరమైనది - మైట్‌హౌస్ యొక్క స్వరూపం. సర్వశక్తివంతుడైన తండ్రి యొక్క సంతానం అయిన మేము కూడా శక్తిగృహాలం (మైట్‌హౌస్) అని అనుభవం చేసుకుంటున్నారా? సర్వశక్తులు మీలో ఉన్నట్లుగా భావిస్తున్నారా? శక్తివంతులు కాదు, సర్వశక్తివంతులు. సర్వశక్తులతో సంపన్నం అయిన వారి కొరకే మహిమ ఉంది - బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి శక్తి అనేది లేనేలేదు. దేవతల కోసం మహిమ చేస్తారు కదా - దేవతల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఉండనే ఉండదు. అదేవిధంగా బ్రాహ్మణుల యొక్క మహిమ ఏమిటంటే బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి శక్తి అనేది లేదు. ఎందుకంటే మీరు మాస్టర్ సర్వశక్తివంతులు. తండ్రి పేరే - సర్వశక్తివంతుడు, సర్వశక్తుల ఖజానాకి యజమాని అయిన బాబా యొక్క పిల్లలు మీరు, మీరు కూడా సర్వశక్తులకి యజమానులు. అలాంటి వారికి ఏ శక్తి అయినా అప్రాప్తిగా ఉంటుందా? మీరు పిల్లలు మరియు యజమానులు. ఈవిధంగా స్వయాన్ని పిల్లలుగా మరియు యజమానులుగా భావించని వారు ఎవరైనా ఉన్నారా? అందరు యజమానులే కూర్చుని ఉన్నారు కదా! సర్వశక్తులకి మీరు యజమానులే కదా! ఖజానాలకి యజమాని అయిన వారు ఎప్పుడూ కూడా ఇలాంటి సంకల్పాలు చేయరు - మా దగ్గర సహనశక్తి లేదు లేదా మాయని పరిశీలించే శక్తి లేదు. జ్ఞాన ఖజానాని సంభాళించే శక్తి లేదు లేదా సంకల్పాలను ఇముడ్చుకునే శక్తి లేదు లేదా ఖజానాలను స్మరణ చేసే శక్తి లేదని. ఏ పనిలోనైనా బుద్ధి ఎంతగా విస్తారంలోకి వెళ్ళినా కానీ ఒక్క సెకనులో విస్తారాన్ని ఇముడ్చుకునే శక్తి లేదా మీకు. యజమాని అయిన వారికి ఇలాంటి మాటలు, సంకల్పాలు వస్తాయా? ఒకవేళ వస్తుంటే వారిని ఏమంటారు? ఆ సమయంలో ఉన్న ఆ స్థితిని యజమాని స్థితి అని అంటారా? యజమాని ఎప్పుడూ యజమానిగానే ఉంటారు. ఇప్పుడిప్పుడే యజమాని, ఇప్పుడిప్పుడే బికారి; మాస్టర్ సర్వశక్తివంతులు అయిన వారు ఇలా ఉంటారా? యజమానుల నుండి మాటిమాటికీ రాయల్ బికారులుగా ఎందుకు అవుతున్నారు? ఎప్పుడైనా కానీ పిల్లలు బాబా ఎదురుగా వచ్చి - బాబా! మాకు సహాయం చేయండి, శక్తినివ్వండి మరియు తోడు ఇవ్వండి అని అంటే దానిని ఏమంటారో తెలుసా? రాయల్ బికారి స్థితి అని అనరా? ఇది భక్తి సంస్కారం. దేవతల ముందుకి వెళ్ళి ఏమంటారు? మీరు సర్వగుణ సంపన్నులు, నేను పాపిని, కపటిని అంటారు. ఈవిధంగా బాబా ముందుకి మాస్టర్ సర్వశక్తివంతులై రాకుండా బాబా మీరు సర్వశక్తుల సాగరులు నాలో ఆ శక్తి లేదు, నేను నిర్బలం, మాయతో ఓడిపోతున్నాను,

Created by Universal Document Converter

వ్యర్థ సంకల్పాలను అదుపు చేసుకోలేకపోతున్నాను, మాయా విఘ్నాల నుండి భయపడిపోతున్నాను. ఇలా అనటం భక్తి సంస్కారం అవ్వలేదా? మీకు చెప్పాను కదా - బాబా ఎవరో ఎలాంటివారో ఆవిధంగా అంగీకరించకుండా మీ భావనకి వశమై మీరు సర్వవ్యాపి అని కూడా అన్నారు. ఈ రకంగా మీరు బాబాని అవమానపరిచారు కదా! కఠినాతికఠినమైన మాటలతో నిందించారు. అదేవిధంగా మీరు శ్రేష్ఠ స్వమానంలో ఉండకుండా, మాస్టర్ సర్వశక్తివంతులు, మాస్టర్ జ్ఞాన సాగరులు, ప్రేమ సాగరులు, ఆనందం అన్నింటిలో సాగరులు అయ్యిండి ఈ శక్తి నాలో లేదు అని అంటున్నారంటే వారిని మాస్టర్ సాగరులు అని అంటారా? ఒకవైపు స్వయాన్ని మాస్టర్ జ్ఞాన సాగరులు, ఆనంద సాగరులు అని అనుకుంటూనే మరలా ఇలా అడగటం అవమానం కాదా? మిమ్మల్ని మీరే అవమానం చేసుకుంటున్నారు. లేదా ఇది బ్రాహ్మణుల స్వమానమా? ఇలాంటి మాటలు మాట్లాడటం లేదా సంకల్పం చేయటం ఇవన్నీ మిమ్మల్ని మీరు అవమానపరుచుకోవటం మరియు బాబాని కూడా అవమానపరచటం. బాబాని అవమానపరచటం ఎలా? ఎందుకంటే బాబా దాత అంటే తనకుతానుగా ఇచ్చేవారు. ఎవరో చెప్పటం వలన ఇవ్వరు, దాత అయిన బాబాని మనిషిగా చేసేస్తున్నారు. అది అవమానం కాదా? చెప్తే చేసేవారు ఎవరు? మనుష్యులు. మరోవిషయం ఏమిటంటే బాబాకి కూడా స్మృతి ఇప్పిస్తున్నారు, దీని ద్వారా ఏమి రుజువు అయ్యింది? బాబా తన కర్తవ్యాన్ని మర్చిపోయారని మీరు అనుకుంటున్నారా? అందుకేనా మీరు బాబాకి స్మృతి ఇప్పిస్తున్నారు. బాబా మీరు సహాయకారులు కదా అందువలన నాకు సహాయం చేయండి అని అంటున్నారు. ఇలా అనటాన్ని ఏమంటారు? మహిమ ఏవిధంగా ఉంది - బ్రాహ్మణులు అనగా సర్వప్రాప్తి స్వరూపులు. ప్రాప్తి స్వరూపుల దగ్గరకి అప్రాప్తి ఏవిధంగా వచ్చింది? అందువలన బ్రాహ్మణుల స్థితి పవర్‌హౌస్‌లా ఉండాలి. పవర్‌హౌస్ అయిన వారి మాటలు ఈవిధంగా ఉండవు. ఇప్పుడు అంతిమ ఫలితం ప్రకటించబడే సమయం కూడా సమీపంగా వస్తూ ఉంది. అంతిమ ఫలితం ప్రకటించబడే సమయంలో కూడా ఒకవేళ ఎవరైనా మొదటి పాఠాన్ని చదువుకుంటూ ఉన్నట్లయితే లేదా దాంట్లో ఇంకా పక్కాగా కాకపోతే అలాంటి వారికి ఏమి ఫలితం వస్తుంది? అందువలన బాప్‌దాదా కొంచెం సమయం ముందుగానే మీకు చెప్తున్నారు - మీలో ఎవరైనా కానీ హైజంప్ చేయాలనుకుంటే అనగా ముందుకి వెళ్ళాలనుకుంటే ఇప్పటి నుండి 6నెలల్లోగా అనగా ఈ సంవత్సరం పూర్తి అయ్యే లోపు మిమ్మల్ని మీరు ఏ స్థితికి చేర్చుకోవాలో, ఏ స్థితిలో స్థితులు చేసుకోవాలో దాని కోసం అవకాశం ఉంది. ఇలా కొంచెం సమయంలో మిమ్మల్ని మీరు సంపన్నంగా తయారుచేసుకోవాలంటే మాత్రం సాధారణ పురుషార్థం సరిపోదు. తీవ్ర పురుషార్థం చేయాలి ఇప్పుడు. అంటే సంకల్పం మాట కర్మ ఈ మూడింటిలో సమానత యొక్క అభ్యాసం చేయాలి. అలాంటి వారినే తీవ్ర పురుషార్థి అని అంటారు. బుద్ధిలో మేము దాత యొక్క పిల్లలం అని అనుకుంటున్నారు లేదా భావిస్తున్నారు కానీ మాటలో మరియు కర్మలో తేడా వస్తుంది. అదేవిధంగా మేము సర్వాత్మల కంటే ఉన్నతమైన బ్రాహ్మణులం అని సంకల్పంలో ఆలోచిస్తున్నారు కానీ మాట మరియు కర్మలో తేడా వస్తుంది. అదేవిధంగా మేము విశ్వ కళ్యాణకారి అని అనుకుంటున్నారు కానీ మాట మరియు కర్మలో తేడా వస్తుంది. ఈ మూడింటిలో సమానత రావాలి, దానినే తీవ్ర పురుషార్థం అనగా బాబా సమానంగా అవ్వటం అని అంటారు. ఈవిధంగా మిమ్మల్ని మీరు బాబా సమానంగా తయారు చేసుకునేటందుకే సమయం ఇస్తున్నారు. 6 నెలల తర్వాత ఈ ఆత్మిక సేన యొక్క మహావీరులు, గుఱ్ఱపు సవారీలు, కాలిబలం అనగా ప్రజలు అందరూ ప్రత్యక్షం


Created by Universal Document Converter

అయిపోతారు. పరస్పరంలోనే ప్రత్యక్షం కాకపోతే విశ్వం ముందు ఎప్పుడు ప్రత్యక్షమవుతారు? విశ్వం ముందు ప్రఖ్యాతి కాకపోతే ప్రత్యక్షత ఎలా జరుగుతుంది? కనుక స్వయాన్ని లేదా బాబాని ప్రత్యక్షం చేసేటందుకు లేదా బాబా యొక్క ప్రత్యక్షత చేసేటందుకు ఇప్పుడు చేయాల్సిన అంతిమ పురుషార్థం లేదా అంతిమం నుండి ఆదిపురుషార్థం ఏమి మిగిలి ఉంది? ఏ తీవ్ర పురుషార్థం చేయాలి? ఆ తీవ్ర పురుషార్థమే అంతిమ పురుసార్థ:. అది ఏమిటో తెలుసా? ఏ పురుషార్థం చేయాలి? తీవ్ర పురుషార్థానికి విధి ఏమిటి; దాని ద్వారా బాబా సమానంగా తయారైపోవాలి. ఇది సిద్ధించాలి. విధి లేకుండా సిద్ధి రాదు. చాలాసార్లు చెప్పాను, కేవలం ఒకే మాట. చివర్లో వచ్చినా వేగంగా వెళ్ళిపోయే విధి ఏమిటంటే ప్రతిజ్ఞ. ఇది చేయకూడదు లేదా ఇది చేయాలి ఇలా ఏవిషయం గురించి అయినా ప్రతిజ్ఞ చేయాలి. ప్రతిజ్ఞ యొక్క విధి ద్వారానే చివర్లో వచ్చినా కానీ ముందుకి వెళ్ళిపోగలరు. ప్రతిజ్ఞ అనగా సంకల్పం చేశారు మరియు స్వరూపంగా అయిపోయారు. ప్రతిజ్ఞ చేయటానికి ఒక్క సెకను సమయం పడుతుంది, తీవ్ర పురుషార్థం కూడా ఒక్క సెకనులో జరుగుతుంది. ఎందుకంటే చెప్పాను కదా - చివరి పరీక్ష యొక్క ఫలితం ప్రకటించబడుతుంది. చివర్లో పరీక్షా సమయం ఎంత లభిస్తుంది మీకు. ఒక్క సెకను. పరీక్ష యొక్క సమయం నిర్ణయించబడింది, పరీక్ష కూడా నిర్ణయించబడిపోయింది మరియు ప్రశ్న కూడా చెప్పబడింది; అది ఏమిటంటే నష్టోమోహా స్మృతి స్వరూప. ఒక్క సెకనులో ఆజ్ఞ లభించగానే నష్టోమోహా అయిపోవాలి. ఒక్క సెకనులో నష్టోమోహా స్మృతి స్వరూపంగా అవ్వకపోతే, మీ స్వరూపాన్ని తయారుచేసుకోవటంలో అనగా యుద్ధం చేయటంలోనే సమయం వెళ్ళిపోతే, బుద్ధిని స్థిరం చేయటంలోనే సమయం గడిచిపోతే ఏమవుతారు? ఫెయిల్ అయిపోతారు. ఒక్క సెకనే సమయం లభిస్తుంది, ఇది కూడా ముందుగానే చెప్తున్నాను. ప్రశ్న కూడా ముందుగానే చెప్తున్నాను మరి ఎంతమంది పాస్ అవ్వాలి? తీవ్ర పురుషార్థానికి విధి - ప్రతిజ్ఞ. ప్రతిజ్ఞ ద్వారా స్వయాన్ని ప్రఖ్యాతి చేసుకోండి మరియు బాబాని కూడా ప్రఖ్యాతి చేయండి. అనగా ప్రతిజ్ఞతో ప్రత్యక్షత చేయండి. ఇది కష్టమా? ధైర్యం, ఉల్లాసం, నషా మరియు గమ్యం... ఇవి మీ తోడుగా ఉంటే అనేక కల్పాల వలె మీరు పూర్తిగా పాస్ అయిపోతారు. కష్టమేమీలేదు. కేవలం ఈ ఆరునెలల్లో మీ యొక్క ముఖ్య నాలుగు సబ్జక్టులను ఎదురుగా పెట్టుకుని పరిశీలించుకోండి - నాల్గింటిలో పాస్ మార్కులు వచ్చాయా? తక్కువలో తక్కువ పాస్ మార్కులు. కానీ ఎవరైతే విశేషాత్మలు ఉంటారో వారు పూర్తి మార్కులు తీసుకునే లక్ష్యం పెట్టుకోవాలి. రెండు మూడు సబ్జక్టులలో మంచిమార్కులు వచ్చి ఒకటి లేదా రెండు సబ్జక్టులలో తక్కువ వస్తే కేవలం పాస్ అవుతారు అంతే. ఒకవేళ ఎవరైనా ఏ సబ్జక్టులో అయినా ఫెయిల్ అయిపోతే ఏమవుతుంది? రెండవసారి పరీక్ష రాయవలసి ఉంటుంది, అప్పుడు వారి యొక్క ఒక్క సంవత్సర సమయం వ్యర్థం అయిపోతుంది. అంటే ఇక్కడ సూర్యవంశం నుండి మిస్ అయిపోతారు. సూర్యవంశం యొక్క మొదటి రాజభాగ్యం మరియు ప్రకృతి యొక్క మొదటి సర్వ ప్రాప్తి సంపన్న ప్రాలబ్దం నుండి మిస్ అయిపోతారు. ఒకవేళ అలా అలా వృద్ధి అవుతూ ఉన్నట్లయితే త్రేతాయుగంలోకి వస్తారు. వృద్ధి చేసుకుంటూ పూర్తి మార్కులు తెచ్చుకున్నట్లయితే త్రేతాయుగంలో కొంచెం శ్రేష్ఠ ప్రాలబ్దాన్ని పొందుతారు. కనుక ఇలా కూడా అనుకోకండి. నాలుగు సబ్జక్టులలో మొదటి తరగతి వచ్చేలా పురుషార్థం చేయండి. పూర్తిగా పాస్ అవ్వాలి, పూర్తి మార్కులు పొందాలి. రెండవ నెంబరు పురుషార్థం ఏమిటంటే అన్ని సబ్జక్టులలో కేవలం పాస్ అవుతారు అంతే. ఇక మూడవ నెంబరు పురుషార్థం చేయనే చేయరు. ఎందుకంటే


Created by Universal Document Converter

మూడవ నెంబరు వారి గురించి ఆలోచించేది కూడా ఏమీలేదు. అయినా కానీ బాబా మీకు సమయం ఇస్తున్నారు. మిమ్మల్ని మీరు అన్ని సబ్జక్టులలో సంపూర్ణం చేసుకోండి. అర్థమైందా! మూడు గ్రూపుల ఫలితం ప్రకటితం కానున్నది. మొదటి గ్రూపు - ఎవరెడీ గ్రూపు, రెండవ గ్రూపు - రెడీ గ్రూపు, మూడవ గ్రూపు - లేజీ (సోమరుల) గ్రూపు. ఈ 6 నెలల్లో మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకుని మొదటి గ్రూపులోకి రావాలి. అనగా ఎవరెడీ గ్రూపులోకి రావాలి. ఆజ్ఞ లభించగానే చేసేయాలి. ఆజ్ఞని అంగీకరించటంలో సోమరిగా ఉండకూడదు. ఈ మూడు గ్రూపులలో ఏ గ్రూపులో ఉన్నారో మీకు మీకే దర్పణంలో సాక్షాత్కారం అయిపోతుంది. కల్పపూర్వపు బ్రహ్మకుమార్ (నారదుడు) దర్పణంలో తన సాక్షాత్కారం చేసుకున్నాడు కదా! అదేవిధంగా జ్ఞానమనే దర్పణంలో మిమ్మల్ని మీరే సాక్షాత్కారం చేసుకుంటారు - నేను ఏ గ్రూపులో ఉన్నాను, ఏ తరగతిలోకి వస్తాను అని. ఎలాంటి గ్రూపుయో అలాంటి తరగతి. మంచిది.

**సదా స్వయం పట్ల మరియు విశ్వం పట్ల శుభ చింతక స్థితిలో స్థితులై ఉండేవారికి, ప్రతీ సెకను మరియు ప్రతీ సంకల్పం శ్రేష్ఠంగా చేసుకునేవారికి, సదా తమ యొక్క ఖజానాల యొక్క స్మృతిలో మరియు స్మరణలో ఉండేవారికి, సదా సంతోషమనే భోజనంతో నిండుగా ఉండేవారికి, బలహీన ఆత్మలకు బలాన్ని ఇచ్చే వారికి, సర్వాత్మల తమోగుణీ స్వభావ సంస్కారాలను పరివర్తన చేసేవారికి, సాక్షి మరియు సదా సాతీ యొక్క అనుభవం చేసుకునేవారికి కోట్లలో కొద్దిమంది, కొద్దిమందిలో కొద్దిమంది అయిన పదమాపద భాగ్యశాలి ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

## యోగయుక్తంగా అవ్వటం ద్వారా స్వతహాగానే యుక్తీయుక్త సంకల్పం, మాట మరియు కర్మ జరుగుతాయి 28-6-73

**సదా విజయీగా తయారుచేసేవారు, మరణశయ్యపై ఉన్న ఆత్మలకి ప్రాణదానం ఇచ్చేవారు, సదా శ్రేష్ఠ కర్మ చేసేచేయించే శివబాబా మాట్లాడుతున్నారు -**

స్థూలమైన సైన్యానికి సైన్యాధిపతి ఆజ్ఞ ఇస్తారు. ఆ ఆజ్ఞ అనుసారంగా ఒక్క సెకనులో ఎక్కడ ఏవిధంగా నిల్చోవాలో ఆవిధంగా నిల్చోవాలి. ఒకవేళ ఆ ఆజ్ఞని అర్థం చేసుకోవటంలో, ఆలోచించటంలో సమయం పడితే దాని ఫలితం ఏమి వస్తుంది? విజయం కోసం ఏదైతే ప్లాన్ వేశారో అది అమలుఅవ్వదు. అదేవిధంగా సదా విజయీగా అయ్యే వారి విశేషత ఏమి ఉంటుందంటే ఒక్క సెకనులో తమ సంకల్పాలని నిలిపేస్తారు. ఏ స్థూల కార్యంలోనైనా లేదా జ్ఞానాన్ని మననం చేయటంలో అయినా చాలా బిజీగా ఉన్నా కానీ అటువంటి సమయాల్లో కూడా తమని తాము ఒక్క సెకనులో నియంత్రించుకోగలరు. ఏవిధంగా అయితే వారు చాలా వేగంగా పరుగుపెడుతున్నారు, భయానక యుద్ధంలో ఉపస్థితి అయ్యి ఉన్నారు అలాంటి సమయంలో కూడా ఆగమనగానే ఆగిపోతారు అదేవిధంగా ఏ సమయంలోనైనా లేదా ఘడియల్లో అయినా మననచింతనకి బదులు బీజరూప స్థితిలో స్థితులు అయిపోవాలి అనుకుంటే సెకనులో ఆగగలుగుతున్నారా? ఎలాగైతే స్థూల కర్మేంద్రియాలను ఒక్క సెకనులో ఏవిధంగా కావాలంటే ఎక్కడ కావాలంటే అక్కడ ఆవిధంగా కదపగలుగుతున్నారు కదా! వాటిపై మీకు అధికారం ఉంది కదా! అదేవిధంగా మీ బుద్ధిపై అనగా సంకల్పాలపై కూడా అధికారిగా అయ్యారా? బిందువు పెట్టాలి అని అనుకోగానే

Created by Universal Document Converter

పెట్టగలుగుతున్నారా? ఈ అభ్యాసం ఉందా? విస్తారంలోకి వెళ్ళటానికి బదులు ఒక్క సెకనులో బిందువు అయిపోవాలి. ఈ స్థితి ఉందని భావిస్తున్నారా? స్థూలంగా కూడా డ్రైవింగ్ లైసెన్స్ ఇచ్చేటప్పుడు వేగంగా నడిపి, వెనక్కి త్రిప్పి మరలా వెంటనే ఆపమని అంటారు అది కూడా ఒకరకమైన అభ్యాసమే కదా! అదేవిధంగా మీ బుద్ధిని నడిపించటం మరియు ఆపటం రెండింటి అభ్యాసం ఉండాలి. ఎప్పుడు కావాలంటే అప్పుడు సమయానికి ఒక్క సెకనులో ఆగిపోవాలి. అదీ అద్భుతం. నిరంతర విజయీ ఎవరంటే వారి సంకల్పం, మాట, కర్మ యుక్తీయుక్తంగా ఉంటాయి. ఒక్క సంకల్పం కూడా వ్యర్థం ఉండదు. అది ఎప్పుడు జరుగుతుందంటే మీకు అభ్యాసం ఉన్నప్పుడు. సేవలో ఉన్నారు అలాంటి సమయంలో కూడా సంకల్పాలని నిలిపివేసే అభ్యాసం ఉండాలి, అలాంటివారే పూర్తి విజయీలు. ఇప్పుడు ఎలాంటి సమయం రానున్నదంటే మొత్తం ప్రపంచానికి అగ్ని అంటుకోనున్నది. ఆ అగ్ని నుండి రక్షించుకునేటందుకు ముఖ్యంగా రెండు విషయాలు అవసరం. ఎప్పుడైతే నలువైపులా వినాశనాగ్ని అంటుకుంటుందో ఆ సమయంలో శ్రేష్ఠాత్మలైన మీ యొక్క మొదటి కర్తవ్యం - శాంతిదానం. అనగా సహనశీలత యొక్క బలాన్ని ఇవ్వటం, ఆ తర్వాత ఏమి కావాలి? ఎవరికి ఏది అవసరమో అది పూర్తి చేయాలి. ఆ సమయంలో వారి యొక్క ఎలాంటి అవసరాలను మీరు పూర్తి చేయవలసి ఉంటుంది? ఆ సమయంలో ప్రతీ ఒక్కరికీ వేర్వేరు శక్తులు అవసరం అవుతాయి. కొందరికి సహనశక్తి అవసరం అవుతుంది, కొందరికి ఇముడ్చుకునేశక్తి అవసరం అవుతుంది, కొందరికి నిర్ణయశక్తి అవసరం అవుతుంది. కొందరికి ముక్తి అవసరం అవుతుంది. ఈవిధంగా ఎవరికి ఏ ఆశ ఉంటుందో ఆ ఆశని పూర్తి చేసేటందుకు బాబా పరిచయం ద్వారా ఒక్క సెకనులో అశాంతి ఆత్మను శాంతి చేసే శక్తి ఈ సమయంలో చాలా అవసరం. కనుక ఆ శక్తులన్నింటినీ ఇప్పటి నుండే జమ చేస్కోవాలి. లేకపోతే ఆ సమయంలో ప్రాణదానం ఎలా చేయగలరు? విశ్వంలోని సర్వాత్మలకు శక్తులను దానంగా ఇవ్వవలసి ఉంటుంది. ఎంత స్టాకు జమ చేసుకోవాలంటే ఆ శక్తి ఆధారంగా మీరు కూడా నడవగలగాలి మరియు ఇతరులకు కూడా ఇవ్వగలగాలి. ఎవరూ వంచితం కాకూడదు. ఒక్క ఆత్మ అయినా కానీ వంచితం అయిపోతే ఆ భారం ఎవరిపై ఉంటుంది? ప్రాణదానం ఇవ్వటానికి ఎవరైతే నిమిత్తం అయ్యారో వారిపై ఉంటుంది, కనుక మీ యొక్క ప్రతీ శక్తి యొక్క స్టాకుని పరిశీలించుకోండి. ఎవరి దగ్గర శక్తుల యొక్క స్టాకు జమ అయ్యి ఉంటుందో వారే అదృష్టసితారల రూపంలో విశ్వాత్మల మధ్య మెరుస్తూ అందరికీ కనిపిస్తారు. కనుక ఇప్పుడు ఇది పరిశీలించుకోవాలి - అమృతవేళ లేచి అటెన్షన్ అనే పట్టాలపై స్వయాన్ని నడిపించుకోవాలి. వాహనం పట్టాలపై సరిగ్గా నడుస్తుంది కదా! మీపై విశ్వమంతటి భాధ్యత ఉంది, కేవలం భారతదేశం యొక్క బాధ్యతయే కాదు, మరి శ్రేష్ఠాత్మలైన మీ యొక్క ప్రతీ కర్మ గొప్పగా ఉంది కదా! ఇది పరిశీలించుకోండి. రోజంతటిలో సాధారణమైన మాట ఏదీ మాట్లాడలేదు కదా! మనస్సులో ఏ వ్యర్థ సంకల్పం నడవలేదు కదా! పొరపాటు పని ఏదీ చేయలేదు కదా! ఇలా ప్రతీ సంకల్పంపై ముందు నుండే ధ్యాస పెట్టాలి. యోగయుక్తులుగా అయితే స్వతహాగానే యుక్తీయుక్త సంకల్పం, మాట మరియు కర్మ జరుగుతాయి.


Created by Universal Document Converter

# తండ్రి మరియు పిల్లలు... 30-6-73

రాజులకు రాజుగా తయారు చేసేవారు, జీవితాన్ని శ్రేష్టంగా తయారు చేసేవారు, రాజయోగాన్ని నేర్పించేవారు, నిరంతర యోగి, సహజ యోగి మరియు కర్మయోగిగా తయారుచేసే సర్వులకు ప్రియమైన శివబాబా మాట్లాడుతున్నారు -

ఈ సంఘటన ఏ సంఘటన? ఈ ఆత్మిక ప్రశ్నకి జవాబు తెలుసా? తెలిసిందా లేక తెలుసుకుంటున్నారా? తెలుసుకున్నారు, మంచిదే. ఏదైతే తెలుసుకున్నారో దానిని అంగీకరించి ఆవిధంగా నడుస్తున్నారా? మొదటి స్థితి - తెలుసుకోవటం, రెండవ స్థితి - అంగీకరించటం, మూడవ స్థితి - నడవటం. మీరు ఏ స్థితి వరకు చేరుకున్నారు? చివరిస్థితి వరకు చేరుకున్నారా! చేరుకున్నాము అని ఎవరైతే అన్నారో వారికి ప్రశ్న ఏమిటంటే మూడవ స్థితి అనగా ఈ అంతిమ స్థితి సదా ఉంటుందా? మూడవ స్థితికి చేరుకోవటం సహజం మరియు చేరుకున్నారు కూడా కానీ ఈ అంతిమ స్థితిపై ధ్యాస పెట్టి సదా ఆ స్థితిని తయారుచేసుకోండి. నేనెవరు? ఈ అమూల్య జీవితం అనగా శ్రేష్ట జీవితం యొక్క మీ భిన్న భిన్న నామరూపాల గురించి తెలుసుకున్నారా? ముఖ్య స్వరూపము మరియు ముఖ్య నామము ఏది? బాబా యొక్క అనేక నామాలను అనేక కర్తవ్యాల ఆధారంగా ఎలాగైతే మహిమ చేస్తూ ఉంటారు అయినా కానీ ముఖ్యమైన నామము ఒకటి చెప్తారు కదా! అదేవిధంగా శ్రేష్టాత్మలైన మీకు కూడా అనేక కర్తవ్యాల ఆధారంగా, గుణాల ఆధారంగా అనేక నామాలు బాబా ద్వారా ఇవ్వబడ్డాయి కానీ వాటిలో ముఖ్య నామం ఏది? బ్రహ్మ ముఖం ద్వారా జన్మించారు అప్పుడు బాబా ఏ పేరుతో పిలిచారు? బ్రాహ్మణులుగా కానంత వరకు ఏ కర్తవ్యానికి నిమిత్తులు కాలేరు. మొదట మీరు బ్రహ్మ ముఖ వంశావళి, బ్రహ్మ ఆధారంగా జన్మ తీసుకుని బ్రాహ్మణులుగా అయ్యారు అంటే బ్రహ్మాకుమారీకుమారులు అయ్యారు. మీ ఇంటి పేరు ఇదే వ్రాస్తారు కదా! మీ పరిచయాన్ని ఏ పేరుతో ఇస్తున్నారు మరియు ప్రజలు ఏ పేరుతో మిమ్మల్ని గుర్తిస్తున్నారు? బ్రహ్మాకుమారీలు లేదా బ్రహ్మాకుమారులు. మరజీవ జీవితం యొక్క మొట్టమొదటి ముద్ర ఇదే - బ్రహ్మాకుమారుడు లేదా బ్రహ్మాకుమారి. అంటే శ్రేష్ట బ్రాహ్మణత్వం. మొదట జన్మించారు అనగా బ్రాహ్మణులుగా అయ్యారు, ఆ బ్రాహ్మణత్వం యొక్క మొదటి పేరు - బ్రహ్మాకుమారులు, ఇది మొదటిది కానీ చివరి స్థితి సదా ఉంటుందా? అంటే ప్రతీ మాట, కర్మ, సంబంధం, సంప్రదింపులు మరియు సేవ అన్నింటిలో కూడా బ్రాహ్మణ స్థితి అనుసారంగా ప్రత్యక్ష జీవితంలో నడుస్తున్నారా? సంకల్పంలో లేదా మాటలో కూడా శూద్రత్వం అనేది అంశమాత్రంగా కూడా కనిపించకూడదు. బ్రాహ్మణుల యొక్క సంకల్పం, మాట, సంస్కారం, స్వభావం మరియు కర్మ ఎలా ఉంటాయో ఇంతకు ముందు కూడా చెప్పాను. దాని అనుసారంగా అలాంటి స్థితి సదా ఉంటుందా? బ్రాహ్మణులైన మీ యొక్క ప్రతీ కర్మ లేదా ప్రతీ సంకల్పం బ్రహ్మాబాబా సమానంగా ఉంటుందా? తండ్రి ఎలాంటి వారో అలాంటి పిల్లలు. స్వభావం, సంస్కారం, సంకల్పాలు తండ్రివి ఎలా ఉంటాయో పిల్లలవి కూడా అవే కదా! మరయితే బాబాకి వ్యర్థ సంకల్పాలు నడుస్తాయా లేదా బలహీన సంకల్పాలు ఉత్పన్నమవుతాయా? బాబాకి అలాంటి సంకల్పాలు రానప్పుడు బ్రాహ్మణులకి ఎందుకు వస్తున్నాయి? బాబా అచంచల స్థిరమైన స్థితిలో సదా స్థితి అయ్యి ఉంటారు మరయితే బ్రాహ్మణుల యొక్క లేదా పిల్లల యొక్క స్థితి ఏమిటి? తండ్రి యొక్క యోగ్యమైన పిల్లల కర్తవ్యం ఏమిటి? తండ్రిని అనుసరించటం. తండ్రిని

Created by Universal Document Converter

అనుసరించటం అంటే కేవలం ఈశ్వరీయ సేవాధారిగా అవ్వటమే కాదు, తండ్రిని అనుసరించటం అనగా ప్రతీ అడుగులో లేదా ప్రతీ సంకల్పంలో తండ్రిని అనుసరించటం. ఈ రకంగా తండ్రిని అనుసరిస్తున్నారా? ఏవిధంగా అయితే బాబాకి ఈశ్వరీయ సంస్కారాలు, దివ్య స్వభావం, దివ్య వృత్తి, దివ్య దృష్టి సదా ఉంటాయో అదేవిధంగా మీ యొక్క వృత్తి దృష్టి స్వభావ సంస్కారాలు కూడా ఆవిధంగా తయారయ్యాయా? ఈశ్వరీయ ముఖకవళికలతో కూడిన ముఖం ఉందా? ఆ ముఖకవళికల ద్వారా బాబా యొక్క గుణాలు మరియు కర్తవ్యం యొక్క రూపురేఖలు కనిపించాలి. అలాంటి వారినే తండ్రిని అనుసరించేవారు అని అంటారు. ఎలాగైతే బాబా యొక్క గుణగానం చేస్తారో లేదా బాబా యొక్క చరిత్రని వర్ణిస్తారో అలాగే మీలో ఆ సర్వ గుణాలను ధారణ చేశారా? మీ యొక్క ప్రతీ కర్మను కూడా బాబా చరిత్ర సమానంగా తయారు చేసుకున్నారా? ప్రతీ కర్మ స్మృతిలో ఉండి చేస్తున్నారా? స్మృతిలో ఉండి చేసే కర్మకి స్మృతిచిహ్నం తయారవుతుంది. అలాంటి స్మృతిచిహ్న మూర్తులుగా అనగా కర్మయోగిగా అయ్యారా? కర్మయోగి అనగా ప్రతీ కర్మ యోగయుక్తంగా యుక్తీయుక్తంగా శక్తియుక్తంగా ఉండాలి. అలాంటి కర్మయోగిగా అయ్యారా లేక కేవలం కూర్చుని యోగం చేసే యోగిగా అయ్యారా? ఎలాగైతే విశేష రూపంలో యోగంలో కూర్చుంటారో అలాగే యోగి జీవితం అనగా ప్రతీ సమయం యోగయుక్తంగా ఉంటున్నారా? కర్మయోగి, నిరంతర యోగి మరియు సహజ యోగి అని ఏదైతే వర్ణిస్తారో అది ప్రత్యక్షంలో ఉందా అనగా ఆ స్థితి సదా ఉంటుందా? కర్మయోగి అయిన వారిని కర్మ ఆకర్షితం చేస్తుందా? యోగి అయిన వారు తమ యోగశక్తి ఆధారంగా కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయిస్తారు. ఒకవేళ కర్మయోగిని కర్మ అనేది తనవైపుకి ఆకర్షిస్తుంది అంటే అలాంటి వారిని యోగి అని అంటారా? కర్మకి వశమై నడిచేవారిని ఏమంటారు? కర్మభోగి అని అంటారు కదా! కర్మ యొక్క భోగానికి వశమైపోతున్నారు. కర్మ యొక్క భోగాన్ని భోగించటంలో మంచికి లేదా చెడులో కర్మకి వశీభూతం అయిపోతున్నారు. శ్రేష్ఠాత్మలు అయిన మీరు కర్మాతీతులు అనగా కర్మకి ఆధీనులు కాదు. కర్మకి వశమయ్యే పరతంత్రులు కాదు, స్వతంత్రులై కర్మేంద్రియాల ద్వారా కర్మ చేయించేవారే కదా! ఎవరైనా కానీ మిమ్మల్ని అక్కడికి వెళ్ళి ఏమి నేర్చుకుంటున్నారు? లేదా ఏమి నేర్చుకోవడానికి మీరు వెళ్తున్నారు అని అడిగితే ఏమి జవాబు చెప్తారు? సహజ జ్ఞానం మరియు రాజయోగం వెళ్తున్నాము అని అంటారు. ఇదయితే పక్కాయే కదా! అవే నేర్చుకుంటున్నారు కదా! ఏమంటున్నారు? సహజ జ్ఞానము అని అంటున్నారు, మరి సహజమైన దానిని ధారణ చేయటం సహజమే కదా అందుకే కదా సహజ జ్ఞానం అని అంటున్నారు. మరయితే సదా జ్ఞాన స్వరూపంగా అయ్యారా? జ్ఞానం సహజమైనది అయినప్పుడు సదా జ్ఞాన స్వరూపంగా అవ్వటంలో కష్టం ఏముంటుంది? సదా జ్ఞాన స్వరూపంగా ఉండటమే బ్రాహ్మణుల వ్యాపారం. మీ ధర్మంలో మీరు స్థితులవ్వటం ఎప్పుడూ సహజంగానే ఉంటుంది కదా! అలాగే రాజయోగం అంటే అర్ధం ఏమి చెప్తారు? రాజయోగం సర్వశ్రేష్ఠమైనది అనగా అన్ని యోగాలకు రాజువంటిది మరియు దీని ద్వారానే రాజరికం ప్రాప్తిస్తుంది, రాజులకే రాజుగా తయారుచేసే యోగము అని చెప్తారు కదా! మరయితే మీరందరు రాజయోగులే కదా! లేక రాజయోగం అనేది భవిష్యత్తులో ప్రాప్తిస్తుందా? ఇప్పుడు అనగా సంగమయుగంలో కూడా రాజులే లేదా కేవలం భవిష్యత్తులోనే రాజుగా అయ్యేవారా? సంగమయుగంలో రాజరికం పొందలేనివారు భవిష్యత్తులో ఏవిధంగా రాజ్యం పొందుతారు? యోగం అనేది సర్వశ్రేష్ఠమైనది అయినప్పుడు సర్వ శ్రేష్ఠ యోగి జీవితం కూడా ఉండాలి కదా! మరయితే మొదట మీ

Created by Universal Document Converter

కర్మేంద్రియాలపై రాజుగా అయ్యారా? ఎవరైతే స్వయానికి రాజుగా అవ్వరో వారు విశ్వానికి రాజుగా ఎలా అవుతారు? స్థూల కర్మేంద్రియాలు మరియు ఆత్మ యొక్క శ్రేష్ఠ శక్తులైన మనస్సు, బుద్ధి , సంస్కారాలు మీ అదుపులో ఉన్నాయా అనగా వాటిపై రాజు అయ్యి రాజ్యం చేస్తున్నారా? రాజయోగి అనగా రాజ్యాన్ని నడిపించేవారిగా అవ్వటం. రాజ్యం చేసే సంస్కారం లేదా శక్తి ఇప్పటి నుండే ధారణ చేయాలి. భవిష్య 21 జన్మల కొరకు రాజ్యం చేసే ధారణ ప్రత్యక్ష రూపంలో ఇప్పుడే వస్తుంది. సహజ జ్ఞానము మరియు రాజయోగము వీటిలో మూడవ స్థితి వరకు వచ్చారా? ఆగుము అని అనగానే మీ సంకల్పాలను ఆపగలుగుతున్నారా? శుద్ధ సంకల్పాలలో లేదా అవ్యక్త స్థితిలో లేదా బీజరూప స్థితిలో స్థితులవ్వండి అని బుద్ధికి ఆజ్ఞ ఇస్తే ఆవిధంగా స్థితులు కాగలుగుతున్నారా? ఇలాంటి రాజుగా అయ్యారా? అలాంటి రాజయోగులనే తండ్రిని అనుసరించేవారు అని అంటారు. ఎలాగైతే రాజు దగ్గర అనేకమంది సహయోగులు ఉంటారో వారి ద్వారా ఏ సమయంలో ఏ పని చేయించాలంటే ఆ పనిని ఎలాగైతే చేయించగలరో అదేవిధంగా ఈ సంగమయుగి విశేష శక్తులు ఏవైతే ఉన్నాయో అవే మీ సహయోగులు. రాజు ఏ సహయోగికైనా ఆజ్ఞ ఇవ్వగలడు - ఈ పని ఇంత సమయంలో పూర్తి చేయాలని అదేవిధంగా మీ సర్వశక్తుల ద్వారా ప్రతీ కార్యాన్ని సహజంగా సంపన్నం చేస్తున్నారా? లేదా ఆజ్ఞ మాత్రమే చేయగలుగుతున్నారా? ఎదుర్కోగలుగుతున్నారా? ఆ శక్తి వచ్చిందా? లేక దూరం పెట్టేస్తున్నారా? సహజయోగి అనగా సర్వశక్తులు మీకు సంపూర్ణ రూపంతో సహయోగి అయ్యాయా? ఎప్పుడు కావాలంటే అప్పుడు, ఏ శక్తి ద్వారా ఏ పని చేయించాలంటే ఆ పనిని చేయించేటటువంటి రాజులేనా? పురాతన రాజ్య సభలో 8 లేదా 9 రత్నాలు చాలా ప్రసిద్ధమైనవి. అంటే వారు సదా సహయోగిగా ఉండేవారు. అదేవిధంగా మీ అష్టశక్తులు ఏవైతే ఉన్నాయో అవి మీకు సహయోగిగా ఉంటున్నాయా? దీని ద్వారానే మీ భవిష్య ప్రాలబ్ధాన్ని తెలుసుకోగలరు. మీ ముఖం మరియు ముఖకవళికల ద్వారా తెలుసుకోవచ్చు. 6నెలల సమయం ఏదైతే ఇచ్చానో అది వినాశనం యొక్క సమయం కాదు. ప్రతీ ఒక్క సంగమయుగి రాజు తన రాజ్య కార్యవ్యవహారులను అనగా తన సహయోగి శక్తులను సంసిద్ధంగా తయారుచేసుకుని తయారుగా ఉండాలి. దాని కొరకు సమయం ఇవ్వబడింది. ఎందుకంటే ఇప్పటి నుండి రాజ్య వ్యవహారాన్ని సంభాళించే సంస్కారం నింపుకోకపోతే భవిష్యత్తులో కూడా చాలా సమయం కొరకు రాజుగా అయ్యి రాజ్యం చేయలేరు. 6 నెలలు యొక్క అర్ధం అర్ధమైందా! మీ యొక్క ప్రతీ సహయోగిని ఎదురుగా తెచ్చుకుని చూడండి, మీ సంకల్పాలను నియంత్రించి చూడండి, మీ బుద్ధిని మీ ఆజ్ఞానుసారం నడిపించి చూడండి. ఇలా మీ రాజ్యాన్ని మీరు పరిశీలించి చూసుకోవటానికే 6నెలల సమయం ఇవ్వబడింది. అర్ధమైందా! మంచిది.

**సదా సహజ జ్ఞాన స్వరూపులకి, సదా రాజయోగి, నిరంతర యోగి, సహజ యోగి సర్వశక్తులను తమ సహయోగులుగా తయారు చేసుకునేవారికి, బాబా సమానంగా సంకల్పం సంస్కారం మరియు కర్మ చేసే వారికి, సంగమయుగి రాజులందరికీ బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**

Created by Universal Document Converter

# సమయం యొక్క పిలుపు - 8-7-73

అమరభవ యొక్క వరదాత, అస్వచ్ఛం నుండి స్వచ్ఛంగా తయారుచేసేవారు, సర్వశక్తివంతులుగా తయారుచేసేవారు మరియు అలసిపోని సేవాధారిగా తయారుచేసే శివబాబా మాట్లాడుతున్నారు -

మీరందరు ఎక్కడ కూర్చున్నారు? అందరు మేళాలో కూర్చున్నారా? ఇది ప్రత్యక్ష మేళా. ఆ మేళా అనేది స్మృతిచిహ్న మేళా. ఇప్పటి ఈ మధుర మిలనం యొక్క మేళా కారణంగానే అనేక స్థానాలలో అనేక పేర్లతో మేళాలు జరుపుకుంటున్నారు. మేళాలో విశేషంగా మిలనం అనేది ఉంటుంది, మేళా అనగానే మిలనం. మిలనం అనగా మేళా అంటే ఏమిటి? ఈ సమయంలో ముఖ్యమైన మేళా - ఆత్మ రూపంలో పరమాత్మ తండ్రితో కలుసుకోవటం. దీనినే ఆత్మ పరమాత్మల మేళా అని అంటారు. కేవలం ఒక్క సంబంధంతోనే కాదు, సర్వ సంబంధాలతో. బాబాతో సర్వ సంబంధాల యొక్క మేళా ఇది, సర్వప్రాప్తుల యొక్క మేళా ఇది. సర్వస్వం అయిన బాబాతో ఒక్క సెకండులో సర్వసంబంధాలతో మిలనం జరుపుకోవటం ద్వారా ప్రాప్తి స్వతహాగానే లభిస్తుంది. ఇతర మేళాల్లో అయితే ఖర్చు అవుతుంది కానీ ఈ మేళాలో అంతా ప్రాప్తియే. ఇతర మేళాల్లో కూడా ఏదైనా కొంచెం ప్రాప్తి మీకు లభించిందంటే అది కూడా మీరు కొంత ఇవ్వటం ద్వారానే లభిస్తుంది. కానీ ఇక్కడ మీరు ఏమి ఇస్తున్నారు? ఏదైతే మీరు సంభాళించలేకపోతున్నారో దానిని మీరు బాబాకి ఇస్తున్నారు. అసలు ఏదైనా మంచి వస్తువు ఇస్తున్నారా మీరు, వేటినైతే మీరు సంభాళించలేకపోతున్నారో అవే కదా మీరు బాబాకి ఇచ్చేది. దీని ప్రకారంగా చూస్తే మీరు బాబాని ఏవిధంగా చేసేశారు, మీ సేవాధారిగా చేసేశారు కదా! ఎలా అంటే మీ వస్తువులను సంభాళించడానికి ఒక సేవాధారిని పెట్టుకుంటారు కదా! అలాగే బాబాకి ఏమి ఇస్తున్నారంటే మీరు అదుపు చేయలేనివి ఇస్తున్నారు. అవి కాకుండా ఇంకా ఏమైనా ఇచ్చారా మీరు బాబాకి? చెత్త ఇచ్చి కోటానుకోట్ల ప్రాప్తిని పొందుతుంటే దానిని ఇవ్వటం అంటారా లేక పొందటం అంటారా? పొందటం అనే అంటారు కదా! ఆవిధంగా ఇతర మేళాలు అన్నింటిలో మీరు ఇవ్వవలసి ఉంటుంది కానీ ఇక్కడ మీరు ఇచ్చిన దానికంటే కూడా పొందుతున్నారు; మరి ఇవ్వటం ఏమైనా గొప్ప విషయమా? కనుక ఇది సర్వ ప్రాప్తులు ఇచ్చే మేళా. ఏది కావాలంటే అది, ఎంత కావాలంటే అంత ప్రాప్తింప చేసుకోవచ్చు. ఇలాంటి సర్వ ప్రాప్తులను ఇచ్చేటటువంటి మేళాని మీరు ఎక్కడైనా చూశారా? అలాంటి మేళాకి మీరు వచ్చారు. మేళాలో ఒకటి మిలనం ఉంటుంది, ఆ మేళాలో అయితే మురికిగా అయిపోతారు. ఇక్కడ ఎలా అవుతున్నారు? స్వచ్ఛంగా. స్వచ్ఛంగా అయిపోయారు కదా లేక ఇప్పటి వరకు స్వచ్ఛంగా అవుతూ ఉన్నారా? స్వచ్ఛంగా అయిపోయిన తర్వాత ఏమి ఉంటుంది? అలంకరించుకోవటం మరియు తిలకాన్ని ధరించటం. మరయితే ఇప్పుడు సదా స్మృతి అనే తిలకాన్ని స్వయానికి పెట్టుకుంటున్నారా? మరియు దివ్యగుణాలు అనే నగలతో స్వయాన్ని అలంకరించుకుంటున్నారా? కనుక మేళాలో కలయిక కూడా జరిగింది మరియు జరుపుకోవటం కూడా అయ్యింది. దాంతో పాటు మేళాలో ఆటపాటలతో ఉంటారు. మేళా మరియు ఆట రెండూ ఉంటాయి, మేళా మరియు ఆట రెండింటినీ సదా గుర్తు పెట్టుకుంటే మీ స్థితి ఎలా ఉంటుంది? ఎప్పుడైనా కానీ మీ స్థితి అలజడి అవుతుంది అంటే దానికి కారణం మేళా అనగా బాబాని కలుసుకోవటం నుండి బుద్ధిని వేరు చేసేశారు. అంటే మేళా నుండి బయటకు వచ్చేస్తున్నారు


Created by Universal Document Converter

మరియు పరిస్థితిని ఆటగా భావించటం లేదు. కనుక 1. మేళా 2. ఆట ఈ రెండింటినీ గుర్తు పెట్టుకోండి. మేళాలో అన్ని విషయాలు వచ్చేస్తాయి. ఇంతకు ముందు కూడా చెప్పాను కదా - మిలనం అనేది ఏయే విషయాల్లో ఉండాలో చెప్పాను కదా! మేళా అనే మాట గుర్తు రావటం ద్వారా సంస్కారాల కలయిక, తండ్రి మరియు పిల్లల కలయిక మరియు సర్వ సంబంధాలతో సదా ప్రీతిగా కలుసుకోవటం. ఇవన్నీ కూడా మేళా అనే మాటలో వచ్చేస్తాయి. అంతేకాదు ఈ సృష్టి అంతా ఒక ఆట ఇది ముఖ్య విషయం మరియు మాయ యొక్క భిన్న భిన్న పరీక్షలు, పరిస్థితులు ఏవైతే వస్తున్నాయో అవి కూడా ఒక ఆట. పరిస్థితులను ఆటగా భావిస్తే ఆటలో ఎప్పుడూ అలజడి అవ్వరు, నవ్వుకుంటూ ఉంటారు. కనుక పరీక్షలు కూడా ఒక ఆట. మూడవ విషయం - ఆటగా భావించటం ద్వారా రకరకాల వెరైటీ సంస్కారాల పాత్ర మీరు ఏదైతే చూస్తున్నారో ఆ పాత్రధారులకి ఈ బేహద్ ఆటలో ఆ పాత్ర అనగా ఆ ఆట నిర్ణయించబడి ఉంది. ఈ స్మృతిలో ఉండటం ద్వారా మీ స్థితి ఎప్పుడూ అలజడి అవ్వదు. సదా మీ స్థితి ఏకీరసంగా ఉంటుంది. వెరైటీ పాత్రలు, డ్రామా అనగా ఇది ఒక ఆట, ఈ ఆటయే వెరైటీ, వెరైటీ ఆటలో వెరైటీ పాత్రలు లేకుండా ఎలా ఉంటుంది? దీని పేరే వెరైటీ డ్రామా. హద్దులోని సినిమాలో కూడా భిన్న భిన్న పేర్లతో భిన్న భిన్న పాత్రలు ఉంటాయి అలాగే ఆ సినిమాలో భయంకరమైన లేదా భాధాకరమైన లేదా హత్యలకు సంబంధించిన ఏ దృశ్యాలు ఉన్నా కానీ అది ఒక ఆట అనుకుంటారు కానీ విచలితం అవుతారా? ముందు నుండే ఆటగా భావించి చూస్తారు. ఆ ఆటలో యుద్ధాలు ఉన్నా, పోట్లాట్లలు ఉన్నా, కోపాలు ఉన్నా.... ఎలా ఉన్నా కానీ చూసి నవ్వుకుంటారా లేక ఏడుస్తారా? నవ్వుకుంటారు కదా! ఎందుకని? అది ఒక ఆట అని మీకు తెలుసు. అదేవిధంగా ఈ బేహద్ డ్రామా యొక్క పేరే వెరైటీ డ్రామా లేదా ఆట. కనుక దీంట్లో కూడా వెరైటీ సంస్కారాలు, వెరైటీ స్వభావాలు, వెరైటీ పరిస్థితులను చూసి ఎప్పుడైనా విచలితం అవుతారా మీరు? వాటిని కూడా సాక్షి అయ్యి ఏకీరస స్థితిలో చూస్తారా? ఇది వెరైటీ ఆట అని గుర్తుంచుకోండి అప్పుడు పురుషార్థం చేయటంలో ఏదైతే శ్రమ ఉంది అని మీరు అనుకుంటున్నారో అది సహజం అవ్వదా? ఈ రెండు మాటలను మర్చిపోతున్నారు. మేళా అని కూడా మర్చిపోతున్నారు మరియు ఆట అని కూడా మర్చిపోతున్నారు. అలా మర్చిపోతున్న కారణంగానే స్వయం అలజడి అయిపోతున్నారు. ఎందుకంటే స్మృతి అనగా సాక్షి స్థితి అనే ఆసనాన్ని వదిలేస్తున్నారు. మీ స్థితి అనే ఆసనాన్ని వదిలేసి ఏదైనా డ్రామాని చూసినట్లయితే ఏమి పరిస్థితి ఉంటుంది? కనుక మీ స్థితిలో స్థితులై వెరైటీ డ్రామా అని స్మృతిలో ఉంచుకుంటూ ప్రతీ ఒక్క పాత్రధారి యొక్క ప్రతీ పాత్రను చూడండి, అప్పుడు మీరు సదా హర్షితంగా ఉంటారు. నోటితో ఓహో ఓహో అనే మాటయే వస్తుంది. ఓహో మధురమైన డ్రామా అని అంటారు. అయ్యో! ఏమయిపోయింది! ఎందుకు ఇలా జరిగింది! ఈ మాటలు రావు. ఓహో ఓహో అనే మాటలు మాత్రమే నోటి నుండి వస్తాయి అనగా సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. సదా స్వయాన్ని మాస్టర్ సర్వశక్తివంతులుగా అనుభవం చేసుకుంటారు. మరయితే స్వయాన్ని ప్రత్యక్షంలో ఇలా అనుభవం చేసుకుంటూ ఉంటున్నారు. మేళా నుండి బయటకి వచ్చేస్తున్నారు అందుకే అలజడి అయిపోతున్నారు. ఎప్పుడైతే బాబా చేయి వదిలేస్తారో అప్పుడు కూడా అలజడి అయిపోతారు. బాబా చేయి వదిలేయటం అంటే అర్థం ఏమిటో తెలుసా? బాబాకి స్థూలమైన చేయి అయితే లేదు కదా! శ్రీమతమే బాబా చేయి, బుద్ధియోగమే బాబా తోడు. మేళాలో ఎప్పుడైతే చేయి మరియు తోడు రెండింటినీ వదిలేస్తారో అనగా బాబా నుండి

Created by Universal Document Converter

దూరమైపోతారో అప్పుడే అలజడి అవుతారు. చేయి మరియు తోడు వదలకండి, అప్పుడు సదా సంతోషంలో ఉంటారు. అందువలన ఇప్పుడు సదా మేళా మరియు ఆటగా భావించి మీ పాత్రని మరియు ఇతరుల పాత్రని చూడండి. ఇది సహజ విషయము మరియు సాధారణమైన అనగా పాత విషయము. ఈ పాత విషయాన్ని నిరంతరం గుర్తు పెట్టుకుంటున్నారా లేక అప్పుడప్పుడు మర్చిపోతున్నారా? లేక అప్పుడప్పుడు సమయానికి గుర్తు చేసుకుంటున్నారా? బాబా ఇది ఎందుకు చెప్తారంటే ఒకవేళ మీరు ఈ రెండు మాటలను నిరంతరం గుర్తు పెట్టుకున్నట్లయితే నిరంతరం సంతోషంలో మరియు నిరంతరం శక్తి స్వరూపంలో ఉండగలరు. ఇప్పుడు చిన్న చిన్న విషయాలలో లేదా సాధారణ సంకల్పాల యొక్క విఘ్నాలలో సమయాన్ని పోగొట్టే సమయం కాదు, ఇప్పుడు మీరు మాస్టర్ రచయిత అయ్యి మీ భవిష్య ప్రజలను మరియు భక్తులను ఇద్దరినీ మీకు ప్రాప్తించిన శక్తుల ద్వారా వరదానం ఇచ్చే సమయం వచ్చేసింది. ఇది ఇచ్చే సమయం, అంతే కానీ స్వయం కోసం తీసుకునే సమయం కాదు. ఒకవేళ ఇచ్చే సమయంలో కూడా తీసుకుంటూనే ఉన్నట్లయితే ఇక ఎప్పుడు ఇస్తారు? సత్యయుగంలోనా? అక్కడ ఇవి అవసరం ఉంటాయా? కనుక ఇప్పుడే మీ రచనని నిండుగా చేసే సమయం. ఇప్పుడు మీ కోసం సమయం ఉపయోగించటం లేదా మీ కోసం సర్వశక్తులను ప్రయోగించటం దాంట్లోనే సర్వశక్తులను సమాప్తం చేసుకోవటం అనగా ఏదైతే సంపాదించారో అది తినేసే సమయం కాదిది. సంపాదించుకోవటం మరియు తినటం అనేది ఇంతకుముందు సమయం కానీ ఇప్పుడు ఇది ఎలాంటి సమయం? మీరు జమ చేసుకున్నది సర్వాత్మలకు ఇచ్చే సమయం లేకపోతే మీ ప్రజలు మరియు భక్తులు ఈ ప్రాప్తి నుండి వంచితులు అయిపోతారు. మరియు ఆ బికారులు బికారులుగానే మిగిలిపోతారు. మరయితే దాత విధాత యొక్క పిల్లలైన మీరు వరదాత లేదా దాతగా అవ్వరా? ఏ సమయంలో అయితే సర్వాత్మలు బికారి అయ్యి మీ నుండి తీసుకునేటందుకు మీ ఎదురుగా వస్తారో అప్పుడు దయాహృదయులైన తండ్రి యొక్క పిల్లలు సర్వాత్మల పట్ల దయ చూపించరా? ఆ సమయంలో వారిపై మీకు దయ రాదా? దప్పికతో ఉన్న వారిని చూస్తూ ఉండగలరా? లౌకికంలో కూడా హద్దులోని రచయిత తన రచన యొక్క దు:ఖాన్ని లేదా భాదపడాడాన్ని చూడలేరు కానీ మీరు మాస్టర్ రచయితలు కదా! లేక కేవలం ఇది కేవలం బాబా పనియేనా? మీది కూడానా? మీరు కూడా మాస్టర్ రచయితలు కదా! మాస్టర్ రచయితలు అయిన మీరు మీ రచన యొక్క దు:ఖ విలాపాలను, బాధను చూడగలరా? ఆ సమయంలో వారికి ఎంతోకొంత ఇవ్వాల్సి ఉంటుంది. ఒకవేళ ఇప్పటి నుండే స్టాకు జమ చేసుకోకపోతే మరియు సంపాదించుకున్నది అంతా తినేస్తూ సమప్తం చేసుకున్నట్లయితే వారికి ఏమి ఇస్తారు? ఇప్పుడు మీ లెక్కాచారాన్ని చూసుకోవాలి. ఇప్పటి సమయప్రమాణంగా మాస్టర్ రచయితలు ఏమి లెక్కాచారాన్ని చూసుకోవాలి? నేను ఏమైనా పొరపాట్లు చేశానా? ఇది బాల్యం యొక్క లెక్కాచారం కానీ మీరు మాస్టర్ రచయితలు, మీరు మీ యొక్క ఏ చార్టు చెక్ చేసుకోవాలి? మీ యొక్క ప్రతీ శక్తిని ఎదురుగా ఉంచుకుని ఈరోజు ఈ సర్వశక్తులలో ఏ శక్తిని ఎంత శాతం జమ చేసుకున్నాను అనే లెక్కాచారాన్ని చూసుకోవాలి. జమాఖాతా యొక్క లెక్కాచారాన్ని చూసుకోవాలి. ఖర్చుకి బిందువు పెట్టాలి. ఇప్పటి వరకు కూడా మీ కోసమే ఖర్చు చేసుకుంటూ ఉన్నారా? ఇతరులకి ఇవ్వటం అనేది ఖర్చు కాదు. ఒకటి ఇవ్వటం అంటే లక్ష పొందటం. కనుక అది ఖర్చు అనే ఖాతాలోకి రాదు. అది జమాఖాతాలో ఉంటుంది. మీ విఘ్నాల కోసం శక్తులను ఉపయోగిస్తూ ఉన్నట్లయితే అది ఖర్చు. ఎప్పుడైనా ఏదైనా విఘ్నం వస్తుంది, దానిని సమాప్తి


Created by Universal Document Converter

చేసుకోవటంలో ఎంత సమయాన్ని ఖర్చు చేస్తున్నారో లేదా ఎంత జ్ఞానాన్ని ఖర్చు చేస్తున్నారో ఆ ఖర్చులన్నింటినీ ఇప్పటి నుండి పొదుపు చేయాలి. ఈనాటి ప్రభుత్వం పొదుపు యొక్క స్కీమ్ తయారుచేస్తుంది కదా! ఇది సర్వశక్తివంతుని ప్రభుత్వం. ఇప్పుడు పిల్లలందరికీ బాబా ఆర్డర్ వేస్తున్నారు - ఇప్పుడు పొదుపు యొక్క స్కీమ్ తయారుచేయండి. ఖర్చుకి బిందువు పెట్టండి, ఇస్తూ ఉండండి, తీసోవలసింది ఏమైనా ఉందా ఇప్పుడు, ఇంకా తీసుకోవలసింది ఉంది అంటే ఇప్పటి వరకు బాబా నుండి మీరు పూర్తి వారసత్వం తీసుకోలేదని రుజువు అవుతుంది. కానీ బాబా తన దగ్గర ఏమైనా పెట్టుకున్నారా? బాబా అయితే ఒక్క సెకనులో వారసత్వం అంతా ఇచ్చేశారు. ఇక తీసుకోవలసినది ఏమీ లేదు. పొదుపు చేయటం వచ్చిందా లేక ఖర్చు చేసేయటం అలవాటు అయిపోయిందా? చాలామంది ఎలా ఉంటారంటే జమ చేసుకోవటం రాదు వారికి, జమ చేసుకోలేరు వారు. ఖర్చు చేసి చేసి అప్పు చేసే అలవాటు అయిపోతుంది. అదేవిధంగా ఇక్కడ కూడా మీ శక్తిని ఎప్పుడైతే ఖర్చు చేసేస్తారో అప్పుడు దాదీ లేదా దీదీ లేదా బాప్‌దాదా !! మాకు కొంచెం ఇవ్వండి అని వారి నుండి అప్పు తీసుకుంటారు. అసలు మొదట ఆలోచించండి - మీరు ఎవరి పిల్లలు? తరగని ఖజానాకి యజమాని యొక్క పిల్లలు, మరి ఆ నషా ఉందా మీకు? తరగని ఖజానాకి యజమాని యొక్క పిల్లలు ఇతరుల నుండి శక్తిని అప్పుగా అడుగుతున్నారు. అలాంటి వారిని ఏమంటారు? చాలా తెలివైనవారు అని అంటారు. ఇలాంటి అతి తెలివైనవారిగా అవ్వటం లేదు కదా! పొదుపు యొక్క స్కీమ్ మరియు పొదుపుకి యుక్తులు తెలుసు కదా! పొదుపు చేయటానికి అన్నింటికంటే సహజమైన మరియు శ్రేష్టమైన పద్ధతి ఏది? దాని ద్వారా సర్వశక్తులను పొదుపు చేయగలగాలి. బడ్జెట్ ఎలా తయారుచేస్తారు? మొదట తయారుచేయిస్తారు తర్వాత పరిశీలిస్తారు. ఎలా తయారుచేయాలంటే దాని ద్వారా స్వతహాగానే మీకు జమ అయిపోతూ ఉండాలి. పొదుపు చేయటం అంటే మీ బుద్ధి యొక్క, మాట యొక్క మరియు కర్మ యొక్క మీ యొక్క అన్ని విషయాలకు కార్యక్రమం నిర్ణయం అయ్యి ఉండాలి. బడ్జెట్ తయారు చేస్తారు ఆ తర్వాత నిర్ణయిస్తారు - దీని గురించి ఇంత ఖర్చు పెడతామని. అలా నిర్ణయించిన తర్వాత ఆ బడ్జెట్ ప్రకారం కార్యం చేస్తారు. అలా మీరు బడ్జెట్ తయారుచేసుకోవటం అనగా అమృతవేళలో లేచి మీ బుద్ధి కోసం ప్లాన్ చేసుకోండి. వాణి ద్వారా ఏమి చేయాలి? కర్మ ద్వారా ఏమి చేయాలి? వాటన్నింటినీ నిర్ణయించుకోండి అనగా రోజూ మూడు రకాలుగా డెయిరీ పెట్టుకోండి. రోజూ డెయిరీ పెట్టుకోవటం ద్వారా, బుద్ధి కోసం మీరు ఏ కర్తవ్యం అయితే నిర్ణయించుకున్నారో దానిని చేశారో లేదో పరిశీలించుకోవాలి. నేను ఏదైతే బడ్జెట్ తయారుచేశానో దాని అనుసారంగానే ఆ కార్యం చేశానా? లేక బడ్జెట్ ఒకటి, ప్లాన్ మరొకటి అయ్యిందా? మీ సర్వశక్తులను జమ చేసుకునే సహజ యుక్తి ఏమిటంటే రోజూ మనసా, వాచా, కర్మణా కోసం మీ ప్లాన్ మీరు తయారుచేస్కోండి. రోజంతటిలో బుద్ధిని ఏ కర్తవ్యంలో బిజీగా ఉంచాలి అనేది అమృతవేళ నిర్ణయించుకోండి. అప్పుడు వ్యర్థం అంతా సమాప్తి అయిపోతుంది. వ్యర్థాన్ని సమాప్తం చేస్తే మీరు సమర్థంగా అయిపోతారు. కనుక వ్యర్థాన్ని సమాప్తి చేసుకునేటందుకు ప్లానింగ్ బుద్ధి గలవారిగా అవ్వండి. ప్లానింగ్ బుద్ధి గలవారిగా అవ్వటం ద్వారానే మీ యొక్క సర్వశక్తులను జమ చేసుకోగలరు. ఎందుకంటే ఏవైతే ఖర్చులు మీరు చేస్తున్నారో అవన్నీ వ్యర్థ ఖర్చులు. వ్యర్థ ఖాతాయే సమాప్తి అయిపోతే పొదుపు స్వతహాగానే అయిపోతుంది. కనుక వ్యర్థాన్ని సమాప్తి చేసుకునేటందుకు డెయిరీ పెట్టుకోండి. మీ సమయాన్ని మీరు నిర్ణయించుకోండి. ఈరోజు బుద్ధికి ఏ విశేష సంకల్పం ఇవ్వాలి, ఈరోజు వాణి



Created by Universal Document Converter

ద్వారా ఏమి కర్తవ్యం చేయాలి? ఇలా మీరు నిర్ణయించుకోవటం ద్వారా సాధారణ లేదా వ్యర్థ మాటలు మాట్లాడరు. ఇవి మీ శక్తిని వ్యర్థం చేసేస్తాయి. అవన్నీ పొదుపు అవుతాయి. ఎవరైతే వేస్ట్ చేయరో వారు బెస్ట్‌గా అవుతారు. వేస్ట్ చేసేవారు ఎప్పటికీ బెస్ట్‌గా కాలేరు. అలాగే అన్ని విషయాలలో చూడండి. అన్ని విషయాలలో మీ పొదుపు యొక్క స్కీమ్ పెంచుకోండి. అప్పుడే మాస్టర్ రచయితగా కాగలరు. ఇప్పటికీ మాస్టర్ రచయితలై రచనను పాలన చేసే సామర్థ్యం రాలేదు. మాస్టర్ రచయితగా అవ్వకపోతే ఎలా అవ్వవలసి ఉంటుంది? ఎవరికైనా సంభాళించుకోవటం రాకపోతే వారిని ఒకరు సంభాళించవలసి ఉంటుంది. అలాగే మీరు కూడా మాస్టర్ రచయిత అవ్వటానికి బదులు రచనగా అవ్వవలసి వస్తుంది. వాస్తవానికి అవ్వాల్సింది మాస్టర్ రచయితగా కదా! కనుక ఏవైతే రెండు మాటలు మీరు విన్నారో మేళా మరియు ఆట వీటిని సదా స్మృతిలో పెట్టుకోండి అప్పుడు కూడా పొదుపు యొక్క స్కీమ్ అవుతుంది. వ్యర్థ సంకల్పాలు, వ్యర్థ సమయము, వ్యర్థ శక్తి ఏదైతే ఖర్చు చేస్తున్నారో అది పొదుపు అవుతుంది. దీని కొరకు కేవలం మీ నియమాన్ని గట్టిగా ఉంచుకోండి. ఇలా చేయాలి అని అనుకుంటున్నారే కానీ నియమిత రూపంతో దానిని ఒక నియమంగా చేసుకోవటం లేదు. ఒక నెల నషాలో ఉంటున్నారు, ఆ తర్వాత మాయ రావటం మొదలవుతుంది. అంటే మీరు స్పృహ తప్పిపోయేలా మాయ తన పని చేయటం మొదలుపెడుతుంది. అందువలన ఏమి చేయాలి? ఎవరైతే తెలివిలోకి రారో, వారికి వెనువెంటనే ఇంజక్షన్ చేస్తూ ఉంటారు. అలాగే ఆపరేషన్ చేసేటప్పుడు కూడా బాధ తెలియకుండా ఉండడానికి ఇంజక్షన్ చేస్తారు. అదేవిధంగా ఎప్పుడైతే నషా నుండి స్పృహ లేని వారిగా అయిపోయే స్థితిలోకి వెళ్తూ ఉంటారో అంటే మాయ యొక్క నషా మొదలు అవుతున్నప్పుడు ఏమి ఇంజక్షన్ చేసుకోవాలి? అటెంక్షన్ మరియు చెకింగ్ (ధ్యాస మరియు పరిశీలన) ఇవే ఇంజక్షన్. కానీ వాటితో పాటు అమృతవేళ పవర్‌హౌస్ (సర్వశక్తివంతుడు) అయిన బాబా నుండి ఫుల్ పవర్ తీసుకునే నియమం ఏదైతే ఉందో దానిని తరచుగా పరిశీలించుకోండి. ఇదే పెద్ద ఇంజక్షన్. అమృతవేళ బాబాతో సంబంధం జోడించారంటే రోజంతటిలో మాయ మిమ్మల్ని స్పృహ కోల్పోయేలా చేయటం నుండి మీరు రక్షించబడతారు. ఈ ఇంజక్షన్ తీసుకోవటం లేదు. బాబాతో సంబంధాన్ని సరి చేస్కోండి. కేవలం లేచి కూర్చోవటం కాదు. లేచారు మరియు కూర్చున్నారు... అంటే ఇది నియమాన్ని పాలన చేసినట్లు. కానీ బాబాతో సంబంధం సరిగ్గా ఉందా? అంటే ప్రాప్తులు అనుభవం అవుతున్నాయా? ఇంజక్షన్ చేశారు కానీ శక్తి రావటం లేదు అంటే ఇంజక్షన్ పూర్తిగా పనిచేయలేదు. అదేవిధంగా అమృతవేళ బాబాతో సంబంధం జోడించటం అనగా సర్వ శక్తులను మరియు సర్వ ప్రాప్తులను అనుభవం చేసుకోవటం. ఇదే పెద్ద ఇంజక్షన్. కనుక మొదట పరిశీలించుకోండి – ఆది కాలం అనగా అమృతవేళ సరిగ్గా ఉందా? ఆదికాలం సరిగ్గా లేకపోతే మధ్య మరియు అంతిమం కూడా సరిగ్గా ఉండదు. ఆదికాలంలో అనుభవం చేసుకునే అభ్యాసం సరిగ్గా లేకపోతే సృష్టి యొక్క ఆది లేదా ఆదికాలంలో సర్వ సుఖాలను అనుభవం చేసుకోలేరు. ఎలాగైతే అమృతవేళ రోజంతటికీ ఆదికాలమో ఆ ఆదికాలాన్ని వదిలేసి కొంచెం సమయం తర్వాత లేదా కొన్ని గంటల తర్వాత మేల్కొని కూర్చుని బాబాతో సంబంధాన్ని జోడిస్తుంటే మీరు ఇక్కడ ఎంత ఆలశ్యమో అక్కడ అంత ఆలశ్యం. ఎందుకంటే బాప్‌దాదా పిల్లలను కలుసుకునేటందుకు, పిల్లలకు అప్పాయింట్‌మెంట్ ఇచ్చిన సమయం లేదా మొదటి అవకాశం పిల్లలకి, ఆ తర్వాత భక్తుల కోసం సమయం ఇచ్చారు. ఒకవేళ భక్తుల కోసం కేటాయించిన సమయంలో మీరు బాబాతో సంబంధాన్ని జోడిస్తే పిల్లలకు ఇచ్చే వరదానాన్ని


Created by Universal Document Converter

మీరు పొందలేరు. అందువలన ఈ కాలానికి ఆ కాలంతో సంబంధం ఉంది. కనుక అన్నింటికంటే పెద్ద బడ్జెట్ మొట్టమొదట సెట్ చేసుకోవలసింది ఇది, అమృతవేళ అనగా ఆదికాలం. ఆ సమయంలో స్వయాన్ని పరిశీలించుకోండి. మేము ఆదికాలంలో వచ్చేవారిమా? లేక కొన్ని జన్మల్లో మాత్రమే వచ్చేవారిమా? ఇక్కడ ఒక గంట – అక్కడ ఒక జన్మ. ఎన్ని గంటలు ఇక్కడ తక్కువో అన్ని జన్మలు అక్కడ తక్కువ అవుతాయి. బలహీనత ఇక్కడ ఉంది. యోగంలో కూర్చోవటం అయితే అందరు కూర్చుంటున్నారు. ఆ సమయంలో దృశ్యం చూస్తే చాలా మజా వస్తుంది. ఆ సమయంలో దృశ్యం ఎలా ఉంటుందంటే జైపూర్‌లో హఠయోగుల మ్యూజియం ఒకటి ఉంది. ఆ మ్యూజియంలో రకరకాల హఠయోగులను చూపించారు. అలాగే అమృతవేళ కూడా అలాంటి దృశ్యమే ఉంటుంది. కొందరు హఠంతో నిద్రని అదుపు చేసుకుంటున్నారు, కొందరు బలవంతంగా సమయాన్ని గడుపుతున్నారు, మరికొందరు కునికిపాట్లు పడుతున్నారు అంటే వారు ఏ పని మీద కూర్చున్నారో ఆ పని వారితో అవ్వటం లేదు. ఎలాగైతే అక్కడ వారు హఠయోగులను చూపిస్తారు – కొందరు ఒంటికాలిపై నిల్చుని ఉన్నట్లు, కొందరు శీర్షాసనం వేసి, మరికొందరు ఇంకో రకంగా ఉన్నట్లు చూపిస్తారు. ఇక్కడ కూడా ఆ సమయంలో దృశ్యం అలాగే ఉంటుంది. కొందరు ఒక్క సెకను మంచిగా గడుపుతున్నారు మరో సెకను చూస్తే ఒక కాలిని పైకి పెట్టి నిలబడడానికి ప్రయత్నిస్తుంటే ఈలోపు ఆ కాలు పడిపోతుంది అలాగే ఇక్కడ కూడా ఈరోజు కొంచెం జమ చేసుకోవాలని అనుకుంటున్నారు కానీ అవ్వటం లేదు, ఈ దృశ్యం చూడడానికి బావుంటుంది. కొందరు నిద్రపోతూ నిద్రపోతూ కూడా యోగం చేస్తున్నారు. శేషశయ్యపై ఉంటున్నారు. ఆ సమయంలో భంగిమ కూడా చాలా అద్భుతంగా ఉంటుంది. అందుకే చెప్పాను – అమృతవేళ యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని దానిని జీవితంలోకి తీసుకువస్తే గొప్పవారిగా కాగలరు. ఒకవేళ అమృతవేళ మీ కోసం ప్లాన్ చేసుకోకపోతే దానిని అమలులోకి ఎలా తీసుకువస్తారు? లౌకిక కార్యం అయినా కానీ ప్లాన్ చేసుకున్నప్పుడే అది సఫలం అవుతుంది అలాగే ఇక్కడ మీరు ప్లాన్ తయారు చేసుకోకపోతే సఫలత రాదు. అమృతవేళ మీ ప్లాన్ నిర్ణయించుకోవటం లేదు అందువలనే మనసా వాచా కర్మణా ద్వారా ఏదైతే సఫలత రావాలో అది రావటం లేదు. అందువలన ఇప్పుడు ఈ గొప్పతనాన్ని తెలుసుకుని గొప్పవారిగా అవ్వండి. ఇప్పుడు ఇక ఏ పురుషార్థం మిగిలి ఉందో స్పష్టంగా చెప్పాను. అమృతవేళను సరి చేసుకుంటే అన్నీ సరి అయిపోతాయి. ఎలాగైతే అమృతం త్రాగటం ద్వారా అమరులు అయిపోతారో అలాగే అమృతవేళని సఫలం చేసుకోవటం ద్వారా అమర భవ అనే వరదానం లభిస్తుంది. అప్పుడు రోజంతటి విఘ్నాలలో మీరు వాడిపోరు. సదా హర్షితంగా ఉండటంలో మరియు సదా శక్తిశాలిగా ఉండటంలో అమరంగా ఉంటారు. అమృతవేళ అమరభవ అనే వరదానం ఏదైతే లభిస్తుందో దానిని తీసుకోకపోతే పురుషార్థంలో చాలా శ్రమ చేయవలసి వస్తుంది. శ్రమ మరియు ఖర్చు రెండూ చేస్తున్నారు. కానీ అమరభవ అనే వరదానంతో రెండింటి నుండి ముక్తులు అయిపోతారు. మంచిది.

**ఈవిధంగా సదా బాబాతో పాటు ఉండేవారికి, సదా ప్రతీ సంకల్పంలో బాబాని కలుసుకునేవారికి, ఒక్క సంకల్పం లేదా ఒక్క సెకను అయినా కానీ బాబా కలయిక నుండి వేరవ్వని వారికి, సదా సాక్షి మరియు స్మృతి అనే సీట్‌పై సెట్ అయ్యి ప్రతీ దృశ్యాన్ని చూసే తీవ్ర పురుషార్థీలకు, ఒక్క సెకనులో సంకల్పం మరియు స్వరూపం రెండింటినీ తయారుచేసుకునేవారికి, సంకల్పం చేయగానే స్వరూపంగా అయిపోయేవారికి, ఇటువంటి తీవ్రపురుషార్థి అమరభవ యొక్క వరదాని పిల్లలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**


Created by Universal Document Converter

# తగుల్పాటు మరియు పాతస్వభావాన్ని మార్చుకోవటం ద్వారా విశ్వపరివర్తన ....15-7-73

దృష్టి ద్వారా అద్భుతం చేసేవారు, దు:ఖ అశాంతుల నుండి దూరంగా తీసుకువెళ్ళేవారు, ముక్తి-జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని ఇచ్చేవారు, లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్‌గా తయారుచేసేవారు, సర్వుల మనోకామనలను పూర్తి చేసే కళ్యాణకారి శివబాబా మాట్లాడుతున్నారు -

మాటల్లోకి వచ్చే స్థితి ఎంత ప్రియమనిపిస్తుందో మాటలకి అతీతంగా శాంతిగా ఉండే స్థితి కూడా అంతగానే ప్రియమనిపిస్తుందా? ధ్వనిలోకి రావటం మరియు ధ్వనికి అతీతం అవ్వటం; ఈ రెండూ ఒకేలా మరియు సహజంగా అనిపిస్తున్నాయా? లేక ధ్వనికి అతీతంగా వెళ్ళటం కష్టమనిపిస్తుందా? వాస్తవానికి మీ స్వధర్మం - శాంతి కనుక శాంతి స్వరూపంలో అనగా ధ్వనికి అతీతంగా వెళ్ళటం అతి సహజం అనిపించాలి. ఒక్క సెకనులో ఇప్పుడిప్పుడే స్థూల శరీరం ద్వారా ఎక్కడికైనా వెళ్ళాలంటే అక్కడికి వెళ్ళటం మరియు రావటం; రెండూ సహజంగా అనుభవం అవుతాయి కదా! అదేవిధంగా బుద్ధి ద్వారా ఈ శరీర స్మృతికి అతీతంగా వెళ్ళటం మరియు రావటం; ఈ రెండూ కూడా అంతే సహజంగా అనుభవమవ్వాలి. అంటే ఒక్క సెకనులో ఇలా చేయగలరా? ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీరాన్ని ఆధారంగా తీసుకోవాలి. మరియు ఎప్పుడు కావాలంటే అప్పుడు శరీర ఆధారాన్ని వదిలి మీ యొక్క అశరీరి స్వరూపంలో స్థితులవ్వాలి. ఇలాంటి అనుభవాన్ని నడుస్తూ తిరుగుతూ చేస్తున్నారా? శరీరాన్ని ధరించటం తిరిగి శరీరానికి అతీతం అవ్వటం; ఈ రెండూ ఒకేలా అనుభవం అవుతున్నాయా? ఈ అనుభవమే అంతిమ పరీక్షలో మొదటి నెంబరు తీసుకోవడానికి ఆధారం అవుతుంది. ఆ అంతిమ పరీక్ష కోసం ఇప్పటి నుండి తయారయ్యారా లేక అవుతూ ఉన్నారా? ఏవిధంగా అయితే వినాశనం చేసేవారు ఒక్క సైగ లభించగానే తమ కార్యాన్ని సంపన్నం చేస్తారు అంటే వినాశనకారి ఆత్మలు సంసిద్ధంగా ఉన్నారు. ఒక్క సెకను యొక్క సైగతో తమ పనిని ఇప్పుడు కూడా ప్రారంభించగలరు. మరయితే విశ్వ నవ నిర్మాణం చేసేవారు అనగా స్థాపనకి నిమిత్తమైన ఆత్మలు అంతగా సంసిద్ధంగా ఉన్నారా? వినాశకారులకి సైగ లభిస్తే చాలు, అలాగే స్థాపనా కార్యాన్ని కూడా అలా చేయగలరా? యాదవసేన తమ పూర్తి శక్తితో తయారీలు అన్నీ చేసేశారు. మరి పాండవసేన అయిన మీరు కూడా అన్ని తయారీలు చేసేశారా? సమయం కోసం ఎదురుచూస్తూ ఉన్నారా? సంసిద్ధులేనా? ఏవిధంగా అయితే లైట్‌హౌస్ లేదా మైట్‌హౌస్‌కి పవర్‌హౌస్‌తో కనెక్షన్ ఉంటుంది కనుక ఒక్క సెకనులో స్విచ్ వేయగానే నలువైపుల లైట్‌ని లేదా మైట్‌ని వ్యాపింపచేయగలవో అదేవిధంగా పాండవసేన ఒక్క సెకను యొక్క ఆజ్ఞానుసారం లైట్‌హౌస్ మరియు మైట్‌హౌస్ అయ్యి సర్వాత్మలకు లైట్ మరియు మైట్ యొక్క వరదానాన్ని ఇవ్వగలరా? స్థూలమైన దృష్టి ద్వారా ఒక స్థానంలో ఉండగానే ఒక్క సెకనులో నలువైపుల చూడగలరు. అదేవిధంగా మూడవనేత్రం ద్వారా ఒక్క సెకనులో మీ నలువైపుల అనగా కేవలం భారతదేశమే కాదు, మొత్తం విశ్వంలోని ఆత్మలకు మీ దృష్టి ద్వారా అద్భుతం చేయగలరా? ఎలాగైతే సరళమైన మరియు సహజమైన రీతిలో స్థూల నేత్రాల ద్వారా దృష్టిని వ్యాపింపచేయగలుగుతున్నారో అదేవిధంగా మీ దృష్టి ద్వారా అద్భుతం చేయగలరా? మూడవనేత్రం తెరుచుకోగానే ఒక్క సెకనులో వినాశనం అయిపోతుంది అనే మహిమ కూడా ఉంది. వినాశనంతో పాటు స్థాపన కూడా కదా! ఈ మహిమ తండ్రితో పాటు పిల్లలది


Created by Universal Document Converter

కూడా. మరి మీ మూడవనేత్రం శక్తిశాలిగా ఉందా? దూరం వరకు దృష్టి వెళ్తుందా? స్థూల నేత్రాల దృష్టి బలహీనంగా ఉంటే దూరం వరకు చూడలేరు. అదేవిధంగా మీ మూడవనేత్రం యొక్క శక్తి ఎంత ఉందో చూసుకుంటున్నారా? ఈ మూడవనేత్రాన్ని శక్తిశాలిగా తయారుచేసుకునేటందుకు కేవలం రెండు విషయాలపై ధ్యాస అవసరం. అదేవిధంగా మూడవనేత్రం బలహీనం అవ్వటానికి కూడా రెండు విషయాలే కారణం, అవి ఏమిటి? స్థూల నేత్రాలకి బలహీనత రావటానికి గల కారణం ఏమి ఉంటుంది? మెదడుతో ఎక్కువ పని చేయటం వలన నేత్రాలు బలహీనమవుతాయి. అదేవిధంగా అవి రెండు మాటలే, అన్ని మాటలను కలిపి రెండు మాటలుగా సార రూపంలోకి తీసుకువస్తే ధ్యాస పెట్టడం సహజం అవుతుంది. మూడవనేత్రం బలహీనం అవ్వటానికి గల కారణమైన రెండు మాటలు ఏమిటంటే 1. తగుల్పాటు 2. పాత స్వభావం. కొందరిని తమలో ఉన్న ఏదో పాత స్వభావం బలహీనం చేస్తుంది, మరికొందరిని ఏదొక రకమైన తగుల్పాటు బలహీనం చేస్తుంది. ఈ రెండే ముఖ్య బలహీనతలు. వీటి విస్తారం మాత్రం చాలా ఎక్కువ. ప్రతీ ఒక్కరికీ ఏదొక తగుల్పాటు ఉంది, మరియు ప్రతీ ఒక్కరిలో నెంబరువారీగా, శాతాన్ని అనుసరించి ఇప్పటి వరకు పాత స్వభావం ఉంది. ఈ స్వభావం మరియు తగుల్పాటు మారిపోతే విశ్వం కూడా మారిపోతుంది. ఎందుకంటే విశ్వపరివర్తకులు స్వయాన్నే మార్చుకోలేకపోతే ఇక విశ్వాన్ని ఏవిధంగా మార్చగలరు? కనుక మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి - మాకు ఏ రకమైన తగుల్పాటు ఉంది? ఆ తగుల్పాటు సంకల్ప రూపంలో కావచ్చు, సంబంధ రూపంలో కావచ్చు, సంప్రదింపుల రూపంలో కావచ్చు మరియు మీలో ఉన్న ఏదొక విశేషత వైపు కూడా తగుల్పాటు ఉండవచ్చు. మీలో ఉన్న విశేషతపై మీకు తగుల్పాటు ఉన్నట్లయితే ఆ తగుల్పాటు కూడా మిమ్మల్ని బంధనయుక్తులుగా చేసేస్తుంది మరియు బంధన్ముక్తులు కానివ్వదు ఎందుకంటే తగుల్పాటు అనేది అశరీరిగా అవ్వనివ్వదు. విశ్వకళ్యాణకారిగా కూడా అవ్వనివ్వదు. తమ తగుల్పాటుకే బంధించబడి ఉన్నవారు ముక్తి - జీవన్ముక్తి యొక్క వారసత్వాన్ని విశ్వమంతటికీ ఏవిధంగా ఇప్పించగలరు? తగుల్పాటు ఉన్నవారు ఎప్పుడూ కూడా సర్వశక్తిసంపన్నులు కాలేరు. తగుల్పాటు ఉన్నవారు ధర్మరాజు శిక్షల నుండి సంపూర్ణంగా ముక్తులై నమస్కారం చేసి వెళ్ళలేరు. తగుల్పాటు ఉన్నవారు అపరాధరుసుము కట్టవలసి ఉంటుంది. తగుల్పాటు ఉన్నవారు మొదటి జన్మ యొక్క రాజ్యభాగ్యాన్ని సంపూర్ణంగా పొందలేరు. అదేవిధంగా పాత స్వభావం గల వారు కొత్త జీవితం మరియు కొత్తయుగం యొక్క సంపూర్ణ అనుభవాన్ని సదా చేసుకోలేరు. ప్రతీ ఆత్మ పట్ల సోదరభావం పెట్టుకోకపోతే మీ స్వభావం ఒక విఘ్నంగా అయిపోతుంది. దీని యొక్క విస్తారం మీకు కూడా తెలుసు. కానీ ఇప్పుడు ఏమి చేయాలి? విస్తారాన్ని ఇముడ్చుకుని బాబాసమానంగా తయారవ్వాలి. ఏ పాత స్వభావం ఉండకూడదు మరియు ఏ తగుల్పాటు ఉండకూడదు. తనువు మనస్సు మరియు ధనం అన్నింటినీ బాబాకి సమర్పణ చేసేశారు. అలా బాబాకి ఇచ్చేసిన తర్వాత ఆ ఆలోచన, నా తెలివి, నా స్వభావం... ఈ మాటలు ఎక్కడి నుండి వస్తున్నాయి. ఇప్పటికీ కూడా నాది అనేది ఉందా? లేక నాది నుండి నీదిగా చేసేశారా? నాది అనేది నీది అని ఎప్పుడైతే అన్నారో అప్పుడిక నా మనస్సు అనేది సమాప్తం అయిపోయినట్లే కదా! మనస్సు మరియు తనువు కూడా బాబా మీకు ఇచ్చిన తాకట్టు వస్తువులు. మీవి కాదు. నా మనస్సు చంచలమైనది, ఈ మాట ఎక్కడి నుండి వచ్చింది? ఇప్పటి వరకు నాది అనేది వదల్లేదా? నాది అనే భావం ఏ జంతువులో ఉంటుంది? కోతిలో ఉంటుంది. కోతి చనిపోయినా కానీ దాని

Created by Universal Document Converter

యొక్క నాది అనే భావం మాత్రం చనిపోదు. అందువలనే చిత్రకారులు మహావీరునికి కూడా తోకని గుర్తుగా చూపించారు. అవ్వటానికి మహావీర్ కానీ తోక తప్పనిసరి. అది ఏ తోక? తగుల్పాటు మరియు స్వభావం యొక్క తోక. ఎప్పటి వరకు ఈ తోకకి నిప్పంటించరో అప్పటి వరకు లంకకి నిప్పంటదు. కనుక వినాశనం యొక్క హెచ్చరికకి సహజమైన గుర్తు ఏమిటి? ఈ తోకకి నిప్పంటుకోవటమే. మహావీరుల అందరి సంలగ్నత అగ్ని వలె అయిపోతే ఈ పాత విశ్వం మిగిలి ఉంటుందా? ఇప్పుడు అన్ని రకాల తగుల్పాటు మరియు స్వభావాలను సమాప్తం చేయండి. ఎలాగైతే వినాశకారి ఆత్మలు వినాశనం కోసం తపిస్తున్నారో అదేవిధంగా స్థాపన చేసే మీరు విశ్వకళ్యాణం కోసం తపిస్తున్నారా? స్వ సేవ మరియు విశ్వ సేవ కోసం కొత్త కొత్త పద్ధతులు పరిశోధిస్తున్నారా? వారు చాలా ఆవిష్కరణలు చేస్తున్నారు, శక్తిశాలి యంత్రాలు తయారు చేస్తున్నారు, వాటి ద్వారా వినాశనం సహజంగా మరియు త్వరగా అయిపోవాలని. మరయితే మహావీరులు అయిన మీరు శాంతిశక్తి ద్వారా ఆవిష్కరణలు, పద్ధతులు తయారుచేస్తున్నారా? వాటి ద్వారా విశ్వం అంతా పరివర్తన అయిపోవాలి. మరియు ముక్తి - జీవన్ముక్తి యొక్క వారసత్వం తీసుకోవటంలో ఒక్క సెకనే పట్టాలి మరియు సహజంగా కూడా తీసుకోవాలి. మీ వలె 25 సం॥లు పట్టకూడదు. అలాంటి పరిశుద్ధమైన ఆవిష్కరణలు చేయండి. ఒక్క సెకనులో దృష్టి ద్వారా అద్భుతం, ఒక్క సెకనులో దు:ఖి నుండి సుఖి, నిర్బలం నుండి శక్తివంతులుగా, అశాంతి నుండి శాంతిని అనుభవం చేయించాలి. ఇలాంటి రిఫైన్ ఆత్మిక ఆయుధాలు మరియు యుక్తులు ఆలోచిస్తున్నారా? సెకనులో అనేకుల యొక్క తపన పూర్తవ్వాలి. బాంబుల ద్వారా ఒక్క సెకనులో ఎలాగైతే చనిపోతారో అలాగే ఒక్క సెకనులో వారికి వరదానం లేదా మహాదానం ఇవ్వాలి. అలాంటి మహాదాని మరియు వరదాని అయ్యారా? సర్వుల మనోకామనలను పూర్తి చేసే కామధేనువుగా అయ్యారా? లేక ఇంకా మీలోనే ఏమైనా కామనలు మిగిలిపోయాయా? మీకే కామనలు ఉంటే కామధేనువుగా ఎలా అవుతారు? నాకు పేరు రావాలి, నన్ను గౌరవించాలి... ఈ కామనలు కూడా ఉండకూడదు. అర్థమైందా!

**ఈవిధంగా ఒక్క సెకనులో మూడవనేత్రం ద్వారా విశ్వమంతటికీ దృష్టి ద్వారా అద్భుతం చేసేవారికి, ఒక్క సెకనులో అశాంతి మరియు దు:ఖం నుండి దూరంగా తీసుకువెళ్ళేవారికి, తగుల్పాటు మరియు స్వభావానికి అతీతంగా కర్మాతీతస్థితిలో స్థితులయ్యేవారికి, ముక్తి - జీవన్ముక్తి యొక్క వారసత్వ ప్రాప్తి యొక్క జీవితంలో సదా ఉండేవారికి, ముక్తి మరియు జీవన్ముక్త ఆత్మలకు బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**




Created by Universal Document Converter

# ఆత్మిక న్యాయమూర్తి మరియు లౌకిక న్యాయమూర్తి - 21-7-73

సదా సఫలతామూర్తిగా తయారుచేసేవారు, శక్తులతో సంపన్నం చేసి మాస్టర్ సర్వశక్తివంతులుగా తయారుచేసేవారు, సర్వ ధారణలు చేయించి ధారణామూర్తులుగా తయారుచేసేవారు, ఉన్నత న్యాయాధికారి ప్రియ శివబాబా మాట్లాడుతున్నారు -

స్వయాన్ని న్యాయమూర్తిగా భావిస్తున్నారా? స్వయానికి స్వయం మరియు సర్వాత్మలకి తీర్పు ఇవ్వగలుగుతున్నారా? ఆ న్యాయమూర్తి అయితే కేవలం మాట మరియు కర్మల గురించే తీర్పునిస్తారు. కానీ మీరు సంకల్పాల ఆధారంగా కూడా తీర్పునివ్వగలరు. మీరు ఎలాంటి న్యాయమూర్తి అంటే మీ యొక్క మరియు ఇతరాత్మల యొక్క సంకల్పాలను కూడా పరిశీలించగలరు లేదా నిర్ణయించగలరు. ఈవిధంగా తయారైపోయారు కదా! ఇలాంటి న్యాయమూర్తిగా ఎవరు తయారుకాగలరు? ఎవరి బుద్ధి రూపి ముల్లు ఏకాగ్రంగా ఉంటుందో వారే తయారుకాగలరు. ముల్లు ఏకాగ్రంగా ఉన్నప్పుడే త్రాసు యొక్క తూకాన్ని పరిశీలించగలం. అదే ముల్లు కదులుతూ ఉన్నట్లయితే పరిశీలించలేము. ఎప్పుడైతే ముల్లు కదలటం ఆగిపోతుందో అప్పుడు రెండు వైపుల సమానంగా ఉన్నట్లు. అదేవిధంగా ఎవరి బుద్ధి రూపి ముల్లు ఏకాగ్రంగా ఉంటుందో ఎవరి బుద్ధిలో ఏ అలజడి ఉండదో మరియు ఎవరికైతే నిర్వికల్ప స్థితి ఉంటుందో ఎవరి మాటలో అయితే నియమం మరియు ప్రేమ సమానంగా ఉంటాయో, స్నేహం మరియు శక్తి ఈ రెండు సమానంగా ఉంటాయో అలాంటి న్యాయమూర్తి మాత్రమే యదార్ధంగా తీర్పునివ్వగలరు. ఇలాంటి ఆత్మ సహజంగానే ఎవరినైనా పరిశీలించగలరు. ఇలా పరిశీలనాశక్తి లేదా నిర్ణయశక్తిని స్వయంలో అనుభవం చేసుకుంటున్నారా? లౌకిక న్యాయమూర్తి ఒకవేళ తప్పుగా తీర్పునిచ్చినట్లయితే ఒక ఆత్మ యొక్క ఒక జన్మ వ్యర్ధం అవ్వవచ్చు లేదా కొంత సమయం వ్యర్ధం అవ్వచ్చు లేదా వారికి అనేక రకాల నష్టం జరగటానికి నిమిత్తమవ్వవచ్చు. కానీ ఆత్మిక న్యాయమూర్తి అయిన మీరు ఎవరినైనా పరిశీలన చేయలేకపోతే ఆ ఆత్మ యొక్క అనేక జన్మల యొక్క అదృష్టానికి నష్టం కలిగించడానికి నిమిత్తమవుతారు. మీపై ఇంత భాద్యత ఉన్నట్లు భావిస్తున్నారా? మీరు సర్వాత్మల కళ్యాణం కోసం నిమిత్తమై ఉన్నారు. అనేకాత్మలను తండ్రితో కలపడానికి నిమిత్తమవుతున్నారు. అలాంటి ఆత్మలైన మీపై ఇంత పెద్ద భాద్యత ఉన్నట్లుగా అనుభవం చేసుకుంటున్నారా? ఎవరైనా తపించే ఆత్మ దప్పికతో ఉన్న ఆత్మ మీ ఎదురుగా వస్తే వారి తపన లేదా దప్పికను సమాప్తి చేసేటందుకు, వారి దాహాన్ని తీర్చేటందుకు ఎవరు నిమిత్తులు? బాబాయా లేక మీరా? బాబా అయితే వెన్నెముక, కానీ నిమిత్తంగా ఉన్నది - శక్తిసేన మరియు పాండవసేనయే. నిమిత్తంగా అయిన వారిపై ఇంత పెద్ద భాద్యత ఉంది. ఏ ఆత్మను ఏ విషయం నుండి లేదా ఏ ప్రాప్తి నుండి వంచితం చేయకూడదు. ఈవిధంగా సర్వుల పట్ల మహాదాని, వరదాని అయ్యారా? ఒక్క సెకనులో ఎవరినైనా పరిశీలన చేయగలుగుతున్నారా? ఒకవేళ ఎవరికైనా శాంతి అవసరం అయితే మీరు వారికి సుఖానికి మార్గం చెప్తే ( పరిశీలనాశక్తి తక్కువగా ఉన్న కారణంగా) వారు సంతుష్టం అవ్వరు. అందువలన ప్రతీ ఒక్కరి యొక్క కోరికను పరిశీలించేవారే సంపూర్ణంగా మరియు యదార్ధమైన తీర్పునివ్వగలరు. ఈవిధంగా సర్వుల కోరికలను తెలుసుకునేవారికి విశేషంగా ఏ లక్షణాలు ఉంటాయి? తద్వారా వారి బుద్ధి రూపి ముల్లు ఏకాగ్రంగా ఉంటుంది. ప్రేమ మరియు నియమం సమానంగా ఉండాలి, దాని కొరకు విశేష ముఖ్య ధారణ ఏమిటి? (అందరూ చెప్పారు)


Created by Universal Document Converter

చాలా మంచి మంచి విషయాలు చెప్పారు. వీటన్నిటి సారం - స్వయాన్ని ఇచ్ఛా మాత్రం అవిద్యా స్థితిలో స్థితులు చేసుకోవటం. అలాంటి వారే ఎవరి కోరికలను అయినా పూర్తి చేయగలరు. ఒకవేళ స్వయంలోనే ఏ కోరికలు అయినా మిగిలిపోతే వారు ఇతరుల కోరికలను పూర్తి చేయలేరు. ఇచ్ఛా మాత్రం అవిద్యా స్థితి ఎప్పుడు ఉంటుందంటే ఎప్పుడైతే స్వయం యుక్తీయుక్తంగా, సంపన్నంగా, జ్ఞాన సాగరులుగా, విజయీగా అనగా సఫలతామూర్తులుగా ఉంటారో అప్పుడు. ఎవరైతే స్వయం సఫలతా మూర్తిగా ఉండరో వారు అనేకాత్మలలో ఉన్న సంకల్పాలను ఎలా సఫలం చేస్తారు? ఎవరైతే సంపన్నంగా ఉండరో వారికి కోరికలు తప్పకుండా ఉంటాయి. సంపన్నం అయిన తర్వాతనే కోరికంటే ఏమిటో తెలియని స్థితి వస్తుంది. అప్పుడు ప్రాప్తించని వస్తువు ఏదీ ఉండదు. అలాంటి స్థితినే కర్మాతీతస్థితి లేదా ఫరిస్తా స్థితి అని అంటారు. ఇలాంటి స్థితి గలవారే సర్వాత్మలను యదార్ధంగా పరిశీలించగలరు మరియు ఇతరులకు ప్రాప్తినివ్వగలరు. అనుభవం చేసుకుంటున్నారా లేక ఇప్పటికీ ఆ స్థితి చాలా దూరంగా ఉందా? ఎదురుగా ఉందా లేక సమీపంగా ఉందా? ఎంత సమీపంగా ఉండాలంటే కావాలంటే ఇప్పుడిప్పుడే అక్కడికి చేరుకునేవిధంగా. వినాశనం యొక్క చప్పట్లు లేదా ఈల మ్రోగగానే మీరు మీ స్థితిలో స్థితులు అయిపోవాలి. సింహాసనానికి దగ్గరగా వెళ్ళిపోయారు కేవలం ఎక్కి కూర్చోవటం అంతే. అంటే ఈల మ్రోగగానే సింహాసనంపై కూర్చోవటమే. కుర్చీల ఆట ఆడతారు కదా! పరుగుపెడుతూ ఉంటారు, ఈల మ్రోగగానే కుర్చీలో కూర్చోవాలి. కూర్చున్నవారు విజయీ, ఏ కుర్చీలోను కూర్చోలేకపోతే ఓడిపోయినట్లు. అలాగే ఇక్కడ కూడా కుర్చీల ఆట నడుస్తుంది. దీంట్లో మీరు ఏవిధంగా ఉన్నట్లు భావిస్తున్నారు? మూడు చప్పట్లు మ్రోగించబడతాయి, మూడవది మ్రోగగానే కుర్చీలో కూర్చోవాలి. అంతగా తయారైపోయారా? కానీ ఈ మూడు చప్పట్లు వెనువెంటనే మ్రోగుతాయి. మధ్యలో ఎక్కువ సమయం ఉండదు. మూడవది మ్రోగేసరికి వెంటనే సీటులో కూర్చునే విధంగా తయారైపోయారా? ఇది గ్యారంటీయే కదా! ప్రయత్నిస్తాము అని అన్నారంటే కొంచెం సంశయం ఉన్నట్లే. కల్పపూర్వం ఈ సీటులో కూర్చోలేదా? ఏదొక కుర్చీలో కూర్చోవటం అనేది గొప్ప విషయమేమీ కాదు, ఏదొక కుర్చీ అయితే ప్రజలకి కూడా లభిస్తుంది మరియు 9 లక్షల మందికి సీటు లభిస్తుంది. కానీ మొదటి నెంబరు సీటు తీసుకునేటందుకు స్వయాన్ని ఎవరెడీగా తయారుచేసుకోవలసి ఉంటుంది. ఒకవేళ నిమిత్తమైనవారే రెండవ స్థితి వరకు చేరుకున్నట్లయితే మీరు ఎవరికి నిమిత్తమయ్యారో వారు ఎంత వరకు చేరుకుంటారు? మీరు స్వయాన్ని విశ్వకళ్యాణకారిగా భావించి నడుస్తున్నారు కనుక సదా చప్పట్లు కోసం లేదా ఈల కోసం ఎదురుచూస్తూ ఉండాలి. ఎవరైతే ముందుగానే తయారైపోతారో వారే ఎదురుచూడగలరు. తయారుకాకపోతే ఎదురుచూడలేరు. ముందుగానే తయారవ్వటం అనేది మహారథీల యొక్క లేదా మహావీరుల యొక్క గుర్తు. కనుక ఇప్పుడు ఎవరెడీగా తయారయ్యేటందుకు ఇప్పటి నుండే మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. జ్ఞానమంతా రివైజ్ కోర్సు చేయిస్తున్నారు. అదేవిధంగా మీ ప్రాప్తి లేదా పురుషార్ధం యొక్క చార్టుని కూడా మొదటి నుండి రివైజ్ చేసుకుని చూడండి. నాల్గింటినీ ఎదురుగా పెట్టుకోండి, ప్రతీ సబ్జక్టులో పాస్ అయ్యానా అని చూసుకోండి. జ్ఞానం, యోగం, దైవీగుణధారణ, సేవ అనేవి ఎలాగైతే నాలుగు సబ్జక్టులో అలాగే ఇక్కడ నాలుగు సంబంధాలు స్పష్టంగా ఉన్నాయి. సత్యమైన తండ్రి, సత్యమైన శిక్షకుడు, సద్గురువు కానీ నాల్గవ సంబంధం - ప్రేయసి లేదా ప్రియుడు. ఇది కూడా విశేష సంబంధం, ఆత్మ పరమాత్మల


Created by Universal Document Converter

కలయిక లేదా నిశ్చితార్థం. ఈ సంబంధం కూడా పురుషార్థాన్ని సహజం చేస్తుంది. ఎలాగైతే నాలుగు సబ్జెక్టులు ఉన్నాయో అలాగే నాలుగు సంబంధాలు ఎదురుగా తెచ్చుకోండి. ఈ నాలుగు సంబంధాల ఆధారంగా నాలుగు ధారణలు 1. తండ్రి సంబంధంతో విధేయులుగా ఉండాలి 2.శిక్షకుని సంబంధంతో నిజాయితీపరులుగా ఉండాలి 3. గురువు సంబంధంతో ఆజ్ఞాకారిగా ఉండాలి 4. ప్రియుని సంబంధంతో నమ్మకధారిగా ఉండాలి. నాలుగు సంబంధాలు నాలుగు విశేష ధారణలు. అందరు రివైజ్ చేసుకుని చూస్కోండి. వీటితో పాటు నాలుగు సూక్తులు కూడా స్మృతిలో ఉంచుకోండి. అవి ఏమిటి? 1. తండ్రి సంబంధంతో స్లోగన్ – తండ్రిని ప్రత్యక్షం చేసే పిల్లలు అనగా సుపుత్రులై రుజువు చూపించాలి 2. శిక్షకుని సంబంధంతో స్లోగన్ – ఎంత వరకు జీవిస్తామో అంత వరకు చదువుకోవాలి అనగా అంతిమ ఘడియ వరకు చదువుకోవాలి. ఈ లక్ష్యం గట్టిగా ఉంటే సర్వప్రాప్తులు స్వతహాగానే లభిస్తాయి. 3. గురువు రూపంలో స్లోగన్ – ఎక్కడ కూర్చోబెడితే ఎలా నడిపిస్తే , ఎలా నిద్రింపచేస్తే అనగా అన్నీ కూడా యజమాని యొక్క ఆజ్ఞానుసారం నడవాలి. ఇది సద్గురువు యొక్క స్లోగన్. ప్రియుని రూపంలో – నీతోనే కూర్చుంటాను, నీతోనే తింటాను మరియు శ్వాసశ్వాస నీతోనే ఉంటాను ఇది ప్రియుని రూపంలో స్లోగన్. ఈ విషయాలన్నింటినీ మీ ఎదురుగా తెచ్చుకుని మీ పురుషార్థాన్ని పరిశీలించుకోండి. వీటన్నింటినీ రివైజ్ (పునరావృత్తం) చేసుకోవాలి. చాలాకాలం నుండి మరియు ఏకీరసంగా అనగా సదా నాలుగు సంబంధాలను నిలుపుకుంటున్నానా లేక మధ్యమధ్యలో సంబంధం త్రెగిపోయిందా అని కూడా పరిశీలించుకోండి. ఒకవేళ మధ్యమధ్యలో త్రెగిపోయే అవకాశం ఉన్నట్లయితే త్రెగిపోయిన వస్తువు బలహీనంగా ఉంటుంది. అందువలన మీ జీవితాన్ని ఈ నాలుగు విషయాల ఆధారంగా చూస్కోండి. ఇలా పరిశీలించుకుని మీ యొక్క ప్రాప్తి లేదా ప్రాలబ్ధం ఏమిటో తెలుసుకోవచ్చు. నేను సూర్యవంశీయుడినా లేక చంద్రవంశీయుడినా? సూర్యవంశీ రాజకుటుంబంలోకి వెళ్తానా లేదా నేనే మహారాజా మహారాణి అవుతానా? ఇప్పుడు సమయం సమీపంగా ఉంది. చివరి పరీక్ష సమయం ఇది, లౌకిక చదువులో కూడా చివర్లో అన్ని సబ్జెక్టులని తిరగేసుకుంటారో ప్రతీ సబ్జెక్టుని తిరగచూసుకుని లోటుని సంపన్నం చేసుకుంటారో అదేవిధంగా మీ పురుషార్థాన్ని ఈ రీతిగా తిరిగేసుకుని చూడండి. స్వయానికి స్వయం న్యాయమూర్తిగా ఎలా అవ్వాలో పద్ధతి చెప్తున్నాను. ఎప్పుడైతే స్వయం గురించి నిర్ణయించుకోవటం వస్తుందో అప్పుడు సహజంగానే ఇతరులని పరిశీలించగలరు. ఎప్పుడైతే స్వయం ప్రాప్తి సంపన్నంగా అవుతారో అప్పుడు ఇతరులకు కూడా ప్రాప్తినివ్వగలరు. ఇలా పరిశీలించుకోవటం సహజమే కదా! ఒక సబ్జెక్టులో కానీ, ఒక సంబంధంలో కానీ, ఒక ధారణలో కానీ, ఒక స్లోగన్‌లో కానీ లోపం ఉండకూడదు. ఫలితం ప్రకటించబడే సమయం వస్తూ ఉంది. ఫలితం ప్రకటించబడే ముందు ఫిర్యాదులు అన్నింటినీ సమాప్తం చేసుకోండి. మీ గురించి మీరే ఫిర్యాదులు చేస్తున్నారు. అమృతవేళ మీ గురించి ఫిర్యాదులు చేస్తున్నారు. ఎప్పటి వరకు మీపై మీకే ఫిర్యాదులు ఉంటాయో అప్పటి వరకు సంపూర్ణంగా కాలేరు. అందువలన స్వయమే మాస్టర్ సర్వశక్తివంతులై మీ ఫిర్యాదులను సమాప్తం చేస్కోండి. ఇప్పుడు ఇంకా కూడా అంతిమ అవకాశానికి సమయం ఉంది. ఇప్పుడు లేకపోతే బాగా ఆలశ్యం అనే బోర్డు పెట్టేస్తారు. ఇప్పుడు ఇంకా ప్రాప్తి పొందే సమయం ఉంది. చాలా గడిచిపోయింది కానీ కొద్దిగా మిగిలి ఉంది. ఆ తర్వాత ఇక పశ్చాత్తాప సమయం వచ్చేస్తుంది. పశ్చాత్తాప సమయంలో ప్రాప్తి చేసుకోలేరు. అందువలన ఇప్పుడు ఏదైతే సమయం కొద్దిగా మిగిలిఉందో; ఇతరుల కొరకు లేదా మీ కొరకు

Created by Universal Document Converter

అవకాశం లభించింది. ఏదొక రకమైన అవకాశం అయితే ఉంది కదా! మరి అవకాశం తీస్కోవాలా లేక పోగొట్టుకోవాలా? మీ ప్రయత్నంతో మీరు ఏది కావాలంటే అది చేయగలరు. అందువలన ఇప్పటి నుండి రివైజ్ చేసుకోండి. ఎలా రివైజ్ చేసుకోవాలో, ఏ రూపంలో నిర్ణయించుకోవాలో చెప్పాను కదా! విధి అయితే చెప్పాను, సిద్ధి తప్పక ప్రాప్తిస్తుంది. ఎవరైతే సంపూర్ణ స్థితికి అతి సమీపంగా ఉంటారో వారి సంకల్పంలో మాటలో మరియు కర్మలో ఒక నషా ఉంటుంది, అది ఏమిటి? ఈశ్వరీయ నషా అయితే అందరికీ ఉంటుంది. ఈశ్వరుని ఒడిలోకి రాగానే ఈశ్వరీయ నషా యొక్క వారసత్వాన్ని ప్రాప్తింప చేసుకున్నారు. అది సరే కానీ, వారికి ఉండే విశేష నషా ఏమిటి? వారి యొక్క సంకల్పంలో, మాటలో ఏ నషా ఉంటుంది? నేను ఏదైతే చేస్తున్నానో దాంట్లో సంపూర్ణ సఫలత ఉంది. అవ్వాలి లేదా అవుతుంది అని అనరు, అవ్వాల్సిందే అని అంటారు. సంకల్పంలో కూడా ఇదే నషా ఉంటుంది - నా యొక్క ప్రతీ సంకల్పం తప్పక సిద్ధిస్తుంది. కర్మలో కూడా ఇదే నషా ఉంటుంది - నా యొక్క ప్రతీ కర్మ వెనుక సఫలత నా నీడ వలె ఉంటుంది. నా మాట తప్పక సిద్ధిస్తుంది. సఫలత నా వెనుక వస్తుంది. సఫలత నా నుండి వేరు అవ్వలేదు. ఇలాంటి నషా ప్రతీ సంకల్పంలో, ప్రతీ మాటలో, కర్మలో ఎప్పుడైతే ఉంటుందో అప్పుడు మీరు అతి సమీపంగా ఉన్నట్లు భావించండి.

## యదార్థ విధి ద్వారా సిద్ధి యొక్క ప్రాప్తి....2-8-73

**సిద్ధి స్వరూపంగా తయారుచేసేవారు, జ్ఞాన సాగరులు, శక్తిశాలి మరియు ప్రేమ సాగరులుగా తయారు చేసే సర్వశక్తివంతుడైన బాబా మాట్లాడుతున్నారు -**

విధి ద్వారా సిద్ధిని స్వయంలో ప్రాప్తింపచేసుకుంటున్నారా? ఎందుకంటే ఏదైతే పురుషార్థం చేస్తున్నారో దాని యొక్క లక్ష్యమే - సిద్ధిని పొందటం. ప్రపంచం వారి దగ్గర ఈరోజుల్లో మంత్రతంత్రాలు చాలా ఉన్నాయి. అది మంత్రతంత్రం - ఇది విధి ద్వారా సిద్ధి. విధి మరియు సిద్ధి - ఇదే యదార్థం. దీనినే మరో రూపంలో తీసుకున్న కారణంగా మంత్రతంత్రాలలోకి వెళ్ళిపోయారు, మరయితే స్వయాన్ని సిద్ధి స్వరూపంగా భావిస్తున్నారా? ఏ సంకల్పం చేసినా యదార్థ విధిపూర్వకంగా ఉంటే సిద్ధి తప్పక లభిస్తుంది. విధి సరిగ్గా లేకపోతే సిద్ధి కూడా రాదు. అందువలనే భక్తిలో కూడా ఏ కార్యం చేస్తున్నా లేదా చేయిస్తున్నా ఆ కార్యానికి విలువ విధి ఆధారంగానే ఉంటుంది. విధిపూర్వకంగా ఉంటే సిద్ధిని అనుభవం చేసుకుంటారు. అన్నీ ఇక్కడి నుండే ప్రారంభం అయ్యాయి కదా! కనుకనే స్వయాన్ని సిద్ధి స్వరూపంగా భావిస్తున్నారా అని అడిగాను. లేక ఇప్పుడు ఆవిధంగా తయారవ్వాలా? సమయానుసారం రెండు క్షేత్రాలలో పరిణామ స్వరూపం ఇప్పటి వరకు 95% ఉండాలి. సమయం యొక్క వేగాన్ని చూస్తున్నారు, శపథం లేదా సవాలు కూడా చేస్తున్నారు కానీ అది ఎప్పుడు పూర్తవుతుందంటే మీ యొక్క స్థితి సంపన్నంగా ఉన్నప్పుడు. ఏదైతే మీరు సవాలు చేస్తున్నారో అటువంటి పరివర్తన దేని ఆధారంగా అవుతుంది? దానికి పునాది రాయి ఎవరు? దానికి మీరే పునాది రాయి కదా? ఒకవేళ పునాది రాయియే గట్టిగా లేకపోతే తర్వాత పనులు ఎలా జరుగుతాయి? ఎప్పుడైతే పునాది రాయి తయారైపోతుందో ఆ


Created by Universal Document Converter

తర్వాత నెంబరువారీగా రాజధాని అంతా తయారవుతుంది. ఎవరైతే రాజ్యం చేయడానికి అధికారిగా అవ్వాలో వారు తమ అధికారాన్ని తీసుకోకపోతే ఇక ఇతరులు నెంబరువారీగా తమ తమ అధికారాలు ఎలా తీసుకోగలరు? రెండు సంవత్సరాలు అని మీరు ఏదైతే సవాలు చేస్తున్నారో ఆ లెక్క ప్రకారంగా విశ్వపరివర్తనా కార్యం జరగాలి కదా! మీ స్థితి అనే విధి తయారవ్వకపోతే సిద్ధి ప్రాప్తించదు. విశ్వకళ్యాణమనే కార్యంలో కూడా సిద్ధి ఎలా ప్రాప్తిస్తుంది? మొదట స్వయం సిద్ధి పొందాలి. ఇంత పెద్ద కార్యాన్ని ఇంత తక్కువ సమయంలో పూర్తి చేయాలంటే ఎంత వేగంగా పని చేయాలి? 37 సంవత్సరాల స్థాపనా కార్యంలో 50% వరకే చేరుకున్నారంటే ఇప్పుడు రెండు సంవత్సరాలలో 100% వరకు తీసుకురావాలంటే ఏమి చేయాల్సి ఉంటుంది? వేగంగా ఎలా పూర్తి చేయాలో అనగా సిద్ధి స్వరూపంగా ఎలా అవ్వాలో ఏదైనా ప్లాన్ తయారు చేశారా? సంకల్పం చేయగానే సిద్ధి పొందాలి. 100% సిద్ధి స్వరూపులకు గుర్తు ఏమిటంటే కర్మ చేశారు మరియు సిద్ధి పొందారు. సాధారణ జ్ఞానం ఆదారంగా మంత్రతంత్రాల సిద్ధిని పొందగలుగుతున్నప్పుడు విధి ద్వారా సిద్ధిని పొందలేరా? సిద్ధి సంపూర్ణంగా లభించకపోవడానికి ఏ విధిలో లోపం ఉందో పరిశీలించుకోవాలి. విధిని పరిశీలించుకోవటం ద్వారా సిద్ధి స్వతహాగానే పొందగలరు. దాంట్లో కూడా సిద్ధి పొందకపోవడానికి ముఖ్య కారణం ఏమిటంటే ఒకే సమయంలో మూడు రకాలైన సేవ చేయటం లేదు. జ్ఞాన సాగరులు, శక్తివంతులు మరియు ప్రేమ సాగరులు ; దీంట్లో ప్రేమ మరియు నియమం రెండూ వెనువెంట వచ్చేస్తాయి. ఈ మూడు రూపాలతో సేవ చేయాలి మరియు మూడు రూపాలతో కూడా చేయాలి. ఎప్పుడైతే వాచా ద్వారా సేవ చేస్తున్నారో అప్పుడు మనస్సు కూడా శక్తివంతంగా ఉండాలి. శక్తిశాలి స్థితి ద్వారా వారి మనస్సుని కూడా పరివర్తన చేయగలరు. మరియు వాచా ద్వారా వారిని జ్ఞానవంతులుగా చేయగలరు. ఆ తర్వాత కర్మణా ద్వారా అంటే ఎవరైతే సంప్రదింపుల్లోకి వస్తారో ఆ సంప్రదింపులు ప్రేమపూర్వకంగా ఉండాలి. దాని ద్వారా వారు స్వతహాగానే మేము ఈశ్వరీయ పరివారంలోకి వచ్చి చేరుకున్నాము అని అనుభవం చేసుకోవాలి. మీ నడవడిక ఎలా ఉండాలంటే వాస్తవానికి ఇదే నా అసలైన పరివారం అని వారికి అనిపించాలి. ఇలా మూడు రకాలుగా వారి మనస్సుని అదుపు చేసి, వాచా ద్వారా జ్ఞాన ప్రకాశాన్ని, శక్తిని ఇస్తే అలాంటి విధి పూర్వక సేవకి సిద్ధి లభించదా? కారణం ఏమిటంటే మీరు ఒకే సమయంలో మూడు రూపాల ద్వారా మూడు రకాలుగా సేవ చేయటం లేదు. వాచాలోకి వస్తున్నప్పుడు మనస్సు ఏదైతే శక్తిశాలి స్థితిలో ఉండాలో, అది ఉండటం లేదు. లేదా తక్కువగా ఉంటున్నారు. మరియు రమణీయ నడవడిక ద్వారా ఎవరైనా సంప్రదింపుల్లోకి తీసుకువస్తున్నట్లయితే ఆ సమయంలో కూడా మనస్సు ఏదైతే శక్తిశాలి స్థితిలో ఉండాలో అలా ఉండటం లేదు. ఒకే సమయంలో ఈ మూడూ కలిసి ఉన్నట్లయితే సిద్ధి తప్పక లభిస్తుంది. ఇప్పుడు ఈ రకంగా సేవ చేసే అభ్యాసం మరియు ధ్యాస అవసరం. మీరు వారి యొక్క సంబంధంలోకి రావటం లేదు అంటే లోతుగా సంప్రదింపులు పెట్టుకోవటం లేదు. కేవలం పైపై సంప్రదింపుల్లోకి మాత్రమే వస్తున్నారు కానీ ఆ పైపై సంప్రదింపులు అల్పకాలికంగానే ఉంటాయి. ప్రేమలోకి తీసుకువస్తున్నారు కానీ ప్రేమతో పాటు శక్తిశాలిగా ఏదైతే ఉండాలో ఆ ఆత్మల్లో కూడా ఏదైతే శక్తిని నింపాలో, ఆ శక్తి ద్వారా వారు సమస్యలను వాయుమండలాన్ని తరంగాలను ఎదుర్కొని సదాకాలిక సంబంధంలో ఉండాలి, అలా చేయటం లేదు. వారు జ్ఞానానికి అయినా ఆకర్షితం అవుతున్నారు లేదా ప్రేమ ఆధారంగానైనా ఆకర్షితం అవుతున్నారు. ఎక్కువమంది ప్రేమకి ఆకర్షితం అవుతున్నారు. ఇక

Created by Universal Document Converter

రెండవనెంబరులో జ్ఞానంపై ఆకర్షితం అవుతున్నారు. కానీ ఎలాంటి శక్తిశాలి స్థితి ఉండాలంటే ఏ విషయం ఎదురుగా వచ్చినా కానీ వారు కదలకూడదు, ఇప్పుడు కేవలం ఇదే లోపంగా ఉంది. నిమిత్త సేవాధారులలో కూడా జ్ఞానం చాలా ఉంది మరియు ప్రేమ కూడా ఉంది కానీ శక్తి తక్కువగా ఉంది. శక్తిశాలికి స్థితికి గుర్తు ఏమిటి? ఏ వాయుమండలాన్ని అయినా, వాతావరణాన్ని అయినా, మాయ యొక్క ఏ సమస్యను అయినా ఒక్క సెకండులో సమాప్తం చేసేస్తారు. వారు ఎప్పుడూ ఓడిపోరు. ఏ ఆత్మలైతే సమస్యా రూపంగా అయ్యి వారి ఎదురుగా వస్తారో వారు వీరికి బలిహారం అయిపోతారు. దీనినే మరోమాటలో ప్రకృతి దాసి అని అంటారు. పంచతత్వాలు దాసిలుగా కాగలుగుతున్నప్పుడు మనుష్యాత్మలు బలిహారం అవ్వలేరా? కనుక శక్తిశాలి స్థితి యొక్క ప్రత్యక్ష స్వరూపం ఇదే. అందువలనే చెప్పాను - ఒకే సమయంలో మూడు రూపాలతో సేవ చేసే రూపురేఖ ఎప్పుడైతే తయారవుతుందో అప్పుడు ప్రతీ కర్తవ్యంలో సిద్ధి కనిపిస్తుంది. అంటే విధి ఆధారంగానే సిద్ధి లభించింది కదా! విధిలో లోపం కారణంగా సిద్ధిలో లోపం వస్తుంది. ఇప్పుడు సిద్ధి స్వరూపంగా అయ్యేటందుకు మొదట ఈ విధిని సరి చేసుకోండి. భక్తిమార్గంలో సాధన చేస్తారు ఇక్కడ ఇది సాధనం. ఏ సాధనం? బాప్‌దాదా యొక్క ప్రతీ విశేషతను స్వయంలో ధారణ చేస్తూ చేస్తూ విశేషాత్మగా అయిపోతారు. పరీక్ష యొక్క రోజులు దగ్గరపడేకొలదీ ఏదైతే చదివారో థియరీ లేదా ప్రాక్టికల్ రెండింటినీ రివైజ్ చేసుకుని ఏ సబ్జక్టులో ఏది మిగిలిపోయింది అని పరిశీలించుకుంటారు కదా! అదేవిధంగా ఇప్పుడు సమయం సమీపంగా వస్తూ ఉంది కనుక ప్రతీ సబ్జక్టులో ఏది మరియు ఎంత శాతం లోపం ఉందో మిమ్మల్ని మీరు చూసుకోండి. థియరీ మరియు ప్రాక్టికల్ రెండింటిలో పరిశీలించుకోండి. ప్రతీ ఒక్క సబ్జక్టులో ఏది లోపంగా ఉందో చూసుకుని మిమ్మల్ని మీరు సంపూర్ణంగా తయారుచేసుకోండి. సంపూర్ణంగా ఎప్పుడు అవుతారంటే మొదట అన్ని సబ్జక్టులను రివైజ్ చేసుకుని మీ లోపమేమిటో తెలుసుకున్నప్పుడు. సబ్జక్టులు ఏమిటో తెలుసు కదా! ఆ సబ్జక్టులను బుద్ధిలో ధారణ చేశారో లేదో దాని యొక్క పరిశీలన ఎలా? సిద్ధి యొక్క శాతం పెరిగే కొలదీ సమయం ఎక్కువ వ్యర్థం అవ్వదు. కొంచెం సమయంలోనే ఎక్కువ సఫలత కనిపిస్తుంది. దీనినే సిద్ధి అని అంటారు. ఎక్కువ సమయం పట్టింది, శ్రమ కూడా ఎక్కువ పట్టింది ఆ తర్వాత సఫలత లభించిందంటే అది కూడా తక్కువ శాతం అనే అంటారు. అన్ని రకాలుగా తక్కువ అవ్వాలి. తనువు తక్కువగా, మనస్సు యొక్క సంకల్పాలు కూడా తక్కువగా ఉపయోగించాలి. లేకపోతే ఎన్ని సంకల్పాలు చేస్తారు? ప్లాన్ తయారు చేస్తూ చేస్తూ నెలన్నర సమయం అయిపోతుంది. కనుక సమయం లేదా సంకల్పాలు లేదా మీ యొక్క సర్వశక్తులు ఏవైతే ఉన్నాయో ఆ సర్వశక్తుల ఖజానాను కూడా ఎక్కువగా ఉపయోగించకూడదు. అంటే తక్కువ ఖర్చు ఎక్కువ పేరు. అంటే సిద్ధించే సంకల్పాలే ఉత్పన్నమవుతాయి. సఫలత లభించి తీరవలసిన సమయమే అక్కడ నిశ్చితం అవుతుంది. దానినే సిద్ధి స్వరూపం అని అంటారు. అన్ని సబ్జక్టులలో ఎంత వరకు పాస్ అయ్యామో దాని పరిశీలన ఏమిటి? ఎవరు ఎన్ని సబ్జక్టులలో పాస్ అవుతారో అంతగానే ఆ సబ్జక్టులు ఆధారంగా లక్ష్యం లేదా గౌరవం లభిస్తుంది. 1. ప్రాప్తి యొక్క అనుభవం కూడా అవుతుంది అనగా జ్ఞానం అనే సబ్జక్టు ఆధారంగా ఏదైతే లక్ష్యం ప్రాప్తిస్తుందో అదేమిటంటే ప్రకాశం మరియు శక్తి. ఈ రెండూ ప్రాప్తించినట్లు అనుభవం అవుతుంది. ఆ జ్ఞానం యొక్క సబ్జక్టు ఆధారంగా గౌరవం కూడా అంతగానే లభిస్తుంది. దైవీపరివారం నుండి అయినా లేదా ఇతరాత్మల నుండి అయినా. ఈనాటి మహాత్ములకి ఎంత గౌరవం లభిస్తుంది? ఎందుకు? ఏదైతే


Created by Universal Document Converter

సాధన చేశారో మరియు ఏ సబ్జక్టుని అయితే అధ్యయనం చేశారో దాని యొక్క లక్ష్యం మరియు గౌరవం వారికి లభిస్తుంది మరియు ప్రకృతి కూడా దాసి అవుతుంది. ఇలా జ్ఞానం అనే విషయం గురించి తెలిసింది అదేవిధంగా యోగం యొక్క సబ్జక్టు కూడా, దాని యొక్క లక్ష్యం ఏమిటి? యోగం అనగా స్మృతిశక్తి ద్వారా ఏ లక్ష్యం ప్రాప్తిస్తుంది, వారు ఏదైతే సంకల్పం చేస్తారో అది సిద్ధిస్తుంది. ఏదైనా సమస్య రాబోతున్నప్పుడు ముందుగానే యోగశక్తి ద్వారా అనుభవం అయిపోతుంది ఇది జరగనున్నదని. ముందుగానే తెలిసిన కారణంగా వారు ఎప్పుడూ ఓడిపోరు. అదేవిధంగా యోగశక్తి ద్వారా తమలోని పాత స్వభావ సంస్కారాల భారాన్ని సమాప్తి చేసుకుంటారు తద్వారా ఏ సంస్కారం వారి పురుషార్థంలో విఘ్న రూపంగా అవ్వదు. స్వభావం అని ఏదైతే అంటారో అది కూడా పురుషార్థంలో విఘ్న రూపం అవ్వదు. ఇలా ఏ సబ్జక్టు ద్వారా ఏ లక్ష్యం పొందాలో అవన్నీ అనుభవం అవ్వాలి. లక్ష్యానికి చేరుకుంటే దాని పరిణామంగా గౌరవం తప్పక లభిస్తుంది. మీ నోటి ద్వారా ఏ మాటలు మాట్లాడినా, ఏ ప్లాన్ తయారు చేసినా అది సమర్థంగా ఉంటుంది కనుక దానిని అందరు గౌరవిస్తారు. అనగా పరస్పరంలో ఏదైతే సలహా ఇస్తారో ఆ సలహాకి అందరు గౌరవం ఇస్తారు ఎందుకంటే అది సమర్థంగా ఉంటుంది. ఈరకంగా ప్రతీ సబ్జక్టుని చూడండి. దివ్యగుణాలు లేదా సేవ యొక్క సబ్జక్టు ఏదైతే ఉందో వాటి యొక్క ప్రాప్తి ఏమిటంటే సమీప సంబంధ సంప్రదింపుల్లోకి రావాలి. సమీప సంబంధ సంప్రదింపుల్లోకి రావటం ద్వారా గౌరవం స్వతహాగానే లభిస్తుంది. ఈవిధంగా ప్రతీ సబ్జక్టు యొక్క లక్ష్యాన్ని పరిశీలించుకోండి. లక్ష్యానికి ఎంత చేరుకున్నారో తెలుసుకునేటందుకు సాధనం - గౌరవం. నేను ఎవరికైతే జ్ఞానం ఇస్తున్నానో వారు ఆ జ్ఞానానికి అంత గౌరవం ఇస్తున్నారా? జ్ఞానానికి గౌరవం ఇవ్వటమే జ్ఞాన సాగరులకి గౌరవం ఇవ్వటం. యోగం యొక్క సబ్జక్టులో లక్ష్యం ఏమిటంటే ఎవరి యొక్క సంకల్పాలను అయినా పరివర్తనలోకి తీసుకువచ్చి వారిని సమర్థులుగా తయారుచేయగలగాలి. అప్పుడు వారు మీకు తప్పక గౌరవం ఇస్తారు. ఈరకంగా ప్రతీ సబ్జక్టుని పరిశీలించుకోండి. ప్రతీ సబ్జక్టులో లేదా సంకల్పంలో లక్ష్యం మరియు గౌరవం ఈ రెండింటి ప్రాప్తి యొక్క అనుభవం ఎవరైతే చేసుకుంటారో వారే పరిపక్వత సాధించిన వారు. పరిపక్వత సాధించినవారు అన్ని ప్రభావాలకు అతీతంగా ఉంటారు, శరీరం యొక్క, సంకల్పాల యొక్క, సంప్రదింపుల్లోకి వచ్చేవారి తరంగాల యొక్క లేదా వాయుమండలం యొక్క అన్ని రకాల ప్రభావాల నుండి అతీతంగా ఉన్నట్లయితే అప్పుడు ప్రతీ సబ్జక్టులో పాస్ అయినట్లు లేదా పరిపక్వం అయినట్లు. ఇలా తయారవుతున్నారు కదా, లక్ష్యం అయితే ఇదే కదా! ఇప్పుడు మీ గురించి మీరు ఎక్కువ పరిశీలన చేసుకోవాలి. ఇతరులకి చెప్తున్నారు కదా సమయంతో పాటు స్వయాన్ని కూడా పరివర్తన చేసుకోండని. అదేవిధంగా సదా స్వయం కూడా ఇది స్మృతిలో ఉంచుకోండి - సమయంతో పాటు నన్ను నేను కూడా పరివర్తన చేసుకోవాలని. స్వయంలో పరివర్తన తీసుకువస్తూ తీసుకువస్తూ ఉంటే సృష్టి కూడా పరివర్తన అయిపోతుంది ఎందుకంటే మీ పరివర్తన ఆధారంగానే సృష్టిలో పరివర్తన తీసుకువచ్చే కార్యం చేయగలరు. ఇక్కడ ఉన్న శ్రేష్టత ఇదే, అది ఇతరులలో లేదు. వారు కేవలం ఇతరులని పరివర్తన చేసే ప్రయత్నంలో ఉన్నారు కానీ ఇక్కడ స్వయం ఆధారంగా సృష్టిని మీరు పరివర్తన చేస్తున్నారు. కనుక ఏదైతే ఆధారమో దానిపై ఇంత ధ్యాన పెట్టాలి. ఇప్పుడు సదా ఇదే స్మృతిలో ఉంచుకోండి - నా యొక్క ప్రతీ సంకల్పానికి విశ్వకళ్యాణంతో సంబంధం ఉందని. ఎవరైతే ఆధారమూర్తులు ఉన్నారో వారి యొక్క సంకల్పం సమర్థంగా లేకపోయినట్లయితే సమయం


Created by Universal Document Converter

యొక్క పరివర్తనలో కూడా బలహీనత వచ్చేస్తుంది. అందువలన స్వయం ఎంతెంత సమర్థంగా అవుతూ ఉంటారో అంతగానే సృష్టిని పరివర్తన చేసే సమయాన్ని కూడా సమీపంగా తీసుకురాగలరు. డ్రామానుసారం సమయం నిశ్చితమై ఉంది కానీ డ్రామా కూడా ఎవరి ఆధారంగా తయారయ్యింది. ఆఖరుకి ఆధారం అయితే ఉంటుంది కదా! ఆ ఆధారమూర్తులు మీరే. ఇప్పుడు అయితే మీరందరు అందరి దృష్టిలో ఉన్నారు. రెండు సంవత్సరాలలో వినాశనం అనే శపథం చేశారు కదా! ఇవన్నీ వింటున్నప్పుడు ఒకవేళ నిజంగా వినాశనం అవ్వకపోతే...? అని కొద్దిగా సంకల్పాలు నడుస్తున్నాయా? రెండు సంవత్సరాలలో జరగదేమో! జరగకపోవచ్చు కూడా.... ఇలా సంకల్పరూపంలో కూడా సంకల్పాలు నడవటం లేదా? ఎదుర్కుంటాం, అది వేరే విషయం. దీని అర్థం ఏమిటి, సంకల్పంలో ఎంతో కొంత ఉంటేనే కదా ఆ మాట వచ్చింది. రెండు సంవత్సరాలలో వినాశనం అవుతుంది అని మీకు పూర్తిగా నిశ్చయం ఉందా? వినాశనం అవ్వకపోతే ఏమవుతుంది అని ఎవరైనా మిమ్మల్ని అడిగితే ఏమి చేస్తారు? ఏమి సమాధానం చెప్తారు? అర్థం చేయించే సమయంలో వారికి స్పష్టంగా వివరించాలి - రెండు సంవత్సరాలలో పూర్తి వినాశనం అవ్వదు కానీ రెండు సంవత్సరాలలో ఎలాంటి దృశ్యాలు కనబడతాయంటే ప్రజలు అనుకుంటారు ఇక వినాశనం జరుగుతుంది, వినాశనం ప్రారంభం అయ్యిందని. ఒక విషయం సహజంగా అనిపిస్తే ఇంకో విషయం కూడా సహజంగా అనిపిస్తుంది కదా! వినాశనానికి సమయం అయితే పడుతుంది కదా! స్వయం సంపూర్ణం అయినప్పుడు కార్యం కూడా సంపూర్ణం అవుతుందా లేక కేవలం స్వయమే సంపూర్ణం అవుతారా? ఎడ్వాన్స్‌పార్టీ వారి యొక్క కార్యం ఏమి నడుస్తుంది? మీ కోసం వారందరు భూమిని తయారుచేస్తున్నారు. వారి పరివారంలోకి మీరు వచ్చినా రాకపోయినా కానీ ఏదైతే స్థాపనా కార్యం జరగాలో దానికి వారు నిమిత్తం అవుతారు. కొందరు శక్తిశాలి స్థితి ద్వారా నిమిత్తం అవుతారు. ఎంత శక్తి అంటే దాని ద్వారా స్థాపనాకార్యంలో సహయకారి అవుతారు. ఈరోజుల్లో చూడండి మీరు - కొత్త రక్తానికి (యువత) గౌరవం ఎక్కువ ఉంటుంది. ఎంతగా ముందుకి వెళ్తుంటారో అంతగా చిన్నవారి బుద్ధి బాగా పనిచేస్తుంది పెద్దవారికంటే. పెద్ద వయస్సు వారితో పోలిస్తే చిన్నవారిలోనే సతోప్రధానత ఉంటుంది. ఎంతోకొంత పవిత్రతా శక్తి ఉంటుంది కనుక వారి బుద్ధి పనిచేసినట్లు పెద్దవారిది పనిచేయదు. ఈ మార్పు ఉంటుంది. పెద్దవారు కూడా పిల్లల సలహాకి విలువనిస్తారు. పాతవారు ఎవరైతే ఉన్నారో వారు ఇప్పుడు అనుకుంటున్నారు - మేము పాతకాలం వాళ్ళం అని. కానీ ఈనాటి పిల్లలకి గౌరవం ఇవ్వకపోతే మరియు వారిని పెద్దవారిగా భావించి నడవకపోతే పని జరగదు. మొదట పిల్లలను గర్వంతో పెంచేవారు, ఇప్పుడు అలా కాదు. పిల్లలనే యజమానిగా భావించి పెంచుతున్నారు. కనుక ఇది కూడా డ్రామాలో పాత్ర. చిన్నవారే అద్భుతం చేసిచూపగలరు. ఎడ్వాన్స్‌పార్టీ వారు తమ కార్యం తాము చేస్తున్నారు. కానీ వారు కూడా మీ స్థితి ఉన్నతం అయ్యే వరకు వేచి ఉన్నారు. వారి కార్యం కూడా మీ ఆధారంగానే జరుగుతుంది. ఇలా సర్వ కార్యాలకు ఆధారం విశేషాత్మలైన మీపై ఉంది. నడుస్తూ నడుస్తూ చల్లగా అయిపోతున్నారు. అగ్ని అంటుకుంటుంది మరలా చల్లారిపోతుంది. కానీ చల్లారిపోకూడదు కదా! బాహ్య రూపం ఏదైతే ఉందో అదే మనుష్యులు చూస్తారు, ఇది ఇలా జరుగుతూనే ఉంటుంది, ఏముంది అనుకుంటారు. పరంపరగా ఆట నడుస్తూ వస్తుంది అనుకుంటారు. కానీ నడుస్తూ నడుస్తూ ఎందుకు శీతలం అయిపోతుంది? కారణం ఏమిటి? శాతం చాలా తక్కువగా ఉంది, ఉపన్యాసాలు అయితే చెప్తున్నారు కానీ దాంతోపాటు ముఖకవళికలు ఆకర్షించాలి. అప్పుడు ఆ

Created by Universal Document Converter

ఉపన్యాసం యొక్క ప్రభావం పడుతుంది. ప్రతీ సబ్జక్టులో మిమ్మల్ని మీరు పరిశీలించుకోండి. ఈరోజుల్లో ఉపన్యాసంలో పోటీ పోడితే దీంట్లో ఇతరులలో ఎవరొకరు కూడా గెలవవచ్చు కానీ ప్రత్యక్ష ధారణలో మీతో అందరూ ఓడిపోతారు. ప్రత్యక్షంగా చేసిన ఏ విషయాన్ని అయినా మీరు చెప్తే ఒక్కసారిగా శాంతి అయిపోతారు. కనుక ఉపన్యాసం ద్వారా ప్రత్యక్ష విషయాన్ని చెప్పాలి. అప్పుడు మీ ఉపన్యాసం అందరి కంటే అతీతంగా ఉంటుంది. ఏ మాటలు అయితే మీరు మాట్లాడుతున్నారో ఆ స్థితి నయనాలలో కనిపించాలి వీరు ఏదైతే మాట్లాడుతున్నారో అది నిజం అనిపించాలి. వీరు అనుభవీమూర్తి అనిపించాలి అప్పుడు ప్రభావం పడుతుంది. ఇక వినటం అయితే అందరూ వినివినీ అలసిపోయారు. చాలా విన్నారు. వినిపించేవారు కూడా అనేకమంది ఉన్నారు కనుక వినివినీ అందరు అలసిపోయారు. చాలా విన్నాము అని కూడా అంటున్నారు. ఇప్పుడు అనుభవం చేసుకోవాలనుకుంటున్నారు మరియు ఇప్పుడు ఏదైనా ప్రాప్తిని కలిగించమని అంటున్నారు. ఉపన్యాసంలో ఎంత శక్తి ఉండాలంటే ఆ ఒకొక్క మాట అనుభవం చేయించేదిగా ఉండాలి. మిమ్మల్ని మీరు ఆత్మగా భావించండి, శరీరం కాదు మీరు అని చెప్తారు కదా! ఈ మాట చెప్పటంలో కూడా ఎంత శక్తి ఉండాలంటే మీ మాటల యొక్క శక్తితో వారు అనుభవం చేసుకోవాలి. ఒక్క సెకండు అయినా వారికి అనుభవం అయితే అనుభవం అయిన విషయాన్ని వారు ఎప్పుడూ వదిలిపెట్టరు. ఆకర్షితం అయిపోయి మీ దగ్గరకి వచ్చేస్తారు. మీరు ఉపన్యాసం చెప్తున్నప్పుడు మధ్యమధ్యలో శాంతి అయిపోయి వారికి అనుభవం చేయిస్తారు కదా ఈ అభ్యాసాన్ని పెంచుకుంటూ వెళ్ళండి. దానిని అనుభవంలోకి తీసుకువస్తూ వెళ్ళండి. ఈ పాత ప్రపంచంతో వైరాగ్యం కలిగించాలనుకుంటే ఉపన్యాసంలో ఏవైతే పాయింట్స్ చెప్తూ ఉంటారో వాటిని చెప్తూ అనుభవంలోకి తీసుకురండి. నిజంగానే ఈ సృష్టి వినాశనం అయిపోనున్నది, దీనితో మనస్సు పెట్టడం వ్యర్థం అని వారికి అనిపించాలి. అప్పుడు వారు తప్పక ధారణ చేస్తారు. పండితులు మొదలైనవారు మాట్లాడటంలో శక్తి ఉంటుంది. ఒక్క సెకండులో సంతోషం చేసేస్తారు మరియు ఒక్క సెకండులో ఏడిపిస్తారు. సభ అంతటినీ నవ్విస్తారు మరియు అందరినీ స్మశాన వైరాగ్యంలోకి కూడా తీసుకువెళ్ళిపోతారు. వారి ఉపన్యాసంలోనే అంత శక్తి ఉందంటే మీ ఉపన్యాసంలో అంత శక్తి ఉండదా? అశరీరిగా తయారుచేయాలనుకుంటే ఆ అల వ్యాపించాలి... సభ అంతటిలో బాబా యొక్క స్నేహం కమ్ముకోవాలి. ప్రత్యక్షంగా అనుభవం చేయించటం అని దీనినే అంటారు. ఇప్పుడు ఇలాంటి ఉపన్యాసం చెప్పాలి అప్పుడు కొంత పరివర్తన వస్తుంది. వీరి ఉపన్యాసం ప్రపంచానికి అతీతమైనది అని వారికి అనిపించాలి. వారు తమ ఉపన్యాసంలో సభ అంతటినీ నవ్విస్తారు అంతేకానీ అశరీరి స్థితిని అనుభవం చేయించలేరు, తండ్రితో స్నేహాన్ని ఉత్పన్నం చేయించలేరు. వారికి తెలియనే తెలియదు. కనుక అతీత విషయం ఉండాలి. గీతాభగవంతుడి గురించి పాయింట్స్ చెప్తున్నారు. కానీ ఎంతవరకు వారికి తండ్రి ఎవరు, మేము ఆత్మలం మరియు ఆయన పరమాత్మ అని అనుభవం చేయించనంతవరకు ఈ విషయం ఎలా రుజువు అవుతుంది? ఇలాంటి ఉపన్యాసం చెప్పేవారు ఒకరు ఉండాలి, వారికి అనుభవం చేయించాలి - ఆత్మ మరియు పరమాత్మలో రాత్రిపగలుకి ఉన్నంత తేడా ఉందని. ఎప్పుడైతే ఆ తేడాని అనుభవం చేసుకుంటారో అప్పుడు గీతాభగవంతుడు ఎవరో రుజువు అవుతారు. కేవలం పాయింట్స్ చెప్పటం ద్వారా వారి బుద్ధిలో కూర్చోదు. వాటితో మరిన్ని అలలు (సంశయాలు) ఉత్పన్నం అవ్వటం మొదలవుతాయి. కానీ అనుభవం చేయిస్తూ వెళ్ళండి ఆ అనుభవం ముందు ఏ విషయం గెలవలేదు. ఉపన్యాసంలో ఇప్పుడు ఈ పద్ధతిని పరివర్తన చేయండి. మంచిది.


Created by Universal Document Converter

# విశ్వాత్మలకు ప్రకాశాన్ని లేదా శక్తిని ఇచ్చేవారే విశ్వాధికారి ....23-9-73

**నవవిశ్వ నిర్మాత, త్రికాలదర్శిగా తయారుచేసేవారు, ప్రతీ పరిస్థితి మరియు ప్రతీ సమస్యను ఎదుర్కొనే శక్తినిచ్చేవారు మరియు దివ్యదృష్టి విధాత శివబాబా మాట్లాడుతున్నారు -**

మిమ్మల్ని మీరు ఉన్నతోన్నమైన తండ్రి యొక్క ఉన్నత స్థితిలో సదా స్థితులై ఉండేవారిగా అనగా స్వయాన్ని శ్రేష్ఠ ఆత్మగా భావించి ప్రతీ కర్మ చేస్తున్నారా? బాబా గురించి మహిమ ఉంది - నీ నామం ఉన్నతమైనది, నీ కర్తవ్యం ఉన్నతమైనది, నీ ధామం ఉన్నతమైనది. అదేవిధంగా మిమ్మల్ని మీరు కూడా బాబా సమానంగా ఉన్నతమైన పేరు మరియు ఉన్నతమైన కర్మ చేసే విశేషాత్మగా భావిస్తున్నారా? ఒక్కటి కూడా వ్యర్థ సంకల్పం లేదా సాధారణ సంకల్పం ఉత్పన్నం అవ్వటం లేదు కదా? ఇంత ధ్యాస పెట్టుకుంటున్నారా? దీనినే ఉన్నత స్థితి అని అంటారు. ఈవిధమైన ఉన్నత స్థితి గలవారిగా భావిస్తున్నారా? ఎప్పటి వరకు సంకల్పం, మాట మరియు కర్మలో వ్యర్థం ఉంటుందో అప్పటి వరకు శ్రేష్ఠంగా తయారవ్వలేరు. ఉంటే శ్రేష్ఠత ఉంటుంది లేకపోతే వ్యర్థం ఉంటుంది. ఎలాగైతే పగలు ఉన్నప్పుడు రాత్రి ఉండదు, రాత్రి ఉన్నప్పుడు పగలు ఉండదు. అదేవిధంగా ఎక్కడ వ్యర్థం ఉంటుందో అక్కడ శ్రేష్ఠంగా లేదా ఉన్నతంగా తయారవ్వలేరు. కనుక ఉన్నతంగా తయారయ్యేటందుకు వ్యర్థాన్ని సమాప్తి చేయవలసి ఉంటుంది. ఎప్పుడైతే వ్యర్థం సమాప్తి అయిపోతుందో అప్పుడు ఆత్మ ఎటువంటి కార్యం చేస్తున్నా కానీ, ఎలాంటి వాతావరణం లేదా పరిస్థితుల్లో ఉన్నా కానీ మరియు అలజడి ఉన్నా కానీ అన్నింటిలో ఉంటూ విశ్రాంతిగా ఉంటుంది. ఈరోజుల్లో విజ్ఞానం వారు తమ విజ్ఞానం యొక్క విధ్య ఆధారంగా ఇంజక్షన్ ద్వారా ఎలాంటి దు:ఖాన్ని అయినా అల్పకాలికంగా మరిపించి విశ్రాంతిని అనుభవం చేయిస్తున్నారు కదా అదేవిధంగా వాతావరణం ఎంత తమోగుణిగా ఉన్నా, ఎంత ధ్వనితో ఉన్నా శాంతిశక్తి ఆధారంగా వ్యర్థాన్ని సమాప్తి చేసుకుని శ్రేష్ఠ స్థితిలో ఉండటం ద్వారా సదా విశ్రాంతిని అనుభవం చేసుకోగలరు. అంటే సదా స్వయాన్ని సుఖం మరియు శాంతి అనే శయ్యపై విశ్రాంతి తీసుకుంటున్నట్లు అనుభవం చేసుకుంటారు. స్మృతిచిహ్నా చిత్రం కూడా ఉంది కదా - సాగరంలో అలల యొక్క అలజడి ఉంటుంది అలాంటి సాగరంలో ఉంటూ కూడా సర్పాలనే శయ్యగా చేసుకున్నట్లుగా చిత్రం ఉంది కదా! అంటే వాతావరణం లేదా పరిస్థితులు దు:ఖమయంగా ఉన్నా కానీ, సర్పాలు దు:ఖదాయి కదా అంటే కాటు వేస్తాయి కదా! అలాంటి పరిస్థితుల్లో కూడా విశ్రాంతిని అనుభవం చేసుకుంటారు. దాని యొక్క భావం ఏమిటంటే కాటు వేసేలాంటి పరిస్థితులు వాతావరణం ఉన్నా కానీ, అవి కదిలించేవిగా ఉన్నా కానీ, తమ విషం ద్వారా మూర్ఛితులుగా చేసే విధంగా ఉన్నా కానీ అలాంటి వాతావరణాన్ని కూడా సుఖం శాంతి యొక్క శయ్యగా తయారుచేసుకున్నారు. అంటే విశ్రాంతి స్థానంగా తయారు చేసుకున్నారు. అంటే ఆత్మ సదా తన విశ్రాంతిలో తాను ఉంది. మరి స్మృతిచిహ్నా చిత్రం ఎలాగైతే ఉందో ఆవిధంగా ప్రత్యక్ష జీవితంలో అనుభవం చేసుకుంటున్నారా? శీతలతలో శీతలంగా ఉండటం గొప్ప విషయమేమీ కాదు, విశ్రాంతి సాధనాలు ఉన్నప్పుడు విశ్రాంతిగా ఉండటం ఇది కూడా సాధారణ విషయమే. కానీ అవిశ్రాంతిలో కూడా విశ్రాంతిగా ఉండటం, వారినే పదమాపద భాగ్యశాలి అని అంటారు. ఇలా విషయ సాగరం మధ్యలో ఉంటూ పంచవికారాలను మీ విశ్రాంతికి లేదా సుఖం మరియు శాంతి యొక్క శయ్యగా చేసుకోవాలి. అంటే ఇప్పటి నుండే వికారాలపై సదా విజయీ అయ్యి సదా జ్ఞాన మననంలో


Created by Universal Document Converter

మరియు బాబా యొక్క మిలనంలో నిమగ్నమై ఉంటున్నారా? ఎవరైతే ఇలాంటి స్థితిలో స్థితులై ఉంటారో అంటే సదా మగ్న స్థితిలో ఉంటారో వారే సదా నిర్విఘ్నులు. మగ్న స్థితి లేకపోతే తప్పకుండా ఏదొక విఘ్నం ఉంటుంది. ఇప్పుడు విఘ్నం అనేది మీపై యుద్ధం చేయటంతో ఓడిపోయిందా లేక మీరు విఘ్నాలతో ఓడిపోతున్నారా? ఇప్పటి వరకు ఓడిపోతూనే ఉండటం, ఇది అసంభవమేనా! ఓడింపచేసేవారా లేక ఓడిపోయేవారా? ఈవిధంగా స్వయం నిర్విఘ్నంగా అయిపోతే నిర్విఘ్నం అయిపోయినవారి కర్తవ్యం ఏమిటి? కొందరు అయితే ఆవిధంగా ఇప్పుడు తయారవుతున్నారు. కొందరు తయారైపోయారు. ఎవరైతే తయారవుతున్నారో వారు స్వయంలోనే బిజీగా ఉన్నారు. ఎందుకంటే ఎప్పటి వరకు స్వయం తయారవ్వరో అప్పటి వరకు ఇతరులను తయారు చేయటంలో శక్తిననుసరించి మాత్రమే కార్యం చేయగలరు. కానీ ఎవరైతే తయారైపోయారో వారి కర్తవ్యం ఏమిటి? వారి కర్తవ్యం - ఇతరులను తయారు చేయటం. మరయితే తయారు చేస్తున్నారు కదా! మొదట ఇంటి నుండి ఉద్ధరణ ప్రారంభించాలి అంటే మీ తోటి సహయోగులను తయారుచేయాలి. ఆ సహయోగులు ఎవరు? బ్రాహ్మణ పరివారంలో మీతో పాటు ఎవరైతే ఉంటారో ఆ సహయోగులను మొదట మీ సమానంగా తయారు చేయాలి ఆ తర్వాత బాబా సమానంగా తయారు చేయాలి. మొదటి స్థితిలో వారిని మీ సమానంగా తయారు చేసినా కానీ అదే ఎక్కువ. కనుక ఎవరైతే తయారైపోయారో వారి కర్తవ్యం ఏమిటి? ఇప్పుడు వారి యొక్క స్వరూపం ఏవిధంగా ఉండాలి? విఘ్న వినాశకులుగా ఉండాలి అని ఎవరో సమాధానం చెప్పారు. మంచిది. విఘ్న వినాశకులుగా కూడా ఏవిధంగా అవుతారు? సహజంగా విశ్వ సేవ జరగాలంటే ఏ రూపంలో సంహారం చేయాలి? ఆ రూపం ఏమిటి? అదేమిటంటే డబల్ లైట్ మరియు మైట్ హౌస్. డబల్ అనే మాట ఎందుకు అన్నారు, ఎందుకంటే మీరు రెండు పనులు చేయాలి. కొందరికి ముక్తికి దారి చూపించాలి మరికొందరికి జీవన్ముక్తికి దారి చెప్పాలి. ఒకేదారి కాదు, రెండు దారులు మీరే చెప్పాలి. ప్రతీ ఒక్క ఆత్మని తమతమ గమ్యాలకు చేర్చాలి. మరి ఈ కార్యంలో బిజీగా ఉన్నారా? ఇప్పుడు లైట్ మరియు మైట్ రెండింటి యొక్క సమానత ఉండాలి. కేవలం లైట్ ద్వారా కూడా పని అవ్వదు, కేవలం మైట్ ద్వారా కూడా పని అవ్వదు. రెండింటి యొక్క సమానత ఎప్పుడైతే సరిగ్గా ఉంటుందో అప్పుడు అంధుని యొక్క వారసులు ఎవరైతే అంధులు ఉన్నారో (శాస్త్రాలలో కౌరవుల గురించి ఈవిధంగానే చెప్పారు కదా - అందుని యొక్క వారసులు అంధులు,) వారికి మీ యొక్క లైట్ మరియు మైట్ ద్వారా ఏమి వరదానం ఇస్తారు? వరదానంగా ఏమి పొందుతారు వారు? దివ్యనేత్రం అనగా మూడవ నేత్రాన్ని వరదానంగా ఇవ్వండి. మామూలుగా కూడా నేత్రదానాన్ని అన్నింటికంటే శ్రేష్టంగా చెప్తారు. నేత్రాలు లేకపోతే ప్రపంచమే లేదు. కనుక అన్నింటికంటే గొప్ప ప్రాణదానం, వరదానం లేదా మహాదానం అదే. ఇప్పుడు అంధులకు దివ్యనేత్రాన్ని అనగా మూడవ నేత్రాన్ని దానంగా ఇవ్వండి. దాని ద్వారా వారు ముక్తి మరియు జీవన్ముక్తి యొక్క గమ్యాన్ని చూడగలగాలి. ఒకవేళ వారు చూడలేకపోతే ఎలా చేరుకుంటారు? అందువలన డబల్ లైట్ మరియు మైట్ హౌస్ అయ్యి రెండింటి సమానతను సరిగ్గా పెట్టుకుని ప్రతీ ఆత్మకి మూడవనేత్రాన్ని వరదానంగా ఇవ్వండి. ఇదీ శ్రేష్టాత్మల యొక్క కర్తవ్యం. కేవలం మీ కోసమే లైట్ మరియు మైట్ పెట్టుకోవటం కాదు, అలా పెట్టుకుంటే వారిని మైట్ హౌస్ అని అనరు. మీలో లైట్ మరియు మైట్ ఉన్నట్లయితే మీ సహయోగులకు మరియు విశ్వంలోని సర్వాత్మలకు మహాదానం ఇవ్వండి మరియు వరదానం ఇవ్వండి. ఏదైనా బల్బ్ నలువైపులా


Created by Universal Document Converter

ప్రకాశాన్ని ఇవ్వకుండా ఎక్కడ వెలుగుతుందో అక్కడే కొంచెం ప్రాంతానికే వెలుగునిస్తూ ఉంటే ఇది పని చేయదు అని అంటారు కదా! అదేవిధంగా మిమ్మల్ని మీరు కూడా చూస్కోండి - నేను కూడా కేవలం నా వరకే లైట్ మైట్ ఇచ్చే విధంగా ఉన్నానా లేదా విశ్వమంతటికీ లైట్ మైట్ ఇచ్చేవిధంగా ఉన్నానా? ఇప్పుడు ఎంతగా అయితే లైట్ ఇవ్వటానికి మీరు నిమిత్తంగా అవుతారో అంతగానే చిన్న లేదా పెద్ద రాజ్యానికి అధికారిగా భవిష్యత్తులో అవుతారు. కేవలం కొంతమంది ఆత్మలకే లైట్ మైట్ ఇవ్వటానికి నిమిత్తం అయితే అక్కడ కూడా కొంతమంది ఆత్మలపైనే రాజ్యం చేసే రాజ్యాధికారిగా అవుతారు. ఇక్కడ విశ్వ సేవాధారిగా ఉంటే అక్కడ విశ్వ రాజ్యాధికారిగా ఉంటారు. ఒకరు రాజ్యాధికారిగా తయారు చేసేవారు వారిని టీచర్ అని అంటారు. వారు రాజ్య కార్యవ్యవహారాన్ని నేర్పించేవారిగా అవుతారు కానీ రాజ్యం చేసేవారిగా అవ్వరు. ఇప్పుడు మీరు నేర్పించేవారిగా అవుతారా లేక రాజ్యం చేసేవారిగా అవుతారా? అక్కడ సత్యయుగంలో కూడా నిమిత్తమాత్రంగా చదివిస్తారు కదా! రాజ్య కార్యవ్యవహారాన్ని నేర్పించే శిక్షకులు ఎవరైతే ఉంటారో వారిని రాజ్యధారి అని అంటారు కానీ రాజ్యాధికారి అని అనరు. అయితే రాజ్యధారిగా అవుతారు లేకపోతే రాజ్యాధికారి అవుతారు. కానీ అధికారిగా ఎవరు అవుతారంటే ఇప్పటి నుండి ఎవరైతే తమ స్వభావానికి, సంస్కారాలకు మరియు సంకల్పాలకు ఆధీనం అవ్వరో వారే అధికారి అవుతారు. ఎవరైతే ఇప్పుడు కూడా తమ సంకల్పాలకు ఆధీనం అయిపోతారో వారు అధికారి అవుతారా? సంకల్పాలలకే ఆధీనం అయిపోయారు కదా! అందువలన ఇప్పుడు సంకల్పాలకు కూడా ఆధీనం అవ్వకూడదు. స్వభావానికి మరియు సంస్కారానికి కూడా ఆధీనం అవ్వకూడదు. ఇప్పటి నుండే వీటన్నింటికీ అధికారి అయితేనే వారే అక్కడ కూడా రాజ్యాధికారి అవుతారు. ఇప్పుడు మీ లెక్క మీరు చూసుకోండి. ఎంత ఆధీనంగా ఉంటున్నాను మరియు ఎంత అధికారిగా ఉంటున్నాను. ఆ ఫలితం ఆధారంగా మీ భవిష్యత్తు మీకే సాక్షాత్కారం అవుతుంది. అంటే మిమ్మల్ని మీరు పరిశీలించుకునే అద్దంలో మీ వర్తమానం మరియు భవిష్య 21 జన్మల కొరకు మీ భవిష్య ముఖకవళికలు ఏవిధంగా ఉంటాయో వాటన్నింటినీ మీరు చూడగలరు. 21 జన్మల ముఖకవళికలను కూడా మీరు చూడగలరు. దీని కొరకు స్వయాన్ని పరిశీలించుకునే దర్పణం శక్తివంతంగా ఉండాలి. స్థూలమైన అద్దంలో అయితే కేవలం వర్తమానాన్నే చూడగలరు. అద్దం ఎంత శక్తివంతమైనది అయినా కానీ దాని ద్వారా చాలా దూరంలోని వస్తువులు చూడగలరు కానీ అవన్నీ కూడా ఈ ప్రపంచానికి సంబంధించినవే, ఆ అద్దంలో భవిష్యత్తుని అయితే చూడలేరు కదా! కానీ మిమ్మల్ని మీరు పరిశీలించుకునే శక్తి అనే దర్పణం ఎంత శక్తివంతమైనదంటే దాని ద్వారా భవిష్య ఒక్క జన్మయే కాదు, 21 జన్మలను చూసుకోగలరు. ఆ 21 జన్మల ఆధారంగా, భవిష్యత్తులో మీరు పొందే పదవి ఆధారంగా మీ పూజారి పాత్రను కూడా చూసుకోవచ్చు. ఇంత శక్తిశాలి అద్దం బాప్‌దాదా ద్వారా ప్రాప్తించింది. మరి దాంట్లో చూసుకుంటూ ఉంటున్నారా? మిమ్మల్ని మీరు స్పష్టంగా చూసుకోగలుగుతున్నారా లేక చూడడానికి మరొకరు అవసరం అవుతున్నారా? త్రికాలదర్శులకి మరొకరి అవసరం ఉంటుందా? త్రికాలదర్శి అయిన వారు ఇతరుల యొక్క భవిష్యత్తుని తెలుసుకోగలరు. మరి మీరు మీ భవిష్యత్తుని మీరే తెలుసుకోలేరా? త్రికాలదర్శిగా అయ్యారా లేక ఏకదర్శిగా అయ్యారా? ఏకదర్శి అంటే కేవలం వర్తమానాన్ని మాత్రమే చూసేవారు. ఇప్పుడు త్రికాలదర్శి అయ్యి అందరికీ సందేశం ఇవ్వండి. ఏకదర్శి అయ్యి సందేశం ఇస్తున్నారు అందువలన ఫలితం కొంతశాతమే వస్తుంది. త్రికాలదర్శి అయ్యి సందేశం ఇవ్వండి


Created by Universal Document Converter

అప్పుడు మూడు వంతులు ఫలితం వస్తుంది. అంటే 75% ఫలితం వస్తుంది. ఇప్పటి ఫలితం కేవలం 25% మాత్రమే. మరయితే ఇప్పుడు ఏమి చేస్తారు? పాండవసేన యొక్క విజయీ జెండా ఎగరవేస్తారా? కేవలం ఈ జెండాయే ఎగరవేస్తారు? రెండూ ఎగురవేస్తారా? ఈ జెండా ఎన్ని అయినా ఎగరవేయండి. ఒకటికి బదులు వంద ఎగురవేయండి. ప్రతీ ఒక్కరూ మీ మీ స్థానాలలో మీ మీ ప్రాంతాలలో ఎన్ని కావాలంటే అన్ని ఎగురవేయండి కానీ ఈ జెండా ఎగరవేయటంలో అర్థం ఏమిటి? విజయీ జెండా ఎగరవేయాలని. అందరూ కలిసి తనువు - మనస్సు - ధనాలు ఉపయోగిస్తున్నారు. ఏ లక్ష్యంతో చేస్తున్నారు. కేవలం శివుని చిత్రం యొక్క జెండా ఎగురవేయడానికేనా? ఇప్పుడు ఈ లక్ష్యం పెట్టుకోండి - అందరం కలిసి మన రాజధానిపై విజయీ జెండా ఎగురవేస్తాం .. అన్నింటిపై విజయం పొందుతామని. ఇప్పుడు శాంతిగా అయితే లేరు, మాట్లాడటంలో కూడా తెలివైనవారిగా ఉన్నారు. చూడండి, విశ్వానికి నోరు ఏది? పత్రికలు.. మ్యాగ్‌జైన్‌లు. ఇప్పుడు విశ్వం యొక్క నోటి ద్వారా అయితే మాట్లాడుతూ ఉన్నారు కదా! కానీ శాంతి అయిపోవాలి. చంపలేకపోయినా కానీ మూర్ఛితులుగా అయినా చేయండి. మూర్ఛితం అయిన వారు కూడా ఏమీ మాట్లాడలేరు కదా! ఇప్పుడు ఫలితం ప్రకటించబడనున్నది. బూడిదగా ఎవరు అవుతారు, ఎంతమంది అవుతారు. కోట్ల నుండి, లక్షల నుండి ఒకరు ఎవరు వెలువడతారో చూస్తాను. కానీ అది ఎలా అవుతుంది? దీని కొరకు రెండు విషయాలు వదలాలి, ఒక విషయం ధారణ చేయాలి. వదలవలసిన రెండు విషయాలు ఏవి? ( రెండు మతాలను వదిలి ఏకీమతాన్ని ధారణ చేయాలి) అసలు రెండు మతాలు ఎందుకు? ఒక మతాన్ని వదిలి రెండవ మతంలోకి రావడానికి గల కారణం ఏమిటి? వదలవలసిన రెండు విషయాలు ఏవి? మరియు ధారణ చేయవలసిన ఒక విషయం ఏది? వదలవలసినవి 1. స్తుతి 2. పరిస్థితి. అనేక పరిస్థితుల కారణంగా అలజడి అవుతున్నారు మరియు స్తుతి వచ్చేయటం కారణంగా స్థితి తయారవ్వటం లేదు. కనుక ఇప్పుడు స్వ స్థితిని ధారణ చేయాలి. స్తుతి మరియు పరిస్థితి ఈ రెండింటినీ వదిలేయాలి. సంకల్పంలో కూడా వదిలేయాలి. పరిస్థితి కారణంగా స్వ స్థితి లేదు మరియు స్తుతి కారణంగా స్థితి లేదు. అందువలన స్తుతిలోకి ఎప్పుడూ కూడా రాకూడదు. ఒకవేళ ఇక్కడ మీ స్తుతి యొక్క సంకల్పం పెట్టుకున్నట్లయితే అర్ధకల్పం మీకు ఏదైతే స్తుతి జరగాలో దాని నుండి 100 రెట్లు తక్కువ అయిపోతుంది. ఎందుకంటే ఇప్పటి అల్పకాలిక స్తుతి సదాకాలిక స్థితిని కట్ చేసేస్తుంది. అందువలన ఇప్పుడు పరిస్థితి అనే మాట అనకూడదు. స్తుతి అనే సంకల్పం కూడా చేయకూడదు. ఎంత నిర్మాణంగా ఉంటారో అంత నిర్మాణ కార్యాన్ని సఫలం చేయగలరు. నిర్మాణత లేకపోతే నిర్మాణం చేయలేరు. నిర్మాణం చేసేటందుకు మొదట నిర్మానంగా అవ్వవలసి ఉంటుంది. అందువలన సదా ఒక స్లోగన్‌ని జ్ఞాపకం ఉంచుకోండి - ఏ కార్యమైనా ఎలాంటి పరిస్థితులు ఎదురైనా అజ్ఞాన కాలంలో కూడా అంటారు కదా - మొదట మీరు అని, అంటే ఇతరులను ముందు పెట్టటమే మీరు ముందుకి వెళ్ళటం. స్వయం వంగటమే విశ్వాన్ని మీ ముందు వంగిప చేసుకోవటం. అందువలన పరస్పరంలో సదా ఇదే వృత్తి దృష్టి మరియు మాట ఉండాలి అదేమిటంటే ముందు మీరు, ఈ సూక్తిని ఎప్పుడూ కూడా మర్చిపోకూడదు. బాప్‌దాదా ఎప్పుడూ కూడా సంకల్పంలో కానీ, మాటలో కానీ, కర్మలో కానీ మొదట నేను అని అయితే అనలేదు కదా! సదా పిల్లలని ముందు పెట్టారు. పిల్లలు ముందుండాలి ఇదే దృష్టి లేదా వృత్తితో ముందుపెట్టారు అదేవిధంగా మీరు కూడా తండ్రిని అనుసరించేవారిగా అయ్యి ప్రతీ ఆత్మ ఈ విషయంలో తండ్రిని

Created by Universal Document Converter

అనుసరించినట్లయితే 100% సఫలత మీ కంఠహారంగా అవుతుంది. మొదట మీరు అనడానికి బదులు మొదట నేను అనే సంకల్పం చేసినట్లయితే; ఒక్క ఆత్మ అయినా ఈ సంకల్పం చేసినా లేదా మాట్లాడినా లేదా కర్మలోకి తీసుకువచ్చినా సఫలత అనే మాల నుండి ఒక మణి పడిపోయింది అని భావించండి. మాల నుండి ఒక్క మణి అయినా తెగి పడిపోతే ఆ ప్రభావం మాల అంతటిపైన పడుతుంది. అందువలన స్వయాన్ని ఈ విషయంలో పక్కా చేసుకోవాలి మరియు స్వయంతో పాటు సంఘటనని కూడా ఈ పాఠంలో లేదా ఈ స్లోగన్‌లో సదా సఫలులుగా తయారు చేసేటందుకు ప్రయత్నించాలి. దీని ద్వారా విజయీ మాలలో ఒక్క మణి కూడా వేరు అవ్వకూడదు. ఎప్పుడైతే ఇలాంటి పురుషార్ధం చేస్తారో లేదా ఈ కార్యం చేస్తారో అప్పుడు విజయీ జెండాను మీ రాజధానిపై నిలబెట్టగలరు. ఈ పాత్ర అభినయించే ముందు ప్రయత్నించి చూడండి పాత్రకి ముందు దుస్తులు అలంకరణ మొదలైనవి చూసుకుంటారు కదా అప్పుడే ఆ పాత్రని విజయవంతంగా అభినయించగలరు. అలాగే ముందు మీరు వీటిని ధారణ చేయాలి. ఈవిధంగా అలంకరించుకుని ఎవరెడీ అయ్యి ఎప్పుడైతే మీరు వేదికపైకి వస్తారో అప్పుడు అందరి నోటి నుండి మరోసారి, మరోసారి ... అనే ధ్వని వెలువడుతుంది. మరి అన్ని తయారీలతో పాటు ఈ తయారీలు కూడా చేస్తున్నారా? కేవలం స్థూలమైన తయారీలు చేయటంలోనే బిజీ అయిపోలేదు కదా! మొదట మీ దుస్తులను తయారు చేసుకోండి. ఆ తర్వాత అలంకరణా సామాగ్రిని తయారు చేసుకోండి. అలంకరించుకోవటం అంటే మీ స్థితిలో స్థితులవ్వటం. మరి వీటిని కూడా తయారు చేసుకుంటున్నారు కదా! వీటి కొరకు కూడా మీటింగ్ పెట్టుకుంటున్నారు కదా! మీటింగ్ సమయంలో ఈ విషయాలను మర్చిపోకండి. స్టాల్‌ని అలంకరించటంలో సమయం అయిపోయి స్వయం ఎలా ఉన్నారో అలాగే ఉండిపోవటం లేదు కదా! కొన్నిసార్లు సేవాకేంద్రంలో కార్యక్రమం కోసం తయారీలు చేస్తూ స్వయం అలాగే నిల్చోవలసి వస్తుంది, స్వయం తయారవ్వలేరు. అదేవిధంగా ఇక్కడ కూడా ఆ రకంగా చేయకండి. దానం తీసుకునేటందుకు వచ్చారు కానీ మీరు వీరికి ఇవ్వటానికి ఏమి తీసుకురావాలి! అని ఆలోచించకూడదు. అందువలన ముందు నుండే స్టాకు జమ చేసుకుని పెట్టుకోండి. ఆ సమయంలో జమ చేసుకునేటందుకు ప్రయత్నించినట్లయితే వారు వంచితులు అయిపోతారు. ఎలాగైతే ఇతర వస్తువుల యొక్క స్టాకుని జమ చేసుకుని పెట్టుకుంటున్నారో అలాగే ఈ స్టాకుని కూడా జమ చేసుకుని పెట్టుకోండి. ఎవరికి ఏది కావాలంటే అది సుఖము, శాంతి అలాగే ప్రజా పదవి లేదా షావుకారు పదవి లేదా నమస్కారం చేసేవారిగా అవ్వటం ఇలా ఏది కావాలంటే అది ఇవ్వగలగాలి. కొందరు విశ్వ మహారాజుకి కేవలం చరణదాసిగా ఉంటే చాలు అని అనుకుంటారు. అలా భక్తులు అయ్యి ఎవరైతే నమస్కరించాలి అని అనుకుంటారో వారి కోసం కూడా స్టాకు నింపుకోండి. ఎవరికి ఏది కావాలంటే, ఎవరు ఏది కోరుకుంటే వారి కోరికను అవినాశిగా పూర్తి చేయవలసి ఉంటుంది. ఈ మట్టి ప్రపంచంలోని కోరికలు కాదు, బంగారు ప్రపంచంలోనివి. ఇలా స్టాకు ఎప్పుడైతే జమ అయ్యి ఉంటుందో అప్పుడు త్వరగా మీ స్టాకు నుండి ఆ ఆత్మలకు ఇవ్వగలరు. మరి ఈ తయారీలు చేసుకున్నారా; దీని లెక్కాచారం చూశారా? లేక ప్రతీ జోన్ వారు ఎంత తనువు, ధనాలు ఇస్తారు, ఎన్ని బేనర్స్ ఇస్తారు, ఎన్ని పట్టాలు మొదలైనవి ఇస్తారు ఇలా ఈ లెక్కయే తీస్తున్నారా? మీ మస్తకంపై కూడా బ్యానర్ పెట్టుకోవాలి. మొదట మీ మూర్తిని చైతన్య ప్రదర్శినిగా తయారు చేసుకోవాలి. మీ నయనాలు కమలం సమానంగా కనిపించాలి. పెదవులపై ఆత్మిక చిరునవ్వు కనిపించాలి. మస్తకంలో ఆత్మ

Created by Universal Document Converter

కనిపించాలి, ఇలా మీ మూర్తిని అలంకరించుకున్నారా? ఈ ప్రదర్శినిని కూడా తయారు చేస్తున్నారా లేక కేవలం స్టాల్ యొక్క ప్రదర్శినిని తయారు చేస్తున్నారా? దీనికి కూడా బహుమతి లభిస్తుంది. స్టాల్ ఎంత బాగా అలంకరిస్తే అంత బహుమతి లభిస్తుంది కదా! అలాగే చైతన్య ప్రదర్శినిని ఎవరు ఎంతగా అలంకరించుకుంటే అంతగా వారికి బాప్‌దాదా బహుమతిని ఇస్తారు. అందువలన ఇప్పుడు మీకు డబల్ బహుమతి లభిస్తుంది. ఎవరెవరు తమ చైతన్య ప్రదర్శిని లేదా తమ మస్తకంలోని బ్యానర్ ద్వారా సేవ చేస్తారో వారికి బహుమతి ఇస్తారు. ఇప్పుడు ఫలితం చూస్తాను, ఫలితం రానున్నది కదా! ముగ్గురుకి బహుమతి లభిస్తుంది. మొదటి నెంబరు, రెండవ నెంబరు, మూడవ నెంబరు ... ఇలా బాప్‌దాదా మూడు బహుమతులు ఇస్తారు. ప్రతీ ఒక్కరు ఇప్పుడు అనుకుంటున్నారు – మొదటి నెంబరులోకి వస్తాం, మొదటి బహుమతి తీసుకుంటామని. అందరూ మొదటి నెంబరులోకి వచ్చేసినా కానీ బహుమతి ఇస్తారు. ఇదేమీ పెద్ద విషయం కాదు. ఇంతమంది విజయిగా అయిపోతే ఈ విజయీరత్నాల ముందు బహుమతి ఇవ్వటం ఏమైనా పెద్దవిషయమా? అందరూ మొదటి నెంబరుగా తయారవ్వండి అందరికీ బహుమతి లభిస్తుంది. స్థూలంగా కూడా లభిస్తుంది. సూక్ష్మంగా అయితే అది పెద్ద విషయమేమీ కాదు. సాకార సృష్టి నివాసీయులు కనుక సాకార బహుమతి కూడా ఇస్తారు. ఏమి ఇస్తారో అది ఇప్పుడు చెప్పబడదు, అది ఆ సమయంలోనే తెలుస్తుంది. ఎలాంటి యోగ్యతయో ఆ యోగ్యత అనుసారంగా బహుమతి ఉంటుంది. బంగారం కూడా గొప్ప విషయమా ఏమిటి? కొద్ది సమయం తర్వాత ఈ బంగారం అంతా మీ చరణాల ముందుకి రానున్నది. విశ్వయజమానులకి ఇదంతా గొప్ప విషయమా? అది బాప్‌దాదా యొక్క బహుమతి కదా! ఎంతమంది ఉంటే అన్ని బహుమతులు. ఎంత బాగా సేవలో సఫలత చూపిస్తే అంత పెద్ద బహుమతి లభిస్తుంది. ఇక స్టాలుని అలంకరించిన వారికి వీరు (దాదీ, దీదీ) బహుమతి ఇస్తారు. ఆ బహుమతి బాప్‌దాదా ఇస్తారు. కేవలం మిమ్మల్ని ఉల్లాస పరచడానికే కాదు, నిజంగా కూడా ఇస్తారు. మంచిది.

**ఈవిధంగా సదా విజయీ, సదా సఫలతామూర్తి, సదా స్వ స్థితి ద్వారా పరిస్థితిని ఎదుర్కునేవారికి, సదా నిర్మానం ద్వారా విశ్వ నవ నిర్మాణం చేసేవారికి, అడుగడుగులోను ఒకే బాబా యొక్క స్మృతిలో ఏకీమతంగా ఉండేవారికి, ఒకని పేరునే ప్రసిద్ధం చేసే ఆత్మలకి బాప్‌దాదా యొక్క ప్రియస్మృతులు మరియు నమస్తే.**



Created by Universal Document Converter